# ముద్రించబడిన పుస్తకము

# విగ్రహించిన

## రూతు జీవితము


చిగురించిన
రూతు జీవితము
పచ్చని చెట్టు ఎండిపోవునట్లును ఎండిన చెట్టు వికసించునట్లును చేయువాడననియు
భూమియందుండు సకలమైన చెట్లకు తెలియచేయుదును.
యెహోవానగు నేను ఈ మాట సెలవిచ్చితిని, నేనే దాని నెరవేర్చెదను
- యెహెజ్కేలు 17 : 24

# చిగిరించిన
## రూతు జీవితం

ప్రధమ ముద్రణ
**మే, 2016**

ప్రతులు : **500 కాపీలు**

వెల **: రూ. 50/-**

**సిస్టర్. రూతు జెర్మియ**
**బెరాకా బిలివర్స్ చర్చ్ (బి.బి.సి)**
**రాంనగర్**
**హైదరాబాదు**
**ఫోన్ : 9908727733**

ప్రింటింగ్
**గ్రేస్ గ్రాఫిక్స్**

All rights reserved

No part of this publication may be reproduced or transmitted in any form or by any means, electronic or mechanical, including photocopy, recording or any information storage or retrival system, with out permission in writing from the author.

# విషయసూచిక


| | |
|---|---|
| ముందుమాట | 06 |
| ఉపోద్ఘాతము | 09 |
| 1. మోడు బారిన స్త్రీ | 12 |
| 2. అత్తను హత్తుకొనిన స్త్రీ | 14 |
| 3. సరైన నిర్ణయము తీసుకొన్న స్త్రీ | 16 |
| 4. విధేయత గల స్త్రీ | 19 |
| 5. నిలుకడ కలిగిన స్త్రీ | 22 |
| 6. తగ్గింపు కలిగిన స్త్రీ | 25 |
| 7. క్రియలతో కూడిన జీవితము | 29 |
| 8. యెహోవా రెక్కల క్రిందికి వచ్చిన స్త్రీ | 32 |
| 9. తన పరిధి దాటని రూతు | 35 |
| 10. ప్రేమ కలిగిన స్త్రీ | 39 |
| 11. పని కలిగిన స్త్రీ | 44 |
| 12. ఒక మంచి అత్త నయోమి | 47 |
| 13. బోయాజు కళ్లము దగ్గరకు వెళ్ళిన రూతు | 51 |
| 14. యోగ్యురాలు | 54 |
| 15. యేసు క్రీస్తు వంశావళిలోకి వచ్చిన స్త్రీ | 57 |



# అంకితము

నన్ను రక్షించుటకు తన విలువైన రక్తమును కార్చి
నా ప్రాణ విమోచన క్రయధనము చెల్లించిన
నా ప్రియ రక్షకుడైన యేసుప్రభువుకు, ఎన్నికలేని నన్ను తన పరిచర్య కొరకు
ఎన్నిక చేసికొని తన కృపావరం నిచ్చి దేశ విదేశాలలో వాడుకొనుచున్న
దేవాది దేవుడును ప్రభువులకు ప్రభువైన యేసుక్రీస్తుకే
ఈ నా మొదటి పుస్తకము అంకితము.

*"ఒకనికి ఆత్మ మూలముగా బుద్ధి వాక్యమును,*
*మరియొకనికి ఆ ఆత్మ ననుసరించిన జ్ఞాన వాక్యమును..."* (1 కొరింథీ 12:8)

*"ఎవడును ఏ విధముచేతనైనను తన సహోదరుని విమోచింపలేడు...*
*వాని నిమిత్తము దేవుని సన్నిధిని ప్రాయశ్చిత్తము చేయగలవాడు ఎవడును లేడు*
*వాని ప్రాణ విమోచన ధనము బహు గొప్పది"*

(కీర్తన 49:7-9)

# ముందు మాట



ఈ పుస్తకము చదువుచున్న దేవుని బిడ్డలకు ప్రభువైన యేసు క్రీస్తు నామములో శుభములు.

నేను నీతో చెప్పిన మాటలన్నిటిని ఒక పుస్తకములో వ్రాసి ఉంచుకొనుమని యిర్మీయా 30:2 లో దేవుడు చాలా సంవత్సరముల క్రితమే నాతో మాటలాడినను నేను రాయలేక పోయాను. ఈ సమయములో పుస్తకము వ్రాయుటకు దేవుడు నాకిచ్చిన తరుణమును బట్టి దేవునికి స్తోత్రములు.

2008 సంవత్సరము నుండి దేవుడు నన్ను అమెరికాలో తన పరిచర్యలో వాడుకొనుచున్నాడు. సెప్టెంబరు 15వ తేది 2015లో నేను మరల అమెరికాకు వెళ్ళినాను. యేసయ్య ప్రేయర్ సెల్ నడిపిస్తున్న శ్రీమతి శ్రీదేవి శ్రీనివాస్‌గారు దేవుడు తనతో మాట్లాడిన కారణమున నన్ను సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 9గంటలకు జరిగే ప్రేయర్ సెల్‌లో దేవుని వాక్యాన్ని అందించమని కోరినారు. అనేక మంది ఈ ప్రేయర్ సెల్‌లో చేరుతూ ఆద్యాత్మికంగా బలపడుతూ ఉన్నారు. 2015 సెప్టెంబరు 17వ తేది నుండి అక్టోబరు 23వ తేది వరకు అబ్రహాము గురించి 26 రోజులు ప్రసంగించాను.

తర్వాత అక్టోబరు 26వ తేది నుండి నవంబరు 16వ తేది వరకు రూతు గురించి ధ్యానించాము. విన్నవారందరు ఇది పుస్తక రూపంలో ముద్రించుట ద్వారా అనేకులకు మేలు కలుగుతుందని పట్టుబట్టారు. రూతు గురించి 4 అద్యాయములు బైబిలులో ఉన్నవి అని మాత్రమే మాకు తెలుసు ఇంత విపులంగా మాకు తెలియదు, కుటుంబ జీవితములకు ఇది బాగుంటుందని, చాలా కుటుంబములు మేలు పొందుతాయని వారు అభిప్రాయ పడినారు. అన్ని విని ఇండియాకు వచ్చాను గాని నాకు ఉన్న కుటుంబ, సేవా బాధ్యతలను బట్టి వెంటనే వ్రాయుట మొదటు పెట్టలేకపోయాను గాని,

సహోదరి గ్రేస్ గంటా గారు పట్టు వదలక ఈ పుస్తక ముద్రణకు ప్రయాసపడి, ఖర్చు భరించి ప్రోత్సహించారు. వారికి హృదయపూర్వక వందనములు. ఈ పుస్తకము కొరకు మాత్రమే కాకుండా అనేకుల సాక్షములను వెలికితీసి క్రైస్తవ లోకానికి అందిస్తున్న వీరి పుస్తక పరిచర్యను, ప్రయాసమును, వారి కుటుంబమును దేవుడు దీవించును గాక!

యేసయ్య ప్రేయర్ సెల్‌లో ప్రతి రోజు వాక్యం అందించుటకు అవకాశము కల్పించిన శ్రీమతి శ్రీదేవి శ్రీనివాస్‌గారిని, వారి కుటుంబమును దేవుడు దీవించును గాక!

అనుదినము యేసయ్య ప్రేయర్ సెల్‌లో వాక్యం విని దాని ప్రకారం జీవించే ప్రతి బిడ్డను, ఈ పుస్తకము చదువుచున్న దేవుని బిడ్డలందరిని దేవుడు దీవించును గాక!

డి.టి.పి మరియు ప్రింటింగ్ చేసిన బ్రదర్ మైఖేల్ దేవిడ్‌ను వారి కుటుంబమును వారి చేతి పనిని దేవుడు దీవించును గాక!

భాషా, పదజాలము, ముద్రణ లోపములు ఏవి ఉన్నా సహృదయముతో మన్నించి తెలియచేయగలరు.

ఇతర పుస్తకములు కూడా ముద్రణకు సిద్ధముగా ఉన్నవి త్వరలో ముద్రించబడుటకు ప్రార్థించగలరు.

“చిగిరించిన రూతు జీవితము” అను ఈ పుస్తకము వ్రాయుటకు కృప చూపిన దేవాది దేవునికే సమస్త ఘనత, మహిమ, ప్రభావము కలుగును గాక!

ప్రభువునందు మీ సహోదరి

**సిస్టర్ రూత్ జెర్మియ**

# ఉపోద్ఘాతము

**రూతు పరిచయము :**

ఇశ్రాయేలీయులు యెహోవా కన్నుల యెదుట కీడు చేసి ఐగుప్తు దేశములో నుండి వారిని రప్పించిన తమ పితరుల దేవుడైన యెహోవాను విసర్జించి, బయలు దేవతలను పూజించి, తన చుట్టు నుండు జనుల దేవతలలో ఇతర దేవతలను అనుసరించి, వాటికి సమస్కరించి యెహోవాకు కోపము పుట్టించిరి. వారు యెహోవాను విసర్జించి బయలును, అష్తారోతును పూజించిరి. కాబట్టి యెహోవా కోపాగ్ని ఇశ్రాయేలీయుల మీద మండెను. అందువలన దోచుకొను వారి చేతికి ఆయన వారిని అప్పగించెను. వారు ఇశ్రాయేలీయులను దోచుకొనిరి. వారు తమ శత్రువుల యెదుట నిలువలేకపోయిరి. న్యాయాధి 2:11-14. ఆ కాలమున యెహోవా వారి కొరకు న్యాయాధిపతులను పుట్టించెను. వీరు దోచుకొనువారి చేతిలో నుండి ఇశ్రాయేలీయులను రక్షించిరి.

న్యాయాధి 2:16.

ఒక్కొక్క న్యాయాధిపతి చనిపోగా వారు వెనుకకు తిరిగి ఇతర దేవతలను అనుసరించి పూజించుచు వాటికి సాగిలపడుచూ ఉ ండుట వలన తమ క్రియలలోనేమి, మాటలలోనేమి, తమ మూర్ఖ ప్రవర్తనలోనేమి, దేనిని విడువక తమ పూర్వికుల కంటే మరి ఎక్కువ చెడ్డవారైరి. న్యాయాధి 2:19. ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజులేడు. ప్రతివాడు తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచు వచ్చెను. న్యాయాధి 2:25 న్యాయాధిపతులు ఏలిన దినములలో దేశములో కరువు కలుగగా యూదా బెత్లహేములో నుండి ఒక మనుష్యుడు తన భార్యను ఇద్దరు కుమారులను వెంట బెట్టుకొని మోయాబు దేశమున కాపురముండుటకు వెళ్ళెను. ఆ మనుష్యుని

పేరు ఎలీమెలెకు అతని భార్య పేరు నయోమి, ఇద్దరు కుమారుల పేర్లు మహ్లోను, కిల్యోను. వారు మోయాబు దేశమునకు వెళ్ళి అక్కడ కాపురముండిరి. నయోమి పెనిమిటి అయిన ఎలీమెలెకు చనిపోయిన తరువాత మహ్లోను, కిల్యోను. మోయాబు స్త్రీలను పెండ్లి చేసుకొనిరి. వారిలో ఒక దాని పేరు ఓర్పా, రెండవ దాని పేరు రూతు. రూతు 1:1-4

పరిశుద్ధ గ్రంథములో స్త్రీ పేరున 2 పుస్తకములు కలవు. 1. రూతు, 2. ఎస్తేరు. అత్యున్నతమైన దైవ గ్రంథము, పరిశద్ధ గ్రంథము దేవుని ఆత్మచేత ప్రేరేపించబడి వ్రాయబడిన బైబిలు గ్రంథములో స్త్రీల పేర రెండు పుస్తకములుండుట స్త్రీ జాతికి అతిశయ కారణము. ఎందుకనగా మొదటి స్త్రీ అయిన హవ్వ ద్వారా పాపము ప్రవేశించినది ఫలితంగా శాపము వచ్చినదని ఆది నుండి స్త్రీ నిందింపబడుతునే ఉంది. “అతడు నిన్ను ఏలును” అని దేవుడు స్త్రీని శపించాడు. ఆది.కాం. 3:16.

ప్రతి పురుషుడు తన ఇంటిలో అధికారిగా ఉండవలెననియు, ప్రతి పురుషుడు తన స్వభాష ననుసరించి తన ఇంటివారితో మాటలాడవలెననియు ఎస్తేరు 1:22లో వ్రాయబడినది.స్త్రీలారా, ప్రభువునకు వలె మీ స్వంత పురుషులకు లోబడి యుండుడి. ఎఫేసి 5:22.

స్త్రీలు సంఘములలో మౌనముగా ఉండవలెను. వారు లోబడవలసినదే గాని వారు మాటలాడుటకు వారికి సెలవు లేదు. 1కొరింథీ 14:3. ఈ వాక్యాలను ఆధారం చేసుకొని స్త్రీలను ఎందుకు పనికి రాని దానిగా త్రోసివేస్తున్న పరిస్థితులలో అదే పరిశుద్ధ గ్రంథములో స్త్రీ పేర రెండు పుస్తకములండుట ఆనందించదగిన విషయము.

గిన్నీసు వరల్డ్ రికార్డులో తమ పేరుండాలని ఎంతో మంది ఎన్నో

సాహస కార్యాలు చేస్తుంటారు. ఆ పుస్తకంలో పేరుంటే ఎంతో ఘనంగా చెప్పుకుంటారు. అంతెందుకు న్యూస్ పేపరులో గాని, మ్యాగజైన్‌లో గాని తమ పేరుందంటే గొప్పగా చెప్పుకుంటారు. అలాంటిది ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న పరిశుద్ధ గ్రంథంలో రూతు పేరున ఒక పుస్తకము ఉందంటే అతిశయ కారణం. రూతులో ఉన్న ఆ గొప్పతనమేమి? ఆ గుణలక్షణములు ఏమిటి? ఆమె వ్యక్తిత్వమేమిటి? ఒక్కొక్కటిగా ధ్యానించుటకు దేవుడే తన పరిశుద్ధాత్మ సహాయము దయచేయును గాక.

# 1. మోడు బారిన స్త్రీ



రూతు మోయాబీయురాలు మహ్లోనుకు భార్యగా, నయోమికి కోడలుగా ఆ ఇంటిలో ప్రవేశించింది. నయోమి యూదా బెత్లహేములో కాపురముండే వ్యక్తి. బెత్లహేము అనగా రొట్టెల ఇల్లు అని అర్థము. రొట్టెల ఇల్లు విడిచి కరువు కారణంగా మోయాబు దేశానికి వలస వెళ్ళి మోయాబు స్త్రీయైన రూతును తన కుమారుడైన మహ్లోనుకు పెండ్లి చేసింది. నయోమి ఎలీమెలేకు యూదా గోత్రానికి, వంశానికి చెందినవారు. వారి కుమారులకు తమ స్వజనులనుండి భార్యలను తీసుకురావాలి గాని వారి ఇద్దరు కుమారులు మోయాబు స్త్రీలను వివాహము చేసుకున్నారు. మోయాబీయులు శాపగ్రస్తమైనవారు. మోయాబీయులు, అమ్మోనీయులు లోతు కుమార్తెల సంతానము. అక్రమ సంతానము ఆది.కాం. 19:36 మోయాబీయుడేగాని, అమ్మోనీయుడేగాని యెహోవా సమాజములో ఎన్నటికీ చేరకూడదు. వారిలో

పదియవ తరమువాడైనను ఎన్నడును యెహోవా సమాజములో ఎన్నటికీ చేరకూడదు. ద్వితి 23:3

మోయాబీయుడేగాని, అమ్మోనీయుడేగాని యెహోవా దేవుని యొక్క ఎన్నటికీ సమాజములో చేరకూడదు. నెహె 13:1 గనుక రూతు వంశము శాపగ్రస్తమైన వంశము చెప్పుకొనదగిన వంశస్థురాలు కాదు. చాలామంది తమ వంశములను గురించి, గోత్రములను గురించి చెప్పుకుంటారు గాని రూతుకు ఆ భాగ్యము లేదు. రెండవది ఆమె గొడ్రాలు ఇంచుమించు 10 సంవత్సరములు కాపురము చేసినా సంతానము కలుగలేదు. మూడవది వారు 10 సంవత్సరములు అక్కడ నివసించిన తరువాత మహ్లోను, కిల్యోను ఇద్దరు చనిపోయారు. రూతు, ఓర్పా ఇద్దరు విధరాళ్ళుగా మిగిలిపోయారు.

రూతు శాపగ్రస్తమైన వంశానికి చెందినది. సంతానము లేనిది. భర్తలేనిది మరియు మోడుబారి పోయినది. చెప్పుకోవడానికి ఏమి లేదు. సంతోషించడానికిగాని, అతిశయించుటకు గాని ఏమి లేదు. కేవలము ఎండిపోయినదిగా మోడుబారినదిగా తన జీవితము మిగిలిపోయినది. తన పరిస్థితిని బట్టి కృంగిపోలేదు. నిరాశ పడలేదు. తన జీవితము వ్యర్థము అనుకోలేదు. బ్రతుకు ఎందుకు అనుకోలేదు. భవిష్యత్తు గురించి నిరాశ పడలేదు.

వారికి ఆహారమిచ్చుటకు యెహోవా తన జనులను దర్శించెనని నయోమి మోయాబు దేశములో విని యూదా బెత్లహేముకు బయలుదేరినది. తన కోడండ్లు ఓర్పా రూతు కూడా నయోమితో బయలుదేరినారు. మీ తల్లుల ఇంటికి వెళ్ళుడి అని నయోమి హితవు పలికిన తరువాత ఓర్పా మోయాబు తిరిగి వెళ్ళినది. వారు ఎలుగెత్తి ఏడ్చిన తరువాత ఓర్పా తన అత్తను ముద్దు పెట్టుకొని మోయాబు తిరిగి వెళ్ళెను గాని రూతుమాత్రము తన అత్తను హత్తుకొనెను. వృద్ధాప్యంలో ఉన్న తన అత్తతో ఉంటే తనకేమి సుఖము, తనకేమి సంతోషము అని రూతు అనుకొనలేదు. ఈ ముసలి ఆమెతో నాకేంటి అని అనుకోలేదు. అలాగు అనుకొని ఉంటే తన అత్తను వెంబడించి వచ్చేది కాదు. మోడు బారిన రూతు అత్తను వెంబడించింది. అదే ఆమె జీవితానికి మలుపు.

# ౨. అత్తను హత్తుకున్న స్త్రీ



రూతు ఆమెను హత్తుకొనెను. రూతు 1:14. భర్తలేకపోయినా, పిల్లలు లేకపోయినా, రూతు అత్తను హత్తుకొన్నది. హత్తుకొనుట అనగా పెనవేసుకొనుట, అల్లుకొనుట. విడదీయరాని బంధము రూతు నయోమిలది.

కుమారీ, ఆలకించుము ఆలోచించి చెవి యొగ్గుము నీ స్వజనులను, నీ తండ్రి ఇంటిని మరువుము. ఈ రాజు నీ ప్రభువు అతడు నీ పౌందర్యమును కోరినవాడు. అతనికి నమస్కరించుము. కీర్తన 45:10, 11

రూతు మోయాబీయురాలైనా, దేవుని వాక్యం బాగా తెలుసు అన్యజనులకు స్వాబావికముగా ధర్మశాస్త్రము లేకపోయిననూ వారే ధర్మశాస్త్రమైనట్టున్నారు. రోమా 2:14 అందుకే తనకు భర్తలేకపోయినా, పిల్లలు లేకపోయినా తన తల్లిదండ్రుల దగ్గరికి స్వజనుల దగ్గరికి వెళ్లలేదు.

భారత దేవానికి మాజీ ప్రధాని అయిన రాజీవ్ గాంధీ భార్య శ్రీమతి సోనియా గాంధీని విలేఖరులు ఈ రీతిగా ప్రశ్నించారు మాజీ ప్రదాని అయిన రాజీవ్ గాంధీ చనిపోయారు కదా తిరిగి ఇటలీ వెళ్తావా అని అడిగినపుడు

సోనియా గాంధీ ఎప్పుడైతే నేను రాజీవ్ గాంధీని పెళ్ళి చేసుకొన్నానో అప్పటి నుండి నేను భారతీయురాలినే అని సమాదానం చెప్పారు. అవును ఒక స్త్రీ పెళ్ళి అయిన తరువాత ఆమె తన భర్తకు సంబంధించిన వ్యక్తి కాని ఈ రోజుల్లో చాలా మంది తను అత్తగారి కుటుంబంతో కాక తల్లిదండ్రుల కుటుంబంతో ఉంటూ క్రమాన్ని తప్పుతున్నారు. అబ్రహాము తన కుమారుడైన ఇస్సాకునకు సంబంధము చూచుటకు తన ఇంటి పెద్ద దాసుడైన ఎలియాజరుకు వాధ్యత అప్పగించినపుడు ఆ దాసుడు ఈ దేశమునకు వచ్చుటకు ఒకవేళ ఆ స్త్రీ ఇష్టపడని యెడల నీవు బయలుదేరి వచ్చిన ఆ దేశమునకు నేను నీ కుమారుని తీసుకొని పోవలెనా? అని అబ్రాహామును అడుగగా అబ్రాహాము అక్కడికి నా కుమారుని తీసుకొని పోకూడదు సుమీ అని చెప్పెను. ఆది.కాం. 24:5, 6.

రిబ్కా ఇస్సాకు నొద్దకు వచ్చెను. ఆది.కాం. 24: 61, 67.

అబీగయీలు దావీదునొద్దకు వచ్చెను. 1సమూ 25:41, 42.

అక్సా తన పెనిమిటి ఇంటిలో ప్రవేవించినపుడు. న్యాయాధి 1:14.

రూతు మోయాబు నుండి వచ్చిన తరువాత తిరిగి మోయాబునకు వెళ్ళలేదు గాని నయోమితో యూదా బెత్లహేముకు వచ్చెను. వెనుతిరుగని వ్యక్తి రూతు. వాక్యమెరిగిన స్త్రీ రూతు. ఈనాటి ఆడ పిల్లలకు ఈ మాట ఇష్టంగా ఉండకపోవచ్చుగానీ బైబిలు మాట సత్యం. దేవుని మాట ఖచ్చితమైనది. దేవునికి లోబడితే దేవుడు దీవిస్తాడు. రూతు వాక్యానికి లోబడింది. అందుకే మోడుబారిన తన జీవితము చిగిరించింది. హత్తుకొనే దేవుని బిడ్డలను దేవుడు ఎత్తుకొంటాడు. తన తల్లిదండ్రులను, తన జన్మ భూమిని విడచి ఇంతకుముందుకు ఎరుగని జనము నొద్దకు రావడానికి రూతు ఇష్టపడినది. సిప్పోరా కూడ తన భర్తయైన మోషే వెంబడి వెళ్ళినది. లేయా రాహేలు కూడ యాకోబు వెంబడి బయలుదేరినారు. బైబిలు గ్రంథంలో ఉన్న స్త్రీలందరు భర్తను వెంబడించి అత్తగారింటికి వచ్చి మంచి సాక్ష్యము పొందుకున్నవారే.

# 3. సరియైన నిర్ణయము తీసుకొన్న స్త్రీ



రూతు అను మాటకు దయ, కనికరము, మార్గదర్శి అని అర్థము. సరియైన నిర్ణయము తీసుకొని ఈ నాడు అనేకులకు మార్గదర్శిగా నిలిచినది. నయోమి ఇదిగో నీ తోటి కోడలు తన జనుల యొద్దకు, తన దేవుని యొద్దకు తిరిగి వెళ్ళిపోయినది. నీవు నీ తోటి కోడలు వెంబడి వెళ్ళుమనెను. అందుకు రూతు “నా వెంబడి రావద్దనియు, నన్ను విడిచిపెట్టుమనియు, నన్ను బ్రతుమాలుకొనవద్దు. నీవు వెళ్లు చోటికే నేను వచ్చెదను, నీవు నివసించు చోటనే నేను నివసించెదను, నీ జనమే నా జనము, నీ దేవుడే నా దేవుడు, నీవు మృతి పొందు చోటను నేను మృతి పొందెదను, అక్కడనే పాతిపెట్టబడెదను. మరణము తప్ప మరి ఏదైనను నిన్ను నన్ను ప్రత్యేకించిన యెడల యెహోవా నాకు ఎంత కీడైనను చేయునుగాక అనెను” రూతు 1:15-17.

రూతు తన భర్త చనిపోయిన తరువాత నిర్ణయించుకొనే విషయము ఎంతో ఆలోచించిన స్త్రీ. ఒక వైపు భర్తలేడు, మరోవైపు సంతానము లేదు. తన తోటి కోడలు మోయాబు దేశము తిరిగి వెళ్ళిపోయిందని, ఒకవేళ యూదా బెత్లహేముకు రూతు వచ్చినట్లైతే తన అత్త బాధ్యత

తనదే. కష్టపడి పని చేసుకోవలసినదే ఇదివరకు చూడని ప్రదేశము, ఇదివరకు చూడని జనాంగము, జీవితము ఒంటరి పోరాటమే, భవిష్యత్తు అగమ్య గోచరము. ఈ పరిస్థితిలో రూతు తిరుగులేని నిర్ణయము తీసుకొన్నది. ఏమాత్రము సందేహించడం లేదు. రెండు తలంపుల మధ్యలో రూతు తడబడడము లేదు. ఈ నిర్ణయము తీసుకోవడానికి రూతుకు చాలా ధైర్యం కావాలి. పరిస్థితులన్నీ భిన్నంగా ఉన్నా చాలా చక్కని నిర్ణయము తీసుకొన్నది. ఎవరి ఆలోచన మీద ఆదారపడలేదు. నీ దేవుడే నా దేవుడు అని తన అత్తతో చెప్పింది అంటే తన అత్త దేవుడెవరో రూతుకు తెలుసు. నయోమితో కూడ వచ్చుటకు మనస్సు కుదిరినదని నయోమి గ్రహించే విధంగా తన నిర్ణయాన్ని రూతు ప్రకటించినది. ఈ నిర్ణయం ద్వారా రూతు యొక్క యధార్ధతను మనము గ్రహించగలము. ఇంత గొప్ప నిర్ణయము తీసుకొనుటకు రూతు ఏ మాత్రము ఆలస్యము చేయలేదు. వాయిదా వేయలేదు. నీ జనమే నా జనము, నీ దేవుడే నా దేవుడు, మరణము తప్ప మరి ఏదైనను నిన్ను నన్ను వేరు చేయలేవని రూతు ప్రకటించడం ద్వారా తనకు తాను ఒక సున్నాగా తగ్గించుకున్నట్లు మనం గ్రహించవచ్చు. సంపూర్ణంగా నయోమికి, నయోమి సేవించే దేవునికి తన్ను తాను సమర్పించుకొన్నది. అందుకే రూతు నిర్ణయము అనేకులకు ఆదర్శప్రాయము. నిర్ణయములు తీసుకొనే విషయము స్త్రీలు చాలా జ్ఞానముతో వ్యవహరించాలి.

ఈ మనుష్యునితో కూడ వెళ్ళెదవా అని రిబ్కాను అడిగినపుడు వెళ్ళెదననెను. ఆది. కాం 24:58

తరువాత చెబుతాను అని తెలియని వ్యక్తితో ఎలా వెళ్ళాలి అని కొన్నిరోజులు ఉంటాను అని రిబ్కా చెప్పలేదు.

యెరొకో పట్టణంలో ఉన్నవారితో నశించిపోకుండా ఉండడానికి రాహాబు వెంట వెంటనే నిర్ణయాలు తీసుకొన్నది. యెహోషువ 2వ

షేబా దేశపు రాణి రాజైన సొలొమోను రాజ్యాన్ని, పరిపాలనను చూడడానికి గొప్ప పరివారముతో బయలుదేరినది. 1రాజు 10:1, 2

అతడు పోవు మార్గములో సత్రములో యెహోవా అతనిని ఎదుర్కొని అతని చంపచూడగా, సిప్పోరా వాడిగల రాయి తీసుకొని కుమారునికి సున్నతి చేసి ప్రమాదమును తప్పించగలిగింది. నిర్గమ 4:24, 25.

నాబాలు దుర్మార్గమైన ప్రవర్తన ద్వారా తన ఇంటి మీదికి మరణం వస్తుండగా సుబుద్ధి గల అబీగయీలు నిర్ణయము ద్వారా కుటుంబాన్ని కాపాడుకోగలిగింది.

తమ నిర్ణయముల ద్వారా స్త్రీలు తమ కుటుంబ పరిస్థితులను మార్చుకొనగలిగినారు. కుటుంబాలను కాపాడుకోగలిగినారు. మోడుబారిన రూతు జీవితము తన నిర్ణయము ద్వారా మారిపోయినది. ఈనాటి స్త్రీలు తమ కుటుంబాల కొరకు, తమ భవిష్యత్తు కొరకు నిర్ణయాలు తీసుకొనగలగుతున్నారా? లేక అనాలోచనగా గాలికి కొట్టుకొని పోతున్నారా? ధైర్యంగా ప్రార్థన పూర్వకంగా నిర్ణయాలు తీసుకొనే స్త్రీలమై ఉండాలని రూతు జీవితము ద్వారా నేర్చుకోవచ్చు. అట్టి కృప దేవుడు మనకు దయచేయును గాక!

# 4. విధేయత గల స్త్రీ




మోయాబీయురాలైన రూతు– నీ సెలవైన యెడల నేను పొలములోనికి పోయి ఎవరి కటాక్షము పొందగలనో వాని వెనుక పరిగె ఏరుకొందునని నయోమితో చెప్పగా ఆమె నా కుమారీ పొమ్మనెను. రూతు 2:2.

ఆమె– నేను కోయువారి వెనుకకు పనల మధ్యను ఏరుకొని కూర్చుకొనుటకు దయచేసి నాకు సెలవిమ్మని అడిగెను. రూతు 2:7.

రూతు నీ సెలవైన యెడల అని అత్తను అనుమతి కోరుచున్నది. అనగా పర్మిషను అడుగుచున్నది. రూతు పని చేయకపోతే అసలు నయోమి రూతులకు పోషణాధారము లేనే లేదు. ఖచ్చితంగా రూతు పని చేయవలసినదే అయినా రూతు తన అత్తను సెలవు అడుగుచున్నదంటే రూతు యొక్క విధేయత మనకు అర్థమవుతుంది. అంతే కాదు పొలములోనికి వెళ్ళిన తరువాత కూడ పరిగె ఏరుకొనుటకు పనివారిపై నియమించబడిన వ్యక్తిని సెలవు అడుగుచున్నది. అనుమతి లేకుండా ఎవరి వస్తువు కూడ రూతు

ముట్టుకోదు ఎక్కడికి వెళ్ళదు. రూతు విధేయత కలిగినది. చాలా క్రమమైనది, తను మాట్లాడే విధానమే వేరు.

ఆబేలు పట్టణపు స్త్రీ అయితే యోవాబుతో మాట్లాడుటకు కూడా సెలవు అడుగుచున్నది. అంతట ఆమె యోవాబువు నీవేనా అని అతనిని అడుగగా అతడు నేనే అనెను. అందుకామే నీ దాసురాలనగు నేను నీతో మాటలాడుదునా అని అడుగగా అతడు మాటలాడవచ్చును అనెను. మాటలాడినా, పనిచేసినా, బయటికి వెళ్ళినా సెలవు అడగడం మన విధేయతకు సాదృశ్యము.

రూతు అలాగే సెలవు అడిగే వ్యక్తి తన విధేయతను తన మాటల ద్వారా, క్రియల ద్వారా కనపరచుచున్నది. అణకువయు, స్వస్థబుద్ధి గలది రూతు . ఎవని గర్వము వానిని తగ్గించును. వినయ మనస్కులు ఘనత నొందుదురు. సామెతలు 29:23.

వినయము, విధేయత, క్రమము, మర్యాద ఎన్నో సుగుణాలతో నిండిన స్త్రీ రూతు. స్త్రీ తప్పని సరిగా విధేయత కలిగినదిగా ఉండాలి. ఏస్తెరు మొర్దెకై పోషణ మందున్న కాలమున చేసినట్టుగానే ఇప్పుడును అతని మాటలకు ఆమె లోబడుచుండెను.
ఎస్తెరు 2:20 స్త్రీలు లోబడి యుండుట ద్వారా ఎదుటివారి మన్నన పొందగలరు. అందరి ప్రేమను సంపాదించుకోగలరు. మీరందరు ఎదుటివారి యెడల దీనమనస్సు అనే వస్త్రమును ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి.

దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును. 1పేతురు 5:5.

రూతు దీనురాలు, విధేయత, వినయము కలిగినది గనుకనే దేవుడు రూతును దీవించాడు. హెచ్చించినాడు. ఎవ్వరి ఇంటికి గాని, పొలముకు గాని అనుమతి లేకుండా ప్రవేశించే మనస్థత్వం రూతుకు లేదు. ఇది చాలా మంచి లక్షణము.

ఇటీవల ఒక సహోదరుడు తనకు పెండ్లి అయ్యిందని చెప్పాడు మరీ నీ భార్య ఏది అని అడిగినపుడు విడాకులు ఇచ్చిందని చెప్పాడు. ఎందుకు అని అడిగితే ఎక్కడికి వెళ్ళినా నాతో చెప్పేది కాదు. చెప్పి వెళ్ళాలి కదా అని అడిగితే నా ఇష్టం అనేదటా. ఎక్కడికి వెళ్ళినా, ఏమి చేసినా ఏమి చెప్పదు. చెప్పి వెళ్ళాలి అని ఖచ్చితంగా అడిగే సరికి గొడవై విడాకులు తీసుకున్నాము అని చెప్పాడు. అది చిన్న సమస్య అనుకుంటాము గాని ఒకరినొకరు గౌరవించుకొనకపోతే బ్రతకడమెలాగు. రూతు ఏది చేసినా క్రమంగా చేసే వ్యక్తి.

# 5. నిలకడ కలిగిన స్త్రీ




బోయాజు రూతుతో– “నా కుమారీ, నా మాట వినుము; వేరొక పొలములో ఏరుకొనుటకు పోవద్దు, దీనిని విడచిపోవద్దు. ఇచ్చట నా పనికత్తెల యొద్ద నిలకడగా ఉండుము” రూతు 2:8.

నిలకడ కలిగిన స్త్రీ రూతు అందుకే బోయాజు చెప్పిన మాట మీరలేదు. రోజుకో పొలానికి వెళ్ళలేదు. ఏ పొలము బాగుంది అని వెదకలేదు. చంచల మనస్కురాలుగా తిరుగలేదు.

కాబట్టి యవల కోతయు గోధుమల కోతయు ముగియు వరకు ఆమె యేరుకొనుచు బోయాజు పనికత్తెల యొద్ద నిలకడగా ఉండెను. తన అత్త ఇంట కూడ నిలకడగా ఉన్నది. రూతు 2:23.

ఒకే పొలములో నిలకడగా ఉండడం, ఒకే ఇంటిలో నిలకడగా ఉండడం రూతు యొక్క స్థిరమైన జీవితానికి సాదృశ్యం. ఏ పొలము బాగుంది, ఎక్కడ ఎక్కువగా దొరుకుతుంది, ఎక్కడ స్నేహితులున్నారు? ఇవేమి రూతు చూడలేదు. కొంత మంది తాము చేసే ఉద్యోగము విషయంలో వారుండే నివాసము విషయంలో, సెల్ ఫోను వాడే విషయంలో తరచుగా మారుస్తుంటారు. చంచల మనస్కులుగా ఉ ంటారు. మరి కొంత మంది కుటుంబాలను స్థిరపరచుకోరు. తృప్తిలేనివారు ఏ విషయంలో కూడ స్థిరంగా ఉండరు. బుద్ధిహీనుడు

తన ప్రవర్తన స్థిరపరచుకొనడని బైబిలు సెలవిస్తుంది.

ప్రవక్తయైన యోనాను నినెవేకు వెళ్ళి సువార్తను ప్రకటించమంటే యోనా యెహోవా సన్నిధిలో నిలువక తర్షీషునకు పారిపోయెను. ఫలితంగా ఓడ బద్దలై పోవుగతి వచ్చెను. సరుకులన్నియు నష్టమై పోయాయి. నిలుకడ లేని జీవితంలో నష్టమే ఎక్కువ. నిలకడ లేకనే చాలా మంది ఉద్యోగాలలో స్థిరపడలేకపోతున్నారు. నిలకడగా ఉండకుండా చాలా మంది ఇతరులపై నేరారోపణ చేస్తూ ఉంటారు. సమస్యలు లేని స్థలము ఉండదు అంతటా ఏదో ఒక సమస్య ఉండనే ఉంటుంది. వాటిని సహించుకోవాలి. ప్రవర్తన స్థిరపరచుకోవాలి. చిన్న సమస్య వస్తే దాన్ని సాగి లాగి చాలా మంది వారి కుటుంబ జీవితాన్ని నాశనం చేసుకుంటారు. ఓర్పు ద్రోహ కార్యములను జరుగనివ్వదని ప్రసంగి 10:4లో చెప్పబడింది. ఏలినవారు నీ మీద కోపపడినపుడు నీ ఉద్యోగము నుండి తొలగిపోకూడదు. సహింపు, ఓర్పు లేకుండా ఎక్కడ, ఎవ్వరు స్థిరపడలేరు. గాలికి కొట్టుకొని పోవువారిగా ఉండకూడదు. మీరు స్థిరులును కదలని వారునై ఉండాలి అని వాక్యం సెలవిస్తుంది.

భక్తిహీనులు మొలచిన చోటనే విస్తరించిన చెట్టు వలె ఉందురు. ఇక కొంత కాలమునకు ఆ దారిన వెళ్ళి చూడగా వాడు కనబడక పోవునని కీర్తన 37:35, 36లో వ్రాయబడియున్నది.

రూతు పనిలో, పొలంలో, నివసించే ఇంటిలో నిలుకడగా స్థిరంగా ఉన్నది. అందుకే ఆమె జీవితాన్ని, కుటుంబాన్ని దేవుడు స్థిరపరచినాడు. రూతు పనికత్తెల యొద్ద నిలుకడగా ఉంది. అనగా పని వారితో కూడ ఆమెకు కలహాలు లేవు. చాలామంది తమ చుట్టు ఉన్నవారితో సమాధానంగా ఉండరు. నాకు ఇక్కడ ఏమి బాగా లేదని పనులు మారుతుంటారు. కొంత మంది ఒకొరి మీద ఒకరు కొండెములు చెప్పుకుంటూ సమాధానం ఉన్న దగ్గర కలహాలు

సృష్టింస్తుటారు. తమ పని తాము చేసుకోరు.

రూతు మితముగా మాట్లాడే స్త్రీ ఒక దగ్గర ఒకరు స్థిరంగా ఉన్నారంటే వారు ఎలాంటివారో తెలిసిపోతుంది. పనివారు కోసే చేనును కనిపెట్టి వెంబడించింది.

నాకు తెలిసిన కొంత మందిని మంచి మంచి స్థలములలో దేవుని బిడ్డల దగ్గర పనికి పెట్టించాను కాని అందరి మీద ఏదో ఒక నేరారోపణ చేసి ఎక్కడ వారు స్థిరపడలేదు. కొంతమంది మాత్రము ఎన్ని కష్టములు వచ్చినా జీవితాలు స్థిరపరచుకొన్నారు. తమ యజమానుల ప్రేమను సంపాదించుకొన్నారు.

మిత్రమా! రూతువలె నిలుకడ కలిగిన జీవితము జీవించు. ప్రవర్తన స్థిరపరచుకో. దేవుని మెప్పు, మనుష్యుల మెప్పు సంపాదించు అప్పుడే రూతు జీవితం వలె నీ జీవితం స్థిరపడుతుంది. నమ్మదగిన వ్యక్తిగా ఉండుము.

నమ్మకమైనవానికి దీవెనలు మెండుగా కలుగును. సామెతలు 28:20.

# ౬. తగ్గింపు కలిగిన స్త్రీ



బోయజు మాటలాడిన ప్రేమ పూర్వకమైన మాటలకు రూతు పొంగి పోలేదు. అతిశయింపలేదు గాని ఆమె సాగిలపడి తలవంచుకొని

“ఏమి తెలిసి పరదేశినైన నాయందు లక్ష్యముంచునట్లు నీకు కటాక్షము కలిగెనో అని చెప్పెను. రూతు 2:10.

చాలా సార్లు ఎదుటివారు ప్రేమగా మాట్లాడగానే నాలో ఏదో గొప్పతనం ఉంది అని అతిశయపడి అమర్యాదగా మాట్లాడుతుంటారు. అమర్యాదగా ప్రవర్తిస్తుంటారు కాని రూతు అలాగు కాదు ఏమి తెలిసి పరదేశినైన నాయందు లక్ష్యముంచునట్లు నీకు కటాక్షము కలిగెనో అని తగ్గించుకొని మాట్లాడుచున్నది. నిజానికి రూతు పని చేస్తున్నది. తన అత్త పోషణ చూసుకుంటుంన్నది. కాని తాను మాత్రము తగ్గింపుతో మాట్లాడుచున్నది.

తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చించబడును, తన్నుతాను హెచ్చించుకొనువాడు తగ్గించబడును. లూకా 14:11.రూతు సాగిల

పడిన స్త్రీ సాగిల పడుట అనగా తగ్గింపు లక్షణము కలిగి ఉండడం

యాకోబు వారి ముందర వెల్లుచూ తన సహోదరుని సమీపించు వరకు ఏడుమార్లు నేలను సాగిలపడెను. ఆది. కాం. 33:3.

అబీగయీలు లేచి సాగిలపడి 1సమూ 25:41

పేతురు శతాధిపతియైన కొర్నేలీ ఇంటికి వచ్చినపుడు కొర్నేలీ అతనిని ఎదుర్కొని, అతని పాదముల మీద పడి నమస్కారము చేసెను. అపొ. కా. 10:25.

షునేమీయురాలు కొండ మీద నున్న దైవజనుని దగ్గరకు వచ్చి అతని కాళ్ళు పట్టు కొనెను. 2రాజులు 4:27.

ఎస్తేరు రాజు ఎదుట మనవి చేసుకొని అతని పాదముల మీద సాగిల పడి.

ఎస్తేరు 8:3

అబ్రాహాము కన్నులెత్తి చూచినపుడు అతని యెదుట ముగ్గురు వ్యక్తులు నిలువబడి యుండిరి. అతడు వారిని ఎదుర్కొనుటకు పరుగెత్తి నేలమట్టుకు వంగి

ఆది. 18:2.

నీవు మా మధ్యను మహా రాజువైయున్నావు అని హేతు కుమారులు అబ్రాహామును అన్నప్పుడు అబ్రాహాము మాత్రము ఆ దేశపు జనుల యెదుట సాగిలపడి ఆది. 23:5, 7, 12

సాగిలపడి పాదములు పట్టుకొని అను మాటలన్నియు వారి వారి తగ్గింపును చూపెట్టుచున్నవి. మనుష్యుల పాదములు పట్టుకొనుమని కాదు గాని వారి తగ్గింపును గమనించి దీనిని పాటిస్తే ప్రతి ఒక్కరు రూతువలె ఆశీర్వదింపబడుతారు. వారి సాక్ష్యము సూర్యుడు ఉన్నంత వరకు మాత్రమే గాక, ఆ సాక్షమే మన ప్రభువు దగ్గర నిలిచినపుడు మెప్పుకు కారణమవుతుంది.

హామాను అయితే తనకు చాలామంది పిల్లలు ఉండుట గురించి

రాజు తనను హెచ్చించిన విధానము గురించి మాట్లాడుచున్నాడు. ఎస్తేరు 5:11.

గొప్పతనమును గురించి, ఐశ్వర్యమును గురించి, పదవుల గురించి, వారి గృహముల గురించి ఏది మాట్లాడినా డంబముగా అతిశయంగా మాట్లాడేవారు కొందరుంటారు. కాని దేవుని పిల్లలు ఎప్పుడు కూడ అతిశయంగా మాట్లాడకూడదు. మనము ఎన్ని కలిగి ఉన్నా అన్ని అనుగ్రహించిన దేవునిని మహిమపరచాలి.

నియమించబడిన దినమున హెరోదు రాజ వస్త్రములు ధరించుకొని న్యాయ పీఠము మీద కుర్చుండి వారి యెదుట ఉపన్యాసము చేయగా, జనులు ఇది దైవ స్వరమే గాని మానవ స్వరము కాదని కేకలు వేసిరి. అతడు దేవుని మహిమపరచనందున వెంటనే ప్రభువు దూత అతని మొత్తెను గనుక పురుగులు పడి ప్రాణము విడిచెను. అపొ. కా 13:22, 23

మనము అన్ని విదాలుగా తగ్గించుకొవడము మంచిది. మనల్ని మనము హెచ్చించు కుంటే అన్ని విషయాలలో మనము నష్టపోతాము. తన్ను హెచ్చించుకొనదగిన దాని కంటే ఎకువగా ఎవరు కూడ హెచ్చించుకొన కూడదని దేవుని వాక్యం సెలవిస్తుంది.

రూతు మాట్లాడిన విధము ప్రవర్తించిన విధము చాలా తగ్గింపు గలదిగా చూడ గలము.

సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్ను తాను తగ్గించుకొనెను. గనుక దేవుడు యేసును అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పై నామము ఆయనకు అనుగ్రహించెను. యేసు చూపిన ఆ తగ్గింపు మార్గమే రూతు మార్గము. అందుకే రూతు ఎన్నిక లేనిదైనా క్రీస్తు వంశావళిలోనికి వచ్చింది. రూతుకు ఆధారము ఎవరు లేకపోయినా పని చేసిన పొలములోనే, పరిగె ఏరుకున్న పొలములోనే యజమానురాలు

అగునట్లు దేవుడు ఆమెను హెచ్చించాడు.

నిన్ను స్థాపించుటకై నేను కొట్టివేసిన సౌలుకు నా కృప దూరమైనట్లు అతనికి నా కృప దూరము చేయను అతనికి నా కృప దూరము చేయను అని దేవుడు దావీదుతో అన్నప్పుడు దావీదు- యెహోవా ఇంతగా నీవు నన్ను హెచ్చించుటకు నేనెంతటివాడను, నా కుటుంబము ఏపాటిది అని దావీదు తన్ను తాను తగ్గించుకొన్నాడు. 2సమూ 7:18

లూకా 18:13లో దేవా పాపినైన నన్ను కరుణించుమని దూరముగా నిలిచి సుంకరి ప్రార్థించాడు. ఫలితంగా దేవుని అనుగ్రహము పొందినాడు.

పరిసయ్యుడైతే తన గొప్పతనము చెప్పుకొనుటవలన నీతిమంతుడుగా ఎంచబడలేదు కావునా ప్రియులారా తగ్గింపు మన హెచ్చింపుకు కారణమవుతుంది.

# 7. క్రియలతో కూడిన జీవితము



నీవు నీ అత్తకు చేసినదంతయు నాకు తెలియబడెను. రూతు 2:10.

రూతు మాటలు మాట్లాడే వ్యక్తి కాదు. తన అత్తకు ఏమేమి చేసినదో ఎలా ఒప్పందము చేసుకొన్నదో ఏ విధంగా తన అత్తను వెంబడించినదో, ఏ విధంగా శ్రమపడినదో అన్ని విషయాలు బోయాజు విన్నాడు. గనుకనే నీవు నీ అత్తకు చేసినదంతయు నాకు తెలియును అని బోయాజు చెప్పుచున్నాడు. చెప్పేదొకటి, చేసేదొకటి మాత్రం కాదు రూతు జీవితము. ఏది చెబుతుందో అదే నెరవేరుస్తుంది. కొంత మంది వెయ్యి మాటలు మాట్లాడుతారు గాని ఒక్కటి చేయరు. మరికొంత మంది ఒక్కటి మాట్లాడుతారు గాని చాలా చేస్తారు. మనకు కావాల్సింది మాటలు కాదు చేతలు. మరికొంత మంది ఉప్పొంగి మాట్లాడుతారు అందుకే పౌలు భక్తుడు ఉప్పొంగుచున్న వారి మాటలు కాదు. వారి శక్తినే తెలుసుకొందునని కొరింథీ సంఘమునకు వ్రాస్తున్నాడు. 1కొరిం 4:19.

దేవుని ఎరుగుదుమని వారు చెప్పుకొందురుగాని, అసహ్యులును,

అవిధేయులునుప్రతి సత్కార్యము విషయము భ్రష్టులునైయుండి, తమ క్రియల వలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు. తీతు 1:16.

గాని రూతు తన క్రియల ద్వారా దేవున్ని ఎరిగినట్టు ప్రవర్తించుచున్నది.

అతని క్రియల చొప్పున ప్రభువు అతనికి ప్రతిఫలమిచ్చును. IIతిమోతి 4:14

క్రియల విషయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి.

వాని వాని క్రియల చొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నా యొద్దనున్నది. ప్రక 22:12.

ప్రకటన గ్రంథము2, 3 అధ్యాయములలో పదే పదే నీ క్రియలను నేను ఎరుగుదును అని ఏడు సంఘములను గూర్చి దేవుడు హెచ్చరించుచున్నాడు.

క్రియలు లేని విశ్వాసము మృతము క్రియలతో కూడిన ఆత్మీయ జీవితమును కొనసాగించాలి. ఊరకనే మాట్లాడుచూ ఏమియు చేయక ఉన్న యెడల ఏమియు చేయక ఊరక ఉండు గప్పాలమారి అని వానికి పేరు పెట్టుచున్నాను.

యెషయా 30:7 లో వ్రాయబడియున్నది. మన క్రియలు మనము చేసే పనులు దేవునికి అంగీకారముగా ఉండాలి. క్రియారూపకమైన క్రైస్తవ జీవితాన్ని ప్రభువు కోరుచున్నాడు. రూతు తన అత్తకు చేసినదంతయు బోయాజుకు తెలిసినట్లు మనము చేసే ప్రతి క్రియ దేవునికి తెలుస్తుంది.

మన తోటివారికి, ఇంటివారికి, భర్తకు, భార్యకు, పిల్లలకు, తల్లిదండ్రులకు, అత్తమామలకు, అక్కచెల్లెల్లకు, రక్త సంబంధికులకు, సంఘానికి, సమాజానికి, కుటుంబానికి, ఏమేమి చేస్తున్నామో అన్ని దేవుని లెక్కలో ఉంటాయి. ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున అవి మంచివైనను సరే, చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరము క్రీస్తు న్యాయ పీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును. IIకొరిం 5:10.

మంచి మన:సాక్షితో మనం చేసిన ప్రతి పనిని పరీక్షించుకొనవలయును.

కయీను అర్పణ దేవుడు లక్ష్యపెట్టలేదని మిక్కిలి కోపము వచ్చి, ముఖము చిన్నబుచ్చుకొన్నప్పుడు నీకు కోపమేలా? ముఖము చిన్నబుచ్చుకొని యున్నావేమి నీవు సత్క్రియ చేసిన యెడల తల ఎత్తుకొనవా? అని దేవుడు కయీనును అడిగెను. ఆది. కాం. 4:5.

ప్రియులారా! దేవుడు మనము సత్క్రియలు చేయాలని కోరుచున్నాడు. సత్క్రియలయందు ఆసక్తి గల ప్రజలను దేవుడు తన కోసం ఏర్పరచుకొని యున్నాడు. మనము సత్క్రియలు అను ధనము గలవారమై యుండాలి. 1తిమోతి 6:17.

సత్క్రియలు మనుష్యులకు ప్రయోజనకరమై యున్నవి. తీతు 3:8.

సత్క్రియను ఓపికగా చేయుచూ, మహిమను, ఘనతను అక్షయతను వెదకు వారికి నిత్య జీవము నిచ్చును. రోమా 2:6, 7.

దొర్కా సత్క్రియలను ధర్మశాస్త్రములను బహుగా చేసియుండెను. అపొ.కా. 9:36.

రూతు కూడ తన అత్తకు చేసినదంతయు సాక్షముమాదిరిగా నిలిచిపోయాయి. మనము ఎలాంటి క్రియలు చేయుచున్నాము పరిక్షించుకొనుట మంచిది.

# 8. యెహోవా రెక్కల క్రిందికి వచ్చిన స్త్రీ



నీవు నీ తల్లిదండ్రులను, నీ జన్మభూమిని విడచి ఇంతకుముందు నీవు ఎరుగని జనము మధ్యకు వచ్చితివి. యెహోవా నీవు చేసినదానికి ప్రతిఫలమిచ్చును. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా రెక్కల క్రింద సురక్షితముగా ఉండునట్లు నీవు వచ్చితివి. ఆయన నీకు సంపూర్ణమైన బహుమానమిచ్చునని ఆమెకుత్తరమిచ్చెను. రూతు 2:11, 12.

రూతు జీవితంలో సంతోషం కలిగించే పరిస్థితులు లేకపోయినా, నిరాశ నిస్ప్రృహలతో నిండినా, నా అనేవారు లేకపోయినా పరిస్థితి సంతోషకరంగా లేకపోయినా, ఆర్థికంగా చితికిపోయినా(పరిగె ఏరుకునే స్థితి అయినా), భర్త, పిల్లలు, వంశము ఏమి లేకపోయినా తనను తాను చూచుకొని కృంగిపోలేదు. అసలు రూతు జీవితమే శూన్యంగా మారిపోయింది. తన రెక్క ఆడితే గాని కనీసం ఆహారం

కూడా ఉండదు. అలాంటి పరిస్థితిలో రూతు యెహోవా రెక్కల క్రింద సురక్షితముగా ఉండుటకు వచ్చినది.

ఆయన తన రెక్కలతో నిన్ను కప్పును. ఆయన రెక్కల క్రింద నీకు ఆశ్రయము కలుగును. కీర్తన 91:4

పక్షిరాజు తన గూడురేపి తన పిల్లలపై అల్లాడుచు, రెక్కలు చాపుకొని వాటిని పట్టుకొని తన రెక్కల మీద వాటిని మోయునట్లు యెహోవా వీనిని నడిపించెను. ద్వితి 32:11.

ఎఫ్రాయిమును చెయ్యిపట్టుకొని వానికి నడక నేర్పినవాడను నేనే. వారిని కౌగిలించువాడను నేనే. హోషేయా 11:3.

అయితే నా నామమందు భయభక్తులు గల వారగు మీకు నీతి సూర్యుడు ఉదయించును. అతని రెక్కలు ఆరోగ్యము కలుగజేయును గనుక మీరు బయలుదేరి క్రొవ్విన దూడగంతులు వేయునట్లు గంతులు వేయుదురు. మలాకీ 4:2

కోడి తన పిల్లలను రెక్కల క్రిందికి ఎలాగు చేర్చుకొనునో అలాగే నేనునూ నీ పిల్లలను ఎన్నో మారులు చేర్చుకొనవలెనని యుంటిని. మత్తయి 23:37.

యేసయ్యా రెక్కలు మనలను చేర్చుకొనే రెక్కలు, చేరదీయు రెక్కలు, కప్పే రెక్కలు, కాచే రెక్కలు, ఆశ్రయమిచ్చే రెక్కలు, మోసుకొచ్చే రెక్కలు, ఆరోగ్యము కలిగించే రెక్కలు, గూడు రేగి క్రింద పడిపోతున్నపుడు ఆదుకొని, చాపుకొని పట్టుకొని, నడిపించే రెక్కలు, అందుకే రూతు యెహోవా రెక్కల క్రిందికి వచ్చినది.

చూడుము నా అరచేతుల మీదనే నిన్ను చెక్కియున్నాను.

యెషయా 49:16

ఆయన బేతనీయ వరకు వారిని తీసుకొని పోయి చేతులెత్తి వారిని ఆశీర్వదించెను. లూకా 24:50

నేను ఎక్కడున్నా నాకు క్షేమము లేదు, భద్రత లేదు. యేసయ్యా

రెక్కల క్రింద ఉంటే నాకు అన్ని ఉన్నట్లే అని రూతు అనుకున్నది. అందుకే మోయాబును వదిలి వేసినది. యూదా బెత్లహేమునకు తన అత్తతో పాటు వచ్చినది. తన తోటి కోడలు మోయాబుకు తిరిగి వెళ్ళిపోయింది. అందుకే ఓర్పా చరిత్ర ఆగిపోయింది గాని దేవుని రెక్కల క్రింద సురక్షితముగా ఉండుటకు వచ్చిన రూతు చరిత్ర మాత్రము సాగిపోవుచున్నది.

యెహోవా రెక్కల క్రిందికి వచ్చిన రూతుకు దేవుడు సంపూర్ణమైన బహుమానము నిచ్చాడు. ఆయన శరణుజొచ్చిన వారికి ఆయన కేడెము. నా సర్వము నా అత్త, నా అత్త సేవించే దేవుడు అని అనుకున్నందుకే ఈ నాటికి ఆమె గురించి ధ్యానించగులుగు చున్నాము. ఆయన శరణు జొచ్చిన వారిలో ఎవరును అపరాదులుగా ఎంచబడరు. కీర్తన 34:22.

రూతు మోయాబీయురాలు అనే అనుకుంటున్నాము గాని రూతుకు తెలిసినదంతా దేవుని వాక్యం. దేవుని జనాంగము అని అనుకుంటున్నవారికి కూడ దేవుని వాక్యం తెలియక పోవడం చాలా విచారకరం. దేవుని వాక్యం చేత మన హృదయాలు నిండి యుండాలి. రూతు ఏ పని చేసినా తన జీవితమంతా దేవుని వాక్యానికి సరిపోల్చు కుంటుంది. నీ నామమంతటి కంటే నీవిచ్చిన వాక్యమును నీవు గొప్ప చేసి యున్నావు. కీర్తన 138:2

ప్రియ చదువరీ! దేవుని వాక్యంతో మనము నిండియుంటున్నామా? ముసలమ్మ ముచ్చట్లతో పనికి రాని మాటలతో, వ్యర్థమైన వాటితో, మనము నిండియుంటున్నామా రూతు చేసే ప్రతి పని వాక్యాధారముతోనే చేస్తుంది. గనుక మనము కూడా ఏదైనా చేయాల్సి వచ్చినా దేవుని వాక్యాన్ని, దేవుని ఆలోచనలను,ఆధారం చేసుకోవాలి.అప్పుడే మనకు భద్రత మనకు ఆశీర్వాదము. ఆయన రెక్కల క్రింద మనము బ్రతకాలి.

# 9. తన పరిధి దాటని స్త్రీ



బోయాజు- భోజన కాలమున నీవిక్కడికి వచ్చి భోజనము చేసి, చిరకలో నీ ముక్క ముంచి తినుమని ఆమెతో చెప్పగా చేనుకోయువారి యొద్ద ఆమె కూర్చుండెను.

రూతు 2:14

బోయాజు మాట్లాడిన ప్రేమ గలిగిన మాటలకు ఉబ్బి తబ్బిబ్బు అయిపోయి తన పరిధిని దాటలేదు. తాను ఎలా ఉండాలో రూతుకు బాగా తెలుసు. అందుకే చేను కోయు వారి యొద్దనే కూర్చుంది. "ఇటేటు రమ్మంటే ఇల్లంతా నాదే అన్నారటా"(సామెత మాత్రమే). కొంత మందితో ప్రేమగా మాట్లాడామంటే ఎవరితో మాట్లాడుతున్నాము ఎక్కడ ఉన్నాము అనేది కూడ మర్చిపోయి అసభ్యంగా ప్రవర్తిస్తుంటారు. రూతుతో ఈ పొలములోనే నిలకడగా ఉండుమని, నిన్ను ముట్టకూడదని యవ్వనస్తులకు ఆజ్ఞాపించియున్నాను. నీకు దాహమగునపుడు కుండల యొద్దకు పోయి పనివారు చేదిన నీళ్ళు త్రాగుము, భోజన కాలమున నీవిక్కడికి వచ్చి భోజనము చేసి, చిరకలో నీ ముక్క ముంచి తినుము. మొదలగు మాటలన్ని బోయాజు అనినప్పుడు ఆమె కోసే వారి దగ్గరే

కూర్చున్నది. పనివారికి దాహమైతే నీరు చేదుకొని త్రాగుతారు గాని పరిగె ఏరుకొనే రూతును మాత్రము చేది సిద్ధంగా ఉన్న నీళ్ళను త్రాగమని బోయాజు చెప్పుచున్నాడు. తనేంటో రూతుకు బాగా తెలుసు అందుకే బోయాజు తనను అందరితో కూర్చుని ఆహారము పుచ్చుకొనుమని ఆహ్వానించినా తాను మాత్రము చేనుకోయువారితో కూర్చుంది. తన్ను తాను ఎంచుకొన దగిన దానికంటే ఎక్కువగా ఎంచుకొనకూడదు అని బైబిలు చెప్పుచున్నది. ఒకప్పుడు తల్లిదండ్రులు చిన్న చిన్న విషయాలు కూడ పిల్లలకు నేర్పించేవారు. ఇప్పుడు ఏమి నేర్పించినట్లు కనబడడం లేదు. కొంత మంది కొన్ని పశువులను దేవునిదని వదిలేస్తుంటారు. అవి ఎక్కడికి వెళ్ళినా, ఏమి తినినా పట్టించుకోరు గాని మనుష్యులు అలా కాదు. గదా. నా చిన్నతనంలో మా తల్లి ప్రతి విషయమును గమనించి మాకు నేర్పేది. శబ్దం వచ్చే విధంగా నవ్వితే కూడా ఒప్పుకునేది కాదు. చిరునవ్వు మీ ముఖము మీద ఉండాలి గాని శబ్దము రానక్కరలేదు అనేది. పెద్దవారున్నప్పుడు మమ్మల్ని కుర్చి మీద కూర్చోనిచ్చేది కాదు. మితముగా మాట్లాడాలి అని చెప్పేది. స్నేహితులతో బయటికి వెళ్ళనిచ్చేది కాదు. కుర్చి మీద కుర్చోని కాళ్ళు ఊపితే కూడ ఒప్పుకునేవారు కాదు.

ఆమె తన ఇంటివారి నడతలు బాగుగా కనిపెట్టును. సామెతలు 31:27.

ఎలా మాట్లాడాలి, ఏమి తినాలి, ఏమి చేయాలి అన్న విషయాలు మా అమ్మ ఉఉఉపదేవించేది. అందుకే కరుణామయుడైన దేవుడు నన్ను, మా అన్నయ్యను, నా తమ్ముని్న సేవలో వాడుకొనుచున్నాడు. ఎదుటివారు మమ్మల్ని ఇష్టపడేంతగా క్రమమైన ప్రవర్తన దేవుడిచ్చాడు. దేవునికే మహిమ కలుగును గాక. అనేకులకు మాదిరిగా ఉండే కృపను దేవుడు ఇచ్చాడు.

షూనేమీయురాలు దైవజనుడైన ఎలీషాకి గోడ మీద ఒక గది

కట్టించి, బల్ల, మంచము, పీట, దీప స్తంభము అన్ని అమర్చింది. ఆతిథ్యమిచ్చినది, శ్రద్ధా భక్తులు చూపినది. ఆమె చూపిన శ్రద్ధా భక్తులకు మెచ్చి ఆమెతో మాటలాడుటకు ఆమెను పిలువుమని గెహజీతో చెప్పగా అతడు ఆమెను పిలిచెను. ఆమె వచ్చి ద్వారమందు నిలువగా 2రాజులు4:13-15.

షునేమీయురాలు ఒక గది కట్టించి, ఆతిథ్యమిచ్చినది, శ్రద్ధా భక్తులు చూపినా దైవజనుడు పిలిచినపుడు మాత్రము ద్వారము దగ్గరనే నిలిచినది. తన పరిధిలో ఉంది ఆమె. మించి మట్లాడలేదు, పరిమితి దాటకూడదు. మన నడక, మన క్రియలు, మన అలవాట్లు అన్ని మర్యాద పూర్వకంగా ఉండాలి. అబ్రహాము పెద్దదాసుడు ఇస్సాకుకు సంబంధం చూడటానికి వెళ్ళినపుడు లాబాను ఒంటెల గంతలు విప్పి ఒంటెలకు గడ్డియు, మేతయు, కాళ్ళు కడుగుకొనుటకు, అతనితో ఉన్న వారికిని నీళ్ళు ఇచ్చెను. ఆది 25:32.

అబ్రాహాము వారిని సాగనంపుటకు వారితో కూడ వెళ్ళెను.
ఆది 18:16.

సొలొమోను దగ్గరకు తల్లి వచ్చిపుడు అతడు లేచి ఆమెకు నమస్కరించి ఆమెకు ఆసనము వేయించెను 1రాజులు 2:19

ఏలియా చేతుల మీద నీళ్ళు పోసిన షాపాతు కుమారుడైన ఎలిషా
2రాజులు 3:11

వారు భోజనము చేయుచుండగా వారి యొద్ద చెట్టు క్రింద అబ్రాహాము నిలుచుండెను ఆది.కాం. 18:8

దేవుని వాక్యము మనకు అన్ని మర్యాదలు, క్రమము నేర్పిస్తుంది. ఎందుకంటే మన దేవునికి ఒక మర్యాద ఉన్నది. ఆ దేశపు దేవుని మర్యాద తెలియకున్నది గనుక ఆయన సింహాములను పంపెను. ఇశ్రాయేలు దేవుని మర్యాద వారికి తెలియనందున సింహములు వారిని చంపుచున్నవి. 2రాజులు 17:26.

రూతు లక్షణములన్ని ఆమె క్రమమును సూచిస్తున్నవి. బోయాజు ఎంత దయగా మాట్లాడినా ఆమె మాత్రము నేను పరిగె ఏరుకునే ఒక వ్యక్తిని యజమానుడు రమ్మన్నంత మాత్రానా నేనెందుకు వెళ్ళాలి. నా పరిధిలో నేనుండాలి అని తన్ను తాను సమూదాయిం చుకొని మాదిరిగా నిలిచింది.

లూసిఫరు మహోన్నతుడైన దేవుని సంహాసనమునకు పైగా హెచ్చించుకొన్నదిగాని పాతాళమునకు త్రోయబడినది. మనలో చెప్పుకొవడానికి ఏ గొప్పతనము లేదు గాని మనల్ని సృష్టించిన రక్షించిన దేవునిలోనే గొప్పతనము దాగి ఉంది. మనము మంటివారమని నిమిత్త మాత్రులమని ఎల్లప్పుడు తలంచాలి. యజమానులను మించి ప్రవర్తించకూడదు.

ప్రభువగు యెహోవా సెలవిచ్చునదేమనగా – గర్విష్టుడవై నెనొక దేవతను, దేవతనైనట్టు సముద్రము మధ్యను నేను ఆసీనుడనై యున్నాను అని నీవనుకొనుచున్నావు. నీవు దేవుడవు కాక మానవుడవైయుండియు దేవునికి తగినంత అభిప్రాయము కలిగియున్నావు.

యెహె 28:2

నేను దేవుడనని నిన్ను చంపువాని యెదుట నీవు చెప్పుదువా? నిన్ను చంపువాని చేతిలో నీవు మానవుడవే గాని దేవుడవు కావు గదా. యెహె 28:9.

కావున దేవుని బిడ్డలారా మనము నిమిత్తమాత్రులమని గ్రహించి ఉండవలసిన పరిధిలోనే మనముండాలి. రూతు తాను ఉండవలసిన పరిధిలోనే ఉంది. తానేమిటో తాను ఎరిగి బ్రతికినది.

# 10. ప్రేమ కలిగిన స్త్రీ



అతడు ఆమెకు పేలాలు అందియ్యగా ఆమె తిని తృప్తి పొంది కొన్ని మిగిల్చెను

రూతు 2:14.

బోయాజు తినుమని ఇచ్చిన పేలాలు అన్నీ తాను తినలేదు గాని కొన్ని మిగిల్చింది. నిజానికి అన్ని తినవచ్చును గాని, ఉదయం నుండి ఎంతో కష్టపడుతుంది. ఆకలి కూడా ఉండొచ్చు గాని, ఆమె తృప్తి పొంది కొన్ని మిగిల్చింది. తృప్తి పొందితే తప్ప కొన్ని మిగుల్చలేము. ఎన్ని ఉన్నా కొంత మందికి తృప్తి ఉండదు. ఏ విషయంలో తృప్తి పడరు. జలగకు ఇమ్ము ఇమ్ము అనే ఇద్దరు కూతుర్లు కలరు. తృప్తి పడనివి మూడు కలవు. సామెతలు 30:13.

తృప్తి లేనివారు ఎప్పుడు ఏది మిగల్చరు. బహుశా తింటున్నప్పుడు అత్త గుర్తుకు వచ్చిందేమో, అందుకే తాను తిని తృప్తి పొందిన తరువాత తాను మిగిల్చిన దానిని తన అత్తకు చూపించి ఆమెకు ఇచ్చెను. అత్త

మీద ఎంతటి ప్రేమ రూతుకు.

దయా దృష్టి గలవాడు తన ఆహారములో కొంత దరిద్రునికిచ్చును. అట్టివాడు దీవెన నొందును. సామెతలు 22:9.

నేనైతే తింటున్నాను గాని మరి మా అత్తకు ఎలా అని ఆలోచించింది అందుకే మిగిల్చి మరి తీసుకొచ్చింది. తెచ్చి దాచుకోలేదు గాని అత్తకు ఇచ్చింది.

స్త్రీ ప్రేమకు సాదృశ్యము అందుకే యోనాతాను యుద్ధ భూమిలో చనిపోయినపుడు నా సహోదరుడా, యోనాతానా నీవు అతి మనోహరుడవై యుంటివి. నీ నిమిత్తము నేను బహు శోకము నొందుచున్నాను. నాయందు నీకున్న ప్రేమ బహు వింతైనది. స్త్రీలు చూపే ప్రేమ కంటెను అది అధికమైనది. ॥ సమూయేలు 1:26. అని దావీదు ఏడ్చెను.

స్త్రీలు ఆవశ్యముగా ప్రేమ కలిగి ఉండాలి. కఠినంగా ఉండకూడదు. ప్రేమ అనేది మన ప్రభువు మనకు చేసి చూపిన మాదిరి. అందుకే ప్రేమ సర్వోత్తమమైన మార్గమని పౌలు భక్తుడు 1కొరింథీ 12:31లో వ్రాశాడు. 1కొరింథీ 13 వ అధ్యాయంలో ప్రేమ గురించి చెప్పబడింది. ప్రేమ దోషములను కప్పుతుంది. పగ కలహములను రేపుతుంది. ప్రేమను వృద్ధిపరచగోరువాడు తప్పిదములను దాచి పెట్టును. ప్రేమ డంబముగా ప్రవర్తించదు అది ఉప్పొంగదు, అమర్యాదగా నడువదు, స్వప్రయోజనమును విచారించు కొనదు, త్వరగా కోపపడదు, అపకారమును మనస్సులో ఉంచుకొనదు, దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నింటిని తాళు కొనును. అన్నిటిని నమ్మును అన్నింటిని నిరీక్షించును, అన్నింటిని ఓర్చును, ప్రేమ లేనివాడు దేవుని ఎరిగినవాడు కాదు. చూచుచున్న మనుష్యుని ప్రేమించలేనివాడు చూడని దేవుని ఎలాగగు ప్రేమించును. గనుక ప్రతి ఒక్కరు ప్రేమతో నిండి ఉండాలి. గాని కఠినత్వముతో

కాదు. మన దేవుడు కనికరమునే కోరుచున్నాడు గాని బలిని కాదు. హోషెయా 6:6 ఆయన ఎట్టివాడైయున్నాడో మనము కూడా ఈ లోకములో అట్టివారమై యున్నాము. 1యోహాను 4:17.

ప్రేమలో భయముండదు అంతే కాదు పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్ళగొట్టును. ఈ లోకపు జీవనోపాధి గలవాడై యుండి తన సహోదరునికి లేమి కలుగుట చూచియు అతని యెడల ఎంతమాత్రము కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ ఎలాగు నిలుచును? చిన్న పిల్లలారా, మాటతోను, నాలుకతోను కాక క్రియతోను, సత్యముతోను ప్రేమించవలెను. 1యోహాను 3:17, 18.

రూతు తన అత్తను క్రియతోను, సత్యముతోను ప్రేమించింది. అందుకే పేలాలు అన్ని తినలేదు గాని కొన్ని మిగిల్చి తిసుకొనివచ్చి తన అత్తకు ఇచ్చింది. కొంత మంది మాటతో కోటలు కడుతారు గాని రూతు అలా కాదు మరి కొంత మంది మాటలతో ఆకాశానికి ఎత్తెస్తుంటారు గాని దగ్గరికి కూడా రానియ్యరు. దేవుడు ప్రేమా స్వరూపీ ప్రేమ లేనివాడు దేవుని ఎరుగడు. దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడు నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. యోహాను 3:16. ఇచ్చుట ద్వారా మన ప్రేమను ఇతరులకు చూపెట్టగలము.

తండ్రియైన దేవుడు కుమారుడైన యేసును ఇచ్చాడు. యేసు తన ప్రాణమునిచ్చి మనల్ని రక్షించాడు. మరియ అత్తరు నిచ్చింది అరిమతయ యోసేపు తన కొరకు తొలిపించుకొనిన సమాధి ఇచ్చాడు. బాలుడు రొట్టెల నిచ్చాడు. దయగలవారు మాత్రమే ఎదుటివారికి ఇవ్వగలరు. ఒక దైవజనుడు వాక్యం చెప్పినపుడు నేను విన్న విషయమును ఇక్కడ వ్రాస్తున్నాను ప్రతి ఒక్కరు దేవునికి 4 రకాలుగా కానుకలు ఇవ్వాలంటా.

1. మన దశమ భాగములన్నీ దేవునివే అందుకు దేవుని వాక్యం ఇలాగు సెలవిస్తున్నది. నా మందిరములో ఆహారముండునట్లు పదియవ భాగమంతయు మీరు నా మందిరము నిధిలోనికి తీసుకొని రండి. దీని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి పట్టజాలనంతా విస్తారముగా దీవెలనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు. దేవుని పని జరుగునట్లు ప్రతి ఒక్కరు వారి వారి దశమ భాగములు మందిరపు నిధిలోనికి తేవాలి. ఏ బస్సు ఎక్కితే ఆ బస్సులోనే టికెట్ తీసుకోవాలి. ఏ హోటల్‌లో తింటే ఆ హోటల్‌లోనే బిల్లు చెల్లించాలి. గాని ఈ రోజుల్లో చాలా మంది దానిని బాగాలుగా చేసి వారికి ఇస్టమైన వారికి ఇస్తున్నారు. దేవునికి ఎంత ఇచ్చినా తక్కువే గాని దేవుడు చెప్పిన విధముగా ఇస్తే మనకు ఆశీర్వాదము. మరి కొంత మంది నెలలో వచ్చే ఆదాయానికి దశమభాగం ఇవ్వరు, గాని భోజనాలు పెట్టించడం, వారికి ఇష్టమైన పనులు చేస్తుంటారు దేవుని క్రమాన్ని దేవుని బిడ్డలు పాటించాలి.

2. వెల్లు వెల్లకపోతే వెళ్ళె వారిని పంపించు ప్రకటించే వారు లేకుండ వారెట్లు విందురు. ప్రకటించువాడు పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు. గనుక ప్రకటించువారిని పంపించు వారముగా మనముండాలి. రోమా 10:14, 15 మారుమూల గ్రామాలకు సువార్తీకులను పంపించే కొన్ని సంస్థలు ఉన్నవి గనుక వారికి చేయూతనివ్వాలి.

3. తల్లిదండ్రులు లేనివారిని, విధవరాళ్ళను, పరదేశులను ప్రేమించి వారికి మన వంతు కర్తవ్యంగా సహాయము చేయాలి. తండ్రియైన దేవుని యెదుట పవిత్రమును నిష్కలళకమునైన భక్తి ఏదనగా దిక్కులేని పిల్లలను, విధరాండ్రను వారి ఇబ్బందిలో పరామర్శించుటయే. యాకోబు 1:27.

4. దైవజనులను, ఇంటికి వచ్చిన దైవ సేవకులను వట్టి చేతులతో పంపకూడదు. మరియు ఒకడు బయల్షాలీషా నుండి మొదటి పంట యవల పిండితో చేయబడిన 20 రొట్టెలను క్రొత్త గోధుమ వెన్నులను, కొన్ని పండ్లను తీసుకొని వచ్చి దైవజనుడైన ఎలీషాకు కానుకగా ఇయ్యగా అతడు, జనులు భోజనము చేయుటకు దానిని వడ్డించుమనెను. 2రాజులు 4:42.

నాకు సమస్తము సమృద్ధిగా కలిగియున్నది. మీరు పంపిన వస్తువులు ఎఫఫ్రోదీతు వలన పుచ్చుకొని ఏమియు తక్కువ లేక యున్నాను. అని మనోహరమైన సువాసనయు, దేవునికి ప్రీతికరమునైన, ఇష్టమునైన యాగమునై యున్నవి. ఫిలి 4: 18.

పొప్లి అను ఒకడు ఆ ద్వీపములో ముఖ్యుడు అతనికి ఆ ప్రాంతములో భూములుండెను. అతడు మమ్మును చేర్చుకొని మూడు దినములు స్నేహబావముతో ఆతిథ్యమిచ్చెను. మరియు వారు అనేక సత్కార్యములతో మమ్మును మర్యాద చేసి మేము ఓడ ఎక్కి వెళ్ళినపుడు మాకు కావాల్సిన వస్తువులు తెచ్చి ఓడలో ఉంచిరి. అపొ 28:7

యోబు, నెహెమ్యా, దావీదు మొదలైన భక్తులందరు వారి ఆహారములో ఇతరులకు భాగమిచ్చారు. యోబు 31:16, 1సమూ 30:11, 12, నెహెమ్యా 5:17-19

దయగలవారు ఎప్పుడు ఎదుటివారికి ఆహారమిచ్చుటలో, సహాయము చేయుటలో సంతోషిస్తారు. రూతు కూడ ఇచ్చుటలోనే సంతోషపడింది. అందుకే దేవుడు ఆమెను ఘనపరిచాడు. ఆహారము వెనుక, ఆతిథ్యము వెనుక ఆశీర్వాదము దాగిఉంది.

అబ్రాహాము ఆతిథ్యమిచ్చి ఆశీర్వదించబడినాడు

యాకోబు తండ్రికి ఆహారమిచ్చి ఆతిథ్యమిచ్చి ఆశీర్వదించబడినాడు

షూనేమియురాలు ఆతిథ్యమిచ్చి ఆశీర్వదించబడింది.

రాహాబు వేగులవారికి ఆతిథ్యమిచ్చి ఆశీర్వదించబడింది.

గనుక ఆతిథ్య గృహము ఆశీర్వాదములకు నిలయము.

# 11. పని కలిగిన స్త్రీ



ఆమె వచ్చి ఉదయము మొదలుకొని ఇదివరకు ఏరుకొనుచుండెను. కొంతసేపు మాత్రము ఆమె ఇంట కూర్చుండెను. రూతు 2:7

కాబట్టి ఆమె అస్తమయము వరకు ఆ చేనులో ఏరుకొనుచు, తాను ఏరుకొనిన దానిని దుల్లకొట్టగా అవి దాదాపు తూమెడు యవలాయెను. రూతు 2:17

ఆమె వాటిని ఎత్తుకొని ఊరిలోనికి వచ్చెను. రూతు 2:18

ఉదయము మొదలుకొని అస్తమయము వరకు పని చేస్తూనే ఉంది. తానే ఏరుకుంది, తానే దుల్లగొట్టింది, తానే ఎత్తుకొని ఊరిలోనికి వచ్చినది. ఒంటరి ప్రయాసమే. అన్ని నేనే చేయాలి అనుకోలేదు. దినమంతా పని చేస్తూనే ఉంది. రూతు చాలా చురుకైనది. చురుకుగా ఉండుట గొప్ప భాగ్యము. సామెతలు 12:27

హెబ్రీ స్త్రీలు చాలా చురుకైనవారు.

చాలామంది సోమరులుగా ఉంటారు కొంచెం పని చేయగానే చాలా అలిసిపోయినట్లు ఫీల్ అవుతుంటారు. మరికొంత మంది అయితే దినమంతా

పని చేస్తూనే ఉంటారు.

ఆమె తన చేతులతో బలముగా పని చేయును. సామె 31:17

పని చేయకుండ ఆమె భోజనము చేయదు. సామె 31:27

పనివాడు జీతమునకు పాత్రుడు. అందుకే రూతు తుమెడు యవలు ఎత్తుకొని వచ్చినది.

అపొస్తలుడైన పౌలు సువార్తపని చేస్తూనే తన స్వహస్తములతో కష్టపడి పని చేసేవాడు. పౌలు డేరాలు కుట్టే వృత్తి కలిగినవాడు మరియు మేము మీ యొద్ద ఉన్నప్పుడు పని చేయనొల్లని యెడల వాడు భోజనము చేయకూడదని మీకు ఆజ్ఞాపించితిమి గదా.

మీలో కొందరు పని చేయక పరుల జోలికి పోవుచూ, అక్రమముగా నడుచుకొనుచున్నారని వినుచున్నాము. అట్టివారు నెమ్మదిగా పని చేయుచు, సొంతముగా సంపాదించుకొనిన ఆహారము భుజించవలెనని మన ప్రభువైన యేసు క్రీస్తు పేరట వారిని ఆజ్ఞపూర్వకముగా హెచ్చరించుచున్నాను. 2థెస్స 3:10-12.

సంఘమునకు వెలుపటి వారి యెడల మర్యాదగా నడుచుకొనుచు, మీకేమియు కొదువ లేకుండునట్లు మేము మీకు ఆజ్ఞాపించిన ప్రకారము మీరు పరుల జోలికి పోక మీ సొంత కార్యములను జరుపుకొనుటయందును ఆశకలిగియుండవలెనని మిమ్మును హెచ్చరించుచున్నాను. 1థెస్స 4:12.

ప్రతి ఒక్కరు పని చేయువారుగా ఉండాలి, ఏ కష్టము చేసినను లాభమే కలుగును. వట్టి మాటలు లేమిడికి కారణము దినమంతా కూర్చొని ఊరకనే మాట్లాడితే ఏమి లాభము. రూతు అయితే దినమంతా పని చేస్తూనే ఉంది. చాలా కష్టపడి స్త్రీలు పని చేయవచ్చా? చేయకూడదా? ఈ విషయంలో చాలా బేదాభిప్రాయములు ఉన్నవి.

పూర్వకాలము పశు సంపదనే వారి ఆస్తి. లేయా, రాహేలు తమ మందను కాచేవారు. మిద్యాను యాజకుని ఏడుగురు కుమార్తెలు మందలను మేపేవారు. ఐగుప్తు స్త్రీలు మంత్రసాని పని చేసేవారు. దెబోరా న్యాయాధిపతిగా ఉండేది. కుటుంబ పరిస్థితులను బట్టి, ఆర్థిక పరిస్థితులను బట్టి, అవసరతలను బట్టి

పనులు చేయవలెనో లేదో ఎవరికి వారే నిర్ణయించుకోవచ్చు.

రూతు నయోమి ఉన్న ఆ చిన్న కుటుంబములో పని చేయకపోతే నడవదు. నయోమి కుటుంబము 10 సంవత్సరాలకు పైగా బెత్లహేము వదిలి మోయాబుకు వెళ్ళారు. తిరిగి బెత్లహేముకు వచ్చిన ఆ ఇరువురికి అస్సలు ఆధారమే లేదు. ఆదాయము లేదు. ఈ విషయం రూతుకు బాగా తెలుసు. అందుకే కష్టపడి పనిచేసి పోషణ గడుపుకోవాలి అని నిర్ణయించుకొన్నది. రూతు విరామము విశ్రాంతి లేకుండ పని చేసినది.

ఎద్దులు లేని చోట గాదె యందు ధాన్యముండదు.

ఎద్దుల బలము చేత విస్తారముగా వచ్చుబడి కలుగును. సామెతలు 14:4

ఎద్దులు బరువులు మోస్తాయి, ఎద్దుల బండి నడుపుతాయి, రెండు ఎద్దుల బండి, ఒంటెద్దు బండి మనకు కనబడుతుంటాయి. చాలా కష్టపడి పని చేసే వారిని ఎద్దులా పని చేస్తాడు అని అంటుంటారు. ఎద్దు పనికి సాదృశ్యము అనగా కష్టపడి పని చేసేవారి దగ్గర ధాన్యము సమృద్ధిగా ఉంటుంది. ఎవరైతే పని చేయకుండ సోమరిగా ఉంటారో వారి బ్రతుకులు చాలా దరిద్రంగా ఉ ంటాయి. ఎన్ని రోజులైనా పైకి రారు. అభివృద్ధి చెందరు అరౌనా తన నలుగురు కుమారులతో కూడా పొలములో పని చేయుచున్నాడు. గోదుమలు దుల్లగొట్టుచున్నాడు. పగలు ఎండకును, రాత్రి మంచుకును నేను క్షీణించి పోతిని. నిద్ర నా కన్నులకు దూరమాయెను. యాకోబు తన మామకు 20 సం॥ కొలువు చేసెను. దేవుడు నా ప్రయాసమును నా చేతుల కష్టమును చూచి యున్నాడని యాకోబు తన మామయైన లాబానుతో అంటున్నాడు.

కష్టము చేయువాని ఆకలి వాని కొరకు వానిచేత కష్టము చేయించును. వాని కడుపు వానిని తొందరపెట్టును. సామెతలు16:26.

కష్టపడి పని చేసేవారికి ఆరోగ్యము, నిద్ర, ఐశ్వర్యము అన్ని ఫ్రీ.

రూతు కష్టపడి పని చేసి అన్ని పొందుకున్నది.

# 12. ఒక మంచి అత్త నయోమి



ఇప్పటి వరకు రూతు సుగుణాల గురించే తెలుసుకోల్గినాము ఒక కోడలుగా ఎలా ఉండాలి అనే విషయలే మనము చదివాము. ఏ కోణంలో చూసినా రూతు సుగుణాలు గలది గాని, ఆమె వెనుక ఆదారంగా నిలిచిన వ్యక్తి నయోమి రూతు కేవలము దేవున్ని ఎరిగి బ్రతుకుతున్నా తన మానసిక ధైర్యం, తన ప్రోత్సాహం అంతా తన అత్తయైన నయోమిదే. నయోమి అనగా మధురము అని అర్థం. గాని జీవితం చూస్తే మాత్రము అన్ని చేదైనవే అందుకే తనను "మారా" (మారా అనగా చేదు) అని పిలువుమని చెప్పుచున్నది. భర్త లేడు. కుమారులు లేరు. వృద్ధాప్యము ముసలిదానను అని తానే చెప్పుకుంటున్నది. కోడండ్ల విషయములో ఆమె ప్రవర్తన చెప్పుకోతగినది. తన కోడండ్రను ఎప్పుడు సంబోధించినా నా కుమార్తెలారా అని సంభోదించేది. విధవరాండ్రయిన తన కోడళ్ళు జీవించినంత కాలము ఒంటరిగా ఉండకూడదని ఆలోచిస్తున్నది. మంచి సలహాలు చెప్పుచున్నది. మీ తల్లిదండ్రుల యొద్దకు తిరిగి

వెళ్ళి పెండ్లి చేసుకొని సంతోషంగా ఉండుమని సలహా చెప్పుచున్నది. మీరు నా యెడల దయ చూపినారని మెచ్చుకుంటున్నది. యెహోవా మీ యెడల దయచూపును గాక అని దీవిస్తున్నది. ఎంత మంచి అత్త కదా. అంతే కాదు ఓర్పా వెళ్ళి పోయిన తరువాత నీవు కూడా వెల్లుమని చెప్పుచున్నది. రూతు చేసిన విషయములన్ని (తన అత్తకు చేసినదంతయు బోయాజుకు తెలిసినదని చెప్పుచున్నాడు) అనగా రూతు గురించి తన అత్త మంచి సాక్షము చెప్పుచున్నది. కోడలు గురించి అత్తలు, అత్తల గురించి కోడండ్లు సాక్షమిస్తేనే అది నమ్మదగినది. దేవునికి మహిమకరంగా ఉంటుంది. రూతు పని దగ్గర నుండి రాగానే నేడు నీవెక్కడ ఏరుకుంటివి? ఎక్కడ పని చేసితివి? నీ యందు లక్షముంచినవాడు దీవింపబడును గాకా! అని మాట్లాడుచున్నది. ఆ మాటలు వినగానే బహుశా రూతు అలసట అంతా తీరిపోయి ఉండొచ్చు. నయోమి నోట అన్ని ఆశీర్వచనాలే గాని, శాప వచనాలు లేవు. బోయాజు దగ్గర పని చేశానని రూతు చెప్పగానే అతడు యెహోవా చేత ఆశీర్వదింపబడునుగాకా! అని పలుకుచున్నది. రూతుకు నయోమికి దాపరికమేమి లేదు. చాలా యదార్థంగా మాట్లాడుకుంటున్నారు.

ఆమె అత్తయైన నయోమి నా కుమారీ, నీకు మేలు కలుగునట్లు నేను నీ కొరకు విశ్రాంతి విచారింపలసిన దానను గదా! అని అనెను. రూతు 3:1

నయోమి తన కోడలు క్షేమము, భవిష్యత్తుకోరి మాట్లాడుచున్నది తన కోడలు బాగోగుల గురించి మాట్లాడుచున్నది. కోడలు మేలు కోరుచున్నది. అంతేకాదు బోయజు మనకు సమీప బంధువు అని చెప్పుచున్నది బోయజు కళ్ళములో యవలు తూర్పార బట్టింప బోవుచున్నాడు అని చెప్పి రూతు ఏలాగు సిద్ధపడవలెనోఅని సిద్ధపాటు గురించి చెప్పుచున్నది. తన కోడలు జీవితము తిరిగి వికసించాలని

తన కోడలు సంతోషంగా ఉండాలని కోడలు ముఖములో సంతోషము చూడాలని నయోమి యొక్క తపన రూతు కళ్ళముకువెళ్ళి వచ్చిన తరువాత నీ పని యెట్లు జరిగినదని అడుగుచున్నది. రూతు బోయజు వివాహము జరుగగానే నయోమి మరల మధురముగా మారిపోయినది. బోయాజు రూతులకు కుమారుడు కలుగగానే ఆ బిడ్డను తీసుకొని కౌగిట నుంచుకొని వానికి దాదీగా మారిపోయినది నయోమి. ఎంత మంచి అత్త నయోమి. అత్త స్థానానికి న్యాయం చేకూర్చినది. ఈ పుస్తకము చదువుచున్న అత్తలందరు నయోమివలె ఉందురు గాక!

మీ కోడండ్రను అర్థము చేసుకుంటున్నారా? ఆదరిస్తున్నారా? ప్రేమిస్తున్నారా? వారి క్షేమము కోరుతున్నారా? వారి బిడ్డలకు దాదిగా ఉన్నారా? వారి బిడ్డలను కౌగిటిలో ఉంచుకొని ప్రేమను పంచుచున్నారా? ఇవేవి కూడా అనుభవం లేకుండ చెప్పుట లేదు. ఆచరణలో పెట్టుకొనే అనుభవముతో ధైర్యంగా చెప్పుచున్నాను. ప్రభువు మహా కృపను బట్టి ఒక అమ్మమ్మగా, నాయనమ్మగా నా బాధ్యతలను నెరవేర్చే కృపను దేవుడు నాకిచ్చుచున్నాడు. ప్రభువు నాకు ఐదుగురు మనుమలను, నలుగురు మనుమరాండ్రను ఇచ్చాడు. మనము ఆచరించే దేవుని బిడ్డలుగా ఉండాలనేదే దేవుని ఉద్ధేశ్యము కొన్ని సార్లు కోడండ్లు అర్థం చేసుకోకపోవచ్చు కొన్ని సార్లు అత్తలు అర్థం చేసుకోకపోవచ్చు ఎవరికి వారే మంచి మనసాక్షి కలిగి యుండాలి. దేవుని యెదుట క్రీస్తు న్యాయ పీఠము యెదుట మనమందరము నిలువ వలసి ఉంటుంది. ఈ రోజుల్లో చాలా కుటుంబాలలో ఇదే అసలైన గొడవ. ఐక్యత ఉన్న దగ్గర ఆశీర్వాదము ఉంటుంది. ప్రేమ ఎప్పుడు ఓడిపోదు. ప్రేమతో, దేవుని భయంతో ప్రతి సమస్య మనము జయించగలము. ఈ నాటి కుటుంబాలకు నయోమి రూతు మార్గదర్శకం ఎవరి పరిధిలో వారు ఉంటే సమస్యలను జయించవచ్చు. ఒకరి ఇష్టాన్ని మరొకరి మీద బలవంతంగా రుద్దకుండ అన్ని విషయాలు వివరంగా అర్థం అయ్యే విధంగా వివరిస్తే కలహాలు రాకుండా చూచుకుంటే, ఒకవేళ

వచ్చినా వెంటనే మర్చిపోయే చిన్న పిల్లల మనస్థత్వం ఉంటే, సమాదానాన్ని పెంచుకొనుటకు ప్రయాస పడితే దేవునికి మహిమ మనకు ఆశీర్వాదం. దేవుడు మనలను దీవించునుగాక. ఆమెన్

బైబిలు గ్రంథము ఏక పక్షంగా ఎప్పుడు చెప్పదు. ఎవరికి బోధించేది వారికి బోధిస్తుంది. (ఒక వైపు మాత్రమే కాదు) అత్తకు బోధిస్తుంది, కోడలుకు బోధిస్తుంది. భార్యకు బోధిస్తుంది, భర్తకు బోధిస్తుంది, తల్లిదండ్రులకు బోధిస్తుంది. పిల్లలకు బోధిస్తుంది, ఎవరికి దేవుడు ఏది చెప్పుచున్నాడో అది మనము తీసుకోవాలి.

ఉదా॥ భర్తలారా మీ భార్యలను ప్రేమించుడి అని ప్రభువు సెలవిచ్చాడు గనుక ప్రేమిస్తే సరిపోతుంది.

భార్యలారా మీ భర్తలకు లోబడి యుండుడి అని ప్రభువు సెలవిచ్చాడు గనుక లోబడితే సరిపోతుంది. ఎవరికి వారే నిర్ణయించుకోవాలి గాని భార్య భర్త దగ్గరకు వెళ్ళి ఆ వాక్యాన్ని చెప్పడం, భర్త భార్య దగ్గరకు వెళ్ళి ఆ వాక్యాన్ని చెప్పి గొడవ పడడం కాదు. ఎవరికి వారే వాక్యాన్ని పాటించాలి. నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించుము అని చెప్పిన దేవుడే నీ పొరుగువానిది ఏదియు ఆశింపకూడదు అని చెప్పాడు.

పిల్లలారా మీ తల్లిదండ్రులకు లోబడి ఉండుమని చెప్పిన దేవుడే మీ పిల్లలకు కోపము రేపకూడదని చెప్పాడు.

వాక్యం ఎదుటి వారికి చెప్పడం కంటే మనకు మనము బోధించుకోవడం మంచిది. గైకొనక బోధిస్తే పరలోకంలో అల్పులము అయిపోతాము అని మత్తయి 5:19లో దేవుడు సెలవిస్తున్నాడు గనుక గైకొని ఎదుటి వారికి చెప్పాలి. పరలోక రాజ్యములో గొప్పవారముగా ఉండాలంటే వాక్యమును గైకొనువారమై యుండాలి. దేవుని త్రాసులో మనలను తూచినపుడు వాక్యం అనే కొలమానముతోనే తూచబడుతాము. దేవుని త్రాసులో తేలిపోకుండా ఉండే భాగ్యాన్ని అత్తలకు, కొడండ్రకు దేవుడు దయ చేయును గాక.

# 13. బోయాజు కళ్ళము దగ్గరికి వెళ్ళిన రూతు



బోయాజు కళ్ళములోనికి వెల్లిన రూతు సిద్ధపాటుతో వెల్లినది. తన అత్త సెలవిచ్చిన ప్రకారము వెళ్ళినది.

నీవు స్నానము చేసి తైలము రాసుకొని నీ బట్టలు వేసుకొని ఆ కళ్ళమునకు వెళ్ళుము అతడు అన్న పానములు పుచ్చుకొనుట చాలించు వరకు నీవు అతనికి మరుగై యుండుము అతడు పండుకొనిన తరువాత అతడు పండుకొనిన స్థలము గుర్తెరిగి లోపలికి పోయి అతని కాళ్ళమీద నున్న బట్టను తీసి పండుకొనవలెను. నీవు చేయవలసిన దానిని అతడు నీకు తెలియజేయును. రూతు 3:3, 4.

యజమానుడైన బోయజు దగ్గరికి వెళ్ళినపుడు సిద్ధపాటుతో వెల్లాలి. సిద్దపాటుకు ముందు స్నానము చేయాలి. మలినం కడిగేసుకోవాలి. శుభ్రంగా, పరిశుద్ధంగా ఉండాలి. పరిగె ఏరుకునేటపుడు ఇంతగా సిద్దపడనవసరము లేదు గాని కళ్ళములోనికి బోయజు దగ్గరికి వెళ్ళాలంటే మాత్రము సిద్దపాటు అవసరము.

నీ దేవుని సన్నిధిని కనబడుటకు నీవు సిద్ధపడుము. ఆమోసు 4:12

తైలము రాసుకోవాలి, మంచి బట్టలు కట్టుకోవాలి, నీ తలకు నూనె తక్కువ చేయకూడదు ప్రసంగి 9:8

యోసేపు చెరసాల నుండి ఫరో దగ్గరికి వచ్చినపుడు మంచి బట్టలు కటుకొని ఆదికాండము 41::14

శరీర మాలిన్యము తొలగించుకొనుటకు సువాసన కలిగిన సబ్బులు వినియోగిస్తుంటాము. మురికిని తొలగించుకుంటాము. అలాగే ఆత్మను శుద్ధి చేసుకొవాలంటే వాక్యమనే సబ్బు కావాలి. అందుకే కీర్తనా కారుడైన దావీదు ఇలా ప్రార్థన చేస్తున్నాడు.

నేను పవిత్రుడనగునట్లు హిస్సోపుతో నా పాపమును పరిహరింపుము, హిమము కంటే నేను తెల్లగా ఉండునట్లు నీవు నన్ను కడుగుము. కీర్తన 51:7 హిస్సోపు అనగా గోడలోనుండి మొలిచే తీగ మొక్క 1రాజులు 4:33

పూర్వకాలము స్నానానికి తీగలాంటి ఈ చెట్టును వాడేవారు అందుకే దావీదు హిస్సోపుతో కడుగుమని చెప్పుచున్నాడు.

బోయాజు ప్రభువైన యేసు క్రీస్తుకు సాదృశ్యము, రూతు సంఘమునకు సాదృశ్యము, స్నానము బాప్తీస్మమునకు సాదృశ్యము. రూతు స్నానము చేసుకొని బోయాజు దగ్గరకు వెళ్ళినది. నూనె ప్రార్థనకు పరిశుద్ధాత్మకు సాదృశ్యము. మంచి బట్టలు అనగా బైబిలులో రక్షణ వస్త్రము, నీతి వస్త్రము, ప్రశస్త వస్త్రము, ఉల్లాస వస్త్రము, పెండ్లి వస్త్రము, దీనమనస్సు అనే వస్త్రము, రకరకాల వస్త్రముల గురించి వివరించబడింది. అందుకే మంచి బట్టలు కట్టుకొని వెళ్ళాలి.

అటువలే క్రీస్తు కూడా సంఘమును ప్రేమించి, అది కళంకమైనను, ముడతయైనను అట్టిది మరి యేదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్ధోషమైనదిగాను, మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట

దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదక స్నానము చేత, దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దాని కొరకు తన్ను తాను అప్పగించుకొనెను. ఎఫెసి 5:27.

బోయాజు దగ్గరికి వెల్లిన రూతు స్నానము చేసి తలకు నూనె రాసుకొని, వస్త్రములు ధరించుకొని సిద్ధపడినది. అటువలెనే దేవుని బిడ్డలు బాప్తీస్మము తీసుకొని ప్రార్థనతోను, పరిశుద్దాత్మతోను క్రీస్తును ఎదుర్కొన వలసి యున్నదని గ్రహించి జీవించవలెను. ప్రతి దినము మనలను మనమే ఆత్మ సహాయంతో సిద్దపరచుకోవాలి. రూతు బొయాజు పాదాల దగ్గర ఉన్నట్టుగానే, దేవుని బిడ్డలు ఎల్లప్పుడు దేవుని పాదాలు ఆశ్రయించాలి. రూతు నేను నీ దాసురాలను అని చెప్పుచున్నది. రూతు 3:9.

# 14. యోగ్యురాలు



అతడు - నా కుమారీ, యెహోవా చేత నీవు దీవెన నొందిన దానవు, కొద్దివారినే గాని, గొప్పవారినే గాని, యవ్వనస్థులను నీవు వెంబడించక యుండుట వలన నీ మునుపటి సత్ ప్రవర్తన కంటే వెనుకటి సత్ప్రవర్తన మరి యెక్కువైనది. కాబట్టి నాకుమారీ, భయపడకుము నీవు చెప్పినదంతయు నీకు చేసెదను. నీవు యోగ్యురాలవని నా జనులందరు ఎరుగుదురు. రూతు 3:11

రూతు చాలా సత్ప్రవర్తన కలది. తన ప్రవర్తనను చాలా కాపాడుకొన్నది. ఎవరివైపు ఎప్పుడు చూడలేదు. నిందించుటకు ఎవ్వరికి అవకాశమివ్వలేదు. ఏ కోణంలో చూసినా సుబుద్ధిగల మాటలోను, చూపులోను, పనిలోను, ప్రవర్తనలోను, అలంకరణలోను, ఏవిషయంలో కూడ తప్పు పట్టలేనంత జాగ్రత్తగా తన్ను తాను కాపాడుకొన్నది. ఈనాటి పిల్లలకు మాదిరిగా నిలిచింది.

నీ యవ్వనమును బట్టి ఎవడును నిన్ను తృణీకరించనీయకుము గాని మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను, విశ్వాసులకు మాదిరిగా ఉండుము. 1తిమోతి 4:

అను దేవుని వాక్యమును రూతు తూచ తప్పకుండా పాటించింది. యోగ్యురాలు అనగా అన్ని అర్హతలు కలిగినది. ఆ సంగతి జనులందరికి తెలుసు.

ఇలాంటి ప్రవర్తన కలిగినవారు ఈ రోజుల్లో ఎంతమంది ఉన్నారు. ఇలాంటి ప్రవర్తన లేక ఎన్నో కుటుంబములు కూలిపోవుచున్నవి. సెల్‌ఫోనులో గంటల కొద్ది మాట్లాడుతూ ఎవరితో మాట్లాడుతున్నామో తెలియకుండా, ఎవరితో మాట్లాడుతున్నామో అర్థము కాకుండా ముఖమునకు ముసుగు కప్పుకొని, క్రమము లేకుండా ఉంటు భర్తలకు ఇష్టము లేని వారితో మాటలు, పరిచయాలు పెంచుకొంటు విచ్చల విడిగా దేవుని భయము లేకుండా బ్రతికితే కుటుంబములు ఎలా స్థిరపడును. దేవునికి ఒక క్రమమున్నది. ఆ క్రమమును రూతులో చూడగలము. అందుకే యోగ్యురాలుగా ఎంచబడింది.

ఈనాడు ఇలాంటి ప్రార్థన విన్నపములే చాలా మంది ఇస్తున్నారు. మా పిల్లల కుటుంబాలు స్థిరపడాలని కన్నీరు పెట్టుకునేవారు అనేకమంది ఉన్నారు గనుక ప్రియమైన దేవుని బిడ్డలారా, తల్లులారా, మన పిల్లలను చక్కని ఉపదేశములోను, క్రమములోను పెంచవలెను అనే బాధ్యత దేవుడు మనకిచ్చాడని మరువకూడదు. రూతు మోయాబు దేశస్తురాలైనా, ఆమె దేవుని క్రమములో పెరిగినది. అందుకే ఆమె యోగ్యురాలని అందరికి తెలిసినది. కొంత మంది నా భర్తకు నేను నాకు నా భర్త ఉంటే చాలు అన్నట్లుగా ఉంటారు. కాని రూతు యోగ్యురాలు అని జనులందరు తెలుసుకునే విధంగా ప్రవర్తించింది. ఇంట, బయట మంచి సాక్షము పొందుకోవాలి.

నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము సామె 3:6

దయను, సత్యమును ఎన్నడును నిన్ను విడచిపోనీయకుము, .. అప్పుడు దేవుని దృష్టి యందును మానవుల దృష్టియందును నీవు

దయనొంది మంచివాడవని అనిపించుకొందువు. సామెతలు 3:3

మరియు చనిపోయిన వారి పేరిట అతని స్వాస్థ్యము స్థిరపరచునట్లును చనిపోయినవారి పేర్లు అతని సహోదరులలో నుండియు, అతని స్థలము యొక్క ద్వారము నుండియు కొట్టి వేయబడక యుండునట్లును నేను మహ్లోను భార్యయైన రూతను మోయాబీయురాలిని సంపాదించుకొని పెండ్లి చేసుకొనుచున్నాను. దీనికి మీరు ఈ దినమున సాక్షులైయున్నారని పెద్దలతోను, ప్రజలందరితోను చెప్పెను. రూతు 4:10

ఈ రీతిగా క్రమమైన పద్ధతిలో బోయజు రూతును పెండ్లి చేసుకొనెను.

యోగ్యురాలు తన పెనిమిటికి కిరీటము. సామెతలు 12:4

# 15. యేసు క్రీస్తు వంశావళిలోకి వచ్చిన రూతు



యెహోవా నీ ఇంటికి వచ్చిన ఆ స్త్రీని ఇశ్రాయేలీయుల వంశమును వర్థిల్లచేసిన రాహేలునును పోలిన దానిగాను, లేయాను పోలిన దానిగాను చేయును గాక.

రూతు 4:12

కాబట్టి బోయాజు రూతును పెండ్లి చేసికొని ఆమె యొద్దకు పోయినపుడు యెహోవా ఆమె గర్భవతి అగునట్లు అనుగ్రహించెను గనుక ఆమె కుమారుని కనెను. రూతు 4:13

అతనికి ఓబేదు అని పేరు పెట్టిరి. అతడు దావీదునకు తండ్రియైన యెష్షయి యొక్క తండ్రి. రూతు 4:17

కేవలము ఎండిపోయిన రూతు, మోడుబారిన రూతు, ఇంతగా ఆశీర్వదింపబ డుటకు కారణము?

భర్త లేడు, సంతానము లేదు, శాపగ్రస్తమైన వంశము అత్త తప్ప నా అనే వారు లేరు. తనకున్నదల్లా మంచి ప్రవర్తన పని చేసే

చేతులు, యథార్థమైన భక్తి. ఈ సుగుణాలు ఎవరు కలిగి ఉన్నా దేవుడు తప్పక దీవిస్తాడు. రూతును దేవుడు ఆశీర్వదించాడు. కూడివచ్చిన స్త్రీలందరు రూతును మెచ్చుకొన్నారు.

రూతు ఏడుగురు కుమారుల కంటే ఎక్కువ. రూతు 4:

వంశవృక్షమును వర్ధిల్లచేసిన స్త్రీ. ఏ పొలములో పరిగె ఏరుకున్నదో, దానికి ఆమె ఇప్పుడు యజమానురాలు. రూతును బట్టి నయోమికి బంధువులు కలిగారు. దేవునికి మహిమ కలిగినది. రూతు కుమారుడు నయోమికి ముసలితనమందు పోషకుడయ్యాడు

అన్నిటికంటే గొప్ప ఆశీర్వాదము రూతు క్రీస్తు వంశావళిలోకి వచ్చినది.

మత్తయి సువార్త 1వ అధ్యాయంలో అబ్రహాము మొదలుకొని యేసు క్రీస్తు వరకు 42 తరముల వంశ వృక్షము వ్రాయబడియున్నది.

అందులో కేవము ఐదుగురు స్త్రీలను మాత్రమే ఉదహరించాడు. తామారు, రాహాబు, రూతు, ఊరియా భార్యగా ఉండిన ఆమె (పేరు రాయబడలేదు), మరియ. ఈ ఐదుగురు స్త్రీలు మాత్రమే క్రీస్తు వంశావళిలోకి చేర్చబడుట ఎంతో గొప్ప విషయము.

అబ్రాహాము శారానందు, ఇస్సాకు రిబ్కా నందు అని వ్రాయబడలేదు గాని పైన ఉదహరించబడిన ఐదుగురు స్త్రీలు కూడా చాలా ప్రతికూల పరిస్థితులలో నుండి వచ్చిన వారే ఇందులో రూతు చేర్చబడుట ఎంత సంతోషకరము.

నయస్సోను శల్మానును కనెను, శల్మాను రాహాబునందు బోయాజును కనెను, బోయాజు రూతునందు ఓబెదును కనెను. ఓబేదు యెష్షయిని కనెను, యెష్షయి రాజైన దావీదును కనెను. మత్తయి 1:5

రూతును చెయ్యి పట్టి నడిపించిన దేవుడు ఎవ్వరినయినా నడిపించగలడు. దేవుడు నమ్మదగినవాడు. ఆయన ఎన్నడును మాట తప్పనివాడు. మాట తప్పని దేవుని దగ్గర మాట తప్పని జీవితము

జీవిద్దాము.

నిన్ను ఏ మాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనయే చెప్పెను గదా. కాబట్టి ప్రభువు నాకు సహాయకుడు, నేను భయపడను, నరమాత్రుడు నాకేమి చేయగలడు? అని మంచి ధైర్యముతో చెప్పగలవారమైయున్నాము.

హెబ్రీ 13:5, 6

సమస్యలను బట్టి ఎవరు కృంగిపోకూడదు. కృంగిన వారిని లేవనెత్తే దేవుడు, పడిపోయిన వారిని ఉద్ధరించే దేవుడు.

రూతును దీవించిన దేవుడు నిన్ను దీవించును గాక!

# ముగింపు

రూతు మొదటి అధ్యాయంలో బెత్లహేము అను ఊరిలోనికి వచ్చినది
రెండవ అధ్యాయంలో బోయాజు పొలములోనికి వచ్చినది
మూడవ అధ్యాయంలో కళ్ళములోనికి వచ్చినది
నాలుగవ అధ్యాయంలో కళ్యాణములోనికి వచ్చినది
మత్తయి సువార్త మొదటి అద్యాయంలో
రూతు క్రీస్తు వంశావళిలోనికి వచ్చినది.
ఈ రీతిగా రూతు అంచలంచలుగా వర్థిల్లినది.

నీవు జాగ్రత్తగా దేవుని వెదకిన యెడల, సర్వశక్తుడగు దేవుని బతిమాలుకొనిన యెడల, నీవు పవిత్రుడవై యధార్థవంతుడవైనయెడల నిశ్చయముగా ఆయన నీయందు శ్రద్ధ నిలిపి నీ నీతికి తగినట్లుగా నీ నివాస స్థలమును వర్థిల్లజేయును. అపుడు నీ స్థితి కొద్దిగా ఉండినను నీవు తుదకు మహాభివృద్ధి పొందుదువు. యోబు 8:5-7

రూతును దీవించిన దేవుడు వాక్యానుసారముగా జీవించే ప్రతి ఒక్కరిని దీవించగలడు.

గ్రంథకర్త

# సిస్టర్ రూతు జెర్మియ



**Sis. RUTH JERMIAH**

**Berachah Believeris Church**

Founder & President

రూత్ జెర్మియాగారు దేవుని పిలుపుకు సమర్పించుకొని 2008వ సంవత్సరము బెరాకా బిలీవర్స్ చర్చి స్థాపించి సంపూర్ణ సేవలో ఉన్నారు. వాక్యం ద్వారాను, కలల ద్వారాను, ప్రవచనము ద్వారాను దేవుడు తన సేవకు పిలుచుకున్నారు. ముగ్గురు దైవజనులు వీరి గురించి ప్రవచించారు.

1. నీ బిడ్డల భవిష్యత్తు నేను చూచుకుంటాను.
2. నిన్ను అవమానపరచిన వ్యక్తుల ముందు నేను నిన్ను ఘన పరచబోవుచున్నాను.
3. దేశ విదేశాలలో దేవుడు నిన్ను వాడుకోబోతున్నాడు అని ఈ మూడు విషయాలు ప్రవచన రీతిగా దేవుడు వీరి గురించి మాట్లాడినారు.

**Dear Sister** *"All ready you have a vision. God will give you gifts of Grace. Group of People fallow you God will honour you"* అని దైవజనులు ప్రవచించారు. దేవుడు తన దాసురాలు విషయమిచ్చిన ప్రవచనము నెరవేర్చినారు. 2008వ సంవత్సరము నుండి దేవుడు వీరిని India లోను America లోను తన పరిచర్యలో వాడు కొనుచున్నారు. దేవుడు తన కృపా వరములనిచ్చి అనేక స్థలములలో వాడు కొనుచున్నారు. ప్రతి ఆదివారము ఉదయ, సాయంకాలములో B.B.C. లో ఆరాధనలు జరుగును.

వీరి కొరకు, వీరి కుటుంబము కొరకు, వీరి పరిచర్య కొరకు ప్రార్థించగలరు. 1999వ సంవత్సరము తన భర్తగారిని ప్రభువు పిలుచుకున్నప్పుడు ఇద్దరు కుమార్తెలు, ముగ్గురు కుమారులతో ఒంటరిగా మిగిలిపోయిన సందర్భములో దేవుడే వీరికి సర్వమై నిలిచి ఆశీర్వదించారు. దేవునికే మహిమ కలుగును గాక. ఇంకా కొన్ని పుస్తకములు ముద్రణలో ఉన్నవి. త్వరలో ముద్రించుటకు ప్రార్థించగలరు.

# రైతు జీవితము

## ఆత్మీయ సత్యాలు



# రూతు జీవితము

## ఆత్మీయ సత్యాలు

గ్రంథ కర్త

సిస్టర్. రూతు జెర్మియా

సేకరణ

సిస్టర్. గ్రేస్ విజయ









# విషయసూచిక


| | |
|---|---|
| మంచి మాట | 6 |
| రూతు పరిచయము | 7 |
| విధవరాలు, గొడ్రాలు | 15 |
| అత్తను హత్తుకొనిన రూతు | 20 |
| రూతు నిర్ణయము - విధేయత | 27 |
| రూతు నిర్ణయము-వినయముగా విధేయత కలిగి జీవించుట | 33 |
| రూతు వినయము బోయజు దయను పొందు ధన్యత కలిగించినది | 42 |
| రూతు మాటలు కాక క్రియలు చేసిన స్త్రీ | 49 |
| రూతు దేవుని రెక్కల నీడను ఆశ్రయించినది | 57 |
| రూతు తన పరిస్థితుల పరిమితిని తెలుసుకొనిన స్త్రీ | 63 |
| రూతు ప్రేమ కనికరం కలిగిన స్త్రీ | 69 |
| రూతు కష్టజీవి, బాధ్యత కలిగి శ్రద్ధగా పని చేయు స్త్రీ | 74 |
| రూతు బోయజును కలిసికొనుటకు ఉత్తతమమైన సిద్ధపాటు | 80 |
| రూతు బోయజుపాదములను చేరుట | 88 |
| రూతు ఆత్మీయ బలం కలిగి ధైర్య సాహసాలు గల స్త్రీ | 95 |
| రూతు యోగ్యురాలైన స్త్రీ | 103 |
| విమోచకుడైన క్రీస్తు వంశావళిలో చేరిన రూతు | 110 |

# మంచి మాట

ఈ పుస్తకము చదువుచున్న దేవుని బిడ్డలకు ప్రభువైన యేసు క్రీస్తు నామములో శుభములు.

నేను నీతో చెప్పిన మాటలన్నిటిని ఒక పుస్తకములో వ్రాసి ఉంచుకొనుమని యిర్మియా 30:2 లో దేవుడు చాలా సంవత్సరముల క్రితమే నాతో మాటలాడినను నేను రాయలేక పోయాను. ఈ సమయములో పుస్తకము వ్రాయుటకు దేవుడు నాకిచ్చిన తరుణమును బట్టి దేవునికి స్తోత్రములు.

2008 సంవత్సరము నుండి దేవుడు నన్ను అమెరికాలో తన పరిచర్యలో వాడుకొనుచున్నాడు. సెప్టెంబరు 15వ తేది 2015లో నేను మరల అమెరికాకు వెళ్ళినాను. యేసయ్య ప్రేయర్ సెల్ నడిపిస్తున్న శ్రీమతి శ్రీదేవి శ్రీనివాస్‌గారు దేవుడు తనతో మాట్లాడిన కారణమున నన్ను సోమవారం నుండి శుక్రవారం వరకు ఉందయం 9గంటలకు జరిగే ప్రేయర్ సెల్‌లో దేవుని వాక్యాన్ని అందించమని కోరినారు. అనేక మంది ఈ ప్రేయర్ సెల్‌లో చేరుతూ ఆద్యాత్మికంగా బలపడుతూ ఉన్నారు. 2015 సెప్టెంబరు 17వ తేది నుండి అక్టోబరు 23వ తేది వరకు అబ్రహాము గురించి 26 రోజులు ప్రసంగించాను. తర్వాత అక్టోబరు 26వ తేది నుండి నవంబరు 16వ తేది వరకు రూతు గురించి ధ్యానించాము. విన్నవారందరు ఇది పుస్తక రూపంలో ముద్రించుట ద్వారా అనేకులకు మేలు కలుగుతుందని పట్టుబట్టారు. రూతు గురించి 4 అద్యాయములు బైబిలులో ఉన్నవి అని మాత్రమే మాకు తెలుసు ఇంత విపులంగా మాకు తెలియదు, కుటుంబ జీవితములకు ఇది బాగుంటుందని, చాలా కుటుంబములు మేలు పొందుతాయని వారు అభిప్రాయ పడినారు. అన్ని విని ఇండియాకు వచ్చాను గాని నాకు ఉన్న కుటుంబ, సేవా బాధ్యతలను బట్టి వెంటనే వ్రాయుట మొదటు పెట్టలేకపోయాను గాని,

సహోదరి గ్రేస్ గంటా గారు పట్టు వదలక ఈ పుస్తక ముద్రణకు ప్రయాసపడి, ఖర్చు భరించి ప్రోత్సహించారు. వారికి హృదయపూర్వక వందనములు. ఈ పుస్తకము కొరకు మాత్రమే కాకుండా అనేకుల సాక్షములను

వెలికితీసి క్రైస్తవ లోకానికి అందిస్తున్న వీరి పుస్తక పరిచర్యను, ప్రయాసమును, వారి కుటుంబమును దేవుడు దీవించును గాక!

యేసయ్య ప్రేయర్ సెల్‌లో ప్రతి రోజు వాక్యం అందించుటకు అవకాశము కల్పించిన శ్రీమతి శ్రీదేవి శ్రీనివాస్‌గారిని, వారి కుటుంబమును దేవుడు దీవించును గాక!

అనుదినము యేసయ్య ప్రేయర్ సెల్‌లో వాక్యం విని దాని ప్రకారం జీవించే ప్రతి బిడ్డను, ఈ పుస్తకము చదువుచున్న దేవుని బిడ్డలందరిని దేవుడు దీవించును గాక!

డి.టి.పి మరియు ప్రింటింగ్ చేసిన బ్రదర్ మైఖేల్ దేవిడ్‌ను వారి కుటుంబమును వారి చేతి పనిని దేవుడు దీవించును గాక!

భాషా, పదజాలము, ముద్రణ లోపములు ఏవి ఉన్నా సహృదయముతో మన్నించి తెలియచేయగలరు.

ఇతర పుస్తకములు కూడా ముద్రణకు సిద్ధముగా ఉన్నవి త్వరలో ముద్రించబడుటకు ప్రార్థించగలరు.

“చిగిరించిన రూతు జీవితము” అను ఈ పుస్తకము వ్రాయుటకు కృప చూపిన దేవాది దేవునికే సమస్త ఘనత, మహిమ, ప్రభావము కలుగును గాక!

ప్రభువునందు మీ సహోదరి

**సిస్టర్ రూత్ జెర్మియ**

# రూతు పరిచయము :



బైబిలులో స్త్రీలను గూర్చి వ్రాయబడిన పేరులలో రూతు, ఎస్తేరు ఉన్నాయి. బైబిలు గ్రంథములో వ్రాయబడినట్లు ప్రతి పనికి దేవుడు వారి క్రియలను బట్టి ప్రతిఫలమిస్తాడని నమ్మాలి. రూతు 2:12

అబ్రహాము జీవితము గమనిస్తే అతడు కలహాలకు దూరంగా ఉండేవాడు. మన జీవితాల్లో చాలాసార్లు వ్యతిరేక పరిస్థితులు ఎదురవుతాయి. కుటుంబాలలో విభిన్న కలహాలు రావచ్చు. భార్య, భర్తలకు, అత్త కోడళ్ళకు, స్వకీయులకు కలహాలు సంభవించుట సామాన్యమే. అబ్రహాము బావులు త్రవ్వించాడు. ఇతరుల సౌకర్యము కొరకు శ్రమించాడు.

నీరు పోయువానికి నీరు పోయబడును ఔదార్యము గలవారు పుష్టి నొందెదరు. సామెతలు 11:25

మన జీవితాలు ఎల్లప్పుడూ ఇతరులకు ప్రయోజనకరంగా ఉండునట్లు జీవించాలి. కొన్ని సార్లు మనపేర్లు గురించి ఆలోచిస్తే మన తల్లిదండ్రులు మనకు ఆపేరు ఎందుకు పెట్టారని ప్రశ్నిస్తాము. నా పేరు రూతు గనుక నా

తల్లిదండ్రులు నాకు ఆపేరు ఎందుకు పెట్టారు. ఆమె జీవితం అంతా శ్రమలే కదా అని తలంచేదానను. యోబు గారు అనే దైవజనుని నేనెరుగుదును. ఆయన కూడ నావలె ఆయన తల్లిదండ్రులను ప్రశ్నించాడట. నాకెందుకు ఈ కష్టాలు రావాలి అన్నాడట. ఆయన రచించిన అద్భుత హస్తములు అనే పుస్తకములో చదివాను. మనము సృష్టికర్తను ప్రశ్నించవచ్చు అయితే జగత్తు పునాది వేయబడకమునుపే ఆయన మనలను ఏర్పరచుకొన్నాడు. మరియు ఎరుగును. ఎఫేసి 1:6

మన పేర్లు ఆయన దృష్టిలోనే ఉంటాయి. దేవుడు ప్రతివ్యక్తికి తగిన పేరు ఉంచుట ఆయన చిత్తములో ఉన్నది. నిజాయితీకి తగిన పేరు ఎన్నుకొంటారు. జోబుగారు ప్రిజన్ మినిస్ట్రీ చేసేవారు. రూతు జోబు పేర్లున్న వారము దేవుని సేవకు నేడు పరిమితం అయ్యాము. ఆయన చిత్తంలో ఉన్నామని నమ్మాము.

రూతు చరిత్రలో ఆమె ఔన్నత్యమును గూర్చి వివరించాలని ఆశిస్తున్నాను. మొదటి పాఠములో ఉపోద్ఘాతముగా వివరిస్తున్నాను. బైబిలులోని 66 గ్రంథములలో రూతు, ఎస్తేరు పేర్లు గలవు. ఎందరో స్త్రీల పేర్లు గల గ్రంథములో చెప్పుకోదగిన అర్హతలేని రూతు పేరు చేర్చబడినది. ఎండిపోయిన జీవితాలు, మోడుబారిన అనుభవములు గలవారిని, అర్హతలేనివారిని, ఎన్నిక లేనివారిని సమాజంలో ఎవరు గౌరవించరు. గిన్నీసు పుస్తకము చాలా ప్రసిద్ధిగలది గనుక ఆ పుస్తకములో పేరు ఉండాలని ఒక వ్యక్తి తన శరీరం నిండుగా తేనేటీగలను నింపుకొన్నాడు. కొందరు బరువు అధికంగా ఉండి నమోదు చేసుకొనేవారు. క్రొత్త పరికరములు సృష్టించి గుర్తింపు పొందేవారు కొందరు క్రొత్త మందు కనిపెట్టి గుర్తింపుకై తపించేవారి గురించి విన్నాను. పేపర్లలో చదివాను. మన ప్రాంతంలో కూడా చాలా మంది ప్రోగ్రాములలో ప్రముఖ పాత్ర వేదికపై ఇచ్చి గుర్తించుచున్నారా? నా పేరు చదివారా? పెండ్లి కార్డుపై నా పెద్దరికం నిలిపి నా పేరు ఉంచారా? అని తపించి గుర్తింపు కోరేవారుగా ఉంటారు. స్కూలు కార్యక్రములలో, జన్మ భూమి కార్యక్రమములలో, పచ్చదనం, పరిశుభ్రత వివరాల పేపర్లలో

ఫోటో చూపించి నేనున్నాను చూడండని గొప్పగా చెప్పుకొంటారు.

అయితే ప్రపంచం లో ప్రథమ స్థానము గల పరిశుద్ధ గ్రంథము బైబిలు సృష్టికర్త ప్రేరేపణచే వ్రాయబడిన గ్రంథము. విలువైన గ్రంథము. లోకము గతించినను నామాట గతించదని వ్రాయబడినది. దేవుని వాక్కులు సత్యమైనవి. ఆ దేవుడే కృపా సత్య సంపూర్ణుడుగా మన మధ్య నిలిచారు. దేవుని వాక్కు జుంటి తేనె ధారల కన్నా మధురమైనది. దేవుని వాక్యము విలువైన వెండి బంగారము కంటే శ్రేష్టమైనది. కోరదగినది. అట్టి శ్రేష్టమైన గ్రంథములో స్త్రీల పేరు వ్రాయబడుట గర్వకారణము. వివాహం అయిన స్త్రీ భర్తకు లోబడుట, వృద్ధాప్యంలో బిడ్డలకు లోబడాలని కొంత నిర్లక్ష్య భావంతో స్త్రీలను చిన్న చూపు చూచేవారున్నారు. అందుకే ఒక సామెత "ఆడదై పుట్టుట కంటే అడవిలో గాడిదై పుట్టుట మేలు" సృష్టికర్త తన సృష్టిలో మొదటి మానవుడైన ఆదాము తల నుండి హవ్వను సృష్టించలేదు. కిరీట స్థానములో ఉంచితే గర్వపడుతుందని, కాలి నుండి సృష్టించలేదు హీనంగా చూడబడకుండ అయితే ప్రక్కటెముక నుండి తీసి స్త్రీగా చేయుటలో సాటియైన సహకారిగా మాత్రమే ఉండాలని దేవుని కోరిక. దేవుని తలంపులన్ని గంభీరమైనవి. ఉత్తమమైనవి

"నీ భర్త నిన్ను ఏలును" అని హవ్వకు దేవుడు తెలిపాడు. ఆదికాండం 3వ అధ్యాయం

ఆది కాండం 1, 2 అధ్యాయాలలో వారిని ఫలించండి అని ఆశీర్వదించి సృష్టిని ఏలమని తెల్పిన దేవుడు ఆదాము హవ్వల పాపము ఆజ్ఞాతిక్రమము ఆధారంగా పురుషునికి ఆధిక్యత ఇవ్వబడింది. పురుషుడు ఏలుట ఆరంభమైనది. మరొక సందర్భములో రాజు నొద్దకు పిలిచినపుడు వష్తి పిలిచిన పిలుపు నిరాకరించగా, ప్రతి ఇంటిలో పురుషుడు యజమానునిగా ఉండాలని తెలియజేసాడు. స్త్రీలు అన్ని స్థలములలో ఆరాధించుటకు యోగ్యులు కాలేదు. కొన్ని వర్గములలో లేదా తెగలలో మరణించిన గృహము నుండి స్త్రీలు గడప దాటే అంత్యక్రియలకనుమతి పొందలేక పోయేవారు.

కొన్ని మత గ్రంథములు స్త్రీలు చదువరాదని నిషేధించువారు. ఈ రీతిగా అణగద్రొక్కబడిన స్త్రీలలో ఒక స్త్రీ రూతు గురించి గ్రంథము వ్రాయబడుట విశేషము.

రూతు గ్రంథములో రూతు, ఆమె అత్త నయోమి వివరాలు వ్రాయబడినవి. దేవునికి పక్షపాతము లేదు. కోడలు గురించి కూడ వివరించాడు. పరిశుద్ధ గ్రంథములో ప్రతి సంఘటన సవివరముగా వ్రాయబడియుండుట ప్రత్యేకత గలది. పాపమునకు శిక్ష పర్యవసానము వివరాలున్నాయి. రూతు పుస్తకముతో పాటుగా ఎస్తేరు గ్రంథము చేర్చబడింది. ఎన్నిక లేని అనాథ దిక్కులేని స్థితిలో బంధువైన మొర్దెకై పెంపకములో దీన స్థితి నుండి అంత:పుర జీవితానికి చేర్చబడిన రీతి వివరించబడినది. మారాను మధురముగా మార్చగల దేవుని అమృత హస్తమును గుర్తించగలము. రూతు 1,2 అధ్యాయములలో అకాల పరిస్థితులు తెలియజేయబడినా న్యాయాధి పతుల గ్రంథములో ఆ కాల పరిస్థితి వివరించబడింది. న్యాయాధి 2:16 ఆ కాలమున యెహోవా వారి కొరకు న్యాయాధిపతులను పుట్టించెను. ఆ రోజుల్లో ఇశ్రాయేలీయులంతా దేవునికి విరోధముగా పాపము చేసి దూరమయ్యారు. వారి కొరకు న్యాయాధిపతులను నియమించవలసి వచ్చింది. వీరు క్రియలలో మూర్ఖ ప్రవర్తనలో పూర్వీకుల కంటే చెడ్డవారు అయ్యారు. వారు దేవునిని మరచి ఇతర దేవతలను ఆరాధించేవారు, వారు శ్రమల పాలు అయ్యారు. వారు శ్రమలు, బాధలు భరించలేక మరల యెహోవా సన్నిధికి చేరి మొఱ్ఱ పెట్టారు. అప్పుడు వారికి న్యాయాధిపతులు అవసరమైనందున దేవుడే వారికి కొందరిని న్యాయాధిపతులుగా ఏర్పరచినాడు. ఆ రోజుల్లో కాలేబు తమ్ముడైన ఒత్నీయేలు ద్వారా ఇశ్రాయేలీయులను రక్షించాడు. అతడు కనజు యొక్క కుమారుడు 40 సంవత్సరములు న్యాయాధిపతిగా ఉన్నాడు. ఆ తరువాత మోయాబు రాజైన ఎగ్లోను ఎన్నుకొన్నాడు. ఆ తరువాత మరి ఇద్దరు న్యాయాధిపతులు వారి ధర్మాన్ని నిర్వహించారు. వారెవరనగా గేరా కుమారుడగు ఏహూదు.

ఈ రీతిగా 80 సంవత్సరములు అందరూ నిమ్మళముగా నుండగా ఒక స్త్రీ యైనను ప్రవక్తిగా దెబోరా న్యాయాధిపతిగా నియమించబడింది. ఆమె లప్పీదోతునకు న్యాయా 4వ అధ్యాయంలో దెబోరా సాహోసము దృఢ విశ్వాసముతో నిలిచిన రీతి వివరణ ఉన్నది. స్త్రీలు మాట్లాడరాదు మౌనంగా ఉండాలని పౌలు చెప్పాడు. చాలా మంది స్త్రీలను అలాగే చూస్తున్నారు. సమరయ స్త్రీ తన ఊరి వారికి మంచి సాక్షిగా నిలిచింది. ఊరి వారిని రక్షించింది. కీర్తన 68:11లో స్త్రీలు ప్రకటించువారై గొప్ప సైన్యముగా ఉన్నారని వ్రాయబడింది. క్రీస్తు మరణము తరుఆవత శిష్యులు భయపడి నదిలో నిలిచియుండగా పునరుత్థాన దినమున మగ్ధలేనే మరియ సాహసించి క్రీస్తును దర్శించి చరిత్రలో మొదటిగా క్రీస్తు మరణించి లేచి మొదటిగా మాట్లాడినది మరియతోనే గదా

స్త్రీగా తన స్థానము నెరిగిన దెబోరా బారాకును ధైర్యపరచింది. క్రీస్తును ధరించినవారు యూదుడనియూ, హెల్లేనీయుడని తమ ప్రభువు కొరకు ప్రయాసపడిన స్త్రీలు ఎందరో ఉన్నారు.

అపో 17:4లో పౌలు ఎందరో స్త్రీలను ప్రశంసించాడు. వారిలో ఫీబే లూదియా, వారిలో కొందరు ఘనత కలిగిన స్త్రీలు అనేకులు పౌలు సీలలతో కలిసికొనిరి. ఇశ్రాయేలీయులకు సమర్థతతో ఆ కాలంలో దెబోరా న్యాయం తీర్చింది. ఆ రోజుల్లో మోయాబు దేశములో కరువు ఏర్పడినపుడు రొట్టెల గృహాన్ని విడిచి నయోమి భర్త ఇద్దరు కుమారులు మోయాబు ప్రయాణమై పోయినారు.

ప్రతివాడు తమకు ఇష్టమైన రీతిగా ప్రవర్తించసాగారు అని వ్రాయబడి ఉంది. ఆ రోజులలో దేవునిని సంప్రదించక మోయాబు దేశము శాపగ్రస్తమైన దని ఎరిగి యుండి ప్రయాణమయ్యారు. వారు సుఖపడతారనుకొనే పరిస్దితులను బట్టి నిర్ణయాలు చేయుట మంచిది కాదు.

బెత్లెహేము ఆశీర్వాదకరమైన స్థలము నుండి శాపగ్రస్తమైన స్థలమునకు నయోమి భర్త ఎలీమెలెకు, ఇద్దరు కుమారులు మహ్లోను, కిల్యోను వారు యూదా బెత్లహేములో ఎఫ్రాతీయులు. వారు మోయాబు వెళ్ళి అక్కడ

కాపురముండిరి. రూతు 1:1, 2

యెరూషలేము యూదులు ఆరాధించే స్థలము అది ఎగువ ప్రాంతములో గలదు. ఎగువ ప్రాంతము నుండి దిగువనున్న ఎరికో ప్రాంతమునకు వెళ్ళిన వ్యక్తి కష్టాల పాలయ్యాడు. దొంగల చేతికి చిక్కాడు. అయితే పేతురు, యోహానులు ఎక్కి దేవాలయమునకు వెళ్ళారు. అపో 3:1

“నేను ఎక్కలేనంత యెత్తయిన కొండపైకి నన్ను ఎక్కించుము” కీర్తన 61:2

దావీదు హృదయములో కోరిక ఎత్తైన స్థలము చేరాలనియే. యెరూషలేము చుట్టు పర్వతములున్న రీతిగా దేవునియందు భయభక్తులు గలవారి చుట్టు ఆయన భద్రత ఉంటుంది. అబ్రహాము, లోతు జీవితములలో చూస్తే లోతు పచ్చని ప్రాంతము ఎన్నుకొని నష్టపోయాడు. దేవుని సన్నిధిని కోరుకున్న వారికి మారాను మధురముగా మార్చగలడు. దేవుని సన్నిధి కోరుకునేవారు అంతా నీ మాట చాలు, నీ చూపు చాలు, నీవుంటే నాకు చాలు యేసు అనే పాట పాడగలరు.

నయోమి కుటుంబము మోయాబులో నష్టపడ్డారు, నయోమి భర్త మరణించాడు. కుమారులు మోయాబు స్త్రీలను పెండ్లి చేసుకొని 10 సం॥ కాపురము చేసిన తరువాత మహ్లోను, కిల్యోను ఇద్దరు మరణించారు. మొదటి కోడలు ఓర్పా, రెండవ కోడలు రూతు విధవరాళ్ళుగా మిగిలారు.

రూతు 1:6, 21

“వారికి ఆహారమిచ్చుటకు యెహోవా తన జనులను దర్శించెను నయోమి వినెను గనుక మోయాబు దేశము విడచి యూదా దేశము తిరిగి ప్రయాణము చేశారు.

నేను సమృద్ధి గల దాననై వెళ్ళితిని యెహోవా నన్ను రిక్తురాలినిగా తిరిగి రాజేసెను. నన్ను నయోమి అనక మారా అనుడి. నయోమి అనగా మధురము మారా అనగా చేదు. కరువు ప్రాంతములో కనీసము ప్రాణమున్న వారిగా బెత్లెహేములో నుండిన చక్కని కుటుంబము నష్టాల పాలయ్యారు.

దేవుడు మనకు తోడుగా ఉంటే ఆ ప్రాంతంలో స్వస్థత లభిస్తుంది. నెమ్మది ఉంటుంది. జయముం టుంది. బెత్లెహేమువారు నయోమిని చూచి ఈమె నయోమి కాదా? అని ప్రశ్నించారు. కరువు కాలంలో దేవుడు పోషించలేడా? అని తలంచారు. సారెపతు విధవరాలిని కరువులో పోషించిన దేవుడు ఏలియాను కరువులో పోషించాడు.

రాజుల గ్రంథంలో ఓబద్యా కరువు కాలంలో 100 మందిని పోషించాడు. దేవుని నమ్మిన పిల్లలను ఏస్థితిలో ఉన్నను ఏదో రీతిగా కాపాడి పోషించగలడని నమ్మాలి.

అబ్రహాము తన కుమారునికి తన స్వకీయుల జనాంగం నుండి కోడలును కోరుకుని ఎలియాజరునప్పగించాడు. ఎలియాజరు బాధ్యతను నమ్మకముగా ప్రార్థనపూర్వకముగా దేవుడు తన ప్రజలకు ముందుగా నడచి గొప్ప కార్యములను చేయగలడని నిరూపించాడు.

నయోమి తోడి కోడళ్ళు మోయాబీయులు వీరిని గూర్చి వివరంగా బైబిలులో "అమ్మోనీయుడేగాని, మోయాబీయుడేగాని యెహోవా సమాజములో చేరకూడదు. వారిలో పదియవ తరమువారైనను యెహోవా సమాజములో చేరకూడదు". ద్వితి 23:3 అని వ్రాయబడింది.

శాపగ్రస్తమైన స్త్రీలను నయోమి తన కుటుంబములో చేర్చుకొన్నది. పరిస్థితులను బట్టి త్వరపడి నిర్ణయాలు మార్చుకోరాదు. దేవుని బిడ్డలు దేవుడేర్పరచిన స్థలములోనే నివసించాలి. రూతు అనగా కనికరము గలది, దయ గలది అని అర్థము. మార్గదర్శి అని కూడ అనవచ్చు. అట్టి మంచి లక్షణములు మనము అలవరచుకొన వలసియున్నది.

ఈ మొదటి పాఠము నుండి నయోమి అనుభవములు, మోయాబీయులు శాపగ్రస్తులనియూ, చెడు అనుభవముల నుండి మంచి లక్షణాలను ధ్యానించుటతో ముగింపు చేయగల అవకాశము కలిగినది.

దేవుడు మనకు తోడుగా నుండును గాక! ఆమెన్.

# శాపగ్రస్తులగు జనాంగము : విధవరాలు, గొడ్రాలు



బైబిలు గ్రంథములో ఇద్దరు స్త్రీలను గురించి మాత్రమే పుస్తకములుగా వ్రాయబడినవి. 66 పుస్తకములలో వీరి పేర్లు ఉన్నవి. అంత పెద్ద గ్రంథము, శ్రేష్టమైన గ్రంథము, భూమి ఆకాశములు గతించినా నిలిచే విలువైన గ్రంథములో గొప్ప ధన్యత సంపాదించుకొన్నారు. ఈ ఆధిక్యత పొందిన స్త్రీలు ధన్యులు. స్త్రీని బట్టి లోకములో పాపము ప్రవేశించిందని చిన్న చూపు చూచే స్త్రీ జాతిలో కొన్ని ప్రాంతాలలో స్త్రీలను నోరు తెరువనీయరు. కాని యేసు క్రీస్తు స్త్రీలను గౌరవించాడు. కానాను స్త్రీ తన కుమార్తె కొరకు వేడుకొనగా "అమ్మా, నీ విశ్వాసము గొప్పది నీవు కోరినట్లు నీకు అవునుగాక" అని చెప్పాడు. మత్తయి 15:28

క్రీస్తు పరిచర్య సమయంలో మరొక సంధర్భంలో పాపపు స్త్రీని పట్టుకొని రాళ్ళతో చంప జూచినపుడు నేలపై వ్రాసిన క్రీస్తు మాటలను బట్టి వారి పాప స్థితి గ్రహించి పారిపోయారు. భయపడుతున్న స్త్రీతో "అమ్మా ఇక వెళ్ళు పాపము చేయకుము" అని ప్రేమ చూపించారు. నీ ముఖ కాంతిలో మా రహస్య పాపములు కనబడుచున్నవి అని వ్రాయబడియున్నది.

పాపపు స్త్రీతో అమ్మా నేనునూ నిన్ను శిక్షింపను అన్నాడు. మరొక సారి

అమ్మా ఎందుకు ఏడ్చుచున్నావు అని ఆదరణగా మాట్లాడిన క్రీస్తు ఎవరైతే ఒంటరిగా ఏడ్చుచు ఆదరణ లేని సమయంలో గొప్ప ఆప్యాయతతో కూడిన పిలుపు గొప్ప ఊరటను కల్గించగలదు . ఏడు దయ్యములు పట్టిన మరియను కూడ అమ్మా అని పిలిచిన క్రీస్తు. మనందరి విలువలను పెంచారు. మనలను దేవుడు గుర్తించి ప్రేమించున్నారని ఎరిగి ధైర్యము తెచ్చుకోవాలని తెలుసుకొనగలము.

రూతు కూడ తన అత్తను హత్తుకొన్నది. అత్త నమ్మిన దేవుని హత్తుకొన్నది. సమస్యలలో కృంగిపోలేదు. నీ దేవుడే నా దేవుడని అన్యురాలు చెప్పింది. అమ్మా అని పిలిచిన దేవునిని నేను హత్తకొని ఆదరణ పొందాను. నయోమి ఆమె కుటుంబము కరువులో సుఖంగా ఉన్నారు. అయినను మోయాబు శాపగ్రస్తమయిన స్థలమని ఎరిగియుండి నయోమి నిర్ణయాన్ని వ్యతిరేకించక ఆమె భర్త కూడ తన బిడ్డలతో ప్రయాణమయ్యారు. అందరూ తమకిష్టమైన నిర్ణయాలు చేసికొని తమ కిష్టమైన మార్గములో ప్రయాణించుట దేవునికి ఇష్టము లేదు. ప్రతి విషయంలో క్రమము పాటించాలి. నాయిష్టము నాదే అనరాదు. మన కుటుంబములో కూడ సరియైన నిర్ణయం కావాలి. చిన్న పిల్లలు సాధారణముగా "బాబు నీకీదుస్తులు వద్దురా" అనగానే నా ఇష్టము నాకవి వద్దు అంటారు. ఫలానా చోటికి వెళ్ళవద్దు అంటే నా ఇష్టము నేను వెళ్తాను అంటారు.

బైబిలులో సంసోను కూడా భక్తిగల తల్లిదండ్రులున్నప్పటికీ నా ఇష్టము వచ్చిన స్త్రీని పెండ్లాడనని తెలిపాడు. చివరకు నాశన మార్గం చేరాడు.

లాజరు ధనవంతుని గురించి క్రీస్తు తెలిపినపుడు ఇతడు అబ్రహాము కుమారుడు "నీవు నీ జీవిత కాలమంతా నీకిష్టమైనట్లుగా సుఖముగా అనుభవించితివి"

లూకా 15:25 ధనవంతుడు నరకంలో అబ్రహాముతో మాట్లాడిన సందర్భం కలదు. పేతురు తన పత్రికలో విలువైన సందేశం ఇచ్చాడు "మనము పోకిరి చేష్టలు, దురాశలు, మధ్యపానము, అల్లరితో కూడిన ఆట పాటలు

త్రాగుబోతుల విందులు చేయదగని విగ్రహ పూజలు మొదలైన వాటియందు నడుచుకొనుచు అన్యజనుల ఇష్టము నెరవేర్చుటకు గతించిన కాలమే చాలును" 1పేతురు 4:2

క్రీస్తు మనకు ఉత్తమమైన ఆదర్శాన్ని చూపాడు.

"నా ఇష్టము నెరవేర్చుకొనుటకు నేను రాలేదు, నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకు పరలోకము నుండి దిగివచ్చితిని" యోహాను 6:38

తండ్రి చిత్తము నెరవేర్చుట మన ప్రథమ కర్తవ్యం కావాలి.

పరిశుద్ధ గ్రంథమే మనకు సరియైన మార్గదర్శి దేవుడే ఈ గ్రంధాన్ని మన మేలు కొరకు ఇచ్చాడు. దేవుని మాట చొప్పున జీవించుటకు నిర్ణయించుకోవాలి. యోబు భక్తుడు కూడ ఆయన మాట కొరకు కనిపెట్టాడు.

మోయాబు దేశము శాపగ్రస్తమైనది. ఆ దేశము నుండి రూతును ఎన్నుకొన్నాడు. దేవుడు రూతును ఎందుకని ఎన్నుకొన్నాడు? ఆమెలో ప్రత్యేకత ఏమిటి? మనకు ఏ అర్హతలు ఉన్నాయో మన జీవితం గురించి ఆలోచించుకోవాలి.

నెహెమ్యా 13:1,2

"ఆ దినమందు మోషే గ్రంథము చదివి వినిపించగా అందులో అమ్మోనీయులు గాని, మోయాబీయులు గాని దేవుని యొక్క సమాజమును ఎన్నటికి చేరకూడదు". ద్వితీ 23:3 వాక్య భాగంలో 10 సం॥ల వరకు సమాజములో చేరరాదని తెలుసుకొన్నారు కదా అది శాప గ్రస్తమైన వంశము. వీరి చరిత్ర మోషే గ్రంథంలో ఉండగా ఎజ్రా, నెహెమ్యా ప్రజలకు చదివి వినిపించేవారు.

దానియేలు యెహోషువా వీరు వాక్యంలో మర్మములను వివరించేవారు. వాక్య నిధి తరగనిది. ఎన్ని తరములకైనా అనుసరించదగిన ఆణిముత్యాల వంటి విలువైన వాక్యములు అనుసరించదగినవి మనకున్నవి. సముద్రపు నీరు చేతిలోకి తీసుకుంటే ఆ నీరు తరిగిపోదు అలాగే వాక్యములో ఆకాశమంత విశాలమైన జ్ఞాన సంపద దాగి ఉన్నది.

సంఖ్యా కాండము 20వ అధ్యాయంలో కుడి ఎడమలకు పోము రాజ మార్గములో వెళ్తాము అన్నారు. గాని అన్న పానములు తీసుకొని ఎదుర్కొనలేదు. నీరు త్రాగితే క్రయధనమిస్తామన్నారు. అంత శాపమెందుకని తలంచవచ్చు గాని ప్రతి చిన్న తప్పును దేవుడు గమనించి గుర్తించగలరు. మేకలను, గొర్రెలను వేరుపరచి మంచి మాటలు చెప్పారు.

ఎప్పుడు రోగిగా ఉంటే చూచాము? అని ఎన్నో ప్రశ్నించినా అల్పులైన వారికి చేస్తే నాకు చేసినట్లేనని ప్రభువు తెల్పారు. మత్తయి 25వ అధ్యాయం

సామాన్యంగా చాలామంది ఆహార పదార్థాలు వ్యర్థపరుస్తారు అది మంచిది కాదు ఎందరో ఆహారము లేక బాధపడుతున్నారని గుర్తించాలి. సహాయపడాలి.

సంఖ్యా కాండము 21, 22, 23 అధ్యాయములలో శపించమన్న బిలాము చరిత్ర వ్రాయబడియున్నది. శాప గ్రస్తమైన వంశము నుండి రూతు నయోమికి కోడలు అయింది. కొందరు వంశముల గురించి గాసిప్‌గా చెప్పుటలో ఆనందిస్తారు. ఆ పని మంచిది కాదు.

1పేతురు 2:9 ఆధారంగా దేవుని గుణాతిశయములను ప్రచూరము చేయు దేవుని సొత్తైన ప్రజలము, యాజకులమై యున్నాము. కల్పనా కథలు వ్యర్థ సంభాషణలు బేధాభిప్రాయాలు కలిగించగలవని జాగ్రత్తపడాలి. అట్టి అనుభవాలు స్వకీయ నాశనమునకు వక్రంగా త్రిప్పగల అవకాశాలున్నాయి. కొందరు వాక్యమును అపార్థము చేసుకొనేవారున్నారు.

మనమయితే దేవుని బిడ్డలము “అవివేక తర్కములును, ధర్మశాస్త్రమును గూర్చిన వివాదములు, నిష్ప్రయోజనము, వ్యర్థములునైయున్నవి. తీతు 3:9 అందువలన వీటికి దూరంగా ఉండాలి. రూతు జీవితంలో విధవరాలుగా నుండి 10 సం।। కాపురము చేసినను సంతానం లేనిదై గొడ్రాలుగా మిగిలింది. ఆమె జీవితం నిరీక్షణ లేనిదిగా మిగిలినను దేవుడు దృష్టి ఉంచాడు. యెహెజ్కేలు 37వ అధ్యాయంలో ఎండిన ఎముకల గడ గడ శబ్ధము పుట్టిన విధముగా మోడుబారి ఎండిపోయిన జీవితాలు దేవుని మాటతో జీవము

పొంది చిగురించగలవు.

నయోమి తన జీవితం మారా అనగా చేదైనదిగా మారిందని ఒప్పుకొన్నది. మనము నమ్మిన దేవుడు శూన్యము నుండి సర్వమును సృష్టించగలడు. అసాధ్యాలను సుసాధ్యము చేయుగలడు. ప్రతికూల పరిస్థితులను అనుకూలముగా మార్చగలడు. ముగ్గురు మోడు బారిన జీవితములలో రూతు జీవితం ఫలవంతంగా దీవించబడింది. శాపము దీవెనగా మార్చబడింది. శాపమును దీవెనగా మార్చాడు. నిజానిక ఇంటిని నడిపించుట ఇంటి యజమాని బాధ్యతయై యున్నది. నయోమి భర్త దేవుని చిత్తమును సంప్రదించక రాజీ పడిన వాడై మోయాబు ప్రయాణమైనాడు.

“ఎవడైనను స్వకీయులను విశేషముగా తన ఇంటి వారిని సంరక్షించకపోయిన యెడల వాడు విశ్వాస త్యాగము చేసినవాడై అవిశ్వాసి కన్నా చెడ్డవాడైయుండును” 1తిమోతి 5:8

నయోమి తప్పు నిర్ణయాన్ని ఖండించని భర్త విశ్వాసహీనుడయ్యాడు. కూలిపోయిన వంశ వృక్షమును దేవుడు నిలబెట్టుటకు కనికరించి దు:ఖంతో, అంధకారంతో కూడిన చీకటి జీవితంలో వెలుగును, నిరీక్షణను నిండుగా నింపాడు.

పెద్దవాడైన నయోమి భర్త దేవునిని సంప్రదించకపోవుట వలన గొప్ప శ్రమను ఎదుర్కొన్నాడు.

మనం ఈ సందర్భంలో నేర్చుకొనవలసిన సత్యం ఏమనగా ప్రతి విషయంలో చేయు నిర్ణయములో దేవుని సంప్రదించాలి. యజమాని బాధ్యత వహించాలి. నీ జనమే నా జనమని హత్తుకున్న రూతు జీవితాన్ని అద్భుతంగా మార్చిన దేవుడు నీ జీవితాన్ని మార్చగలడని నమ్మాలి. అట్టి ధన్యత మీకు లభించును గాక! ఆమెన్

# అత్తను హత్తుకొనిన రూతు



రూతు పరిచయము :

విధవరాలు గొడ్రాలయిన రూతు అత్తయైన నయోమిని హత్తుకొనిన విధము ఆశీర్వాదకరముగా మారింది. గతంలో న్యాయాధిపతులు లేని సమయంలో ఎవరికి ఇష్టం వచ్చిన రీతిగా వారు ప్రవర్తించసాగారు. ఆ సమయంలో బెత్లెహేములో కరువు వచ్చినందున నయోమి ఆమె భర్త ఎలిమెలేకు తమ కుమారులు వారి నిర్ణయంలో మోయాబు చేరారు.

రూతు 1:6 నయోమి భర్తతో పది సంవత్సరములు కుమారులు భార్యలు ఓర్పా, రూతుతో కాపురం చేసిన తరువాత మరణించారు. నయోమితో సహా ఇద్దరు కోడళ్ళు విధవరాళ్ళు అయ్యారు. నిరాశ నిస్పృహలతో ముగ్గురు నిరాశ్రయులయ్యారు. బెత్లహేములో దేవుడు తమ దేవుడు తమ జనులను దర్శించాడని తెలుసుకొన్నారు. వీరు మోయాబు విడచి బెత్లెహేమునకు ప్రయాణమైనారు. నయోమికి తన ఇద్దరు కోడళ్ళతో సంభాషణ జరిగింది.

రూతు 1:8 మీరు మీ తల్లుల ఇంటికి తిరిగి వెళ్ళుడి. చనిపోయిన వారి యెడలను, నా యెడలను మీరు దయ చూపునట్లు యెహోవా మీయెడల దయ చూపును గాక. మీ తల్లుల ఇంటికి తిరిగి వెళ్ళుడి అని చెప్పి వారిని

ముద్దు పెట్టుకొనెను.

కీర్తనలు 18:25, 26 “దయగల వారి యెడల నీవు దయ చూపించుదువు. మూర్ఖుల యెడల నీవు వికటముగా ఉందువు.

నయోమి తన యెడల దయ చూపిన వారిని బట్టి యెహోవా మీయెడల దయ చూపును అని తెలిపింది. క్రీస్తు జన్మదిన సందర్భమునకు ముందు తల్లి మరియతో దేవుని దూత పల్కిన మాట “దయాప్రాప్తురాలా నీకు శుభము కలుగును గాక” మరియ దయను పొందిన ధన్యురాలు

సామెతలు 3:3 “దయను సత్యమును ఎన్నడు నిన్ను విడచిపోనీయకుము వాటిని కంఠ భూషణముగా ధరించుకొనుము”

నయోమి దయ కలిగిన స్త్రీగా తన కోడళ్ళను యవ్వనములో ఉన్నారు గనుక వెళ్ళిపొమ్మనగా ఓర్పా ముద్దు పెట్టుకొని ఏడ్చి తిరిగివెళ్ళిపోయినది.

రూతు ఏడ్చిన తరువాత అత్తను హత్తుకొన్నది. బైబిలు గ్రంథములో ప్రతి చిన్న సంఘటనయైనను ప్రతి విషయము వ్రాయబడియుండుట విశేషము. ఈ ముద్దు గురించి బైబిలులో అనేక సార్లు ప్రస్తావించబడినది.

1పేతురు 5:13 “ప్రేమ గల ముద్దుతో ఒకనినొకడు వందనములు చేయుడి”

మరొకచోట పవిత్రమైన ముద్దు పెట్టుకొనుడని వ్రాయబడియున్నది.

కీర్తనలు 2:12 “కుమారుని ముద్దు పెట్టుకొనుడి లేని యెడల ఆయన కోపించును” దావీదు కుమారుడు అబ్షాలోము కుమారుని ద్వారము యొద్ద నిలిచి కపటముగా ప్రవర్తించి జనములను తన వైపు త్రిప్పుకొనుటకై చేయి ముద్దు పెట్టుకొనెను అని వ్రాయబడియున్నది. కొందరు బాహ్యముగా పెదవులతో ప్రేమ కనబరచగలరు గాని అంతరంగంలో ప్రేమ ఏమాత్రము ఉండదు.

ఒక సారి నా అనుభవంలో ఇద్దరు ఎదురైనపుడు ఒకరు ముద్దు పెట్టుకొనగా, ఒకరు ముద్దు పెట్టుకొనలేదు. ఇది గమనించి నన్ను విమర్శించినట్లుగా మాట్లాడారు. మనం స్వంతంగా నిర్ణయాలు చేసుకొని విమర్శించరాదు. ఎందుకంటే ఓర్పా ముద్దు పెట్టుకొని విడచిపెట్టగా, రూతు ప్రేమతో నయోమిని

హత్తుకొన్నది. దూరంగా నిలచి హత్తుకొనేవారు కొందరు ఉంటారని తెల్పాను. హత్తుకొనుట అను మాటకు అర్థము విడదీయలేని బంధము లేదా అల్లుకొనిపోవుట. పాదు ఆధారమునకు తీగలు అల్లుకొనుట అవి తీయుట కుదరదు.

ఈ మాట మొదట ఆదాము హవ్వల గురించి వ్రాయబడినది

ఆది 2:23, 24 "నరుని నుండి తీయబడినది గనుక నారి అనబడును. కాబట్టి పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి భార్యను హత్తుకొనును. వారు ఏకశరీరమై యుందురు" తన భార్యను హత్తుకొనును అనే మాటలు హత్తుకొను బంధము భార్య భర్తల బంధము.

భార్య భర్తలు హత్తుకొందురు, వారు ఏక శరీరులగుదురు. ఏ బంధమైన తెంచుకోవచ్చును గాని భార్య, భర్తల బంధము జీవితాంతము స్థిరంగా ఉండాలి.

దేవుడు జతపరచిన బంధాన్ని ఏ మానవుడు విడదీయరాదు. ఈ బంధము దేవుడు జతపరచిన బంధము. దీని గురించి పౌలు గారు ఎఫెసీ 5:1 పత్రికలో "ఈ హేతువుచేత పురుషుడు తండ్రిని తల్లిని విడచి భార్యను హత్తుకొనును. వారు ఏకశరీరమై యుందురు ఈ మర్మము గొప్పది" నా వివాహము తరువాత ఈ వాక్యము నాకు ఇష్టముగా ఉండేది. తల్లిదండ్రులను విడచిపెట్టుట అనే మాట బాధ కలిగించేది. భార్యతోనే కాపురం చేయాలి అనే అర్థము తరువాత తెలుసుకొన్నాను. భార్యతో విడిచిపోకుండా ఉండాలి గాని తల్లిదండ్రుల బాంధవ్యము వదలుకోవాలని కాదు. ఆ బంధము ఎప్పటికీ ఉంటుంది. ప్రతివాక్యము సరిగా అర్థము చేసుకోవాలి. భార్య, భర్త పిల్లలకు ఉపదేశాలు, విభిన్నాలు. పిల్లలకు పెద్దలకు ప్రత్యేకమైన హెచ్చరికలు ఉన్నాయి. తల్లిదండ్రుల తరువాత భార్యతో సంప్రదించాలి. తల్లిదండ్రులతో సంప్రదించిన విషయాలు భార్యకు తెలియజే యాలని అర్థము. దేవునికి ఇవ్వవలసిన స్థానము ప్రథముగా దేవునికి ఇవ్వాలి. ప్రతి మాట అర్థం చేసుకోవాలి.

ఎఫేసి 6:1 “పిల్లలారా ప్రభువునందు మీ తల్లిదండ్రులకు విధేయులైయుండుడి”

ఎఫేసి 6:4 “తండ్రులారా మీ పిల్లలకు కోపము రేపక ప్రభువు శిక్షలోను, బోధలోను పెంచుడి”

ఎఫేసి 5:25 “పురుషులారా మీరును మీ భార్యలను ప్రేమించుడి”

ఎఫేసి 5:22 “స్త్రీలారా ప్రభువునకు వలె మీ సొంత పురుషులకు లోబడియుండుడి”

సామె 6:20 “నా కుమారుడా నీ తండ్రి ఆజ్ఞను గైకొనుము నీ తల్లి ఉపదేశమును త్రోసివేయకుము”

దేవుని ప్రేమ తరువాత స్థానము తల్లి ప్రేమయే. దీనికి మించినది లేదు.

ప్రేమించినా, ఆదరించినా, లాలించినా అది తల్లి మాత్రమే చేయగలదు.

భార్య భర్తలు హత్తుకొన్న రీతిగానే అత్తయైన నయోమిని కోడలు రూతు హత్తుకొన్నది

హత్తుకొనుట అనేమాటకు అర్థము చేసుకొని జీవించాలి.

మనందరికి దేవుడిచ్చినది ఒక్క జీవితము పిల్లలు పెద్దవారయి వేరైపోతారు.

హత్తుకొని జీవించుటకు సరియగు ఉదాహరణ ఇవ్వాలని ఆశిస్తున్నాను.

ఒక తల్లి కోతిని పిల్ల కోతి హత్తుకొని ఉంటుంది. ఒక కొమ్మ మీద నుండి మరొక కొమ్మ పైకి తల్లి కోతి దూకినపుడు పిల్ల కోతికి తల్లిని హత్తుకొను బాధ్యత ఉంది.

పిల్ల కోతి తల్లి కోతి ఒక గోడ నుండి మరొక గోడ ఎగురునపుడు తల్లిని గట్టిగా హత్తుకొని యుండుట గమనించగలము. భార్య భర్తల ప్రస్తావన ఈ వాక్యంలో లేదు. దీని అర్థము వీరు హత్తుకొనియుండాలి.

మత్తయి 19:29 “నా నిమిత్తము అన్నదమ్ములనైనను, అక్కచెల్లెండ్లనైనను, తండ్రినైనను, తల్లినైనను, పిల్లలనైనను, భూములనైనను, ఇండ్లనైనను విడచిపెట్టిన ప్రతివాడు నూరు రెట్లు ఫలము పొందును”

ద్వితీ 4:4 “మీ దేవుడైన యెహోవాను హత్తుకొనిన మీరందరును నేటి వరకు సజీవులైయున్నారు” దేవుడు మోషేతో పలికించిన మాట యధార్ధమైనది. పిల్లకోతి తల్లిని హత్తుకొనిన రీతిగా మనము మన దేవుని హత్తుకొని ప్రయాణము చేయాలి. అనుదినము దేవునిని ఆనుకొని జీవించకపోతే మనము నిర్జీవులమే. అనుదిన జీవితంలో శరీరమునకు ఆహారం ఎంత అవసరమో ఆత్మకు జీవాహారము అందకపోతే ఆత్మ మరణిస్తుంది. ప్రతి భార్య భర్తను హత్తుకొని జీవించాలి.

ఆది 24:7 అబ్రహాము తన కుమారునికి భార్యను తెచ్చుటకు ఎలియాజరుకు బాధ్యత ఇచ్చెను.

ఆది 24:55, 58 “పరలోకపు దేవుడగు యెహోవా తన దూతను నీకు ముందుగా పంపును. అక్కడ నుండి నీవు నా కుమారునికి భార్యను తీసికొని వచ్చెదవు. రిబ్కాను తగిన భార్యగా ఇస్సాకుకు సిద్ధపరచిన తరువాత అబ్రహాము వద్దకు తీసుకొని వచ్చే సందర్భములో ఆమె సహోదరుడును, ఆమె తల్లియు ఈ చిన్న దానిని పది దినములు మా యొద్ద నుండనిమ్ము అని అడిగారు. రిబ్కాను పిలచి ఈ మనుష్యునితో కూడ వెళ్ళెదవా అని అడిగినపుడు వెళ్ళెదననెను.

1సమూ 25:42 దావీదు అబీగయీలును భార్యగా స్వీకరించగా ఆమె త్వరగా లేచి గార్ధభమును ఎక్కి తన వెనుక నడచుచున్న అయిదుగురు పనికత్తెలతో కూడ దావీదు పంపిన దూతల వెంబడి రాగా దావీదు ఆమెను పెండ్లి చేసుకొనెను.

అబ్రహాము యజమాని అని పిలచి గౌరవించిన భార్య శారా అతనితో బయలుదేరి అన్య ప్రాంతములకు తరలివెళ్ళింది.

ఆ రోజుల్లో యాకోబు ఇద్దరు భార్యలు తండ్రి ఇంటిలో నుండి తరలి యాకోబును వెంబడించారు. మోషే భార్య సిప్పోరా కూడ భర్తను అనుసరించి వెళ్ళింది. ప్రతి స్త్రీ తన భర్తతో వెళ్ళి హత్తుకొని జీవించాలని కట్టడి ఉంది.

బైబిలులో దేవుడు ఆ కట్టడలను నియమించాడు. ప్రతి వ్యక్తి వాటిని అనుసరించి బాధ్యత వహించాలి. కీర్తనల గ్రంథంలో వ్రాయబడినట్లు

కీర్తనలు 45:10 “కుమారీ, ఆలకించుము ఆలోచించి చెవి యొగ్గుము. నీ స్వజనమును, నీ ఇంటిని మరువుము. నీ రాజు ప్రభువును నమస్కరించుము”

తండ్రి ఇంటితో బాంధవ్యముండవచ్చు గాని భర్తను వెంబడించి గౌరవించాలి.

శాశ్వతముగా భర్తతో జీవించాలి. భర్త అడుగు జాడలలో భార్య నడవాలి. భర్తలు కుటుంబ బాధ్యతలు వహిస్తూ, కుటుంబ ప్రార్థన నడిపించు బాధ్యత వహించాలి. చాలా మంది కుటుంబ ప్రార్థనలను నిర్లక్ష్యం చేస్తారు.

ఎఫేసీ 5వ అధ్యాయంలో భార్యలకు, భర్తలకు, బిడ్డలకు ఇచ్చిన హెచ్చరికలు స్వీకరించాలి. ఒకరినొకరు ప్రశ్నించరాదు. నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించాలి. ఒక సందర్భలో ఒక స్త్రీ నన్ను ప్రేమించడం లేదని దేవుని ఆజ్ఞ పాటించుట లేదని విమర్శించగా, నీ పొరుగువాని నుండి దేనిని ఆశించకు అని జవాబిచ్చాను.

ప్రతి స్త్రీ తన భర్త కుటుంబికులను ప్రేమించాలి, గౌరవించాలి. రూతు తన స్వజనమును మరచింది. అత్తను గౌరవించి, ప్రేమించి, హత్తుకొన్నది. ఆడపడచు లను, అత్తలను, పెద్దవారు కోడళ్ళను, అల్లుళ్ళను ప్రేమించాలి. మనుమల సంతతి పట్ల బాధ్యతను స్వీకరించాలి. దేవుని వాక్యమును నెరవేర్చువారిగా ఉండాలి. హిజ్కియా జీవితంలో దేవుని ప్రేమించి ప్రార్థించాడు.

2రాజులు 18:5 “అతడు యెహోవాను హత్తుకొని ఆయనను వెంబడించుటలో వెనుక తీయక దేవుడు మోషేకు ఆజ్ఞాపించిన ఆజ్ఞలన్నింటిని గైకొనుచుండెను, కావున యెహోవా అతనికి తోడుగా ఉండెను”.

హిజ్కియా తన పితరులవలె దేవుని సంపూర్ణముగా ప్రేమించాడు. మోషే ఇత్తడి సర్పము తయారు చేశాడు. సర్పముచే కాటువేయడిన వారు ఎత్తున నిలచిన జీవంలేని ఇత్తడి సర్పమును చూచి, విషంలేని సర్పమును చూచి రక్షణ పొందారు. అదే వివరణ యోహాను సువార్తలో ఉన్నది.

యోహాను 3:14 "అరణ్యములో మోషే సర్పము ఏలాగు ఎత్తెనో అలాగే విశ్వసించు ప్రతివాడు నశింపక నిత్య జీవం పొందునట్లు మనుష్యకుమారుడు ఎత్తబడినాడు"

నీ జీవితంలో మనుష్యకుమారుడు ఎత్తబడవలెను. హిజ్కియా చేసిన పనికై అతడు దేవునిని హత్తుకొన్న రీతిని బట్టి అతని ప్రార్ధన దేవుడు ఆలకించి అతని ఆయుష్షు 15 సం॥లు పెంచాడు.

రూతు తన అత్త నయోమిని హత్తుకొన్న సాక్ష్యము నేటికి సజీవంగా నిలిచింది. ఆ స్త్రీ చరిత్రను గూర్చి నేటికి స్మరించుకొనగలుతున్నాము.

అపో 17:32 "మృతుల పునరుత్థానమును గూర్చి వారు వినినప్పుడు కొందరు అపహాస్యము చేసిరి. కొందరు మనుష్యులు అతని హత్తుకొని విశ్వసించిరి. వారిలో ఏథెన్సువారు ఉండిరి. చాలా మంది క్రొత్త విషయాలు చెప్పుకుంటు వుంటారు. సినిమా కబుర్లతో కాలం గడిపేవారు కొందరుంటారు, దేవుని వెదకి కనుగొనువారు దాని విషయాలు ముచ్చటించువారు కొందరుంటారు. కొందరు పునరుత్థానం గురించి వాదించేవారున్నారు, క్రీస్తు కొరకు జీవించి ముచ్చటించేవారిని పిచ్చివారంటారు. ఏదో సమయంలో ఈ లోకం విడచిపెట్టవలసివస్తుంది గనుక నేడే రక్షణ దినమని గ్రహించాలి. రేపు నీది కాదు నేడు చేయవలసిన పనిని నేడే చేయాలి. కొందరు దేవునిని హత్తుకొని ఆనందించి కాలము గడిపేవారున్నారు. రూతు అత్తను హత్తుకొన్నది. అత్త సేవించిన దేవునిని హత్తుకొన్నది. ఎందరో ఎన్నొ ప్రసంగాలు అందించు వేళలో సరిగా విని దేవునిని హత్తుకొనుచున్నామా? ప్రసంగం బాగుంది లేదా బాగలేదు అని విమర్శించేవారిగా ఉన్నామా? ప్రసంగం అంగీకరించి అన్వయించుకొనేవారిగా ఉన్నామా? పరీక్షించుకోవాలి? ప్రభువును హత్తుకొనుట అనగా దేవుని సేవకులను హత్తుకొనుట, దేవుని, దేవుని సేవకులను ప్రేమించి గౌరవించుట మంచిది. అట్టి ధన్యత కృప దేవుని మీకు ఇచ్చును గాక! రూతు హత్తుకొన్నరీతిగా దేవుని హత్తుకొని జీవించుట మంచిది.

# రూతు నిర్ణయము - విధేయత




బైబిలు గ్రంథములో ఇద్దరు స్త్రీలను గురించి మాత్రమే పుస్తకములుగా వ్రాయబడినవి. 66 పుస్తకములలో వీరి పేర్లు ఉన్నవి. రూతు పేరున ఒక పుస్తకము వ్రాయబడినది. ఆమె సుగుణ సంపదను బట్టి నాటి నుండి నేటి వరకు అనేక తరములు ధ్యానించే ధన్యత పొందగలుగుట విశేషము. ఆమె గొప్ప మనస్సును సూచించే వాక్య భాగము

రూతు 1:16 అందుకు రూతు "నా వెంబడి రావద్దనియు నన్ను విడిచిపెట్టుమనియు నన్ను బ్రతిమాలుకొనవద్దు. నీవు వెళ్లు చోటికే నేను వచ్చెదను, నీవు నివసించు చోటు నేను నివసించెదను, నీ జనమే నా జనము, నీ దేవుడే నా దేవుడు, నీవు మృతి పొందు చోటను నేను మృతి పొందెదను, అక్కడనే పాతిపెట్టబడెదను. మరణము తప్ప మరి ఏదైనను నిన్ను నన్ను ప్రత్యేకించిన యెడల యెహోవా నాకు ఎంత కీడైనను చేయుగాక అనెను"

ఈ మాటలను బట్టి నయోమి రూతు మనస్సు సరిగా గ్రహించింది. తనతో వచ్చుటకు తన మనస్సును సరిపెట్టుకోగలిగిందని తలంచి బెత్లహేమునకు రూతుతో ప్రయాణమయింది. రూతు తన నిర్ణయము సిద్ధపరచుకొని అమలు

జరిగిన రీతిగా మన జీవితాలలో ఏదైనా విషయములలో సంఘటనలు జరుగక ముందుగా వెంటనే నిర్ణయము చేసుకొనుటకు చాలా అవసరము. ముందుగా సరిగా ఆలోచించి నిర్ణయించుకోవాలి.

అపో. 8:34, 36 అందుకు ఫిలిప్పు నోరు తెరచి ఆ లేఖనములను అనుసరించి యేసుని గూర్చి సువార్త ప్రకటించెను వారు త్రోవలో వెళుచుండగా నీళ్ళున్న ఒక చోటికి వచ్చినపుడు నపుంసకుడు ఇవిగో నీళ్ళు నాకు బాప్తిస్మం ఇచ్చుటకు ఆటంకం ఏమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. ఈ సంధర్భములో ఫిలిప్పు సువార్త ప్రభావము వల్ల నపుంసకుడు ఆలోచించి మంచి నిర్ణయము తీసుకొన్నాడు వాక్యం వినగానే విడిచిపెట్టక మంచి నిర్ణయము తీసుకోవాలి.

పేతురును కూడా సుంకరులు ప్రశ్నించారు. పదవులు ఆశించి నిర్ణయించే వారిలో ఆర్థిక మంత్రి కావాలని ఆశించేవారికి లోపల కోరిక ఏముంటుంది. డబ్బు సంపాదించాలనే కదా! మరొక సంధర్భములో అపోస్తలుడైన పౌలు, సీలలు చెరసాలలో నుండగా దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి. భూకంపము సంభవించి పునాదులు అదిరి తలుపులు తెరచుకొన్నాయి. బంధకాలు ఊడిపోయాయి. చెరసాల నాయకుడు భయపడి చంపుకొనదలచాడు.

అపో 16:30 "అయ్యాలారా రక్షణ పొందుటకు నేనేమి చేయవలెను. అందుకు పౌలు ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము అపుడు నీవును నీ ఇంటివారు రక్షణ పొందుదురు అనెను". పౌలు వారితో భయపడవద్దు హాని చేసుకొనవద్దు అని చెప్పి దేవునిపై విశ్వాసం ఉంచాలని సువార్త చెప్పిన వెంటనే బాప్తీస్మం పొందు నిర్ణయము చేసుకోగలిగారు. యింటి వారంతా రక్షణ పొందారు. ఈ సందర్భంలో క్రీస్తును గూర్చి వినిన వెంటనే రక్షణ అవసరత గ్రహించారు. బాప్తిస్మం తీసుకొవాలని నిర్ణయము చేసుకొన్నారు. రూతు మాటలలో ఆమె ధృఢ నిశ్చయములో నిర్ణయము చేసినదని నయోమి నమ్మింది. మరోక సంధర్భములో అబ్రహాము తనకు కుమారుడైన ఇస్సాకునకు భార్యను తెచ్చుటకు ఎలియాజరును పంపగా అతను ప్రార్థించి రిబ్కాను నిర్ణయింపగా

ఆది 24:58 " రిబ్కాను పిలిచి ఈ మనుష్యునితో కూడా వెళ్ళెదవా అని

ఆమెను అడిగినపుడు వెళ్ళెదను అనెను. రిబ్కా నిర్ణయము ఉత్తమమైనది, మరొక సంఘటనలో షీబా దేశపు రాణి తన నిర్ణయములో ఆమె శ్రమ ఘనమైనది.

1రాజులు 10:1-2 "ఆమె గొప్ప పరివాముతో గంధ వర్గమును విస్తారమై బంగారమును రత్నములను ఒంటెల మీద ఎక్కించుకొని యెరూషలేమునకు వచ్చెను. ఆమె దేశము నుండి యెరూషలేమునకు చేరు సుధీర్ఘ ప్రయాణము చేయు నిర్ణయములో ఎండకు ఎండి, వానకు తడిసి ఒంటె ప్రయాణము గతుకుల ఊపుల బాధలను సహించి తన నిర్ణయము సాధించింది. నేడు ఎ.సి.లలో కూర్చుని శ్రమల తీవ్రత గ్రహించలేని వారుగా ఉంటున్నారు.

నా పిల్లలు చిన్నతనంలో 10వ తరగతి చదివే వరకు చదివించుటకు ఎక్కువ శ్రమపడక పోయినను కాలేజి ప్రవేశించగానే సివిల్ డ్రస్ వేసుకోవాలంటే ఎక్కువ బట్టలు అవసరం వారి చదువుల అవసరాన్ని ఎదుర్కొనే ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంటుందని నాకు తెలుసు. నిర్ణయాలు చేసుకొనే అవసరాలు అందరికి తప్పవు. ప్రతి నిర్ణయానికి ఒత్తిడి తప్పదు. రూతు కూడా తన నిర్ణయమునకు ముందుగా ఈ వృద్ధ స్త్రీతో వెళ్ళగలిగితే సుఖపడగలనా? విధవరాలిగా, సంతానము లేని దానిపై నా నిర్ణయము ఎట్లుండాలి అని ఆలోచించలేదు. కేవలము ఆమె తన రెక్కల కష్టముతో బ్రతకాలని నిర్ణయించుకోగలిగింది. ఎంత కష్టించి పని చేస్తే అంతగా ఆశీర్వాదాన్ని పొందగలనని నమ్మింది. దేవుని ఆశీర్వాదం శాశ్వతమైనదని దావీదు నమ్మాడు. అది అంచెలంచెలుగా లభిస్తుందని కూడా నమ్మాడు.

2 సమూయేలు 7:29 "నీ ఆశీర్వాదమునొంది నా కుటుంబము నిత్యము ఆశీర్వదించబడును గాక"

దేవుని బిడ్డలారా, దేవునిపై ఆధారపడినపుడే ఆయన మన స్థితిగతులన్నీ మార్చగలడు

రూతు తన అత్తతో చెప్పిన మాటలలో నీవు నీ పితరులు పాతిపెట్టబడిన స్థలములోనే నాకు స్థానము ఉండాలని నిర్ణయించుకొన్నది. మన నిర్ణయము

మన దిశను మార్చగలదు. మన జీవిత ప్రయాణములో ఢిల్లీ వెళ్ళాలంటే జి.టి. ఎక్స్‌ప్రెస్‌లో ఎక్కాలి. గమ్యం చేరే నిర్ణయం చేయాలి. విశాఖపట్టణం, నాగపూర్ వెళ్ళాలంటే ఆ ప్రాంతాలు చేరే రైలు ఎక్కాలి. అట్టి నిర్ణయము చేసుకొవాలి. మన నిర్ణయములను బట్టి ఆశీర్వాదాల పరంపర అనుభవిస్తాము. మన నిర్ణయాలు ఎలా ఉంటున్నాయి. వాయిదా వేసేవిగా ఉంటుంన్నాయా?

అపొ 17:32 "మృతుల పునరుత్థానము గూర్చి వారు వినినపుడు కొందరు అపహాస్యము చేసిరి. దీని గూర్చి నీవు చెప్పునది ఇంకొకసారి విందుమని చెప్పిరి. అలాగుఉండగా పౌలు వారి మధ్య నుండి వెళ్ళిపోయెను. అయితే కొందరు మనుష్యులు అతని హత్తుకొని విశ్వసించిరి.

నయోమి మొది కోడలు తన నిర్ణయము చేసికొని తిరిగి వెళ్ళిపోయింది. రూతుకు  ఆధారము లేదు. ఆదరించి సలహానిచ్చేవారు లేరు. తోటి కోడలు వెళ్ళిపోయింది. నేను వెళ్ళిపోతే మంచిదని తలంచలేదు. రూతు హృదయములో చేసిన నిర్ణయము తన బ్రతుకును మార్చింది. కొన్ని సార్లు మన స్వకీయులు తోటివారు సమస్యలలో చేయుత నియ్యకపోతే నిర్ణయాలు చేయుటకు ధైర్యము చాలదు.

రూతు జీవితంలో తన నిర్ణయము తన బ్రతుకును మార్చింది. దేవునిపై ఆధారపడి నిర్ణయము చేసుకొనుటకు ఆమె తలంపులు సహాయపడినవి. కొందరు నిర్ణయము చేసుకొని తప్పించుకొంటారు అది మంచిది కాదు. నిర్ణయమనేది తిరుగులేనిది. రూతు నిర్ణయము వల్లనే ఆమె చరిత్ర కొనసాగింది. ఆమె నిర్ణయము క్రీస్తు వంశావళిలో ఆమెను చేర్చింది. దేవా నాకు ఆలోచన కర్తగా ఉండాలని దేవునిని అడగాలి.

తప్పు నిర్ణయము ఏనాడు చేసుకోరాదు. దైవ వాక్యానికి కట్టుబడి నిర్ణయాలు చేసుకోవాలి. నిర్ణయాలు చేసుకొని దానికి కట్టుబడి చేసుకొనేవారిగా ఉండాలి. కొందరు చంచలమైన మనస్సు గల వారైయుంటారు. దైవగ్రంథములో ఇశ్రాయేలీయుల చరిత్రలో రాహాబు నిర్ణయము తిరుగులేనిదిగా నిలిచింది. ఎరికో రాజు పట్ల తన ఆలోచనలను బట్టి వేగుల వారిని రక్షించిన తీరు రాహాబు భయపడే స్త్రీగా ప్రవర్తించక బహు ధైర్యముగా తన ఇంటిపైన కట్టెలలో

దాచిపెట్టింది. తన నిర్ణయాలకు అనుగుణంగా ఆలోచన చేయాలి. నిర్ణయాలు దేవుని వాక్యానికి అనుగుణంగా ఉండేలా చూచుకోవాలి. నాగటిపై చేయి వేసి వెనుదిరగరాదు గనుక ఎంత కష్టమైన బాధ అయిన ఇరుకైన కర్తవ్యము కొనసాగించి ముందుకుసాగాలి.

కొందరు సమస్యల నెదుర్కొనలేక కష్టంగా తోచిందని నిర్ణయాలను వదిలివేస్తారు. అది మంచి పని కాదు. నిర్ణయాలకు తగిన రీతిగా నడచుకోవాలి. రూతు తన వంశము శాపగ్రస్తమైనదనియు, బెత్లెహేము ఆశీర్వాదకరమైనదనియు, ఆమె అత్త నయోమి సేవించు దేవుడే నిజమైన దేవుడని ఆమె వెంబడించింది. ఆమెకు భర్త లేడు. బిడ్డలు లేరు. నీకెందుకీ బాధతో కూడిన నిర్ణయము తీసుకొన్నావని స్వకీయులు నిరుత్సాహపరచియుండవచ్చు. మన నిర్ణయములు ఎట్టి నిరుత్సాహాలకు లొంగనివిగా స్థిరంగా ఉడాలి. పౌలు మంచి మాట తన పత్రికలలో వ్రాసియుంచారు

1కొరింథీ 15:57 " కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాస ప్రభవునందు వ్యర్థము కాదని ఎరిగి, స్థిరులను, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికి ఆసక్తులునై యుండుడి. క్రీస్తనే బండపై మన జీవితాలు నిలిచి యుండాలి. ఊబిలోనికి దిగజారి పోరాదు. నీ సాక్ష్యం నిలకడగా ఉండి ఆగిపోయేదిగా ఉండరాదు. సాగిపోయేలా ఉండాలి. మన నిర్ణయములు నీ ఆలోచనలు కొరకు దేవునితో సంప్రతించాలి.

రూతులో నున్న ప్రత్యేక మంచి లక్షణము ఆమె మంచి నిర్ణయాలు తీసుకొనగల వ్యక్తి. ఆమె వినయము విధేయతలు గలిగి సౌమ్యంగా అవసరమైన వారి అనుమతి తీసుకొనగల దీనమైన తత్వము గలది.

రూతు 2:2 "నీ సెలవైన యెడల నేను పొలములోనికి పోయి యెవని కటాక్షము పొందగలనో వాని వెనుక పరిగే నేరుకుందునని నయోమితో చెప్పగా ఆమె నా కుమారీ పొమ్మనెను" అనుమతి లేకుండా స్వచిత్తంతో ఏ పనిలో లీనము కాలేని మంచి మనస్సు గల రూతును ఆమె విధేయతను బట్టి గొప్ప గుర్తింపు తెచ్చిపెట్టింది.

మత్తయి 5: “సాత్వికులు ధన్యులు, వారు భూమిని స్వతంత్రించుకొందురు” అత్తగారి కటాక్షము కోరిన కోడలు రూతు అనుమతి పొందిన రీతి గుర్తించతగినది.

రూతు 2:4, 5 “యెహోవా మీకు తోడై యుండునుగాకని చేను కోయువారితో చెప్పగా వారు యెహోవా నిన్ను ఆశీర్వదించు గాకఅనిరి” బోయజు పొలము యజమానిగా మంచి మాట చెప్పగలిగిన వ్యక్తి పనివారు కూడ మంచిని గుర్తించ గలవారే, గనుక రూతు పట్ల దయతో ప్రవర్తించగలిగారు”.

“ఈ చిన్నది ఎవరు? ” అని బోయజు ప్రశ్నకు పనివారు జవాబునిచ్చారు. రూతు మరల తన వినయ విధేయతలను కనుపర్చుట ఎట్లనగా రూతు 2:7 “నేను కోయువారి వెనుకకు పనల మధ్యను ఏరుకొని కూర్చుకొనుటకు దయచేసి నాకు సెలవిమ్మని అడిగిన అభ్యర్ధనను బట్టి రూతు అనుమతి కోరే మనస్సు గల స్త్రీగా గుర్తింగలము. ఆమె వినయము దేవుడు గమనించగలిగాడు.

దేవుని కనుదృష్టి యదార్ధవంతులను బలపర్చుటకేనని బైబిలులో వ్రాయబడింది. రూతు మాట్లాడిన తీరును బట్టి వారి హృదయములో కనికరము కలిగింది. బైబిలులో వ్రాయబడిన సంఘటన ఆధారంగా సరైన జవాబు నిచ్చు ధన్యత గుర్తించతగినది

2సమూయేలు 20:17 “యోవాబుతో ఆమె యోవాబువు నీవేనా అని అతనిని అడుగగా అతడు నేనే అనెను. అందుకామే “నీ దాసురాలగు నేను నీతో మాట్లాడుదునా అని అడిగగా అతడు మాటలాడవచ్చుననెను.”

మాటలో విధేయతను రూతును గొప్పగా చేసింది. రూతును గూర్చి తెలిసికొనిన వివరాలను బట్టి మనము వినయ విధేయతలు కలిగి ఉంటే అవి మనలను గొప్ప స్థితికి చేర్చగలవు. రూతు లక్షణములు మనకు దేవుడు దయచేయును గాక. ఆమె సుగుణ సంపద దేవుడు మనకందించును గాక. దేవుడు మిమ్ములను దీవించును ఆమెన్.

# వినయముగా విధేయత కలిగి జీవించుట




రూతు జీవితాన్ని ధ్యానించుటలో బైబిలులోని 66 పుస్తకములలో రెండు పుస్తకము లు స్త్రీల గురించి వ్రాయబడినవి. అందులో ఒకటి రూతు గ్రంథము. రెండవది ఎస్తేరు గ్రంథము.

రూతు జీవితము అర్హతలేని ఒంటరి స్త్రీగా మోడుబారిన గుర్తింపులేని, అర్హత లేని చరిత్ర గలది. కొందరు వారికున్న చదువు, ఆస్తి, పిల్లలు, భర్త వంటి ఆధిక్యతలను గూర్చి చర్చిస్తారు గాని రూతు జీవితము విభిన్నమైనది. ఆస్తిపాస్తులను బట్టి కొందరు అతిశయిస్తారు. ఎస్తేరు గ్రంథంలో హామాను అతిశయించాడు.

ఎస్తేరు 5:11లో "తనకు కలిగిన గొప్ప ఐశ్వర్యమును గూర్చి, చాలా మంది పిల్లలను కలిగియుండుటను బట్టి, రాజు తనను ఘనపరచి, రాజు క్రిందనుండు అధిపతులందరిమీదను, సేవకులందరిమీదను, తన్ను ఎలాగు పెద్దగా చేసెనో దానిని గూర్చి వారితో మాట్లాడెను."

ఎవరైన వారి గొప్పతనం చెప్పుకొనుటకు ఎన్నో కారణములు వివరిస్తారు. వారి వంశము శాపగ్రస్తమైనది అని రూతుకు తెలుసు, ఎన్నికలేని వంశముగా, మోయాబీయురాలుగా నయోమికి కోడలు అయింది. పది తరముల వరకు వీరి తరము కలుపుకోరాదనియు ఎన్నడూ లెక్కించరాదన్న వంశంగా ద్వితీయోపదేశ కాండం 23:3లో ఎన్నడు సమాజములో చేరరాదనియు వ్రాయబడియున్నది. ఎలీమెలెకు కుమారుని వివాహం చేసుకొన్నది గనుక యూదా వంశీయురాలు అయింది. ఎన్నో కోరికలతో వివాహ జీవితంలోకి అడుగు పెట్టింది కాని పది సంవత్సరములు కాపురం చేసిన తరువాత సంతాన విహీనురాలుగా భర్తను పోగొట్టుకుని విధవరాలిగా, గొడ్రాలుగా మిగిలింది. వంశం లేదు, భర్తలేడు, సంతానం లేని దయనీయమైన వ్యక్తి రూతు గురించి పరిశుద్ధ గ్రంథంలో పొందుపర్చబడింది. రూతు అత్తను హత్తుకొన్న స్త్రీగా తెలిసికోగలిగాము. ఆతరువాత మంచి నిర్ణయములు తీసుకోగలిగింది. ఏ వ్యక్తి అయినా వారు తీసుకునే నిర్ణయముపై జీవితము ఆధారపడి ఉంటుంది.

నయోమి పెద్ద కోడలు ఓర్పా భర్తను కోల్పోయిన తరువాత అత్తను పెట్టుకొని తిరిగి తన స్వకీయుల యొద్దకు వెళ్ళిపోయింది. రూతు మాత్రము తన అత్తను హత్తుకొన్నది. బైబిలు గ్రంథంలో మోషే తరువాత యెహోషువ నిర్ణయము ఆదర్శ ప్రాయమైనది.

యెహోషువ 25:15 “మీ పితరులు సేవించిన దేవతలను సేవించెదరో, అమోరీయుల దేశమున మీరు నివసించుచున్నారే వారి దేవతలను సేవించెదరో నేడు మీరు కోరుకొనుడి. మీరెవని సేవింప కోరుకొనినను నేను నా ఇంటివారు యెహోవాను సేవించెదము.”

ఆది 24:58 ఇస్సాకును పంపిన అబ్రహాము సేవకుడు ఎలియాజరుతో వారి తల్లిదండ్రులు అతనితో ఇస్సాకును చేరుటకు వెళ్ళెదవా అని అడుగగానే వెళ్ళెదనని తెల్పింది.

1రాజులు 10:1, 2 “షేబా దేశపు రాణి యెహోవా నామము గూర్చియు సొలొమోనునకు కల్గిన కీర్తిని గూర్చి విస్తారమైన బంగారము రత్నములను

ఒంటెల మీద ఎక్కించుకొని యెరూషలేమునకు వచ్చెను.

క్రొత్త నిబంధనలో దోర్కా అనగా తబిత సాక్ష్యములో ఆమె సుగుణాలు, ఆతిథ్యమిచ్చు మంచి లక్షణములు, ఆమె చేసిన ధర్మ కార్యములు ఆమెను ఎరిగిన స్త్రీలు పొగడుట వ్రాయబడింది. చాలామంది పని చేయుటకు బద్ధకించి తప్పించుకోవాలని చూస్తారు. సేవ చేయుటకు నిర్ణయించుకొన్నప్పుడు బాధ్యతగా నిర్వహించాలి. శ్రద్ధగా పనులు చేయాలి. ధీర్ఘాయుష్మంతునిగా నిలుచుటకు తల్లిదండ్రులను సన్మానించాలి. మన పట్ల దేవుడు నిర్ణయించినదే చేయాలి. సాకులు చెప్పించుకోరాదు. మన వద్ద ఆర్థికంగా స్థోమత లేకపోవచ్చుగాని మంచి మాట ద్వారా సహాయపడవచ్చు. రూతు చేసిన నిర్ణయము, ఆమె అత్తతో చెప్పిన మాటలు చాలా విలువైన నిర్ణయముతో కూడినది.

రూతు 1:6 అందుకు రూతు "నా వెంబడి రావద్దనియు నన్ను విడిచిపెట్టుమనియు నన్ను బ్రతిమాలుకొనవద్దు. నీవు వెళ్లు చోటికే నేను వచ్చెదను, నీవు నివసించు చోటు నేను నివసించెదను, నీ జనమే నా జనము, నీ దేవుడే నా దేవుడు, నీవు మృతి పొందు చోటను నేను మృతి పొందెదను, అక్కడనే పాతిపెట్టబడెదను. మరణము తప్ప మరి ఏదైనను నిన్ను నన్ను ప్రత్యేకించిన యెడల యెహోవా నాకు ఎంత కీడైనను చేయుగాక అనెను"

రూతు వింతైన విలువైన నిర్ణయము ప్రశంసనీయమైనది. సాదారణంగా గొప్ప వ్యక్తులు, మినిష్టర్లు మరణిస్తే, వారిని వారి స్వకీయుల వద్ద స్వగ్రామానికి తరలించి అక్కడ అంత్య క్రియలు జరిగిస్తారు. అట్టి నిర్ణయము జరిగే ఈ సమాజంలో రూతు చేసుకొనిన నిర్ణయము గొప్పది. నీవెక్కడ పాతిపెట్టబడితే నేను నీతోనే అన్న మాటను బట్టి నయోమి నమ్మిన దేవునిని గౌరవించి ఆయనపై ఆధారపడిన స్త్రీగా గుర్తించగలము. యూదా జనాంగము సేవించే దేవునిని సేవిస్తూ వారి ఆచారాలు పాటించే నిర్ణయమే రూతు చేసింది.

మోషే గతంలో చేసిన నిర్ణయము చరిత్రలో స్థిరంగా నిలిచింది. ఐగుప్తులో సుఖ భోగాలు అనుభవించుట కన్నా దేవుని బిడ్డలతో శ్రమ పడుట ఉత్తమమని

మోషే గొప్ప నిర్ణయము చేసుకొన్నాడు.

యవ్వన స్త్రీలు తమ భర్తలను పోగొట్టుకొన్న స్థితిలో ఎలా జీవించాలి? బైబిలు గ్రంథంలో సవివరంగా వ్రాయబడియున్నది

1తిమోతి 5:11 "సత్ క్రియలకు పేరు పొందిన విదవరాలు పిల్లలను పెంచి, పరదేశులకు ఆతిథ్యమిచ్చి, పరిశుద్ధుల పాదములు కడిగి, శ్రమపడు వారికి సహాయం చేసి, ప్రతి సత్కార్యము చేయబూనుకొనునది అయితే ఆమెను విధవరాండ్రలెక్కలో చేర్చవచ్చును. యవ్వనస్థులైన విధవరాండ్రను లెక్కలో చేర్చవద్దు. వారు క్రీస్తునకు విరోధముగా నిరంకుశలైనపుడు తను మొదటి విశ్వాసము వదలుకొనినను తీర్పు పొందినవారై పెండ్లాడ గోరుదురు. మరియు వారు ఇంటింట తిరుగులాడుచు, బద్దకురాండ్రగుటకు మాత్రమే గాక ఆడరాని మాటలాడుచు, వదరు బోతులును పరుల జోలికి పోవు వారగుటకును నేర్చుకొందురు. కాబట్టి యవ్వన స్త్రీలు వివాహము చేసుకొని, పిల్లలను కని, గృహ వరిపాలన జరిగించుచు, నిందించుటకు విరోధికి అవకాశమివ్వకుండవలెనని కోరుచున్నాము.

యవ్వనములో భర్త మరణిస్తే తిరిగి వివాహమునకు బైబిలులో జవాబున్నది.

భర్త జీవితంలో భార్య చనిపోయి ఒక అంగవైకల్యంతో మానసిక ఎదుగుదల లేని బిడ్డ ఉండగా ఆ స్వకీయులు ఆ బిడ్డను నిర్మానుష ప్రదేశంలో వదలివేసి భర్తకు మరల వివాహము చేయదలిచారు. దేవుని చూపు చూడలేని ప్రాంతముంటుందా? తిరిగి ఆ బిడ్డను ఆ ఇంటికే చేర్చాడు. భార్య బ్రతికినపుడు భర్త దూరమైతే ఏదో రీతిగా బిడ్డలను సంరక్షించే ప్రేమ, ఆ బాధ్యత తీసుకొనుట గమనించగలము. నా భర్త ప్రమాదంలో 16 సం॥ల క్రితం మరణించినపుడు నా చివరి కుమారుని వయస్సు 7 సం॥ 5 మంది బిడ్డల విద్య, వారి అవసరములు తీర్చుటలో దేవుడే నాకు అద్భుత సహాయము చేసి నేటి వరకు ఉత్తమ రీతిగా బిడ్డలను, నన్ను సంరక్షిస్తున్నాడు.

స్త్రీలు బాధ్యతలకు కట్టుబడి ఉంటారు. అట్టి ఒంటరి పోరాటంలో నలిగిపోయిన

స్త్రీలకు దేవుడే ప్రతిఫలమిస్తాడు. నా జీవితంలో యెషయా 54 అధ్యాయములో వాగ్ధానములన్ని యిచ్చి నెరవేర్చినాడు.

యెషయా 54:5, 6 "నిన్ను సృష్టించినవాడు నీ భర్తయైయున్నాడు, విడువబడి దు:ఖక్రాతులైన భార్యను పురుషుడు రప్పించునట్లు యెహోవా నిన్ను రప్పించుచున్నాడు. ప్రయాసపడి గాలివాన చేత కొట్టబడి ఆదరణలేక వున్నదానా నేను నీలాంజనములతో నీ కట్టడములను కట్టెదను."

ఎంతో మంది తమ కుటుంబం కొరకు స్వార్థపూరిత ప్రార్థనలు చేయుట గమనించగలము.

ఫిలిప్పీ 2:5, 6 "మీలో ప్రతివాడునూ తన సొంత కార్యములను మాత్రమే కాక యితరుల కార్యములను కూడ చూడవలెను."

క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగి యుండుడి."

ప్రజల కొరకు ప్రాణం పెట్టిన క్రీస్తు ప్రేమామయుడు జాలిపడు దేవుడు కాపరిలేని గొర్రెలుగా నున్న వారి పట్ల జాలిపడు దేవుడు రూతును గుర్తించాడు. ఆమె నయోమి దేవుడైన దేవుడే నా దేవుడని చెప్పి హత్తుకొన్నది. ఉత్తమమైన నిర్ణయము చేసుకొన్నది. రూతు వినయము విధేయత కలిగిన స్త్రీ బైబిలో ఎన్నో హెచ్చరికలు లోబడి యుండాలని వివరించారు.

ఎఫేసి 6:1, 5 "పిల్లలారా మీ తల్లిదండ్రులకు విధేయులై యుండుడి. దాసులారా యధార్థమైన హృదయం గలవారై భయముతోను, వణకుతోను క్రీస్తునకు వలె శరీర విషయమై మీ యజమానులైనవారికి విధేయులై యుండుడి.

ఎఫేసి 5:22 "స్త్రీలారా ప్రభువునకు వలె మీసొంత పురుషులకు లోబడి యుండుడి."

విధేయత లోబడుటకు అత్యవసరము అబ్రహాము విధేయత గలవాడై దేవుడు ఆజ్ఞాపించినట్లు మారు మాట్లాడక, వాదించక వాగ్ధానము చేసి ఇచ్చిన యిస్సాకును బలి యిచ్చుటకు వెనుదీయలేదు. ఇస్సాకు వివేచన గల

వయస్సులో నాన్న, కట్టెలు నిప్పులు ఉన్నవి గాని బలి పశువు ఎక్కడ అని అడిగాడు. ఆ స్థితిలో గొప్ప దీనమైన మనస్సుతో దేవునికి అబ్రహాము లోబడినాడు. వినయము, విధేయత మన జీవితములను చిరస్థాయిగా నిలబెడతాయి.

రూతు తన జీవితంలో ఉత్తమ సుగుణాలను చూపించింది. ఇతరుల వస్తువులేమి అనుమతి లేకుండా తాకలేదు.

రూతు 2:2 "మోయాబీయురాలైన రూతు "నీ సెలవైన యెడల నేను పొలములోనికి పోయి యెవని కటాక్షము పొందగలనో వాని వెనుక పరిగె ఏరుకొందునని నయోమితో చెప్పగా" రూతు అత్తతో మర్యాదగా వినయముతో అనుమతి కోరింది. బెత్లెహేము నుండి బోయజు వచ్చి మంచి మాటలు చెప్పాడు.

రూతు 2:4, 5 "యెహోవా మీకు తోడైయుండుగాకని చేనుకోయువారితో చెప్పగా వారు యెహోవా నిన్ను ఆశీర్వదించుగాక అనిరి. యీ చిన్నది ఎవరని బోయజు ప్రశ్నించాడు. నేటి సమాజంలో చాలా సార్లు ఎదురు ప్రశ్నించే వారిని చూస్తాము ఎదురు సమాదానములు ఇస్తారు. ఎక్కడికి వెళ్తున్నావు బాబు అని ప్రశ్న వేస్తే నీకెందుకు? నీకు చెప్పాలా అంటూ అవిధేయులుగా ప్రవర్తించుట గమనిస్తున్నాము

సామెతలు 25:11 "సమయోచితముగా పలుకబడిన మాట చిత్రమైన వెండి పళ్లెములో ఉంచబడిన బంగారు పండ్లవంటిది."

రూతు పని చేసిన తోటి పనివారు వారి యజమాని మనస్సు ఎరిగినవారు గనుక వారి మాటలు దయగలవి మాత్రమే గాక దీవెన నిచ్చేవిగా ఉన్నవి.

సామెతలు 15:23 "సరిగా ప్రత్యుత్తరమిచ్చువానికి దాని వలన సంతోషము పుట్టును సమయోచితమైన మాట ఎంతో మనోహరము"

సామె 16:1 "చక్కగా ప్రత్యుత్తరమిచ్చుట యెహోవా వలన కలుగును"

దానియేలు యథార్థవంతుడై దేవునిని ప్రార్థించు రీతిని బట్టి రాజు సింహపు

బోనులో వేసినను, దానియేలు భక్తిని గ్రహించినవాడై మంచి మాటలు పలికాడు. రాజుకు నమ్మకము కలుగునట్లు దానియేలు వినయ విధేయతలతో జీవించాడు. దర్యావేషు రాజునకు నిద్ర పట్టలేదు.

దానియేలు 6:19 “తెల్లవారుజామున రాజు వేగిరమే లేచి సింహాము గుహ దగ్గరకు త్వరపడి వెళ్ళాడు దు:ఖ స్వరముతో దానియేలును పిలచి, జీవము గల దేవుని సేవకుడవైన దానియేలూ, నిత్యము నీవు సేవించుచున్న నీ దేవుడు నిన్ను రక్షింపగలిగెనా? అని అతనితో అనెను. దానియేలు అవిధేయతతో నా దేవుడు రక్షించాడు రాజా అనలేదు. మన కుటుంబాలలో చాలా సార్లు మన ప్రశ్నలకు ప్రశ్నలతోనే జవాబిస్తారు. గతంలో క్రీస్తును కూడ చాలా వింతగా ప్రశ్నించారు.

యోహాను బాప్తీస్మం ఎవరి వల్ల కలిగినది. పై నుండి వచ్చినదా అని క్రీస్తును చాలా వింతగా ప్రశ్నించారు. అతను గొప్ప ప్రవక్త, విమర్శించగలమా అదొక ప్రశ్న ద్వారా జవాబు ఇవ్వబడినది. సంధర్భాన్ని బట్టి ప్రత్యుత్తరమియ్యవలెనని సామెతలులో ఉన్నది.

సామెతలు 26:4, 5 “వాని మూఢత చొప్పున మూర్ఖునికి ప్రత్యుత్తరమియ్యకుము ఇచ్చిన యెడల నీవు వానిని పోలియుందువు”

వాని మూఢత చొప్పున మూర్ఖునికి ప్రత్యుత్తరమిమ్ము అలాగు చేయని యెడల వాడు తన దృష్టికి తాను జ్ఞాని అనుకొనును. చక్కని ప్రవర్తన, మాటలు కలిగి యుండాలి.

న్యాయాధి 8:1, 2 గిద్యోను జీవితంలో మంచి చేసినను, యుద్ధము ఎందుకు చేసావని ఎఫ్రాయిామీయులు నిందించారు. “నీవు మా యెడల చూపిన మర్యాద ఎట్టిది. మిద్యానీయులతో యుద్ధము చేయుటకు నీవు పోయినపుడు మమ్ములను ఎందుకు పిలువలేదని అతనితో కఠినముగా కలహించిరి.

“మీరు చేసినదెక్కడ? నేను చేసినదెక్కడ? అబీయ జెరు ద్రాక్షపండ్ల కోత కంటే ఎఫ్రాయిమీయుల పరిగె మంచిది కాదా? అపుడు అతని మీద వారి

కోపము తగ్గెను. ఇతరులతో మర్యాదగా మాట్లాడాలి. నిప్పురవ్వలపై కిరోసిన్ పోసినట్లు కోపము తగదు. రూతు పట్ల దయతో మాట్లాడిన పని వారిని గాని, యజమానుని పరిగె నేను అనుమతిలేకుండా తీసుకోగలనని అతిశయించలేదు. వినయ విధేయతలు చూపినది. ఆమె ఇంటిలో కొంతసేపు మాత్రమే గడిపి దినమంతా పరిగె ఏరుచూ కష్టపడినదనని పనివారు రూతు గురించి, ఆమె ప్రవర్తన గురించి మంచి సాక్ష్యము బోయజుకు తెలిపారు. మరొక సంధర్భములో మర్యాదతో మాట్లాడుట ద్వారా మేలు కనబడింది.

2 సమూయేలు 20:17 యెవాబుతో ఆ స్త్రీ నీ దాసురాలనగు నేను నీతో మాటలాడుదునా అని అడుగగా మాటలాడవచ్చుననెను. ఈ అనుభవం నా జీవితంలో పని చేసింది. నా భర్త పని చేసిన ఆఫీసులో ఆఫీసరుగార్లతో మాట్లాడవలసి వచ్చినపుడు అయ్యా మీతో నేను మాట్లాడవచ్చా? లేక బిజీగా ఉన్నారా అని అడిగి జవాబు పొందేదానిని. ఎవరితో యధార్ధత వినయముతో మాట్లడవలెనో వివేకము కలిగి ఉండాలి. నేను నా మాటలను బైబిలు భాషలోనే మాట్లాడగలను. అట్టివారు ఎటువంటి వారితోనైనా ధైర్యంగా మాట్లాడగలరు. ధైర్య సాహసములు దేవుడే అనుగ్రహించును. రూతు ప్రవర్తన బోయాజుకు అంగీకారముగా ఉండుటచే ఆమెతో చాలా అభిమానముగా మాట్లాడి ఆమెను ధైర్యపరిచాడు.

రూతు 2:8 “ నా కుమారీ, నా మాట వినుము వేరొక పొలములో ఏరుకొనుటకు పోవద్దు, దీనిని విడచిపోవద్దు. ఇచ్చటనే పనివారి యొద్ద నిలుకడగా ఉండుము. వారు చేనిలో కోయు స్థలము కనిపెట్టి వారిని వెంబడించుము. నిలుకడగా ఉండే జీవితము కావాలి, స్థిరమైన జీవితము మంచిది. మన మాట ఔను అంటే ఔను, కాదు అంటే కాదు అన్నట్లు ఉ ండాలి. కప్ప గంతులు వేయునట్లు మన మాట, ప్రవర్తన ఉండరాదు. కొందరు నివసిస్తున్న ఇల్లు మాటి మాటికీ మారుస్తారు, వాడే సెల్‌ఫోను మారుస్తారు, ఉద్యోగము మారుస్తారు, చంచల స్వభావము కనబరుస్తారు. గతంలో నా ఇంట్లో పని చేసిన లక్ష్మి నాకు 13 సంవత్సరాలు ఎంతో ఆప్యాయంగా

గడిపింది. ప్రసూతి సమయంలో కూడ పనికి వచ్చి "అమ్మా ఆసుపత్రికి వెళు
_తున్నాను అని చెప్పేది. అమ్మా క్రిస్మస్ పండుగ రోజుల్లో 4 చీరలు లభించాయి అని చెప్పేది. ఆమె సత్ప్రవర్తనను బట్టి అట్టి ఆప్యాయత దయ పొందుకున్నది. మరోక అమ్మాయి పాస్టరు గారి ఇంట్లో 4 నెలలు, మరొక విశ్వాసీ ఇంట్లో 2 నెలలు చేసేది. ఈ రీతిగా నిలుకడగా చేయలేక పోయేది. నిలుకడగా ఉ ండేవారే ప్రేమను పొందుకోగలరు.

1కొరింథీ 15:57 "మీ ప్రయాస ప్రభువునందు వ్యర్థము కాదని ఎరిగి స్థిరులును కదలనివారుగా ఉండి దేవుని కార్యాభివృద్ధినందు ఆసక్తి కలిగి ఉ ండండి". నిలుకడ జీవితం ప్రతి క్రైస్తవుడికి అత్యవసరము. క్రీస్తు అనే బండపై నిలుకడ గల జీవితం స్థిరంగా జీవించాలి.

కీర్తనలు 40:2 "నాశనకరమగు గుంట నుండియు, జిగట గల దొంగ ఊబి నుండియు ఆయన నన్ను పైకెత్తెను."

నాకు తెలిసిన ఒక స్త్రీ ప్రతి వీధికి తిరిగి బోధించేది. కొంత కాలమయిన తరువాత కనిపించలేదు. చాలా కాలం తరువాత నన్ను కలిసినపుడు దేవునిని, నిందించి నాకేమి చేసాడు దేవుడు అన్నది. మేలు చేసినా, చేయకపోయినా దేవుడు దేవుడే. ఆయన స్థానము మారనిది. యోబు అన్న రీతిగా మేలు అనుభవించినపుడు, కీడు అనుభవించతగమా? ఆస్తి సంపాదించి ఇచ్చినంత మాత్రాన తల్లిదండ్రులమా? అన్ని పరిస్థితులలో తల్లిదండ్రులమే? అలాగే మనకు రక్షణ ఇచ్చినవాడు మన దేవుడు. రక్షకుడు యేసు ప్రభువు ఒక్కడే.

ఒక స్త్రీకి క్రొత్త ఉద్యోగము లభించగా నా సలహా అడిగింది. క్రొత్త ఉద్యోగములో 5వేలు ఎక్కువ జీతం, కొంత ఎక్కువ దూరం ప్రయాణించాలని చెప్పింది. సమయము ఖర్చు చేసి ఎక్కువ దూరం వెళ్ళే కన్నా నిలుకడగా ఉన్న ఉ ద్యోగము చేయాలని సూచించాను. అమ్మా, నీ కోసం ప్రార్థించగా రూతు జీవితాన్ని జ్ఞాపకం చేసాను. వేరే పొలమునకు పోవలదు నిలుకడగా ఉండు అని చెప్పగా నా మాట పాటించి ఆశీర్వదించబడింది. ఆమె స్నేహితురాలు ఆమె స్థానములో చేరిన క్రొత్త ఉద్యోగములో చేరిన 2 నెలలకు ఉద్యోగము

మానివేసింది. అక్కడ శ్రమ తట్టుకోలేక రెండు ఉద్యోగములను కొల్పోయింది. ప్రతి పనిలో దేవుని చిత్తమెరిగి నిలుకడగా జీవించాలి. నిజాయితీ నిరూపించుకొనే రీతిగా కష్టించి నమ్మకంగా పని చేయాలి. రూతు వినయముతో. విధేయతతో నిలుకడగా జీవించి అత్త ఇంటిలో హత్తుకొని బ్రతికింది. ఆమె ఒక్కరోజు ఏరిన పరిగె ఒక తూమెడు యవల గింజలను పొందినది. కొందరికి సంపాదన హెచ్చుగా ఉన్నప్పుడు వారి బుద్ధి మారి ప్రవర్తనలో మార్పు వస్తుంది. సమృద్ధి కావాలని ప్రార్థించి, అది రాగానే దేవునికి సమయమివ్వరు.

రూతు బోయజు చెప్పినట్లు అదే పొలములో నిలకడగా నిలిచి పని చేసికొన్నది. అత్తను వదలిపోలేదు. కొందరు మాయ మాటలు చెప్పి బ్రతుకుతారు. వారిని ఎవరు నమ్మరు. మనమేమి మాట్లాడతామో అదే చేయాలి. ఏమి చేస్తామో అదే చెప్పాలి. రూతు జీవిత పాఠాలు వినయముతో విధేయత కలిగి నిలకడగా జీవించాలి. మర్యాద పాటించాలి. ఇతరుల అనుమతి పొంది పని చేయాలి. రూతు నమ్మిన అత్తగారి దేవుని హత్తుకొన్న రీతిగా సమయోచితంగా మంచి మాటలు చెప్పి ప్రేమను పొందాలి. అట్టి సుగుణాలు కలిగి ఆయన కృపను, అనుగ్రహాన్ని మీరందరు దేవుని నుండి పొందుదురు గాక! ఆమెన్.

# రూతు వినయము బోయజు దయను పొందు ధన్యత కలిగించిరది



ప్రభువు నామములో మీకు శుభములు కలుగును గాక!

ప్రియులారా, ఇంత వరకు రూతు జీవితము గూర్చి ధ్యానిస్తూ వున్నాము

బైబిలులో న్యాయాధిపతుల గ్రంథం తరువాత రూతు పుస్తకముంది. గతంలో ఇశ్రాయేలీయులను మోషే తన నాయకత్వంలో నడిపించాడు. ఆ తరువాత యెహోషువ బాధ్యతలు స్వీకరించాడు. అతని తదనంతరము న్యాయాధిపతులను దేవుడే నియమించాడు. న్యాయాధిపతుల కాలంలో ప్రజలు సుఖ జీవనము జీవించారు గాని ఆ పిమ్మట వారి ప్రవర్తన వింతగా విచ్చలవిడిగా ప్రవర్తించుట ద్వారా అనేక శ్రమలు బాధలను తెచ్చుకున్నారు. ఆ శ్రమలను తాళలేక యెహోవాకు వారు మొఱ్ఱపెట్టసాగారు. దేవుడు వారి పట్ల కనికరము చూపించే వారు. తిగిరి వారు పాపమునకు బానిసలై దేవునిని విసిగించేవారు. ఈ పద్దతి ఒక అలవాటుగా మారిపోయింది.

న్యాయాధి 21:25 “ఆదినములలో ఇశ్రాయేలీయులకు రాజు లేడు.

ప్రతివాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచు వచ్చెను.” ఆ తరువాత వృద్ధుడైన ఏలీ కుమారులు యెహోవాను ఎరుగని వారై మిక్కిలి దుర్మార్గులై యుండిరి. వారి పాపము యెహోవా సన్నిధిని బహు గొప్పదాయెను”

ఏలీ తదుపరి దేవుడు సమూయేలును ప్రవక్తగా సిద్ధపరిచాడు. ఒక యాజకుని తరువాత మరొక యాజకుడు, ఒక ప్రవక్త తర్వాత మరియొక ప్రవక్తను ఈ రీతిగా ఒకరి తరువాత మరొకరి కొరకు చూడవలసి వచ్చింది. ఆదికాండము మొదలు 5 కాండాలన్నీ సృష్టి ఆరంభము నుండి వివరణ వ్రాయబడినది. ఆ తరువాత పంచకాండలన్నీ మోషే రచించాడు. ధర్మశాస్త్ర విధులన్నీ మోషే వివరించాడు. అతని తరువాత యెహోషువ, న్యాయాధిపతులు, రూతు వివరాలున్నాయి.

ఆ రీతిగా న్యాయాధిపతుల చివరి భాగములో పరిష్థితిని బట్టి ప్రజల ప్రవర్తన దేవునికి ఇష్టం లేనిదాయెను.

రూతు 1:1 ఆ రోజుల్లో కరువు కలుగగా బెత్లెహేము నుండి ఎలీమెలెకు అతని భార్య నయోమి ఇద్దరు కుమారుల పేర్లు మహ్లోను, కిల్యోను వారు మోయాబు వెళ్ళి స్త్రీలను పెండ్లి చేసికొన్నారు. 10 సం॥ల తరువాత ఇద్దరు కుమారుల మరణించారు. మొదటి కోడలు ఓర్పా వెనుకకు వెళ్ళగా రెండవ కోడలు రూతు అత్తగారు కూడ భర్తను కొల్పోగా ఇద్దరు విధవరాళ్ళు తిరిగి బెత్లెహేము ప్రయాణ మయ్యారు. మోడుబారిన రూతు విధవరాలు మాత్రమే గాక గొడ్రాలుగా నిలిచింది. మోడు బారిన ఒంటరి జీవితాలలో సంతాన విహీనతలో అత్తను హత్తుకొని వెంబడించింది. మరణమైనా నీతోనే నా జీవితమని తెలిపింది. శాపగ్రస్త వంశంలో నుండి వచ్చిన రూతు జీవము గల దేవుని నమ్మిన అత్తను, అత్తగారి దేవుడు నిజదేవుడని నమ్మింది.

రూతులో గలమనించదగిన మొదటి సుగుణము అత్తగారిని హత్తుకొని వెంబడించుట. రెండవ సుగుణము ఆమె నిర్ణయించుకొన్న మంచి నిర్ణయము దేవుని ప్రజలతో జీవించాలని కోరుకొనుట వలన ఆమె బహుగా దీవించబడి ఆశీర్వాదానికి వారసులయింది. రూతు సవినయముగా నయోమిని పరిగె

ఏరుటకు అనుమతి కోరింది. అంతే కాదు “నేను కోయువారి వెనుకకు పనలను ఏరుకొని కూర్చుకొనుటకు దయచేసి నాకు సెలవిమ్మని అడిగెను.

రూతు మాట తీరులో దయచేసి అని మనవి చేసిన వినయము స్తుతించవలసిన సుగుణము ఆమెను గమనించిన బోయజు ఆమె పట్ల శ్రద్ధ కనపర్చాడు.

రూతు 2:8 “నా కుమారీ, నా మాట వినుము, వేరొక పొలములో ఏరుకొన వద్దు దీనిని విడచి పోవద్దు. ఇచ్చట నా పనికత్తెల యొద్ద నిలుకడగా ఉండుము. వారు కోయు చేను కనిపెట్టి వారిని వెంబడించుము. నిన్ను ముట్టకూడదనియు యవ్వనస్థులకు ఆజ్ఞాపించియున్నాను. నీకు దాహమగునపుడు కుండలయొద్దకు వెళ్ళి పనివారు చేదిన నీళ్ళు త్రాగుము అని బోయజు దయతో మాట్లాడినాడు.

బోయజు రూతుతో నిలుకడగా ఉండుము అని చెప్పాడు. ఆ మాట చాలా విలువైనది. నిలుకడగా ఉండు అను మాట అనేక సందర్భములలో వివరించబడింది. నిలవాలి అనే మాట ప్రాముఖ్యమైనది. పైకి ఎక్కుట సులభము కావచ్చు గాని అక్కడ నిలవాలి. కొందరికి ఉద్యోగములలో ప్రమోషను లభించవచ్చు గాని దాని స్థానములో నిలచుట చాలా క్లిష్టమైన అనుభవము. ఉన్నతమైన స్థితి చేరిన తరువాత కొందరు పొరపాట్లు చేసి శిక్షకు గురి అవుతారు. ఐ.ఎ.యస్ ఆఫీసర్లు కూడ వారు చేసే తప్పిదములను బట్టి చెరసాల పాలు అయిన వారిని గురించి వార్త పత్రికలలో గలనించగలము. కొందరు వారిలో స్త్రీలు ఉన్నారు. బైబిలు చరిత్రలో రాజు సముఖములో నిలిచిన యవ్వనస్థులను గూర్చి దానియేలు గ్రంథంలో లిఖించబడింది.

దానియేలు 1:4 “ఇశ్రాయేలీయుల రాజు వంశములో ముఖ్యులై లోపములేని, సౌందర్యమును, సకల విద్య ప్రవీణతయు, జ్ఞానమును కలిగినవారై వారిని తన యెదుట నిలబెట్టునట్లు ఆజ్ఞ ఇచ్చెను.

రాజు దగ్గర పని చేయుటకు యోగ్యులుగా ఉండాలి. చురుగ్గా ఉండాలి, వారి నడక సరిగా ఉండాలి. వారి ప్రవర్తన సరైనదిగా ఉండాలి. గ్రుడ్డివాడు, గూనివాడు అంగ వైకల్యము లేనివాడిగా ఉండాలి. ఉదాహరణలో ఇందిరా

గాంధీ నడక టివిలో చూచినపుడు చూచినపుడు ఉన్నత స్థానంలో వారి చురుకుదనం గొప్పది. పరమగీతంలో వర్ణనలో

పరమగీతం 7:1 “రాజకుమార పుత్రికా, నీ పాదరక్షలతో నీవెంత అందముగా నడచుచున్నావు.”

మనము నిలిచిన స్థితి నడిచే రీతిని బట్టి ఆత్మీయ జీవితం ఉంటుంది. మన హృదయ స్థితి కనబడుతుంది.

యెహెజ్కేలు 2:1 “నరపుత్రుడా నీవు చక్కగా నిలిచి యుండుము నేను నీతో మాట్లెదనని”. యెహెజ్కేలుతో చెప్పారు.

రూతు నిలుకడగా నిలిచిన స్త్రీగా కనిపిస్తుంది.

యోనా జీవితంలో యోనా 1:3 “యెహెూవా, సన్నిధిలో నిలువక ఓడ వారితో కూడి తర్షీషునకు పోవుటకు ఓడ ఎక్కెను. దేవుని సన్నిధిలో యోనా నిలకడలేని వాడాయెను. రూతు నిలుకడగా నిలిచింది. బోయజు చెప్పినట్లు అతని పొలములో అతని మాట చొప్పున సాధారణంగా మన జీవితములో మనలో తప్పులుంచుకొని ఎదుటి వారికి బుద్ధులు నేర్పాలని ఆశిస్తాము. నాకు తెలసిన పాటలో భావముంది

“మారాలి మారాలి నీ మనస్సే మారాలి. ఆ మారిన మనస్సు దేవునికే యిస్తే ఫలితముంటుంది”

మారిపోయామంటు వేషము వేస్తారు ఆ వేషంలోనే లోకాన్నెంతో మోసం చేస్తారు” అట్టి జీవితమునకు దూరంగా ఉందాము. బోయజు చెప్పినట్లు వినయంతో రూతు నిలకడగా నిలిచి పనివారు నీళ్ళందిస్తే త్రాగుటను బట్టి బోయజు ప్రతి విషయంలో ఆమె దాహము గొన్నప్పుడు ఏ రీతిగా శ్రద్ధ తీసుకోవాలో సలహా చెప్పి, ఆమెనెవరు ముట్టుకొనవద్దని భద్రత కల్పించిన ఔదార్యము కనబర్చుట విశేషము.

పొలము గల ధనికుడు రూతుపై చూపిన దయను బట్టి అతిశయించు అవకాశముంది

కొన్ని సార్లు గొప్ప ఆధిక్యతలు ఆకస్మాత్తుగా లభించగానే అమర్యాదగా ప్రవర్తించు వ్యక్తులు ఉంటారు.

రూతు బోయజు చూపిన దయకు స్పందించి, సాగిలపడింది. తలవంచుకొన్నదని వ్రాయబడియున్నది. పాత రోజుల్లో వ్యక్తులు మంచి మర్యాద, పెద్దలకు లోబడుట తలవంచుకొని గౌరవించుట గమనించగలము. తల బిరుసుగా గర్వంగా ప్రవర్తించు వారున్నారు. కన్నులు వాటి స్థానము తప్పి తలలోనికి వెళ్ళేవారున్నారు. అట్టివారి కన్నులు నడినెత్తికి వచ్చాయని విమర్శించుట గమనించగలము అట్టి తరమున్నదనని వ్రాయబడియున్నది. రూతు 2:10 “ఆమె సాగిలపడి, తలవంచుకొని ఏమి తెలిసి పరదేశినైన నాయందు లక్ష్యముంచునట్లు నీకు కటాక్షము కలిగెనో” అని చెప్పింది.

ఇంత ప్రేమకు కారణము ఎరుగనైతిని నాలో ఏముందని ఏ యోగ్యత లేని నన్ను ప్రేమించావని దేవుని సన్నుతించాలి.

దేవునితో “మంటివాడనైన నన్ను జ్ఞాపకం చేసుకొన్నావు అని చెప్పాలి. నిన్ను ఈ స్థితిలో ఉంచిన ఇంతగా దీవించుటకు నేనేపాటి వాడనని తగ్గింపుతో స్తుతించుచు న్నామా. తగ్గింపు జీవితం లేకపోతే అధోగతి పాలవుతాము.

రూతు తగ్గింపు స్వభావము గలది.

లూకా 18లో సుంకరి, పరిసయ్యుడు ఇద్దరు చేసిన ప్రార్థనలో సుంకరి “దేవా, పాపినైన నన్ను కరుణించుము అని దూరముగా నిలిచి ప్రార్థించాడు. దేవుడి అనుగ్రహము పొందిన సుంకరి దగ్గరయ్యాడు.

లూకా 15లో తప్పిపోయిన కుమారుని జీవితంలో పాపం చేసి తప్పిపోయి దూరమైన వ్యక్తి పశ్చాత్తాపం ద్వారా దేవునికి దగ్గరయ్యాడు. గతంలో నాన్న జల్సా జీవితం కావాలి అన్నవాడు బుద్ధి వచ్చినపుడు పందుల దగ్గర ఉండగా తన స్థితిని గ్రహించి

నీకు విరోధముగా పాపము చేసానని పశ్చాత్తాపముతో తండ్రిని చేరి పరివర్తన చెందాడు.

నా జీవితంలో అకస్మికంగా మరణించిన భర్త, వదిలిపెట్టిన నేను, నా బిడ్డలు ఆ స్థితిలో ఎదుర్కొన్న పరిస్థితులలో నేను రిక్తురాలినిగా ఖాళీ చేసుకొని ఈ సంసార భారాన్ని ఎలా భరించగలను? అనే దు:ఖ భారంతో ప్రార్థించాను. "ప్రభువా, నీవే నాపై కృపను చూపాలి" నేను పిలిస్తే పలకాలి. శ్రమల పాలై దీనురాలిని అయ్యానని మొఱ్ఱపెట్టాను.

సామెతల గ్రంథంలో గర్విష్టులు, దీనుల విషయములున్నవి. దరిద్రుడు బ్రతిమిలాడి మనవి చేయును మాటలలో చాలా తేడా ఉంటుంది. సంపన్న స్థితిలో అభ్యర్థన ఉండదు. ఆజ్ఞ ఉంటుంది. ఉదా॥ ధనికుడు కారులో ఉ ండగా క్రాస్ రోడ్డు వద్ద ఆగిన కారును సమీపించిన బిక్షగాడు చితికిన జీవితంలో సహాయమర్థిస్తే అయ్యో అని అనలేక చిరాకు పడు దృశ్యములను తరచుగా చూడగలము.

క్రొత్త నిబంధనలో గల అపోస్తలుల కార్యములో ఫిలిప్పు పరిచర్య సంధర్భంలో కందాకే మంత్రితో సంభాషణ జరిగింది.

అపొ 8:29, 31, 36 "ఆత్మ ఫిలిప్పుతో నీవు రథము దగ్గరకు పోయి దానిని కలుసుకొనుమని చెప్పెను.

ఎవడైన నాకు త్రోవ చూపకుంటే ఎలాగు గ్రహింపగలనని రథమెక్కి తనతో కూర్చుండుమని వేడుకొనెను. ఆ తరువాత కొన్ని అనుభవములు సంభవించిన తరువాత రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. వేడుకొనెను, ఆజ్ఞాపించెను యీ మాటలు విభిన్నములు.

మరొక సమయంలో యెహోషాపాతు శ్రమలో నున్నప్పుడు 2దిన 20:3

"అందుకు యెహోషాపాతు భయపడి యెహోవా వలన సహాయము వేడుకొనుటకు కూడుకొనిరి"

రూతు వేడుకొనుటకు ఏమాత్రము సందేహింపలేదు. తగ్గింపుతో, దీనత్వంతో వేడుకొనగా వారికి దయ కలిగినది.

మరొక సందర్భంలో సమయోచితంగా తగ్గింపుతో కూడిన మాట పరిస్థితులను

మార్చునని ఏలియా చరిత్రలో ఉన్నది.

2రాజులు 1:13 "ఏబదిమంది అధిపతులు మూడవనాడు వచ్చి ఏలీయా యెదుట మోకాళ్ళూని దైవజనుడా, దయచేసి నా ప్రాణమును, నీ దాసులైన ఈ ఏబది మంది ప్రాణములను నీ దృష్టికి ప్రియమైనవిగా ఉండనిమ్ము."

1 రాజులు 1:10 ''దైవజనుడా, నీవు దిగిరావలెనని రాజు ఆజ్ఞాపించుచున్నాడనెను

ఇద్దరు అధిపతులు వచ్చి ఆజ్ఞాపించి వివరించగా ఏలియా నోటి మాటచే అగ్నిచేత రెండు మార్లు దహించబడినారు. మూడవవాడి మాట సున్నితమైనందున మరణము తప్పించుకోగలిగినారు. ఒకసారి సమూయేలు రాక ఆలస్యమైనందునా సౌలు యాజకుని పని చేసి బలి అర్పించాడు. రాజు రాజే, ప్రవక్త ప్రవక్తయే, యాజకుడు యాజకుడే. యాజకుడు ప్రభువు పని చేయాలి. రాజు ప్రజలను పరిపాలించాలి.

రూతు తగిన తగ్గింపుతో మాట్లాడిన తీరును బట్టి ఎదుటి వారికి దయ కలిగి సహాయము చేయుటకు అవకాశం కలిగింది. మన జీవితములలో ఎదుటివారిని ఆకర్షించే రీతిగా మాట్లాడాలి. సామె 15:26 "దయ గల మాటలు ఆయన దృష్టికి పవిత్రములు" రూతు బోయజు దయను పొందినది

రూతు 2:10, 12 బోయజు నీ పెనిమిటి మరణమైన తరువాత నీవు నీ అత్తకు చేసినదంతయు నాకు తెలియబడెను. యెహోవా నీవు చేసిన దానికి ప్రతిఫల మిచ్చును. ఆయన నీకు సంపూర్ణమైన బహుమతినిచ్చును.

రూతు జీవితం ద్వారా తగ్గించుకొనువాడు హెచ్చింపబడును. హెచ్చించుకొనువాడు తగ్గించబడును. దేవుని బిడ్డలముగా తగ్గించుకొని జీవించాలి. ప్రభువు సన్నిధిలో సమర్పించుకోవాలి. రూతు జీవితంలో ఆమె వినయ, విధేయతల ద్వారా బోయాజు దయను పొందింది. మనము దేవుని బలిష్టమైన చేతిక్రింద దీనమనస్కులై జీవించు ధన్యత పొందుదుము గాక. ఆమెన్.

# రూతు మాటలు కాక క్రియలు చేసిన స్త్రీ




దేవుని పరిశుద్ధ నామములో మీకు శుభములు కలుగును గాక. రూతు జీవితాన్ని గూర్చి ధ్యానిస్తూ ఆమె మోడు బారిన జీవితంలో, ఒంటరి తనములో సంతానములేని స్త్రీగా విధవరాలిగా నిలిచింది. ఏ కోణములో పరిశీలించినను, చెప్పుకొనదగిన విశేషములు ఏమి లేవుగాని ఆమె విలువైన సుగుణములను గూర్చి పరిశుద్ధ గ్రంథములో ఆమె పేర పుస్తకము వ్రాయబడినది. నిరాశ, నిరుత్సాహముతో నిలిచినను ఆమె అత్తగారైన నయోమిని హత్తుకొన్నది. మనము కూడ దేవునిని హత్తుకొనే వారిగా ఉండాలి. ఆమె స్వజనులను విడచి పెట్టి అత్తను వెంబడించినది.

కీర్తనలు 45:10 “కుమారీ ఆలకించుము. ఆలోచించి చెవియొగ్గుము. నీ స్వజనమును, నీ తండ్రి ఇంటిని మరువుము. ఈ రాజు నీ ప్రభువు అతడు నీ సౌదర్యమును కోరినవాడు.

రూతు మంచి నిర్ణయము చేసుకొని నయోమితో మాట్లాడినది.

రూతు 1:16 “నా వెంబడి రావద్దనియు నన్ను విడిచిపెట్టుమనియు నన్ను

బ్రతిమాలుకొనవద్దు. నీవు వెళ్లు చోటికే నేను వచ్చెదను, నీవు నివసించు చోటు నేను నివసించెదను, నీ జనమే నా జనము, నీ దేవుడే నా దేవుడు, నీవు మృతి పొందు చోటను నేను మృతి పొందెదను, అక్కడనే పాతిపెట్టబడెదను. మరణము తప్ప మరి ఏదైనను నిన్ను నన్ను ప్రత్యేకించిన యెడల యెహోవా నాకు ఎంత కీడైనను చేయుగాక అనెను"

ఆమె నిర్ణయము అత్త నీవు గుడిసెలో ఉంటే అక్కడనే ఉంటాను. భవనములో ఉంటే అక్కడ ఉంటాను. నీవు ఎక్కడ సమాధి చేయబడితే అక్కడనే నా సమాధి ఉండాలి అన్న రూతు ధృఢ నిర్ణయమును గుర్తించి నయోమి మౌనముగా సమ్మతించింది. సాధారణంగా మానవులంతా ఆరంభములో సరైన నిర్ణయము తీసుకోనందువలన గమ్యము సరిగా చేరలేనివారై దు:ఖము ఎదుర్కొనుట గమనించగలము. మరొక మంచి సుగుణము రూతులో నున్నదేమనగా నిలుకడగా నిబ్బరంగా నిలిచిన స్త్రీ. చంచల మనస్కురాలై మరొక పొలములో పని చేయుటకు వెళ్ళిపోలేదు. రూతులో గల మరొక మంచి సుగుణమును గమనిస్తే పొలము యజమాని బోయజు పట్ల కృతజ్ఞత కనుపరచిన తగ్గింపు గల స్త్రీ.

రూతు 2:10 "అందుకు ఆమె సాగిలపడి తలవంచుకొని, ఏమి తెలిసి పరదేశినైన నాయందు లక్ష్యముంచునట్లు నీకు కటాక్షము కలిగెనో అని చెప్పగా బోయజు నీ పెనిమిటి మరణమైన తరువాత నీవు నీ అత్తకు చేసినదంతయు నాకు తెలియబడెను. నీవు నీ తల్లిదండ్రులను, నీ జన్మభూమిని విడచి ఇంతకుముందు నీవు ఎరుగని జనము వద్దకు వచ్చితివి. దేవుడు నీకు ప్రతిఫలమిచ్చును అను మాట.

"యెహోవా నీవు చేసిన దానికి ప్రతిఫలమిచ్చును. యెహోవా రెక్కల క్రింద సురక్షితముగా నుండునట్లు వచ్చావు. ఆయన నీకు సంపూర్ణమైన బహుమానమిచ్చు నని ఆమె అత్తకుత్తరమిచ్చెను"

రూతులో మూడవ సుగుణము గుర్తించగలిగినదేమనగా ఆమె అనుమతి కోరే స్త్రీగా ఉన్నది. మొదటిగా అత్తను, ఆ తరువాత పొలము పెద్దలను

అనుమతి కోరింది.

రూతు 2:2 "మోయాబీయురాలైన రూతు నీ సెలవైన యెడల నేను పొలములోనికి పోయి, యెవని కటాక్షము పొందగలనో వాని వెనుక పరిగె ఏరుకొందునని నయోమితో చెప్పగా ఆమె నా కుమారీ పొమ్మనెను, బోయజు రూతును గుర్తించి ఆమె గూర్చి వివరములు అడిగి తెలుసుకొన్నప్పుడు ఆ పనివాడు

రూతు 2:7 "ఆమె నేను కోయువారి వెనుకకు పనల మధ్యను ఏరుకొని కూర్చు కొనుటకు దయచేసి నాకు సెలవిమ్మని అడిగెను".

చాలా మంది ఇతరుల అనుమతి కోరక నేరుగా పని చూచుకుంటారు. ఇతరుల అనుమతి తీసుకొనుటకు అలక్ష్యము చేయరు. అనుమతి లేకుండా ఇతరుల వస్తువులను ముట్టుకోవద్దు. అనుమతి కోరుటలో వినయము, విధేయత కనపర్చిన స్త్రీ రూతుగా గమనించగలము.

బోయజు మాటలను బట్టి అత్తకొరకు ఆమె చేసినదంతయు తెలిసికొనుటలో తల్లి దండ్రులను విడచి వచ్చుట అత్తతో చేసిన తీర్మానము అత్తను అనుమతి కోరుట ఆమె అత్తను వెంబడించుట. భర్త లేని యవనస్థురాలు ఇష్టానికి ఎటూ తిరుగక పెద్దయైన అత్త నీడలో జీవించుట ఆమె వినయము గల మాటలు ఇతరులను సంబోధించు రీతి సమస్తము బోయజు అనుగ్రహించాడు. ప్రతి వ్యక్తి కూడ మంచి క్రియలు కలిగినవారమై సుగుణములను కనపరచాలి.

ప్రకటన 2:23 "ప్రతి వానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చెదను"

ఈ వాగ్దానము నమ్మదగినది.

1కొరింథీ 3:8 "ప్రతివాడు తాను చేసిన కష్టము కొలది జీతము పుచ్చుకొనును." అంతేకాదు బైబిలులో వివరములున్నవి.

గలతీ 6:4 "ప్రతివాడు తాను చేయు పనిని పరీక్షించి చూచుకొనవలెను" పౌలు రోమా పత్రికలో ఇదే సత్యము వివరించాడు.

సామెతలు 31:31 "చేసిన పనిని బట్టి అట్టి దానికి ప్రతిఫలమియ్యదగును".

రోమా 2:6 "ప్రతి వానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును. సత్ క్రియలు ఓపికగా చేయుచూ మహిమను అక్షయతను వెదకువారికి నిత్యజీవము నిచ్చును. రూతు ప్రవర్తనను బట్టి ఆమె తగ్గింపు కలిగిన స్త్రీగా గమనించగలము.

గలతీ 6:7 "మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు. మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును" కావున ప్రతి వ్యక్తి తన్ను తాను స్వపరీక్ష చేసుకొని ఏమి చేస్తున్నామనే తలంచుకొనే బాధ్యత ఉన్నది. రూతు చేసిన దానిని బట్టి ఆశీర్వాదమును పొందినది. ప్రతి వ్యక్తి వ్యక్తిగతంగా మంచి క్రియలు చేయు అనుభవము కలిగి యుండవలెను. ప్రతి వ్యక్తి న్యాయ పీఠము వల్ల ఎదుట నిలువబడాలి. లెక్క అప్పగించవలెను అనే భావన కలిగి యుండాలి. దేవుడు మనకు ఇచ్చిన కన్నులతో మంచిని చూడగలుగుచున్నామా? చెవులతో మంచి విషయములు వినగలుగుచున్నావా? చేతులు ఏమి పని చేస్తున్నవి? నోరు ఏమి మాట్లాడుచున్నది? నీ పాదాలు ఏ ఏ ప్రాంతాలు సంచరిస్తున్నాయి.

ప్రతి అవయవము అది చేయు క్రియలను బట్టి దేవుని యొద్ద లెక్క చెప్పు బాధ్యత కలదని తెలుసుకొనవలెను. కయీను హేబెలు చరిత్రలో ఒక సత్యమును గ్రహించాలి. కయీనుతో దేవుడు మాట్లాడినపుడు చాలా దురుసుగా జవాబిచ్చిన కయీనుతో నీకు కోపమేల ముఖము చిన్నబుచ్చుకొని యున్నావేమి.

ఆది 4:6 "నీవు సత్‌క్రియ చేసిన యెడల నీ తలను ఎత్తుకొనవా? సత్‌క్రియ చేయని యెడల వాకిట పాపము పొంచియుండును"

ఆ తరువాత హేబెలును చంపిన తరువాత యెహోవా అడిగిన ప్రశ్నకు చాలా కోపం తెచ్చుకొన్నాడు.

ఆది 4:9 యెహోవా "నీ తమ్ముడైన హేబెలు ఎక్కడ ఉన్నాడని కయీనును అడుగగా అతడు, నేనెరుగను, నా తమ్మునికి నేను కావలివాడనా అనెను"

మనము మన స్వకీయులకు సన్నిహితులకు కావలివారమని గుర్తించాలి.

అబ్రహాము తన గుడారమునకు కావలి కాచాడు. కావలివాడు ఎవరు వచ్చారో

వెళ్ళారో గమనించువాడు. దేవుని బిడ్డలముగా మనము కావలివారమే. కావలివాని బాధ్యతలు వివరించిన విధమేమనగా

యెహెజ్కేలు 33:6, 7 "అయితే కావలివాడు ఖడ్గము వచ్చుట చూచియు, బాకా ఊదనందుచేత జనులు అజాగ్రత్తగా ఉండుటయు, ఖడ్గము వచ్చి వారిలో ఒకని ప్రాణము తీయుట తటస్థించిన యెడల వాడు తన దోషమును బట్టి పట్టబడినను, నేను కావలివాని ప్రాణమును గూర్చి విచారణ చేయుదును. నేను నిన్ను ఇశ్రాయేలీయులకు కావలి వానిగా నియమించి యున్నాను గనుక నీవు నా నోటిమాటను విని నాకు ప్రతిగా వారిని హెచ్చరిక చేయవలెను. సాతాను ఎల్లప్పుడు దేవుని కార్యాలను వ్యతిరేకిస్తుందని ఆదాము హవ్వల జీవితంలో గ్రహించగలము. ఏదేను తోటకు కావలి ఉంచగా సాతాను యుక్తిలో మోసము చేసిన విధమును గమనించలేక పోయాము. దేవుని చిత్తము నుండి వెనుకకు లాగు పని సాతాను చేయగలడు.

దేవుడు కావలి ఉంచిన మనలను గూర్చి విచారణ చేయుట హెచ్చరిక చేయుటను గమనించగలడు. సౌలు కావలిగా పెట్టిన సేనాధిపతి దావీదునకు కావలి సరిగా కాయనపుడు కావలి కాయక పోతివేమి. నీవు మరణానికి పాత్రుడవగుదువనిరి. మనము కూడ మనకు దేవుడిచ్చిన కుటుంబానికి కావలివారమే. మన మనస్సును అణచుకొని దీర్ఘశాంతముతో కాపల కాయు బాధ్యత వహించాలి. మనం చేయు ప్రతి పని లోకము గమనిస్తుంది. మన కళ్ళకు పెదవులకు కాపలా కాయాలి.

సామెతలు 16:32 "పరాక్రమశాలి కంటే దీర్ఘశాంతము గలవాడు శ్రేష్టుడు. పట్టణము పట్టుకొనువానికంటే తన మనస్సును స్వాధీనపరచుకొనువాడు శ్రేషుడు.

పిల్లి పాలు ఎవరు చూచుట లేదని తలస్తు ఉంటుంది. అమెరికాలో కొందరు ఇష్టము వచ్చిన రీతిగా ప్రవర్తిస్తూ ఎవరూ గమనించుట లేదని తలుస్తూ వారి వివాహము ముక్కలు చేసుకొనేవారున్నారు.

దేవుడు మనలను చూస్తున్నాడు గనుక ఎక్కడ ఉన్నను ఏమి చేయుచున్నను నమ్మకంగా ప్రవర్తించగలుగుచున్నామా? ఇంటివారిపట్ల పని చేసే స్థలాలలో ఎలా ఉంటుం న్నాము? ఇతరులకు ఆదరణ కలిగించుచున్నామా? మన కోపము కనుపరచు చున్నామా? చల్లార్చుకొను ప్రయత్నము చేయుచున్నామా? రహస్యమందు జరుగునవి మిద్దె మీద ప్రకటింపబడును. మాట ఉన్నది కదా? అతి రహస్యములో చేయునది బట్ట బయలు కాక తప్పదు. రూతు భర్త మరణాంతరం తనను ప్రశ్నించేవారు లేరు. అయినను ఆమె సత్ ప్రవర్తన మనస్సాక్షి ఆమెపై నేరస్థాపన చేసే పరిస్థితి రానీయదు. ఆమె సుగుణవతి. ఇతరులకు మేలు చేసే వ్యక్తి.

1యోహాను 3 “నీవు సత్యమునను సరించి నడుచుచున్నావు గనుక సహోదరులు వచ్చి నీ సత్య ప్రవర్తనను గూర్చి సాక్ష్యము చెప్పగా విని బహుగా సంతోషించితిని ఆమె గూర్చి దోషారోపణ చేయువారు లేరు.

రూతు మంచి మనసాక్షి గల వ్యక్తి బైబిలు చరిత్రలో యోసేపు జీవితంలో తనను ప్రశ్నించే వారెవరైనా ఉన్నారా? పోతిఫరు భార్య శోధించగా

ఆది 39:9 “నీవు అతని భార్యవైనందున నిన్ను తప్ప మరి దేనిని నాకప్పగింపక యుండలేదు. కాబట్టి నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా పాపము కట్టుకొందునని తన యజమానుని భార్యతో అనెను.

ప్రతి వ్యక్తి రహస్య జీవితములో భయము భక్తి కల్గి యుండాలి. మా జీవితం మా ఇష్టం అని నిర్లక్ష్యంగా ఉంటే మరణము తప్పదు. ప్రవర్తన విషయములో అజాగ్రత్త ఉండుటకు వీలులేదు. అమెరికా వారి జీవితంలో ప్రతిదీ అతి జాగ్రత్తగా నిర్వహించవలసి యుంటుంది. కారు నడుపుట, శుభ్రపరచుట, పార్కింగ్ చేయు విధానములో జాగ్రత్తగా లేనిచో జరిమాన వేస్తారు. ఆ జరిమానను టికెట్ అంటారు. ప్రతి విషయంలో భయంతో జాగ్రత్త వహించి బాద్యత వహించాలి. చిన్న పిల్లలను ఒంటరిగా వదిలిపెట్టరాదు. చెత్త పడవేయు పద్ధతి కూడ జాగ్రత్తగా చేయాలి.

ఇంటిని విడిచి బయటకు వెళ్ళి తిరిగి వచ్చే వరకు పలు భయాలు

చుట్టుకొంటాయి. ఆత్మీయ జీవితము గడిపే విషయంలో కూడా అంతే జాగ్రత్త వహించాలి. రూతు తన భర్త మరణం తరువాత జన్మభూమి వదిలిపెట్టుకొన్నది. మంచి నిర్ణయము తీసుకొన్నది. అత్తగారైన నయోమిని హత్తుకొన్నది. రూతు అత్తకు చేసినదంతా బోయజు తెలిసికొన్నాడు. ఎరుగని స్థలాలకు వెళ్ళి ధైర్యంగా పరిస్థితులను ఎదుర్కొన్నది. ఆమె సత్ క్రియ యందు ఆసక్తి గల స్త్రీ.

తీతుకు 2:14 "ఆయన సమస్త దుర్నీతి నుండి మనలను విమోచించి, సత్ క్రియలయందు ఆసక్తి గల ప్రజలను తన కొరకు పవిత్రపరచుకొని తన సొత్తుగా చేసుకొనుటకు తనకు తానే మన కొరకు అర్పించుకొనెను. నమ్మదగిన జీవితము జీవిస్తూ సత్ క్రియలు చేయాలి. అదే మహిమ, ఘనత, నిత్య జీవమునకు ఆధారము. సత్క్రియలు చేసి దేవుని బిడ్డలము కావాలి. సత్క్రియలు చేయువారికి మంచి ప్రతి ఫలం లభిస్తుంది. తగిన జీతం లభిస్తుంది.

సత్క్రియ చేయువారిని దేవుడు కోరుకుంటాడు. మంచి సమరయుని ఉపమానములో దారిలో ప్రయాణించి బాటసారి దొంగల బారిన పడి గాయపడి పడియుండగా దారిలో పడిన వ్యక్తిని చూచియు పట్టించుకొనక లేవీయుడు, యాజకుడు తప్పించుకొని వెళ్ళిపోయారు. పొరపాటుగా గాడిద గుంటలో పడితే తీయాలని ఒక సంధర్భంలో ప్రభువు తెల్పాడు. కాని ఎన్నికలేని సమరయుడు జాలిపడి బాటసారిని చేరి ముట్టుకొని రిస్కు తీసుకొని పరామర్శించాడు.

లూకా 10:33 "ఒక సమరయుడు ప్రయాణమై పోవుచూ అతడు పడియున్న చోటికి వచ్చి, అతనిని చూచి అతని మీద జాలిపడి దగ్గరకు పోయి నూనెయు, ద్రాక్షరసమును పోసి అతని గాయములను కట్టి తన వాహనము మీద ఎక్కించుకొని ఒక పూటకూళ్ళ వానికి ఇచ్చి ఇతనిని పరామర్శించుము, నీవింకేమైనను ఖర్చు చేసిన యెడల నేను మరల వచ్చినపుడు అది తీర్చెదనని అతనితో చెప్పి పోయెను. నూనె ద్రాక్షరసము, డబ్బు ఖర్చుతో పాటు అతని కొరకు విలువైన సమయమిచ్చాడు.

సమరయులు ఉండే ప్రాంతంలో అందరూ ప్రవేశింపరు. వారిని తక్కువ జాతి వారిగా పరిగణిస్తారు.

క్రీస్తు 10 మంది కుష్టురోగులను స్వస్థపరచినపుడు ఒక సమరయుడు తిరిగి వచ్చి కృతజ్ఞత చెప్పాడు.

లూకా 18: సుంకరి పరిసయ్యుని ప్రార్థనలో సుంకరి ప్రార్థన క్రీస్తు అంగీకరించాడు. క్రీస్తు దయ చూపించిన సమరయుడులో సమరయ స్త్రీ ఒకరు ఎండవేళలో యాకోబు బావి చేరి ఆమెను రక్షించాడు.

నా జీవిత అనుభవంలో మంచి చేయుటకు రిస్కు తీసుకొనుట అవసరమని గ్రహించాను. మా ఇంటిలో అద్దెకు ఉన్న వ్యక్తిని అతడు పని చేయు ఆఫీసులో యజమాని కొట్టి హింసించేవాడంట. అతనిని సమర్థించి న్యాయం కొరకు వెళ్ళగా దౌర్జన్యముగా మాట్లాడిన రీతిని బట్టి పోలీసు స్టేషనుకు వెళ్ళవలిసి వచ్చింది. రిస్క్ తీసుకోకుండా దేవుని పని చేయలేము. అవసరములలో అందరూ తప్పించుకొని తిరిగి వెళ్ళి పోతారు. వారికి శ్రమలు వస్తాయని భయపడేవారు ఉంటారు.

నేను కూడ పోలీసు స్టేషనుకు వెళ్ళగా నీ చేతిలో నున్న బైబిలు చూచిన ఆ పోలిసు ఆఫీసరుగారు చాలా మర్యాదగా మాట్లాడి అమ్మా మీరు రావలసిన స్థలము కాదు ఫోను నంబరు తీసుకొనండి, మీరు వెళ్ళవచ్చును అన్నాడు. మరొక సారి నా కుమారుడు 9వ తరగతిలో రోడ్డుపై స్కూటరు ప్రమాదంలో క్రింద పడిపోయాడు. చూచినవారు తప్పించుకొని వెళ్ళిపోయారు. అయితే వాడు ఏడుస్తూ లేచినపుడు అందరూ చేరారు. అవసరంలో సహాయపడేవారు చాలా కొద్ది మంది మాత్రమే. మరొక సారి ఒక పాస్టరుగారు ప్రమాద స్తితిలో ఐ.సి.యులో ఉన్న వ్యక్తిని దర్శించాలని నన్ను వచ్చి ప్రార్థించమని కోరారు. నేను వెళ్ళాను, అక్కడికి వెళ్ళన తరువాత ఆ పాస్టరుగారు “అమ్మా, అంత ప్రమాదంలో ఉన్న వ్యక్తిని దర్శించే ధైర్యంలేదు, మీరే వెళ్ళి ప్రార్థించి రండి అన్నారు. అంటు వ్యాధి గలవారి దగ్గరికైనా వెళ్ళవలసి వస్తుంది. దేవుని బిడ్డలు ధైర్యంగా వెళ్ళి ధైర్యంగా వెళ్ళి ప్రార్థించి ఆదుకోవాలి.

దేవుని పని కొరకు ఇతరులకు సహాయపడు వారికి దేవుడు ప్రతి ఫలము ఇస్తాడు. కొందరు బ్యాంకులో లోను తీసుకోవాలని కోరుచూ, నన్ను హామి ఇవ్వమని ప్రాధేయ పడగా నేను ఒప్పుకొన్నాను. ఆ బ్యాంకు వారు నా నమ్మకమును వమ్ము చేయక క్రమంగా డబ్బు కట్టేవారు. వారంతా నా కంటే మంచివారని తెలిపి సహాయపడేదాన్ని. నేను వారి దగ్గరకు వెళ్ళినప్పుడు "అమ్మా, నీవు హామి ఉన్నవారందరు నమ్మకంగా డబ్బు చెల్లిస్తున్నారని తెల్పారు. ఈత చెట్టుకు ఆపిల్ పండ్లు కాయవు. దేవుని నమ్మిన వారిని సిగ్గు పరచు దేవుడు కాదు. ఇరుకున పడవేసి ఇబ్బంది కలిగించడని నమ్మి దేవునిపై ఆధారపడాలి. మనవంటి సామాన్యులమైన వారిలో మంటి ఘటములైనను మహోద్ధైశ్వర్యము ఉంచి ఘనపరచును. మనకేమి బాధ కలిగించడు. క్రీస్తు చూపిన ప్రేమను తోటివారికి చూపాలి. కీడు చేసి శ్రమ పడుట కంటే మేలుచేసి శ్రమపడుట మేలు. మన జీవితములు క్రియలు కలిగిన విశ్వాసము కలిగి యుండాలి. క్రియాత్మక విశ్వాస జీవితము కావాలి.

రూతు జీవితంలో సుగుణములు ప్రశంసనీయములు. ఆమె నిర్ణయము మంచిది. విధేయత గలది. తగ్గింపు గలది. నిలుకడ గలది. అనుమతి కోరింది. అత్తను హత్తుకొన్నది. అట్టి ఉన్నత స్వభావము అందరము కలిగి యుందాము. చివరిగా దేవుడు అంటే దీవెన అందరూ అందుకోవాలని నా ప్రార్థన ఆమెన్.

# రూతు దేవుని రెక్కల నీడను ఆశ్రయించినది

దేవుని కృప మీతో సదా ఉండును గాక!

ఈ రూతు గ్రంథ ధ్యానాలలో రూతు సుగుణములను వివరించుచూ, ఆరంభములో రూతు గత జీవితమేమిటో ద్యానించాము మోయాబు శాపగ్రస్తమైన వంశములోనుండి వచ్చిన స్త్రీగా ఆమె అత్తగారిని వెంబడించి పొందిన దీవెనలను గూర్చి తెలిసికొనవచ్చును. మోయాబీయుల శాపము గూర్చి ద్వితి 23:3లో వ్రాయబడింది.

ద్వితి 23:3 "అమ్మోనీయుడే గాని, మోయాబీయుడే గానీ, యెహోవా సమాజములో చేరకూడదు. వారిలో పదవ తరము వారైనను ఎన్నడును యెహోవా సమాజములో చేరకూడదు. ఇదే వివరము సంఖ్యా కాండములో నెహెమ్యా గ్రంథములో వివరించారు.

రూతు 1:1, 2 అట్టి ప్రాంతానికి ఎలిమెలేకు అతని భార్య నయోమి యూదా బెత్లెహేము నుండి మోయాబు దేశమునకు కాపురముండుటకు వెళ్ళెను.

అతని ఇద్దరు కుమారుల పేర్లు మహ్లోను, కిల్యోను ఎలీమెలెకు మరణము తర్వాత కుమారులు మోయాబీయులను పెండ్లి చేసుకొనిరి. పది సంవత్సరములు అక్కడ నివసించిన తరువాత ఇద్దరు కుమారులు చనిపోయిరి. కిల్యోను భార్య రూతు విధవరాలిగా, గొడ్రాలుగా మోడుబారిన స్త్రీగా నిలిచింది. ఓర్పా తన స్వకీయుల యొద్దకు వెళ్ళిపోయింది. రూతు సుగుణములను బట్టి, అత్తను వెంబడించిన నిర్ణయాన్ని బట్టి ఆమె చరిత్ర, ఆమె సాక్ష్యము నేటికి నేర్చుకొనే రీతిగా మిగిలిపోయింది. ఆమె అత్త నమ్మిన దేవుని నమ్మింది. ఓర్పా జీవితము ఆగిపోయింది. రూతు జీవితాన్ని కొనసాగించి అత్తను హత్తుకొన్నది. చక్కని నిర్ణయము తీసుకొన్నది. విధేయత గలదిగా నిరూపించుకొన్నది. అత్తను తాను పని చేసిన పని వారిని వినయముతో అనుమతి కోరింది. నిలకడగా ఒకే పొలములో పని చేయుటలో స్థిరంగా నిలిచింది. తన్ను తాను తగ్గించుకొన్నది.

ముఖ్యంగా ఆమె అత్తకు చేసినదంతయు బోయజు గుర్తించిన వివరాలు తెలిసికొనగలము.

రూతు 2:10 ““అందుకు ఆమె సాగిలపడి తలవంచుకొని, ఏమి తెలిసి పరదేశినైన నాయందు లక్ష్యముంచునట్లు నీకు కటాక్షము కలిగెనో అని చెప్పగా బోయజు నీ పెనిమిటి మరణమైన తరువాత నీవు నీ అత్తకు చేసినదంతయు నాకు తెలియబడెను. నీవు నీ తల్లిదండ్రులను, నీ జన్మభూమిని విడచి ఇంతకుముందు నీవు ఎరుగని జనము వద్దకు వచ్చితివి. దేవుడు నీకు ప్రతిఫలమిచ్చును అను మాట.

“యెహోవా నీవు చేసిన దానికి ప్రతిఫలమిచ్చును. యెహోవా రెక్కల క్రింద సురక్షితముగా నుండునట్లు వచ్చావు. ఆయన నీకు సంపూర్ణమైన బహుమానమిచ్చు నని ఆమె అత్తకుత్తరమిచ్చెను”

రూతు మంచి క్రియలు చూపిన స్త్రీ ఈ అధ్యయములో ఆమె పొందిన భద్రత, బహుమానము గురించి వివరంగా తెలిసికొనగలము. రూతు యెహోవా రెక్కల క్రింద సురక్షితముగా నుండుటకు వచ్చినది. ఆ రెక్కలు మరెవ్వరికి లేవు. కేవలము ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా రెక్కల క్రిందికి సురక్షితముగా చేరింది.

ఒక కోడి తన క్రిందనున్న 10 లేదా 15 గ్రుడ్లు పొదిగినపుడు, చిన్నపిల్లలు పైకి వస్తాయి. ఆ కోడి 21 రోజుల తరువాత పొందిన చిన్న పిల్లలకు గొప్ప రక్షణ భద్రత నిస్తుంది. గ్రద్ద, పిల్లి వాటిని ఎత్తుకొని పోకుండా రెక్కలు విప్పి అమర్చుకొని పొదిగి పట్టుకొని జాగ్రత్తగా కాపాడుకుంటుంది. కొన్ని సార్లు చిన్నారి కోడి పిల్లలు తల్లి రెక్కల సందు నుండి కిచకిచ మంటూ తల పైకెత్తి అటు ఇటు చూస్తు తిరిగి రెక్కల క్రింద దాక్కుని భద్రంగా నిలుస్తాయి. బయట తగిన భద్రత లేదని గ్రహిస్తాయి. అదే రీతిగా బోయజు దృక్పథంలో దేవుని రెక్కల నీడలో భద్రత, కాపుదల, సంరక్షణ ఉంటుందని రూతు కూడ గ్రహించిది. మనలను సృజించిన సృష్టికర్త మన భధ్రతకై రెక్కలను సృష్టించుట మాత్రమే కాదు. మన అవయవములన్ని తన చేతిలో సృష్టించి ప్రత్యేక రీతిగా చక్కని

ముక్కు, నోరు, చేతులు, కాళ్ళు అన్ని అవయవాలను వాటి స్థానంలో అందంగా సృష్టించాడని గ్రహించలేక పోతున్నాము. సృష్టినంతటిని తన మాటచేత సృష్టించాడు.
మన ఆకృతిని తన స్వహస్తములతో నిర్మించి నిన్ను నన్ను చేసిన విధము ఆశ్చర్యం కలిగించగలదు. నేనీ పాట పాడగలను. దేవా, నీ సృష్టిని మాటలతో చేసావు నన్ను మాత్రమే చేతితో చేసావు.
నేను ప్రత్యేకమైనదానను యేసయ్యా, భువిలో ప్రత్యేకమైనదానను.
నిజమే తన స్వహస్తములతో చేసిన ఆకారానికి తన ఊపిరి పోసి జీవాన్నిచ్చాడు. మన భద్రత కొరకు ఎన్నో ప్రయత్నములు చేస్తూ ఉంటాము. నిజమైన కాపుదల భద్రతలో సురక్షితముగా ఉండే స్థితి ఎక్కడా దొరకదు. కేవలము దేవుని రెక్కల చాటున దొరుకును.
ద్వితీ 32:11 "పక్షిరాజు తన గూడు రేపి తన పిల్లలపై అల్లాడుచు రెక్కలు చాపుకొని వాటిని పట్టుకొని రెక్కల మీద వాటిని మోయునట్లు యెహోవా వారిని నడిపించెను. యెహోవా మాత్రమే వారిని నడిపించెను".
పక్షిరాజు ఎత్తైన స్థలములలో తన గూడు కట్టుకొని గ్రుడ్లు పెట్టి పొదిగి పెంచుకుంటుంది. ఆహారము తెచ్చిపెడితే తిని ఉండుట చూడలేక తల్లి జ్ఞానంగా పెంచుతుంది.
ఎలా ఆహారము స్వయంగా సంపాదిచాలి అంటే ఎగురుట నేర్పిస్తుంది. ఎగురుట నేర్పుటకు తన గూడు చెదరగొట్టి క్రింద పడే సరికి అతి వేగంగా రెక్కలు క్రింద చాచి ఉంచి మోసి తన రెక్కలపై అదే పనిని పదే పదే చేస్తూ రెక్కలలో సత్తువ కలిగి అవసరాన్ని బట్టి రెక్కలను ఉపయోగించే నేర్పు పొందగలుగుతుంది. బ్రతకడం తన పిల్లలకు చక్కగా నేర్పుతుంది. శత్రు భారి నుండి తప్పించే ఉపాయాలు నేర్పుటకు శ్రమలలో ఓర్పు కలిగి ఉంటుంది. అదే పద్ధతిలో మన దేవుడు భద్రత ఇస్తాడన్న నిరీక్షణతో రూతు దేవుని రెక్కల చాటున సురక్షితముగా ఉండగలనని నమ్మింది. అదే మాటను బోయజు చెప్పాడు. దేవుని రెక్కల క్రింద సురక్షితముగా ఉండగలవన్నాడు.

పక్షి తన రెక్కలపై మోసి అల్లాడునట్లు మన దేవుడు మనలను నిర్మించి ఆ మోసే రెక్కలతో ఆయన మనలను కప్పుతాడు. మనపై ఎన్నిసార్లు అల్లాడుచూ భద్రత నిస్తాడని నమ్ముచున్నామా? ఆయన మనలను నిర్మించిన రెక్కలు నిత్యము ఎండ వానల నుండి పిల్లి గ్రద్దల నుండి పక్షిరాజు భద్రతనిచ్చిన రీతిగా భద్రత ఇస్తాడు.

కీర్తనలు 91:4 "ఆయన తన రెక్కలతో నిన్ను కప్పును. ఆయన రెక్కల క్రింద నీకు ఆశ్రయము కలుగును" ఆయన రెక్కల క్రింద భద్రతతో కాపాడి క్షేమముగా కాపాడే దేవునిని ఆశ్రయించాలి.

యోబు 42:10 యోబు క్షేమ స్థితిలో చేర్చి సరిహద్దులలో క్షేమము కలుగజేస్తాడు.

నదివలె సమాధానమిచ్చే దేవుడు మనకు రక్షణ ఇస్తాడు. దేవుని చేతుల క్రింద ఆశ్రయము ఉన్నపుడు ధైర్యముగా జీవిస్తాము. ఆయన నీకు కాపుదలగా శత్రు బారి నుండి భద్రతలో రెక్కల క్రింద దాచి ఉంచగలరు. బయట గాలి తుఫానుల తాకిడి నుండి ఇంటిని కాపాడి భద్రపరచగలడు.

మలాకీ 4:2 "ఆయన నామమందు భయభక్తులు గలవారగు మీకు నీతి సూర్యుడు ఉదయించును. అతని రెక్కలు ఆరోగ్యము కలుగజేయును. గనుక మీరు బయలు దేరి క్రొవ్విన దూడలు గంతులు వేయునట్లు వేయుదురు.

రూతు నిరాశలో ఉన్నపుడు ఆరోగ్యము కలిగించే రెక్కల నీడ క్రిందకు వచ్చింది. మన జీవితాల్లో బ్రతుకులో నిరాశలు బాధలు శ్రమలు అనారోగ్యములు ఎదురైనపుడు డాక్టర్లు బ్రతుకుట కష్టమని నిరీక్షణ లేని స్థితి తెలిపినపుడు ప్రాత:కాల సూర్యకాంతిలో బిడ్డలను ఉంచుట పరిపాటి. ఆకులు సూర్యరశ్మిని కోల్పోయినపుడు పచ్చదన్నాన్ని కోల్పోయి తెల్లబారిపోతాయి. దేవుడిచ్చే సూర్య కిరణములు ఉదయకాంతి నీపై ప్రకాశింపజేస్తే అవి ఆరోగ్యము కలుగజేస్తాయి. ఆయన రెక్కలు ఆరోగ్యమిస్తాయని మలాకీ తెలిపాడు. చాపిన రెక్కలు, మోసే రెక్కలు భద్రత నిచ్చే రెక్కలు నిస్సహాయత నుండి, కృంగి కృషించే స్థితి నుండి అపనమ్మకములు కలిగిన వేళలో దేవుడు మనలను

కాపాడుతాడు.
అట్టి రెక్కల నీడలోకి రూతు వచ్చింది. దేవుడు తన రెక్కల నీడలో చేర్చుకొని ఆదరించాలని రెక్కలు చాచి ఉంచుట యెషయా తెలిపాడు. యెషయా 65:2 "తమ ఆలోచనల ననుసరించి చెడు మార్గముల ననుసరించుచు లోబడనొల్లని ప్రజలవైపు దినమెల్ల నా చేతులు చాపుచున్నాను."దేవుడు తన ప్రజలు ఎప్పుడు తన చాచిన చేతులలోనికి ఒదిగిపోతారోనని కనిపెట్టుచున్నాడు.
తప్పిపోయిన కుమారుడు బుద్ధివచ్చి తిరిగి తండ్రిని చేరుతాననే ఆశతో ఆ తండ్రి చేతులు చాచి ఎదురు చూచాడు. భద్రత కాపుదల ఇచ్చి నిత్యము నడిపించే దేవుడు మనకున్నాడు. ఒక తండ్రి తన చిన్నారి బిడ్డ నడక నేర్చుకొని తప్పటడుగులు వేయునపుడు చెయిపట్టి నడిపించు రీతిగా మనలను నడిపిస్తాడు.
హోషెయ 11:3 "ఎఫ్రాయిమును చేయి పట్టుకొని వానికి నడక నేర్పించినవాడను నేనే. నేనే వారిని స్వస్థపరచినవాడనైనను ఆ సంగతి వారి మనస్సున పట్టలేదు
ఒక పాటలో ఇలా పాడుతాము "యేసు నా చేయి విడువడు. హోరు తుఫాను వచ్చినను, పెనుగాలి వచ్చినను, నా చేయి విడువడు.
సుడి గాలులు వీచినను, కదలలేని అసహాయత కలిగినను నీ కెంత వయసు వచ్చి నను అప్పటి వరకు శ్రద్ధగా నడిపించిన దేవుడు మన కుటుంబాలలో కలవరములతో కూలిపోయే స్థితి ఎదుర్కొన్నను దిక్కు తోచని స్థితిలో ప్రేమతో నడిపిస్తాడు.
గొర్రెలకు మంచి కాపరి గనుక పాలిచ్చువాటిని మెల్లగా నడిపిస్తాడు. అవసరమైతే ఎత్తుకొని నడుస్తాడు. అట్టి దేవుని రెక్కల భద్రత క్రింద రూతు తన యవ్వన కాలంలో తన చేతులే తనకు ఆధారమని తన కష్టాన్ని నమ్ముకుంది. ఆరోగ్యమిచ్చే రెక్కలు, మోసే రెక్కలు భద్రతనిచ్చే రెక్కలు గల దేవుని ఆశ్రయిస్తానని రూతు నమ్ముకొన్నది.
ప్రకటన 21:3, 4 "దేవుడే వారికి తోడైయుండి వారి కన్నుల ప్రతి

బాష్పబిందువును తుడిచివేయును. మరణము ఇక ఉండదు. దు:ఖమైనను, ఏడ్పయినను, వేదన అయినను ఇక ఉండదు". మన స్వకీయులే మనలను కోరిన రీతిగా ఆదరించలేరు. ఏడ్చేవేళలో, ఏడువనీ అని వదిలిపెట్టేవారున్నారు. ఎప్పుడు ఏడుస్తునే ఉంటుందని విసుగు పడుతారు.
మన దేవుడు మన కన్నీరు తుడిచే దేవుడు తన కౌగిలిలోనికి తీసుకొని ఆదరించే దేవుడు మనకున్నాడు. అంతకంటే గొప్ప ఆదరణ ఎక్కడ లభించగలదు. రూతు ఆ గొప్ప దేవుని రెక్కలనాశ్రయించింది గనుక నాటి నుండి నేటి వరకు ఆమె క్రియలను గూర్చి ఆమె సాక్ష్య జీవితమును ద్యానించగలుగు చున్నాము. బోయజు విలువైన మాటలు పలికాడు. సర్వశక్తుని రెక్కల నీడ క్రిందికి వచ్చావు అన్నాడు. ఎల్లప్పుడు ఆదరించుటకు ఎదురుచూచే చేతులతో దినదినము నడిపించి కన్నీరు తుడిచే దేవుని రెక్కల క్రింద రూతు ఉన్నది. మనము కూడ ఆ దేవుని రెక్కల నీడను ఆశ్రయిస్తున్నామా? రూతు అయితే ఆ దేవుని రెక్కల క్రింద సురక్షితముగా ఉండటకు చేరినది. నీవు నేను ఆయన రెక్కల క్రింద వాలి పోదామా? ఆయన రెక్కలు భద్రత నిస్తూ, మోస్తూ సురక్షితముగా కాపాడును గనుక తగిన బహుమానమిచ్చి ఆనందింపచేయును గనుక అట్టి ధన్యత నిండుగా మనకు కలిగించి ఆయన కృప నిత్యము తోడుగా నుండును గాక. ఆమెన్.

## రూతు తన పరిస్థితుల పరిమితిని తెలుసుకొనిన స్త్రీ

యేసు ప్రభువు నామములో మీకు నా హృదయపూర్వక వందనములు.

బైబిలునందలి 66 పుస్తకములలో రూతు చరిత్రను గూర్చి ఒక ప్రత్యేక పుస్తకము ప్రత్యేకింపబడినది. ఇంతవరకు రూతును గూర్చిన వివరములు అందులో దాగిన ఆత్మీయ విషయముల గురించి నేర్చుకునే కృప దేవుడు ఇచ్చాడు. అందలి ఔన్నత్యమును బట్టి నాటి నుండి నేటి వరకు ధ్యానించగలుగుచున్నాము. రూతు జీవితము గతంలో మోడుబారినదైనను చిగురించగలిగినదిగా దేవుడు మార్చాడు.

మారా వంటి చేదు అనుభవములను మధురంగా మార్చగలడని జీవితాలను ఎన్నో బైబిలులో చూడగలము. ఎన్నో సంధర్భములలో సర్వము కోల్పోయిన వారు నిరాశతో కృంగినవారున్న జీవితాలలో రూతు కూడ అట్టి సమస్యలలో ఉన్నను తన సమస్యను జయించిన స్త్రీగా చూడగలము. రూతు యవ్వనములో ఉన్న విధవరాలు, గొడ్రాలు, శాపగ్రస్తమైన వంశము నుండి వచ్చినను ఆమె అత్త నయోమిని హత్తుకొన్న రీతిని బట్టి తన స్వజనులను విడచి అత్తను వెంబడించిన ఉత్తమ స్త్రీ గా అత్త ఇల్లు సర్వస్వమని నమ్మింది.

కీర్తనలు 45:10 “కుమారీ ఆలకించుము, ఆలోచించి చెవి యొగ్గుము. నీ స్వజనమును నీ తండ్రి ఇంటిని మరువుము ఈ రాజు నీ ప్రభువు అతడు నీ సౌందర్యమును కోరినవాడు. అతనికి నమస్కరింపుము”.

ఈ వాక్య భాగమును అనుకరించిన వారిలో రూతుతో పాటు ఇస్సాకు భార్య రిబ్కా కూడా ఎలియాజరు వెంట వెళ్ళెదనని నిర్ణయించుకొని వెళ్ళింది. అలాగే అబీగయీలు కూడా నాబాలు మరణాంతరము భర్త అయిన దావీదును చేరింది.

మోషే భార్య సిప్పోరా కూడా భర్తను అంగీకరించింది. భర్తను భార్య తప్పక వెంబడించవలెనని బైబిలు తెలియజేస్తుంది. అబ్రహాము తన పనివారితో ఇస్సాకు నకు భార్యను తేవలెనని చెప్పినాడు.

ఆది 25:39, 40 “నా తండ్రి ఇంటిలో నా వంశస్థుల యొద్దకు వెళ్ళి నా కుమారునికి పెండ్లి చేయుటకు ఒక పిల్లను తీసుకొని రావలెనని నా చేత

ప్రమాణము చేయించెను.

ఆ స్త్రీ నా వెంట రాదేమోనని చెప్పినందుకు అతడు ఎవని సన్నిధిలో నేను జీవించుచున్నానో ఆ యెహోవా నాతో కూడ తన దూతను పంపి నీ ప్రయాణము సఫలము చేయును గనుక నీవు నా వంశస్థులలో నా తండ్రి ఇంటినుండి నా కుమారునికి భార్యను తీసుకొని వచ్చెదవు”

ఈ సందర్భములో రూతు మొదటిగా స్వజనాన్ని వదిలిపెట్టింది. రెండవదిగా అత్తను వెంబడించాలనే మంచి నిర్ణయము తీసుకొన్నది.

రూతు 1:16 “నీవు వెళ్లు చోటికే నేను వచ్చెదను, నీవు నివసించు చోటు నేను నివసించెదను, నీ జనమే నా జనము, నీ దేవుడే నా దేవుడు, నీవు మృతి పొందు చోటను నేను మృతి పొందెదను, అక్కడనే పాతిపెట్టబడెదను. మరణము తప్ప మరి ఏదైనను నిన్ను నన్ను ప్రత్యేకించిన యెడల యెహోవా నాకు ఎంత కీడైనను చేయుగాక అనెను” ధృఢ నిశ్చయతతో తెలిపింది.

మూడవదిగా అత్తపట్ల మంచి విధేయత చూపింది. వినయంగా సంబోధించింది

రూతు 2:2 “నీ సెలవైన యెడల నేను పొలములోనికి పోయి, యెవని కటాక్షము పొందగలనో వాని వెనుక పరిగె ఏరుకొందునని నయోమితో చెప్పగా ఆమె నా కుమారీ పొమ్మనెను”

మూడవదిగా పరిగె ఏరుకొనుటకు అనుమతి అత్తను కోరింది. ఆ కోరుటలో అత్తతో వినయము చూపింది.

నాలుగవదిగా అత్తను అనుమతి కోరుట ద్వారా ఆమె ఎవరి వస్తువును అమర్యాదగా ముట్టుకొనదు.

ఐదవదిగా ఆమె యజమాని పొలములో నిలుకడగా పని చేసింది. బోయజు మాటకు విలువనిచ్చింది.

రూతు 2:8 “నా కుమారీ నా మాట వినుము వేరొక పొలములో ఏరుకొనుటకు పోవద్దు దీనిని విడిచి పోవద్దు. ఇచట నా పనికత్తెల యొద్ద నిలుకడగా ఉ ండుము”.

ఆరవ లక్షణము రూతు బోయజు చెప్పినట్లు విని వేరే పొలములోనికి

వెళ్ళనందున తగ్గింపు కలిగినదని తెలుస్తుంది.

ఏడవదిగా బోయజు మాటలను బట్టి రూతు క్రియలు చేయు వ్యక్తిగా అర్థమగుచున్నది.ఆమె అత్తకేమి చేసినదో బోయజు స్పష్టముగా తెలిపాడు.

రూతు 2:10, 11 బోయజు నీ పెనిమిటి మరణమైన తరువాత నీవు నీ అత్తకు చేసినదంతయు నాకు తెలియబడెను. నీవు నీ తల్లిదండ్రులను, నీ జన్మభూమిని విడచి ఇంతకుముందు నీవు ఎరుగని జనము వద్దకు వచ్చితివి. దేవుడు నీకు ప్రతిఫలమిచ్చును. యెహోవా నీవు చేసిన దానికి ప్రతిఫలమిచ్చును. యెహోవా రెక్కల క్రింద సురక్షితముగా నుండునట్లు వచ్చావు. ఆయన నీకు సంపూర్ణమైన బహుమానమిచ్చు నని ఉత్తరమిచ్చెను.

ఎనిమిదవ సత్యమేమనగా యెహోవా రెక్కల క్రింద సురక్షితముగా నుండునట్లు అత్తతో నివసించుటకు ఆశించి బెత్లెహేము చేరింది.

తొమ్మిదవ విషయము గురించి వివరంగా తెలుసుకొనుట అవసరము

రూతు 2:13, 14 "నా యెడల నీకు కటాక్షము కలుగనిమ్ము అని చెప్పెను.

బోయజు రూతుతో భోజన సమయమున నీవిక్కడికి వచ్చి భోజనము చేసి చిరకలో నీ ముక్క ముంచి తినుమని ఆమెతో చెప్పగా చేను కోయువారి యొద్ద ఆమె కూర్చుండెను. రూతు మాటలు క్రియలు యదార్థముగా ఉ న్నవి.

కొందరు మనసులో ఒకటి ఉంచుకొని పైకి వేరొక విధంగా మాట్లాడుతారు. మొదటిగా రూతుతో నీరు త్రాగుటను గూర్చి చెప్పి తరువాత కనికరం పెరిగినందున భోజనము గురించి కూడ జాగ్రత్తగా వివరించాడు.

రూతు 2:9 "వారు కోయు చేను కనిపెట్టి వారిని వెంబడించుము. నిన్ను ముట్టకూడదని యవ్వనస్థులకు ఆజ్ఞాపించియున్నాను. నీకు దాహమగునపుడు కుండ యొద్దకు పోయి పనివారు చేదిన నీళ్ళు త్రాగుమని చెప్పెను".

మంచి ప్రవర్తన గల బిడ్డలకు తల్లిదండ్రుల పెంపకం ప్రభావము ఉంటుంది. నా తల్లి బాల్యంలో ఒక పెళ్ళికి వెళ్ళినపుడు "అమ్మా, నీ నవ్వు శబ్దం నేను వినరాదు. నాతోనే నీవు కూర్చోవాలి అని చెప్పింది. చదువు తక్కువైన తల్లులలో

గతంలో అవగాహన శ్రద్ధ గల జ్ఞానముండేది.

సామెతలు 31: "తన ఇంటివారి నడతలను బాగుగా ఎరుగును" అని గ్రహించగలము. గతంలో ఎద్దును బజారులో స్వేచ్ఛగా వదిలిపెట్టి దేవుని కార్యమనేవారు. మన సాంప్రదాయమారీతిగా విచ్చల విడిగా ప్రవర్తించుటకు కుదరదు. బోయజు రూతు దాహము తీర్చుకొనుటను గూర్చి మాత్రమే గాక భోజనమెట్లు చేయవలెనో తెల్పినను రూతు తన పరిధిలో తాను నిలిచినదై పనివారితో కూర్చునెను అని గ్రహించగలము.

కీర్తనలు 139 లో మన తలంపులు పుట్టకమునుపే దేవునికి తెలుసు బోయజు ప్రేమ కటాక్షము రూతుపై అంచెలంచెలుగా హెచ్చగుట గ్రహించతగినది. ఆమె పరిధి ఆమె దాటలేదు. ఆమె ఎట్టి ప్రవర్తన కలిగియున్నదో ఆమెకు సరిగా అవగాహన ఉన్నది. మనము ఏ ఏ సమయాలలో ఎట్లు ప్రవర్తించుట యుక్తమో అది వివరంగా బైబిలు గ్రంథములో చదివి తెలిసికొనగలము.

బోయజు ఆమెను సాదరంగా, వివరంగా ఆహ్వానించినను తన పాత్ర ఎట్టిదో తన అంతస్తు ఎట్టిదో తెలిసిన వ్యక్తిగా జాగ్రత్త పడింది. తన్ను తాను ఘనముగా ఎంచుకొని ఆహా, యజమాని పిలిచాడు అని ఎగిరిపడి అతిశయించలేదు. కొందరు అర్హతను మించి ప్రవర్తించుట చాలా సంధర్భములలో గమనిస్తాము. దేవుని బిడ్డలేనని ఆహ్వానించినపుడు కొందరు అతిగా ప్రవర్తించుట పరిపాటి. మనమెక్కడ ఉన్ననూ, ఏమి చేసిననూ గమనించుకొని ప్రవర్తించుట చాలా అవసరము. అన్నయ్యలే కదా, తెలిసినవారే కదా అని కాళ్ళు ఊపుతూ అకారణంగా వెకిలిగా నవ్వుతూ అసభ్య ప్రవర్తన చేయుట తగదని తెలిసికోవాలి. దేవుని బిడ్డలముగా అతి జాగ్రత్తగా ప్రవర్తించుట నడతలన్నీ బాగుగ కనిపెట్టుట అవసరము.

యెషయా 37:29 "హిజ్కియా వివరాలలో రబ్షాకే పలికిన మాటల సంధర్భం "నా మీద నీవు వేయు రంకెలును, నీవు చేసిన కలహమును నా చెవులలో జొచ్చెను. నా గాలము నీ ముక్కునకు తగిలించెదను".

రూతు ప్రవర్తన ఎంత వరకు ఉండవలెనో అదే స్థితిలో ఉన్నది. పరిమితి దాటి ప్రవర్తించలేదు. ఎవరైన పరిమితి మించి మాట్లాడరాదు. ప్రవర్తించరాదు.

మరొక ఉత్తమ ప్రవర్తన ప్రదర్శించిన స్త్రీని గమనించగలము

2 రాజులు 4:8, 10 "ఒక దినమందు ఎలీషా షూనేము పట్టణమునకు పోగా అక్కడ ఘనురాలైన ఒక స్త్రీ భోజనమునకు రమ్మని అతని బలవంతము చేసెను.

అతని కొరకు చిన్న గది కట్టించి, అతని కొరకు మంచము, బల్ల, పీట, దీప స్తంభము నుంచుదము" ఎలీషా తన సేవకుడైన గేహజీని పిలిచి ఆమెను గూర్చి అడుగగా కుమారులు లేరు, పెనిమిటి ముసలివాడన్నారు.

2రాజులు 2:14, 15 "ఆమెను పిలువమనగా వాడు ఆమెను పిలిచెను ఆమె వచ్చి ద్వారమందు నిలువగా" షూనేమియురాలు ఆ దైవజనునికెంతో సహాయపడి నను అతి గౌరవముతో ద్వారమందు నిలిచింది. మన నడక మన మర్యాదను సూచిస్తుంది. అబ్రహాము కాలంలో లాబాను కాళ్ళకు నీళు ్ళ ఇచ్చి సాగనంపి మర్యాద సూచించాడు. ఇశ్రాయేలీయుల దేవుని మర్యాద తెలియని వారిని సింహము తినివేసింది. మరోక సంధర్భంలో సొలొమోను రాజు తల్లిని సన్మానించిన రీతి ప్రశంసనీయము.

1 రాజులు 2:19 "బత్షెబ రాజైన సొలోమోను యొద్దకు అదోనియా పక్షమున చెప్పుటకు వచ్చినపుడు రాజు లేచి ఆమెకు ఎదురుగా వచ్చి, ఆమెకు నమస్కారము చేసి సింహాసనము మీద ఆసీనుడై తన తల్లి కొరకు ఆసనము ఒకటి వేయించగా ఆమె అతని కుడి పార్శ్వమున కూర్చుండెను. రాజైన సొలోమోను తన తల్లికి ఇచ్చిన మర్యాద, నలుగురిలో ఘనపరచిన విధము ప్రశంసనీయము దీనిని బట్టి తల్లికి, తండ్రికి, భర్తకు సమాజములో వారికి, సంఘస్థులకు ఎవ్వరికి ఇవ్వవలసిన గౌరవము మర్యాద వారికి ఇవ్వాలి.

అబ్రహాము భార్య తన భర్తను యజమాని (మాస్టర్) అని పిలిచింది. ఈ రోజుల్లో భర్తలు కొందరు హీనంగా భార్యను పిలుస్తూ "ఏమే పనికి మాలిన దానా అని జీవితకాలమంతా అవమానకరంగా పిలిచేవారున్నారు"

మోయాబు స్త్రీ అయినను రూతు చాలా సౌమ్యంగా, మర్యాదగా ప్రవర్తించిన వ్యక్తిగా గమనించగలము.

మన మర్యాద మనము కాపాడుకోవాలి. ఇశ్రాయేలు దేవునికి ఇవ్వవలసిన

మర్యాద గౌరవాలు మనకు తెలియాలి. నీ పెదవులు తేనె లొలికించు రీతిగా మాట్లాడాలి. దయారసం పోయబడినట్లుండాలి. మన పెదవుల ద్వారా మాట్లాడే మాటలు ఇతరులకు సంతోషాన్ని కలిగించాలి. బోయజు రూతు యెడల దయ, కటాక్షము చూపువాడై మొదట దప్పికను గూర్చి జాగ్రత్తలు చెప్పాడు. తరువాత భోజనము చేయు విధానము హెచ్చరించాడు. పనివారు చేదిన నీరు త్రాగాలి. చిరక ముంచి అని వివరంగా తెలిపాడు. కాని ఆమె చేను కోయువారి మధ్య కూర్చున్నది. నిలువకూడని స్థలములలో కూర్చునరాదని బైబిలు చెప్పుచున్నది.

కీర్తనలు 1:1 "దుష్టుల ఆలోచన చొప్పున నడువక అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండరాదు"

సుంకపు గుత్తేదారుడైన జక్కయ్య మేడి చెట్టు ఎక్కిన స్థలములోనున్నాడు.

లోతు లోకస్తులతో కూర్చున్నాడు. మరియ యేసు పాదముల యొద్ద నిలిచింది. రూతు ప్రవర్తన తోటి పనివారిని ఆకర్షించింది. మనము లేచుట, కూర్చునుట భక్తిని కనుపరచునదిగా ఉండాలి. రూతు తన స్థితిని గ్రహించినదై ఎక్కడ ఉండాలో అక్కడే పరిమితిని అధిగమించి ప్రవర్తించలేదు. మనమేమయి ఉన్నామో గ్రహించి ప్రవర్తించాలి. లేనిచో నష్టపోతాము. ఒక ఆఫీసులో ప్యూనుగా పని చేసే వ్యక్తి ఆఫిసరు కంటే దురుసుగా ప్రవర్తించేది. ఆ స్థితి మంచిది కాదు. రూతుకు ఎక్కడ కూర్చోవాలో తెలిసి జ్ఞానముగా ప్రవర్తించింది. రూతు తన తగ్గింపు, వినయము కూర్చున్న విధము ఆదర్శనీయాలు. ఎట్లు తన కర్తవ్యమును నిర్వహించాలో ఎరిగిన వ్యక్తి అట్టి రూతు సుగుణాలు మనలో అలవరచుకోవాలి.

దేవుని దీవెనలు మనతోనుండును గాక. ఆమెన్.

# రూతు ప్రేమ కనికరము కలిగిన స్త్రీ

యేసు ప్రభువు నామములో మీకు నా హృదయపూర్వక వందనములు.

మొదటి 9 పాఠములలో రూతు జీవితము యొక్క సాక్ష్యములను ధ్యానించాము. ఆమె శాపగ్రస్తమైన వంశము నుండి మోయాబు స్త్రీగా, నయోమి కోడలుగా నిలిచి, అత్తను హత్తుకొన్నది. ఒక మంచి నిర్ణయము తీసుకొని ఆమెను వెంబడించింది. బెత్లెహేము ప్రయాణమునకు సిద్ధపడినది. అత్త ప్రేమలో పెనవేసుకొని పోయినది. తగ్గింపు స్వభావాన్ని, వినయము గల ప్రవర్తనను కనుపర్చగా బోయజు కటాక్షము పొందినది. పనివారిని, నయోమిని అనుమతి కోరిన స్త్రీ, క్రియలు కలిగిన మంచి వ్యక్తిత్వము గలది. మోడుగా నున్న ఆమె జీవితము చిగురించింది. మారాను మధురము మార్చిన నయోమి దేవుని ఆశ్రయించింది. గొడ్రాలుగా, విధవరాలుగా నున్న రూతు మాట మార్చుటకు నైతిక విలువలు లేనిది కాదు. బోయజు ఆమెతో చెప్పిన విషయాలు అక్షరాల పాటించి ఆయన పొలమును వదలి వేరే పొలమును చేరలేదు. అనుమతితోనే పొలములో ప్రవేశించు మర్యాద పాటించింది. యవల కోత ముగియు వరకు అదే పొలములో పరిగె ఏరుకొని ఎవరికీ కనబడక తగ్గింపుతో జీవించింది. బోయజు చెప్పిన మాటలకు ప్రతిగా, అయ్యా, ఇంత దయ జాలి కనపరచుటకు నాపై ఎందుకింత కటాక్షము చూపావని కృతజ్ఞత భావము వ్యక్తము చేసింది. బోయజు రూతు అత్తకు చేసిన దంతా తెలిసినది ప్రశంసించాడు ద్వంద్వమైన మనస్సు లేక యధార్థత రూతు క్రియలలో చూపింది.

దేవుని రెక్కల క్రింద భద్రత ఉందని నమ్మింది. ఆ రెక్కలు మోసే రెక్కలు, కాపాడే రెక్కలు, క్రింద సురక్షితముగా నుండగలనని చక్కగా నడిపించే హస్తము ఆమెకు తోడుండునని నమ్మింది. దేవుని రెక్కలు ఆరోగ్యాన్నిచ్చేవి. చేయి పట్టినడిపించేవి, భద్రత నిచ్చి కప్పుతాయని రూతుకు తెలుసు.

బోయజుకు రూతుపై కటాక్షము క్రమక్రమముగా పెరిగింది. గనుక దాహము తీర్చు విధము, భోజనము చేయుటను గూర్చి మెళకువలన్ని సవివరంగా తెలియజేసాడు.

రూతు 2:9, 14 వచనములలో వివరించబడింది వారితో సమానంగా కూర్చొనమని ఆహ్వానించగానే సంబరపడలేదు గాని పరిమితిని బట్టి ఆమె పరిధి గుర్తించుకొని పనివారి మధ్య నేర్చుకొన్నది. ఈ వివరములు అన్ని తెలిసిన తరువాత రూతు జీవిత వివరములు బోయజు చూపిన మరి కొంత దయగల పనులతో ఆరంభమైంది.

రూతు 2:14, 18 “బోయజు భోజన కాలమున నీవిక్కడికి వచ్చి బోజనము చేసి చిరకలో నీ ముక్క ముంచి తినుమని ఆమెతో చెప్పగా చేనుకోయువారి యొద్ద ఆమె కూర్చుండెను. అతడు ఆమెకు పేలాలు అందియ్యగా ఆమె తిని, తృప్తిపొంది కొన్ని మిగిల్చెను ఆ తరువాత ఆమెతిని తృప్తి పొందిన తరువాత తాను మిగిల్చిన దానిని చూపించి అత్తకిచ్చెను” ఈ మూడు మాటలను బట్టి మంచి విషయాలను గ్రహించవచ్చును. తినుట, తృప్తి పొందుట, మిగుల్చుట యవ్వనములో ఆకలితో నున్న స్త్రీగా శ్రమించిన అనుభవంలో త్వరపడి కక్కుర్తిగా ప్రవర్తించలేదు గాని తాపీగా తిని కొంత మిగిల్చెను. బోయజుకు రూతు పట్ల దయ మెట్లువారిగా కొనసాగింది. మొదట దాహము గూర్చి తరువాత బొయజు గూర్చి ఆలోచించి చివరకు మూడవదిగా పేలాలు అందించాడు.

రూతు కూడ తన ప్రేమను కనపర్చిన విధమేమనగా ఆమె తిని వూరకుండలేదు. ఒంటరిగా ఉన్న వృధ్ధురాలైన అత్తగారిని గురించి ఆలోచించి ప్రేమగా కొంత దాచి మిగిల్చి ఆమెకందించింది. ఎంతో దీన స్థితిలో ఉన్న రూతు రిక్తురాలిగా మోడైన యవ్వనములో విదవరాలు గొడ్రాలుగా చేదు జ్ఞాపకములలో నున్న రూతు మంచి చేయుటకు తల పెట్టిన ఔన్నత్యము ఎన్నదగినదని నాకయితే ఈ వాక్యబాగము చదివినపుడు కన్నీరు కార్చాను. ఎంత ప్రేమగల వ్యక్తిగా రూతును చూడగలము కదా! ఎదుటివారిని

ప్రేమించువారిగా బ్రతకాలి. క్రీస్తు కూడ మనలనెంతో ప్రేమించాడు.

యోహాను 3:16 "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను".

సర్వోన్నతమైన మార్గంలో నుండవచ్చు బోధించవచ్చు, భాషలు మాట్లాడవచ్చును

అద్భుతాలు, సూచక క్రియలు చేయవచ్చును, అంతే కాదు రోజు బైబిలు చదివి ప్రార్థించవచ్చును, ప్రార్థనా సమావేశములకు హాజరు కావచ్చును. అయిననూ, ప్రేమలేని వాడనైతే కేవలము వ్యర్థుడగును. ప్రేమతో నిండిన భక్తి జీవితం కావాలి. భక్తి కలిగి ఇతరులను ప్రేమించలేక ద్వేషిస్తే నిష్ప్రయోజనమే. కొన్ని సార్లు సంఘములో సభ్యులైయుండి, ప్రార్థనా సహవాసము ముగించిన తరువాత అందరిని విమర్శిస్తూ మనమే మంచివారమనియు, అందరూ వేషధారులని అతిశయించేవారు లేకపోలేదు. మనమింకా పాపులమై యుండగా భక్తిహీనుల కొరకు క్రీస్తు మరణము పొంది శ్రమపడినాడు.

లూకా 15వ అధ్యాయంలో తప్పిపోయిన కుమారుని కథలో తండ్రిని ఎదిరించి వెళ్ళినపుడు గొప్ప వాహనములపై వెళ్ళి యుండవచ్చును గాని చివరకు అన్ని పోగొట్టుకొని రిక్తుడై పందులపొట్టుకు కూడ గతిలేనివాడై బుద్ధి వచ్చినపుడు తిరిగి తండ్రిని చేరునపుడు దుర్వాసనతో, చిరిగిన వస్త్రములతో చేరాడు. మన అపరాధములతో చచ్చినవారమై యున్నప్పుడు క్రీస్తు మనలను బ్రతికించాడు.

తప్పిపోయిన కుమారుని చూచి చాచిన చేతులతో అలింగనం చేసుకొని ముద్దాడిన ప్రేమ మనపట్ల దేవుడు చూపించినపుడు అట్టి ప్రేమను మనము ఇతరుల పట్ల చూపించగలుగుచున్నామా? రూతు తన అత్త పట్ల ప్రేమను చూపించింది. పేలాలు దాచి అత్తకు ఇచ్చినది.

సామెతలు 22:9 "దయాదృష్టిగలవాడు తన ఆహారములో కొంత దరిద్రునికిచ్చును అట్టివాడు దీవెననొందును".

గతంలో ఒక దైవజనుని ప్రసంగ సారాంశంలో ఇచ్చుటలో నాలుగు విధములుండునని చెప్పారు.

మొదటిగా రాబడిలో దశమ భాగము, దేవుని మందిరములో ఇవ్వాలి. నిలువయుండు నట్లు దేవుని మందిరపు నిధులలోనికి తేవాలి. మందిర పనుల కొరకు దశమ భాగము సొమ్ము ఇవ్వాలి.

రెండవదిగా ఇల్లు దర్శించుటకు వచ్చు దైవజనుల అవసరాలకు ఇవ్వాలి. వారిని వట్టి చేతులతో పంపించరాదు. పాత నిబంధనలో ఏలియా ఎలీషాలకు పోషణ కొరకు సొమ్ము ఇవ్వబడింది. బస్సు ఎక్కితే ఆ బస్సు వాడికి టికెట్టు సొమ్ము చెల్లిస్తాము కదా. 100 రూపాయల రాబడిలో 10 రుపాయలు దేవునికి ఇవ్వాలి. యొప్పెవారు దైవజనునికి ఇచ్చునట్లు నూతన నిబంధనలో నున్నది కదా గతంలో ఒకరు 20 రొట్టెలు ప్రవక్తకిచ్చి ప్రేమించలేదా? దైవజనునితో వెళ్ళి ఖర్చుపెట్టుకొనక పోతే వెళ్ళెవారికి సొమ్ము పంపాలి. వేరు వేరు గ్రామములలో సువార్త సేవ చేయు సేవకుల ఖర్చు కొరకు పంపాలి. పవిత్రమైన, నిజమైన భక్తి ఏదనగా దిక్కులేని వారిని పరామర్శించాలి.

రోమా 10:14, 15 "వారు విశ్వసింపని వానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? వినని వానిని ఎట్లు విశ్వసించుదురు. ప్రకటించువారు లేకుండా వారెట్లు విందురు? ప్రకటించువారు పంపబడని యెడల ఎట్లు ప్రకటించెదరు?"

దేవునికివ్వవలసిన సొమ్మును నీ కష్ట పరిస్థితులలో ఇబ్బంది కలిగినను వాడరాదు. 1సమూయేలు 30:11 దావీదు భార్య బిడ్డలు చెరపట్టబడి దు:ఖ స్థితిలో ఉండగా ఐగుప్తీయుడు కనబడెను. వాడు దావీదు నొద్దకు వానిని తోడుకొని వచ్చువాడు మూడు దినములు అన్నపానములు పుచ్చుకొనలేదని తెలిసికొని వానికి భోజనము పెట్టి దాహమిచ్చి అంజూరపు అడలోని ముక్కను, రెండు ద్రాక్ష గెలలను వానికిచ్చెను. వాడు బోజనము చేసిన తరువాత వాని ప్రాణము తెప్పరిల్లగా దావీదు దయ చూపెను. యుద్ధమునకు వెళ్ళినవానికి,

సామాను వద్ద ఉన్నవానికి ఒకే ప్రతిఫలము ఉంటుందని బైబిలు తెలుపుచున్నది. ఒకరు ఉద్యోగము చేస్తూ, ఒకరు ఇంటి పని, పిల్లల పని చేసిననూ ప్రతిఫలం ఉంటుంది. ఎవరికెంత ఆస్తి ఉన్నా ధన దాన్యములు నగలు పరపతి ఎంత ఉన్నా తృప్తి ఉండాలి. చాలా మంది స్త్రీలు చీరెలు ఖరీదు గలవి కొని తృప్తి పొందాలనుకుంటారు. నాకు తెలిసిన గొప్ప గవర్నమెంటు ఆఫీసరుగా ఉన్న స్త్రీ షాపులో మాటలు నాకు ఆశ్యర్యం కలిగించాయి. పరిమితంగా తగిన తక్కువ ధర గల చీరెలు కొని కొంత డబ్బు దూరంగా సేవ చేయు దైవజనులకిచ్చుటలో నాకు ఆనందం తృప్తి ఉన్నదని తెలిపింది.

నా చెల్లి కూడ ఒక స్కూలుకు ప్రిన్సిపాల్‌గా పని చేస్తూ అదే మాట చెప్పింది. ఖరీదైన వస్త్రములు ఎంచుకొనక ఆ డబ్బులు దైవ సేవకులకు ఇచ్చుటలో ఆనందించు వ్యక్తిగా ఉంది. యెహెజ్కేలులో పేదవారి పట్ల దయను గూర్చి వివరించబడింది.

1 రాజులు 18:13లో “నేను యెహోవా ప్రవక్తలలో నూరు మందిని గుహకు ఏబది మంది చొప్పున దాచి, అన్నపానములిచ్చి పోషించితిని”. అని ఓబద్యా కాలములో ఆహాబు రాజు భార్య ఎజబేలు కిరాతక క్రియను బట్టి దయ కలిగి వారిని పోషించాడు.

యోబు భక్తుడు కూడా పేదవారి పట్ల దయచూపువాడు

యోబు 31:16 “బీదలు ఇచ్ఛయించిన దానిని నేను బిగపట్టిన యెడల విధవరాళ్ళ కండ్లు క్షీణింపజేసినయెడల తల్లిదండ్రులు లేని వారిని నా అన్నములో కొంచెమైనను తిననీయక నేను ఒంటరిగా భోజనము చేసిన యెడల అని వివరించి తన దయను చూపించాడు.

జీవితంలో ప్రతి వ్యక్తికి తృప్తి అవసరము

సామెతలు 30:16లో “అవేవనగా పాతాళము, కనని గర్భము, నీరు చాలును అనని భూమి, చాలును అని అననివి అన్నీ తృప్తి కలిగి జీవించుట అవసరము. దయతో నున్న యోబు, దావీదు, నెహెమ్యా కూడా 150 మందికి రాజు

బల్లపై ఆహారమిచ్చాడు. మన అంశములో రూతు జీవిత పాఠములో దయ కలిగినది. తృప్తి పొందినది. ప్రేమతో అత్తకు ఇచ్చినది, ఈ సాక్ష్యము నేటికి నిలిచి మనము ధ్యానించుటకు యోగ్యమైనది.

ఈ అనుభవములను బట్టి ఆదాయము, వస్త్రములు, సంపదలను బట్టి తృప్తి పొంది దయ కలిగి ఇతరులను ప్రేమించుచు అనేకులకు మేలు కలుగు జీవితములు జీవించుటకు ప్రభువు దయ, కృప మీ పట్ల చూపాలని నా ప్రార్థన

మిమ్ములను దేవుడు దీవించును గాక. ఆమెన్

# రూతు కష్టజీవి, బాధ్యత కలిగి శ్రద్ధగా పనిచేయు స్త్రీ




రూతు జీవిత సారాంశమును ధ్యానించుటలో ఎన్నో ఆత్మీయ సత్యములు దాగియున్నవి. న్యాయాధిపతుల తరువాత ప్రజలు దేవునికి దూరస్థులైనందున బెత్లెహేములో కరువు వచ్చినపుడు ఎలిమెలేకు, తన భార్య నయోమి, తన ఇద్దరు కుమారులైన మహ్లోను, కిల్యోనులతో శాపగ్రస్తమైన మోయాబు చేరారు. ఎలీమెలెకు మరణము తరువాత 10 సంవత్సరములకు ఇద్దరు కుమారులు మరణించగా నయోమితో పాటు కోడళ్ళు ఓర్పా, రూతు విధవరాళు ళ్ళగా మిగిలారు. కోడళ్ళు సంతానం లేనివారిగా మోడుబారిన జీవితంతో నిరాశతో నిలిచారు. ఓర్పా తిరిగి తన ప్రాంతం వెళ్ళిపోగారూతు మోడుబారినదై అర్హత లేనిదై వంశం శాపగ్రస్థమైనదిగా ఎన్నో కలలతో పెండ్లి చేసుకొని నిరాశతో విధవరాలిగా ఒంటరిగా మిగిలిపోయింది. భర్త ఉన్నాడన్నా ధైర్యం లేదు. అత్తగారిని ఆశ్రయించి గొప్ప అనుభవాలు పొందిన రీతిగా బైబిలులో ఆమె పేర రూతు గ్రంథము నిలిచి అనేక స్త్రీలకు ఆదర్శంగా నిలిచింది. నయోమి మధుర జీవితం మారాగా మారిపోయింది. రూతు జీవితంలో ఆమె సుగుణముల సంపదను ధ్యానిస్తే మొదటిగా అత్తను హత్తుకొనిఉత్తమ నిర్ణయము చేసుకొన్నది. మంచి నిర్ణయములు దేవుని చిత్తంలో చేసుకొన

గలిగింది. మూడవదిగా అత్తను వినయముతో అనుమతి అడిగి పరిగె ఏరుకొంటానన్నది. ఎవరి ఇంటికి గాని, పొలమునకు గాని అనుమతి లేకుండా ప్రవేశించే మనస్థత్వము రూతుకు లేదు. నాలుగవదిగా పరిగె ఏరుకొను స్థలములో బోయజు పనివారి అనుమతి కూడా కోరింది. ఐదవదిగా బోయజు పనివారి ద్వారా ఆమె పరిస్థితి గ్రహించి నిలుకడగా అతని పొలములోనే పని చేసుకోమని చెప్పిన మాటను శిరసావహించింది. ఆరవదిగా బోయజు దయగల మాటలకు స్పందించి అయ్యా, పరదేశినైన నాపై ఎంత కటాక్షము కలిగినదని కృతజ్ఞత తెలుపుచు తగ్గించుకొన్నది.

ఏడవదిగా అత్తకు చేసినదంతా తెలిసినదన్నా బోయజు మాటలను బట్టి రూతు జీవితము క్రియలతో కూడినదని గ్రహించింది.

ఎనిమిదవ అంశంగా రూతు సర్వశక్తుని రెక్కల నీడలోనికి చేరి ఆశ్రయము కోరింది. బోయజు చెప్పినట్లు భోజనమునకు కూర్చునుటకు త్వరపడలేదు గాని తన పరిమితి గల ప్రాంతంలో పనివారి చెంత కూర్చున్నది. ఉన్నంతలోనే సర్దుకునే స్వభావం గలది. తరువాత ఆమె బోయజు అందించిన పేలాయిలు తిని తృప్తి పడింది. త్వరపడి స్వార్థంగా తినలేదు గాని కొన్ని మిగిలించి ఒంటరిగా ఇంటిలో నున్న అత్తకు ఇవ్వాలని దాచిపెట్టింది. చాలా మంది విచ్చల విడిగా స్వేచ్ఛను వాడుకొని అందరి మన్ననలకు దూరం అవుతారు. రూతు అందరి దయను పొందగలిగింది. దరిద్రులకు అర్హతలేనివారికి, అనాథలకు, దిక్కులేనివారికి, సేవకులకు ఉన్నదానిలో పంచి ఇచ్చి తృప్తిపడుట, తృప్తిపరచుట చాలా ఉత్తమ లక్షణమని గ్రహించాలి. వారి అవసరాల్లో పాలి భాగస్తులు కావాలి.

రూతు 2:16 "బోయజు ఆమె పనల మధ్యను ఏరుకొనవచ్చును. ఆమెను అవమాన పరచకుడి. మరియు ఆమె కొరకు పిడికిళ్ళు పడవేసి ఆమె ఏరుకొనునట్లు విడిచి పెట్టుడి. ఆమెను గద్దించవద్దు అని తన దాసులకాజ్ఞాపించెను. ఒకవేళ పనివాళ్ళు చులకన చేసి ఏవమ్మా, ముందు ముందుగా ఏరుకొంటున్నావు అని విమర్శించి ఆమెను మానసికంగా

గాయపరుచుదురేమో అని బోయజు జాగ్రత్తలు తెలిపాడు. ఆమె ఉదయం నుండి సాయంత్రం వరకు కష్టించి పని చేసి ఏరిన ధాన్యమును దుళ్ళగొట్టింది. కొద్ది సమయమే విశ్రాంతి తీసుకొన్నది. చిరకలో ముంచినది స్వీకరించాలని దాహము వేసినపుడు నీరు అందించాలని ఎన్నో మెలకువలనిచ్చు బోయజు చూపిన ప్రేమాభిమానములను గూర్చి అత్తకు దాచక సమస్తము వివరించింది. తన పరిస్థితి ఎవరికి తెలియరాదని పనివారి దగ్గరనే కూర్చొన గలిగింది. ఆమె దుళ్ళబట్టిన ధాన్యము కొలిచింది. దానిని ఎత్తుకొని సంచిని మోసి ఇల్లు చేరింది. కష్టించి పని చేసిన స్త్రీగా రూతు పేరు పొందింది. చాలా మంది పురుషులు భార్యలతో పని చేయిస్తూ సోమరిగా జీవించేవారున్నారు. కొందరు స్త్రీలు బయటి పని, ఇంటి పని చేయవలసి వస్తుంది. గతంలో ఆది దంపతుల జీవితం గూర్చి దేవుని మాటలను బట్టి నేల శపించబడింది.

ఆది 3:17 "ప్రయాసముతోనే నీ బ్రతుకుదినములన్నియు దాని పంట తిందువు

ఆ స్త్రీతో నీ ప్రయాసమును, నీ గర్భవేదనను నేను హెచ్చించెదను. వేదనతో పిల్లలను కందువు". భర్త కష్టపడి సంపాదిస్తే స్త్రీ గృహ పరిపాలన జరిగించాలి. పనుల వలన చిరాకు కలిగి శాంతి దూరమయినపుడు కష్టం వ్యర్థం కాగలదు. బైబిలు వాక్యములను గమనిస్తే స్త్రీలు గొర్రెలు, పశువుల పెంపకంలో బావి దగ్గర నీళ్ళు తోడిన ఇస్సాకు భార్య రిబ్కా ఒంటెలకు నీరు తోడింది. ఒంటె నీరు త్రాగే పరిమాణము చాలా ఎక్కువ పది మంది, ఒంటెలకు నీళ్ళు తోడడము కష్టమైన పని ఆమె ఎడారి ఒంటెలకు నీళ్ళు పెట్టిన కష్టజీవిగా గుర్తించగలము. అలాగే శారా ఆది 18 అధ్యాయంలో అబ్రహాము ఇంటికి వచ్చిన అతిథులకు మూడు మానికల పిండితో రొట్టెలు చేసిన శ్రమ జీవి.

ఆది 29:9, 10 రాహేలు గొర్రెలు మేపునది దావీదు పెండ్లాడిన అబీగయీలు నాబాలు భార్య అతని మంచి చేసుకొనుటకు బహుమతులను ఇచ్చింది.

1సమూ 25:18 "అందుకు అబీగయీలు నాబాలుతో ఏదియు చెప్పక త్వరపడి రెండు వందల రొట్టెలు రెండు ద్రాక్షరస తిత్తులను, ఐదు గొర్రెల మాంసమును ఐదు మానికల వేచిన ధాన్యమును నూరు ద్రాక్ష గెలలను, రెండు వందల

అంజూరపు అడలను గార్ధభము మీద వేసి తీసుకొని వెళ్ళెను.

స్త్రీలు చురుకైన స్త్రీలుగా ఉండాలి. రాహేలు కూడ బావి దగ్గరనే దొరికింది. బావి దగ్గర దొరికన భార్యలు భాగ్యవంతులు. దిగి బావిలోని నీరు త్రోడి శ్రమపడిన కష్టజీవులుగా కనిపిస్తున్నారు. ప్రతి స్త్రీ కష్టపడి పని చేస్తూ ఇల్లు చక్కదిద్దుకోవాలి. అదనంగా సమయమున్నచో ఇంటికి ఆదాయము సమకూర్చుకొను పనులు చేయాలి. నేడు సమాజంలో చేయు ధర్మాలలో విలువలు తగ్గిపోతున్నాయి. పిల్లలను సరిగా చూడలేకపోతున్నారు.

1తిమోతి 3:11 "అటువలే పరిచర్య చేయు స్త్రీలు మాన్యులై కొండెములు చెప్పనివారును అన్ని విషయములలో నమ్మకమైన వారునై యుండవలెను. పరిచారకులు ఏక పత్నీ పురుషులును తమ పిల్లలను ఇంటివారిని బాగుగా ఏలువారునై యుండవలెను. ఆ పనిని బాగుగా నెరవేర్చినవారు క్రీస్తు యేసునందలి విశ్వాసమందు బహు ధైర్యముగలవారుగా ఉందురు.

రూతుకు మామగారు, బావగారు, భర్త ఎవరు లేరు. కష్టపడి పని చేసి సంపాదించి అత్తను పోషిస్తూనే కాలం గడిపింది. ఆమె పొలములో పొందిన ధాన్యము దుళ్ళగొట్టి కొలిచి మోపు తలపై మోస్తు ఇల్లు చేరుట ఆమె దినచర్య అయి ఉన్నది.

పౌలు తన హెచ్చరికలలో 1థెస్స 4:10 "మీరు ప్రేమయందు మరి ఎక్కువగా అభివృద్ధి పొందుచూ నుండవలెననియు సంఘమునకు వెలుపటివారి యెడల మర్యాదగా నడుచుకొనుచూ మీకేమియు కొదువ లేకుండునట్లు మేము మీకు ఆజ్ఞాపించునట్లు మీరు పరుల జోలికి పోక చేతులతో పని చేయుట యందు ఆశకలిగి యుండాలి. గతంలో చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో ఒక పనిని అమలు చేయగా పనికి ఆహార పథకంలో పని చేసిన వారికే జీతము ఉండేది. క్రీస్తు చేసిన సూచక క్రియల సమయంలో 5 రొట్టెలు 2 చేపలు విరిచి దీవించగా ఆ ప్రసంగము విన్నవారు మాత్రమే తినగలిగినారు. సోమరితనంగా ఉండరాదు. బైబిలులో ఏన్నో సామెతలు సోమరితనం తగదని తెలుపుచున్నవి.

సామెతలు 6:6, 11 "సోమరి చీమల యొద్దకు వెళ్ళుము వాటి నడతలు కనిపెట్టి జ్ఞానము తెచ్చుకొనుము" అందుచేత దోపిడిగాడు వచ్చునట్లు దారిద్ర్యము నీయొద్దకు వచ్చును. ఆయుధ దారుడు వచ్చునట్లు లేమి నీయోద్దకు వచ్చును.

సామెతలు 12:24, 27 "శ్రద్ధగా పనిచేయువారు ఏలుబడి చేయుదురు. సోమరులు వెట్టిపనులు చేయవలసివచ్చును"

"సోమరి వేటాడినను పట్టుకొనడు చురుకుగా నుండుట గొప్ప భాగ్యము"

మరొక సంధర్భములో పౌలు మాటలలో 2థెస్స 3:7 "మేము మీ మధ్యను అక్రమముగా నడుచుకొనలేదు. ఎవని యొద్దను ఉచితముగా ఆహారము పుచ్చుకొనలేదు. మేము మీలో ఎవనికి భారముగా ఉండకూడదని ప్రయాసముతోను, కష్టముతోను రాత్రింభవళ్ళు పని చేయుచూ జీవనము చేసితిమి". అందరు కష్టపడి పనిచేయాలి అనే సామెతలు 31లో నున్న అమూల్యమైన విలువైన ప్రశంసలు స్త్రీలకు ముత్యాల సరాలు. భర్తలు భార్యలు ఎవరు ఏ పని చేయగలరో ఆ పనిని చేయాలి. అక్రమ ప్రవర్తన తగదు. అవయవములన్ని వేటి పని అవి చేయుచున్నట్లు చేయాలని పౌలు తెలిపాడు. స్త్రీ చేసిన పనులు ఆమె పొందిన ప్రశంసలన్నీ వ్రాయబడ్డాయి.

సామెతలు 31:15-18 "ఆమె చీకటితోనే లేచి తన ఇంటి వారికి భోజనము సిద్ధ పరచును. ఆమె నడికట్టు చేత నడుము బలపరచుకొని చేతులతో బలముగా పని చేయును. తన వ్యాపార లాభము అనుభవముచే తెలిసికొనును. రాత్రి వేళ ఆమె దీపము ఆరిపోదు సంసోను తల్లి పేరు వ్రాయబడకపోయిన కష్టపడి పొలములో పని చేసింది.

సామెతలు 31:22 "ఆమె పెనిమిటి దేశపు పెద్దలతో కూడ కూర్చుండును. గవిని యొద్ద పేరుగొనినవాడై యుండును. బలము, ఘనత ఆమెకు వస్త్రములు, ఆమె రాబోవు కాలము విషయమై నిశ్చయముగా ఉండును. జ్ఞానము కలిగి తన నోరు తెరచును. పని చేయకుండా ఆమె భోజనము చేయదు. గవునుల యొద్ద ఆమె పనులు ఆమెను కొనియాడును. రూతు ఉదయము మొదలు

అస్తమయము వరకు కష్టించి శ్రద్ధగా పని చేసింది. ప్రతి తల్లి బిడ్డల నడతలను గమనించి చూడాలి.

ఇల్లు చూడు ఇల్లాలిని చూడు అనే సామెత ఉందిగతంలో నా తల్లి మా అందరికొరకు ఏమి వంట చేస్తే అందరు అదే తిని తీరాలి. ఒక్కొక్క తల్లి ప్రతి బిడ్డకు డబ్బులిచ్చి వారికి ఇష్టమైనవి కొనుక్కొని తినమని స్వేచ్ఛనిస్తుంది అలా చేయరాదు. కుటుంబ ప్రగతి తల్లి మీదనే ఆధారపడియుంటుంది. ఒక సారి పేపరులో వ్రాసిన అంశంలో బంధువుల ఇళ్ళకు వెళ్ళిన స్త్రీలు కబుర్లతో కాల క్షేపము చేయక ఇంటివారి పనులలో సహాయపడి వారికి ప్రీతి పాత్రులు కావాలని వ్రాయబడింది. ఆ రీతిగా ఒకరినొకరు ప్రేమతో మెలుగుచూ కలిసి పని చేసుకోవాలి. రూతు చురుకైన స్త్రీ కష్టపడి ప్రేమతో తెచ్చిన ధాన్యంతో అత్తను ఆదరించి పోషించింది. భార్య భర్తలయిన అకుల ప్రిస్కిల్ల క్రొత్త నిబంధన గ్రంథంలో వ్రాయబడినట్లు కలిసి సేవ చేశారు.

న్యాయాధి 4:4 దెబోరా లప్పీదోతు భార్యగా ఉంటూ కుటుంబ భారం భరిస్తూ తోటివారికి న్యాయాధిపతిగా బాధ్యతలు స్వీకరించి బారాకుకు బలమిచ్చింది.

ఇశ్రాయేలీయులకు ప్రవక్తిగా నిలిచింది. చురుగ్గా పని చేస్తు ఇతరులకు మేలు కరంగా జీవించాలి. హెబ్రీకాలపు మంత్రసానుల సాక్ష్యము బట్టి హెబ్రీ స్త్రీలు చురుకైనవారనియు, వారు వెళ్ళకమునుపే ప్రసవం జరిగిపోయిందన్నారు.

వారిని రక్షించిన రీతిని బట్టి దీవించబడ్డారు. రూతు కష్టపడి పని చేసి శ్రద్ధగా జీవించి తృప్తిని పొంది ఆనందంగా శేష జీవితంలో దేవుని దీవెన పొందింది. అట్టి కష్టము చేసి శ్రద్ధతో పని చేసి దేవుని దీవెనలు మెండుగా పొందుదుము గాక! ఆమెన్.

# రూతు బోయజును కలిసికొనుటకు

# ఉత్తతమమైన సిద్ధపాటు



ప్రభువు కృప వలన ఇంత వరకు రూతు జీవితాన్ని ధ్యానించగలిగినాము. మరికొన్ని అమూల్య సత్యములను తెలిసికొందము. గతంలో బైబిలు చరిత్రలో న్యాయాధిపతులు పాలించిన సమయంలో కొంత కాలము నెమ్మదిగా సుఖముతో జీవించారు గాని వారి నిర్లక్ష్య జీవితం వల్ల కష్టాలనెదుర్కొన్నారు. న్యాయాధి 21:25 "ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజులేడు ప్రతివాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచు వచ్చెను" ఆ దినాలలో కరువు కలిగింది. బెత్లహేము రొట్టెల ప్రాంతం నుండి ఎలిమెలేకు భార్య నయోమి తన ఇద్దరు కుమారులైన మహ్లోను, కిల్యోనుతో కలిసి మోయాబు దేశమున కాపురముండుటకై వెళ్ళెను. నయోమి పెనిమిటి చనిపోయిన తరువాత 10 సంవత్సరములు కాపురముండినను సంతానము లేనివారైన కోడళ్ళు ఓర్పా, రూతు కూడా భర్తలను కోల్పోయారు. ఓర్పా అత్తను విడచి స్వకీయులతో వెళ్ళిపోగా రూతు అత్త నయోమితోనే నిలిచిపోయింది. రూతు చరిత్ర బైబిలులో నిలిచిపోయింది. ఆమె సుగుణాలను బట్టి ఆమెను గూర్చి

ధ్యానించుటకు ఆమె వివరాలు అన్ని విలువైనవిగా ధ్యానించుచున్నాము. నయోమి అనగా మధురమైనదని పేరు. ఆమె జీవితము మారాగా మారింది. ఆ రీతిగా పిలువండని తెలిపింది. ఆమె తీవ్రంగా నష్టపోయింది.

శాపగ్రస్తమైన వంశంలో నుండి వచ్చిన రూతును వారి గృహంలోకి దేవుడే ప్రవేశాన్ని కలుగజేశాడు. ఆమె జీవితంలో ఔన్నత్యము గూర్చి తరతరాలుగా నేటికి తలంచుకొనుట ఎందుకనగా ఆమె అత్తను హత్తుకొని జీవించింది.

రెండవదిగా దైవ జ్ఞానంతో ఆమె నిర్ణయములను తీసుకొన్నది. అత్త సేవించే దేవుడే నా దేవుడని తెలిపింది. పొలములో పరిగె ఏరుకొనుటకు వెళ్తానని వినయముగా అత్త అనుమతి కోరింది. ఆ తరువాత బోయజు పొలములో పనివారితో కూడా విధేయత చూపుచు అనుమతితో పనిలో చేరింది. బోయజు మాటలను బట్టి నిలకడగా సికథరంగా నిలిచి పని చూచుకొన్నది. సుస్థిర జీవితం జీవించి నిబ్బరంగా నిలిచింది.

రూతు 2:2 "నీ సెలవైన యెడల నేను పొలములోనికి పోయి, యెవని కటాక్షము పొందగలనో వాని వెనుక పరిగె ఏరుకొందునని నయోమితో చెప్పగా ఆమె నా కుమారీ పొమ్మనెను, బోయజు పనివారిని కూడ అనుమతి కోరింది.

బోయజు రూతుతో

రూతు 2:8 "నా కుమారీ నా మాట వినుము వెరొక పొలములో ఏరుకొనుటకు పోవద్దు దీనిని విడిచి పోవద్దు. ఇచట నా పనికత్తెల యొద్ద నిలుకడగా ఉ ండుము".

వారు కోయు చేను కనిపెట్టి వారిని వెంబడించుము. నిన్ను ముట్టకూడదని యవ్వనస్థులకు ఆజ్ఞాపించియున్నాను. నీకు దాహమగునపుడు కుండ యొద్దకు పోయి పనివారు చేదిన నీళ్ళు త్రాగుమని చెప్పెను. బోయజుతో తల వంచి వినయముతో మాట్లాడింది.

బోయజు నీ పెనిమిటి మరణమైన తరువాత నీవు నీ అత్తకు చేసినదంతయు నాకు తెలియబడెను. నీవు నీ తల్లిదండ్రులను, నీ జన్మభూమిని విడచి ఇంతకుముందు నీవు ఎరుగని జనము వద్దకు వచ్చితివి. దేవుడు నీకు

ప్రతిఫలమిచ్చును. యెహోవా నీవు చేసిన దానికి ప్రతిఫలమిచ్చును. యెహోవా రెక్కల క్రింద సురక్షితముగా నుండునట్లు వచ్చావు. ఆయన నీకు సంపూర్ణమైన బహుమానమిచ్చు నని ఉత్తరమిచ్చెను. బోయజుకు రూతుపై కటాక్షము క్రమక్రమముగా పెరిగింది. గనుక దాహము తీర్చు విధము, భోజనము చేయుటను గూర్చి మెళకువలన్ని సవివరంగా తెలియజేసాడు.

రూతు 2:14 "బోయజు భోజన కాలమున నీవిక్కడికి వచ్చి బోజనము చేసి చిరకలో నీ ముక్క ముంచి తినుమని ఆమెతో చెప్పగా చేనుకోయువారి యొద్ద ఆమె కూర్చుండెను. అతడు ఆమెకు పేలాలు అందియ్యగా ఆమె తిని, తృప్తిపొంది కొన్ని మిగిల్చెను ఆ తరువాత ఆమెతిని తృప్తి పొందిన తరువాత తాను మిగిల్చిన దానిని చూపించి అత్తకిచ్చెను" బోయజు చూపిన ప్రేమను, కటాక్షమును బట్టి ఆమె తన పరిధిని, పరిమితిని మించలేదు.

బోయజు ఇచ్చిన పేలాలు తిని తృప్తి పొంది తన అత్త ఇంటి వద్ద ఒంటరిగా ఉన్నదని తలంచి ప్రేమతో కొన్ని మిగిల్చి దాచి యుంచింది. రూతు ప్రేమ గల స్త్రీగా క్రియలు చేయు స్త్రీగా గుర్తింపు పొందింది.

రూతు 2:7, 17 "ఆమె వచ్చి ఉదయము మొదుకొని ఇది వరకు ఏరుకొనుచుండెను. కొంత సేపు మాత్రమే ఆమె ఇంట కేర్చుండెనని వాడు చెప్పెను" కాబట్టి అస్తమయము వరకు ఆ చేనులో ఏరుకొనుచు, తాను ఏరుకొనిన దానిని దుళ్ళగొట్టగా అవి దాదాపు తూమెడు యవలాయెను".

కొంతసేపు మాత్రమే విశ్రాంతి తీసుకొన్నది. ఆమె చురుకైనది. కష్టజీవి స్వంత చేతులతో పని చేసింది. ఆమె అత్త నయోమితో ఏమి దాచి పెట్టకుండ సమస్తము తెలిపింది. బోయజు కనుదృష్టి రూతుపట్ల కనికరము చూపుటను బట్టి దయతో మాట్లాడాడు. అత్త నయోమి పరిస్థితిని గ్రహించి రూతుకు సందేశమిచ్చింది.

రూతు 3:2, 3 "ఎవరి పని కత్తెల యొద్ద నీవు ఉంటివో ఆ బోయజు మనకు బంధువు ఇదిగో ఈ రాత్రి అతడు కళ్ళమున యవలు తూర్పార బట్టించబోవుచున్నాడు. నీవు స్నానము చేసి తైలము రాసుకొని నీ బట్టలు కట్టుకొని కళ్ళమునకు వెళ్ళుము.

అతడు పండుకొనిన తరువాత లోపలికి పోయి అతని కాళ్ళ మీద నున్న బట్టతీసి పండుకొనవలెను. నీవు చేయవలసిన దానిని అతడు నీకు తెలియజేయును.
ఆమె అత్తతో నీవు సెలవిచ్చినదంతయు చేసెదనని చెప్పెను. రూతు యవలు గోధుమలు వచ్చు కాలమంతయు కష్టపడి పని చేసింది. పరిగె ఏరు కాలంలో నిలుకడగా నిలిచి తన పని తాను శ్రద్ధగా చేసుకొన్నది. అత్త మాటలను బట్టి అత్తకు నేను స్నానం చేయుట, నూనె రాసుకొనుట, బట్టలు ధరించుట ఈ వివరాలన్ని చెప్పవలెనా అని తలంచలేదు. ఇంతగా గమనించాలని విసుగుదల చెందలేదు. రోజు వెళ్ళు స్థలమైనను చాలా ప్రాముఖ్యమైన సిద్ధపాటు అవసరమని అత్త చెప్పిన సలహాను పాటించి అత్త సంధర్భము గుర్తించినదని తలంచింది. బోయజు పంట గురించి వేడుక చేయుట అత్త నయోమి గుర్తించి ప్రణాళిక సిద్ధపరచింది.
నిజమే, ఒక స్థలానికి మంచి పనికై వెళ్ళుటకు ముందుగా సిద్ధపాటు అవసరము. ఆత్మీయ జీవితానికి కూడ ప్రతి వ్యక్తికిని, తగిన సిద్ధపాటు అవసరముంది. మొదటిగా స్నానం చేయుట తరువాత తైలము రాసుకొనుట, బట్టలు ధరించుకొనుట బోయజును దర్శించుటకు ముందుగా అవసరమని నయోమి రూతుకు స్పష్టంగా వివరములు తెల్పిన విషయంలో ఈ లోకంలో జన్మ పాపము, కర్మ పాపము మన జీవితంలో ఊహ తెలిసిన తరువాత మాటలు, క్రియలు, చూపులు, తలంపులలో చేయు పాపము పరిహారార్థము ఆత్మకు స్నానము చేయుట అవసరము. స్నానము బాప్తీస్మమునకు సాదృశ్యము. బైబిలు ప్రకారము నీటిలో పూర్తిగా మునుగుట బాప్తీస్మ క్రమము సరియైనది.
మత్తయి 3:13, 16 “ఆ సమయమున యోహాను చేత బాప్మీస్మము తీసుకొనుటకు యేసు గలిలయ నుండి యోర్దాను దగ్గరకు అతని యొద్దకు వచ్చెను. యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్ళలో నుండి ఒడ్డునకు వచ్చెను.
అపొ 8:36 “ఫిలిప్పు రాణియైన కందాకే క్రింద మంత్రి యెరుషలేములో

ఆరాధించుటకు వచ్చును. వెళ్ళునపుడు ఫిలిప్పు యెషయా గ్రంథములో వాక్యభాగము వివరించెను. సువార్తవిని మారుమనస్సుతో బాప్తీస్మము పొందుటకాశించాడు. వారు త్రోవలో వెళ్ళుచుండగా నీళున్నవి నాకు బాప్తీస్మమిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. ఇద్దరు నీటిలోనికి దిగిరి. దేవుడు క్రీస్తని నోటితో ఒప్పుకొని బాప్తీస్మము నీటి ద్వారా పొందుట అవసరము

ప్రతి అవయవాన్ని శుద్ధి చేసి కడుగుకొనుచూ ఉంటాము. కొందరు చిలకరింపు బాప్తీస్మము తీసుకొనుట పరిపాటి. తలపై నీళ్ళు జల్లుకొనుట జండా క్రింద నడచుట

అదే బాప్తీస్మము అని భ్రమలో ఉంటారు. ఒకసారి నా వయస్సు స్నేహితురాలని ప్రశ్నించాను. నీవు బాప్తీస్మము ఎక్కడ తీసుకొన్నావు. ఏరీతిగా తీసుకొన్నావు అని అడిగినపుడు చిన్నప్పుడు ఆమె తల్లిదండ్రులు చిలకరింపు బాప్తిస్మము ఇప్పించారని, ఆమెకు అది జ్ఞాపకం కూడ లేదని చెప్పింది. నేను ఆమెతో "యేసు నీళ్ళలో దిగి బాప్తిస్మము తీసుకొన్న విషయము తెలుసు కదా? క్రీస్తును దేవుడని విశ్వసించి నోటితో ఒప్పుకొని నీటిలో మునిగి బాప్తిస్మం తీసుకోవాలని చెప్పాను. ఇద్దరు పిల్లల తల్లిగా నా మాటను నమ్మి నీటి బాప్తిస్మము తీసుకొన్నది. అయితే ఆమెకు ఒక కల వచ్చిదని తెల్పింది. బైబిలులో అదనంగా వ్రాస్తున్నట్లు చెప్పింది. బైబిలులో ఉన్నది ఉన్నట్లు నమ్మాలి. ఏమి తీసివేయరాదు. చేర్చరాదని తెలిపాను.

కీర్తనలు 88:9 "దినమెల్ల నా చేతులు చాపుచున్నాను" దేవుని హస్తం చేయి పట్టుకొని నడిపించాలి. బోయజు జీవితము యేసు క్రీస్తుకు సాదృశ్యముగా ఉన్నది. రూతు సిద్ధపాటు జీవితము పెండ్లి కుమార్తె సంఘమును సూచిస్తుంది. స్నానము చేయుట శుభ్రపరచుట ఆత్మీయ జీవితంలో అత్యవసరమైన పక్రియయై యున్నది.

కీర్తనలు 51:7 "నేను పవిత్రుడనగునట్లు హిస్సోపుతో నా పాపము పరిహరింపుము" హిస్సోపు గురించిన వివరములు సొలొమోను 1005

విషయములు 3000 సామెతల లో ఉన్నది. అది గోడలో మొలచేది. దేవదారు వృక్షం మొదలు హిస్సోపు వివరములలో హిస్సోపు కుంచెగా చేయబడుతుంది. రక్తము గుర్తు ద్వార బంధాలకు వ్రాయబడి నపుడు బ్రష్‌లాగ కుంచెవలె వాడబడినది.

1రాజులు 4:33 "లెబానోను వృక్షములో నుండు దేవదారు వృక్షమునే గాని గోడలో నుండి మొలచు హిస్సోపు మొక్కనే గాని చెట్లన్నిటిని గూర్చి అతడు వ్రాసెను.

యూదుల జీవితంలో స్నానము చాలా ప్రాముఖ్యత వహించేది. గిన్నెలపై నీళ్ళు చల్లుకుంటారు ఇదే విషయము ఆత్మ విషయంలో కూడ అవసరము. క్రీస్తు రక్తము ప్రతి పాపము నుండి పవిత్రులుగా చేయగలదు.

ఎఫేసి 5:27 "క్రీస్తు కూడ సంఘమును ప్రేమించి అది కళంకమైనను, ముడతయైనను మరి యేదైనను లేక పరిశుద్ధమైనదిగాను, నిర్దోశమైనదిగాను, మహిమ గల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని వాక్యముతో ఉదక స్నానముచేత దానిని పవిత్రపరచుటకై దాని కొరకు తన్ను తాను అప్పగించుకొనెను.

ఎఫేసి 5:12 "కావునా మీరు ప్రియులైన పిల్లలవలె దేవుని పోలి నడచుకొనుడి. క్రీస్తు మిమ్ములను ప్రేమించి పరిమళ వాసనగా ఉండుటకై మనకొరకు తన్ను తాను దేవునికి అర్పణగాను, బలిగాను అప్పగించుకొనెను. సంఘమునకు శిరస్సు క్రీస్తే పరిశుద్ధముగా సంఘముగా కన్యకగా, నిర్దోశముగా నిలబెట్టుటకు క్రీస్తు తన్ను తాను అర్పించుకొన్నాడు.

కళంకము, ముడతలు పోవాలి సాదారణముగా బట్టలు ఉతికినను ముడతలకు ఇస్త్రీ కావాలి. ఇస్త్రీకి వేడి కావాలి. శ్రమలు అనే ముడతలు పోవాలంటే ఇస్త్రీ అనే వేడి వంటి శ్రమలు, అగ్ని పరీక్షలు అవసరం. ఎస్తేరు జీవితంలో ఆమె రాణిగా ఉండుటకు ఆమె సిద్ధపాటుకై పరిమళ క్రియ కొరకైన వస్తువులు సిద్ధపరచబడెను.

ఎస్తేరు 2:12 "ఆరు మాసములు గోపరస తైలముతోను, ఆరు మాసములు

సుగంధ వర్గములతోను స్త్రీల పరిమళ క్రియల కొరకు మరి వేరే పదార్థములతో స్త్రీల పరిమళ క్రియలు ముగించి రాజు నొద్దకు పోవువారు 12 మాసములైన తరువాత రాజైన అహష్వేరోషునొద్దకు వెళ్ళుటకు ఒక్కొక్క చిన్నదానికి వంతు వస్తుంది. ఎస్తేరు పట్ల రాజుకు దయ కలిగి రాణిగా స్వీకరించాక పిలుపు వచ్చినపుడే రాజు నొద్దకు వెళ్ళ వలసియుండగా 30 రోజులుగా పిలుపు లేనప్పటికి తన్ను తాను సిద్ధపరచు కొన్నది. ఆలక్ష్యము చేయలేదు. భర్త ప్రేమ లేనపుడు ఎవరి కొరకు సిద్ధపడాలనే తలంపుతో ఎదుట వారు గుర్తించరని వికారమైన ముఖం పెట్టుకొని జీవించరాదు. ఉన్న పరిస్థితి ఎదుటివారు గుర్తించు పరిస్థితి రాకుండా ఆనందంగా ఉండాలి.

మరొక సందర్భములో యోసేపు చెరసాల జీవితంలో సంఘటనను బట్టి ఆది 41:14 "ఫరో యోసేపును పిలువనంపించెను కాబట్టి చెరసాలలో నుండి అతని త్వరగా రప్పించిరి. అతడు క్షౌరము చేయించుకొని మంచి బట్టలు కట్టుకొని ఫరో వద్దకు వచ్చెను. ఎవరు చూచినా, చూడకపోయిన సిద్ధపాటు అవసరము

ఎస్తేరు, యోసేపు కూడా మంచి వస్త్రములు ధరించి సిద్ధపడినారు. క్రీస్తు శిష్యుల పాదాలు కడుగవలసిన సందర్భములో యోహాను 13:6, 9 "ప్రభువా నీవు నా పాదములు కడుగుదువా? అని ఆయనతో అనెను. నా పాదములు మాత్రమే కాక నా చేతులు నా తల కడుగుమని చెప్పెను. స్నానము చేసినవాడు పాదములు తప్ప మరేమియు కడుగుకొననక్కరలేదు. అతడు కేవలము పవిత్రుడయ్యెను. దిన చర్యలో చాలా సార్లు తప్పటడుగు వేసే ప్రమాదముంది గనుక శుద్ధి చేసుకొనుట పాదాలు కడుగుకొనుటకు సాదృశ్యము.

రూతు స్నానము చేసి తైలము రాసుకొని బట్టలు వేసికొని సిద్ధపడుటను బట్టి దైవ వాక్యము ద్వారా మనలనఱు శుద్ధి చేససుకొనుట అవసరము.

మలాకీ 3:2 "ఆయన కంసాలి వంటివాడు చాకలివాని సబ్బువంటి వాడు వాక్యముతో ఉదక స్నానము చేయాలి.

రెండవదిగా నూనె రాసుకొనే అనుభవము కలిగి యుండాలి ప్రసంగి 9:8

“నీ తలకు నూనె తక్కువ చేయకుము”
కీర్తనలు 23:5 “నూనెతో నా తల అంటియున్నావు” ఏ రాజునైనా పాత నిబంధన కాలంలో అభిషేకము చేయుటకు తైలము వాడేవారు
1సమూ 10:1 “సమూయేలు తైలపు బుడ్డి పట్టుకొని సౌలు తల మీద తైలము పోసి అతనిని ముద్దు పెట్టుకొని యెహోవా నిన్ను అభిషేకించి తన స్వాస్థ్యము మీద అధిపతిగా నియమించి యున్నాడని చెప్పి” ఎలియా ఎలీషాకు నూనెతో అబిషేకము చేసాడు. అంతే కాదు రోగికి నూనె వ్రాయు వాడుక కలదు. సాదారణంగా కాలిన గాయములకు నూనె రాయుట పరిపాటి ఒకసారి ఆసుపత్రిలో కాలిన రోగుల వార్డు దర్శించుటకు వెళ్ళనపుడు ప్రతి రోగి దగ్గర కొబ్బరినూనె గాయములపై వ్రాయుటకు ఉంచుకొనుట చూచాను. సమరయుని ఉపమానములో గాయపడిన బాటసారిని పరమార్శించునపుడు గాయములకు తైలము వాడాడు. ఈ సందర్భములో రూతు నూనె రాసుకొన్నది. మూడవదిగా వస్త్రములు ధరించుకొన్నది. బైబిలో వస్త్రముల గురించి చాలా సంధర్భములలో ప్రయోగించారు. గోనెపట్ట వస్త్రములు, మలిన వస్త్రములను తొలగించుకొని రక్షణ వస్త్రములు ధరించాలి. ఉల్లాస వస్త్రము, పెండ్లి వస్త్రము ఇవన్నీ కాక దీనమనస్సు అనే వస్త్రము కూడా ధరించుకొనవలెను.
యెహెజ్కెలు 16:9, 13 “నేను నీళ్ళతో నిన్నుకడిగి నీ మీద ఉన్న రక్తమంతయు తుడిచి నూనెతో అంటి విచిత్రమైన వస్త్రమును ధరింపజేసి గోధుమలును, తేనెయు, నూనెయు ఆహారముగా నియ్యగా నీవు మిక్కిలి సౌందర్యవతివైతివి”. దీని అర్ధము ఆత్మీయ సౌందర్యము కావాలి. దీన వస్త్రములు కావాలి. ఆత్మ శుద్ధి కావాలి. నా వివాహమైన క్రొత్తలో నేత చీరలు బాగుంటాయని నా భర్త నాతో చెప్పారు. శుభ్రంగా మంచి చీరను ధరించుట స్త్రీకి బాగుంటుంది.
పరమ 7:1 “నీ పాద రక్షలతో నీవెంత అందముగా నడచుచున్నావు” మన ఆకృతి వస్త్రధారణ చూడగానే దేవుని బిడ్డలని గుర్తించాలి.
వారి వస్త్రముల గోపరసమును నానావిధ శ్రేష్ట పరిమళ ద్రవ్యములు బంగారు బూటా వస్త్రాలకు ఆ డిజైను చేయుటకు సూది శ్రమపడాలి. సూదితో వస్త్రములు

బంధింపబడినపుడే అందమైన డిజైను ఏర్పడినట్లు శారీరక శ్రమలు పడి ఆత్మీయ సౌందర్యాన్ని పొందగలము. అత్త చెప్పినట్లు రూతు స్నానము చేసింది నూనె రాసుకొని వస్త్రమును ధరించి బోయజును చేరింది. అట్లే మనము దేవుని సన్నిధిలో కనబడుటకు సిద్ధపడాలి.
ఆమోసు 4:12 "కాబట్టి ఇశ్రాయేలీయులలో మీ దేవుని సన్నిధిని కనబడుటకై సిద్ధపడుడి" సొలొమోను దేవాలయమునకు ఉపయోగించిన రాళ్ళు ముందుగానే చెక్కబడి శబ్దము రాకుండ అమర్చబడ్డాయి. సిద్ధపాటు చాలా అవసరము కొందరు భోజనము తయారు చేయుటలో నిర్లక్ష్యంగా ఉంటారు. మధ్యాహ్నం భోజనం 3 గం॥లకు రాత్రి భోజనము 12 గంటలకు తినుట పద్దతి కాదు. దేవుని సన్నిధిలో సిద్ధపడి ఆయన మందు నిలుచుటకు స్నానము చేయుట తైలము రాసుకొనుట వస్త్రములు ధరించుటకు రూతు ప్రయాసపడి సిద్ధంగా బోయజును చేరుటకు నిర్ణయించింది. రూతు చేసిన రీతిగా ప్రతి వ్యక్తి వాక్యం ద్వారా ఉదక స్నానము చేయుటయు, పరిశుద్ధాత్మ అభిషేకము తైలము రాసుకొనే అనుభవము పరిశుద్ధాలంకారమనే దీన మనస్సు అనే వస్త్రములు ధరించుకొనుటకు ప్రభువు మనలనందరిని ఆయన రాకడ కొరకు సిద్ధపరచును గాక. అట్టి కృపను పొందాలని నా ప్రార్థన. ఆమెన్

# రూతు బోయజుపాదములను చేరుట



ప్రభువు నామంలో అందరికి హృదయపూర్వక వందనములు

దేవుని నమ్మినవారి జీవితములలో మోడుబారిన స్థితిని చిగురింపచేసేవాడు మారాను మధురంగా మార్చువాడు శూన్యం నుండి సమస్తమును సృష్టించువాడు. లేనివాటిని ఉన్నవిగా చేయువాడు. కారు చీకటిలో కాంతి రేఖలను కలిగించువాడునైన దేవుడు శాపగ్రస్తమైన వంశము నుండి వచ్చిన రూతు జీవితాన్ని మార్చిన చరిత్రను ధ్యానించుచున్నాము.

నాటి నుండి నేటి వరకు అనేకులు రూతు జీవితాన్ని తలంచే రీతిగా ఆమె పేరున బైబిలు గ్రంథంలో రూతు పేరున ఒక పుస్తకము చేర్చబడిన ధన్యత పొందిన రూతు జీవితము ఆదర్శ ప్రాయమైనది. రూతు అనగా కనికరము దయ అని అర్థము ఎవరైన నిరాశ జీవితంలో నిరూత్సాహముతో నిలిచిఉన్నచో ఆమె ధ్యానాలన్ని ధైర్యము కలిగిస్తాయి. ఆమెలో ఉన్న మంచి సుగుణములన్ని తలపోసినచో ఆమె జీవము కలిగిన దేవుని నమ్మిన నయోమిని, ఆమె అత్తగారిని హత్తుకొన్న స్త్రీ గా గుర్తిసాము. రెండవదిగా ఆమె దైవచిత్తములో మంచి నిర్ణయము తీసుకొన్నది.

మూడవదిగా ఆమె అనుమతి తీసుకొనే వ్యక్తిత్వము కలది బోయజు సేవకులను, అత్తను పరిగె ఏరుకొనుటకు అనుమతి కోరింది.

నాలుగవదిగా విధేయత గల స్త్రీగా నిలిచింది. వినయము గలది. ఐదవదిగా బోయజు పొలములో నిలకడగా నిలిచి పని చేసింది.

ఆరవదిగా తగ్గింపు జీవితమును కనుపర్చింది ఏడవదిగా క్రియలతో కూడిన జీవితం జీవించింది

ఎనిమిదవదిగా సర్వశక్తి గల దేవుని రెక్కల క్రింద చేరి సురక్షితముగా జీవించుటకు నిర్ణయించుకొన్నది.

తొమ్మిదవదిగా స్వేచ్ఛనిచ్చిన బోయజు గీచిన గీత దాటక తన పరిస్థితి గ్రహించుకొని పరిమితిలో జీవించి పనివారి యొద్ద కూర్చున్నది.

పదవదిగా బోయజు ప్రేమతో అందించిన పేలాలు తిని తృప్తి పొంది కొన్ని మిగిల్చి ఒంటరిగా నున్న అత్తగారి పట్ల తన ప్రేమను కనపర్చింది.

పదకొండవదిగా ఆమె దినములో విశ్రాంతి తీసుకొనకుండా శ్రమించింది.

తరువాత గమనించగా ఆమె చాలా చురుకైన స్త్రీ గనుక ఏరిన పరిగెను సమకూర్చి దుళ్ళగొట్టి సంచిలో చేర్చి తలపై మోసుకొని కొలిచిన ధాన్యమును అత్తకు అప్పగించింది. అత్త ఆదేశానుసారముగా ఆమె బోయజు పొలములో పని పూర్తి అయిన తరువాత తూర్పారా బట్టి ధాన్యం చేరిన శుభవేళ వేడుక చేయుచు విందు తయారుగా ఉన్నదని తెలివిగా తెలుసుకొన్న నయోమి సలహా మేరకు రూతు స్నానము చేసి తైలము రాసుకొని మంచి వస్త్రములు ధరించి బోయజు కళ్ళము చేరమనగా అన్నింటిని పాటించిన విధేయురాలుగా రూతు తరలి వెళ్ళింది.

వస్త్రములు అనగా మలిన వస్త్రములు తీసివేసి ఉల్లాస వస్త్రము, రక్షణ వస్త్రము, సంతోష వస్త్రము ధరించుకొన్నదని అర్థము సూచిస్తుంది. చాలా మంది మంచి వస్త్రములు ధరించుకొనుటకు శ్రద్ధ చూపించరు గొప్ప ప్రిన్సిపాల్ ఉద్యోగం చేసినా బంధువైన అక్కగారు ఏ వస్త్రములు అయితే ఏమి అని నిర్లక్ష్యంగా ఉండేది.

హోదాకు తగిన వస్త్రధారణ అవసరమే. రూతు తలంపులన్ని మనకు

నిరుత్సాహము విడనాడి ఉత్సాహభరితంగా జీవించే ధన్యత ఇవ్వగలవు. ఆమోసు గ్రంథంలో దేవుని సన్నిధికి రావాలంటే సిద్ధపడి రావాలని వ్రాయబడి ఉంది. వాక్యంతో ఉదక స్నానం చేయాలని గ్రహించాలి.

రూతు 3:3 "నీవు స్నానము చేసి తైలము రాసుకొని నీ బట్టలు కట్టుకొని ఆ కళ్ళము నకు వెళ్ళుము. అతడు అన్నపానములు పుచ్చుకొను వరకు మరుగైయుండుము. అతడు పండుకొనుట చాలించిన తరువాత అతడు పండుకొనిన స్థలము గుర్తెరిగి లోపలికి పోయి అతని కాళ్ళ మీదను బట్టను తీసి పండుకొనవలెను. నీవు చేయువలసిన దానిని అతడు నీకు తెలియజేయునని చెప్పెను. రూతు విధేయతతో నయోమి ఆజ్ఞాపించిన దంతయు చేసెను.

సాధారణంగా ఫుడ్ కార్పోరేషన్ వారు ధాన్యము గిడ్డంగులలో ఉంచి అవసరము వచ్చినపుడు వాడుకుంటారు. గతంలో యోసేపు కాలములో ఐగుప్తులో ధాన్యము దాచి అమ్మినట్లు బైబిలులో చదువుచున్నాము.

2సమూయేలు 24:18 "ఆ దినమున గాదు దావీదునొద్దకు వచ్చి నీవు పోయి యెబూసీయుడైన అరౌన కళ్ళములో యెహోవా నామమున బలిపీఠము కట్టించుమని చెప్పెను".

ప్రసంగి 11:4 "గాలిని గురుతు పట్టువాడు విత్తడు. మేఘములను కనిపెట్టువాడు కోయడు". ప్రకృతిని గమనించి పనులు జరిగిస్తాము. ఇల్లు కట్టించుకొనునపుడు ఎందరో విభిన్న వ్యక్తులు కలిసి కూడు కొనివస్తారు. పనివారు మేస్త్రీ, బంధువర్గము రావడము, వేడుక జరుపుకొనుటకు విచ్చేస్తారు. బోయజు తన పంట పూర్తి అయిన తరువాత వేడుక జరిపించి విందు ఏర్పాటు చేశాడు.

యోబు గ్రంథంలో పంట పనల గురించి వివరించబడింది.

యోబు 5:26 "వాటి కాలమున ధాన్యము పనలు ఇల్లు చేరునట్లు పూర్ణ వయసు గలవాడవైన నీవు సమాధి చేరెదవు.

యోబు 39:12 "అది నీ దాన్యమును ఇంటికి తెచ్చి నీ కళ్ళమందున్న దాన్యమును కూర్చును" కళ్ళము, దాన్యము బోయజు వేడుకకు ఆదారము. అంతే కాదు ధాన్యము సమృద్ధిగా గల సంతోషము కంటి అధిక సంతోషము కలిగించువాడు అన్నపానము లను సిద్ధంగా ఉంచాడు. ఆ రాత్రి బోయజు సమీపమునకు రూతు వెళ్ళింది. అన్న పానములు బోయజు చాలించు వరకు వేచి యున్నది.

రూతు 3:7 "బోయజు సంతోషించునట్లు అన్న పానములు పుచ్చుకొని లోపలికి పోయి దాన్యపు కుప్ప యొద్ద పండుకొనినపుడు అతని కాళ్ళమీద నున్న బట్టతీసి పండుకొనెను". పాదాలపై పడుటను గూర్చి బైబిలులో అనేక సంధర్భములో గొప్ప తగ్గింపును సూచిస్తుంది. రూతు సంధర్భమును గ్రహించిన వ్యక్తి. తగిన విరామ పమయాన్ని ఎన్నుకొన్నది. అందరు పనివారు నిష్క్రమించాక తీరికగా ఆనందముగా ఉన్న తలంపులతో నిండిన సమయంలో బోయజును చేరింది. చాలా మంది గొడవలు జరిగే సంధర్భములో త్వరపడి తోచినట్లు మాట్లాడుట ద్వారా ముప్పు తెచ్చుకొనేవారిని చూడగలము.

ఎస్తేరు జీవితంలో రాజు దగ్గరకు వెళ్ళినపుడు వెంటనే తాను వచ్చిన అవసరతను తెలుపుటకు త్వరపడలేదు కాని రాజు మాట్లాడాడు.

ఎస్తేరు 5:3, 4 "రాణియైన ఎస్తేరు, నీకెమి కావలెను?

నీ మనవి ఏమి? ఎస్తేరు దానికి జవాబుగా రాజునకు యుక్తముగా తోచిన యెడల నేను రాజు కొరకు చేయించిన విందునకు రాజువైన తామును, హామానును నేడు రావాలెనని కోరుచున్నాని ప్రత్యుత్తరమిచ్చెను. సాదారణముగా ఆహారము, ఆతిత్యము, దాని వెనుక ఆశీర్వాదము దాగియుంటుంది.

ఆది 27:19 "అందుకు యాకోబు, నేను ఏశావును నీ జేష్ఠ కుమారుడను నీవు నాతో చెప్పిన ప్రకారము చేసియున్నాను. నీవు దీవించుటకై దయచేసి లేచి కుర్చుండి నేను వేటాడి తెచ్చిన దానిని తినుమనెను". లోతు జీవితములో ఇద్దరు దేవదూతలు సొదొమ చేరినపుడు వారిని చూచి ఎదురు వెళ్ళి

ఆహ్వానించాడు.

ఆది 19:3 "అయినను అతడు మిక్కిలి బలవంతము చేసినపుడు వారు అతని తట్టు తిరిగి అతని ఇంట ప్రవేశించిరి. అతడు వారికి విందు చేసి పొంగని రొట్టెలు కాల్చగా వారు భోజనము చేసిరి.

2 రాజులు 4:8, 16 "ఒక దినమందు ఎలీషా షునేము పట్టణమునకు పోగా అచట ఘనురాలైన ఒక స్త్రీ భోజనమునకు రమ్మని బలవంతము చేసెను". అతడు భోజనము చేయుచూ వచ్చెను. ఆమె అవసరము కనుగొని మరుసటి సం॥ ఈ నెలలో నీకు కుమారుడు ఉండుననెను. ఆమె మేలు పొందినది. లూదియ పౌలుకు ఆతిథ్యమిచ్చినది.

హెబ్రీ 13:1 ఆతిథ్యము చేయ మరువకుడి దాని వలన కొందరు ఎరుగకయే దేవదూతలకు ఆతిథ్యము చేసిరి.

రూతు బోయజు భోజనం చేసి తృప్తి పొందిన సందర్భము గమనించి కాళ్ళ మీద బట్ట తీసి పండుకొన్నది. ఏ సందర్భమయినా పాదాలు పట్టుకొను అనుభవము కలిగియున్నది.

ఆది 33:34 యాకోబు అన్నయైన ఏశావును దర్శించినపుడు కాళ్ళపై సాష్టాంగపడి నాడు. యాకోబు తన సహోదరుని సమీపించు వరకు ఏడుమారులు నేలను సాగిలపడెను. అపుడు ఏశావు అతనిని ఎదుర్కొని పరుగెత్తి అతనిని కౌగిలించుకొని అతని మెడ మీద పడి ముద్దు పెట్టుకొనెను.

ప్రాణ భయముతో సాగిలపడుట పాదాలు పట్టుకొనుట ప్రేమను పెంచుతుంది. మనసులో కోరిక తెలియజేస్తుంది. ఏదైనా పనులు సాధించాలంటే కేవలం పాదాలు పట్టుకుంటే చాలు.

1 సమూయేలు 25:23 "అబీగయీలు దావీదును కనుగొని, గార్ధభము నుండి త్వరగా దిగి దావీదునకు సాష్టాంగ నమస్కారము చేసి అతని పాదములు పట్టుకొని 400 మంది అనుచరులలో ప్రమాణము చేసుకొని దావీదు వస్తుండగా అబీగయీలు దావీదు పాదములు పట్టుకొన్నది. అబీగయీలు కానుకలతో మంచి చేసుకొని కోపం చల్లార్చుటకు సాష్టాంగ

నమస్కారము చేసింది.

ఒక భాగ్యవంతురాలి భార్య అయినను చాలా గౌరవము చూపింది. తన ఇంటికి రాబోవు మరణము తప్పించుకొనుటకు పాదములు పట్టుకొన్నది. యేసయ్య పాదాలు పట్టుకొని ప్రార్థిస్తే జవాబు పొందగలము. బైబిలులో చాలా సందర్భములు కనిపిస్తాయి.

కొందరు అవార్డు తీసుకొన్నప్పుడు కాళ్ళకు నమస్కరించి కృతజ్ఞాత చూపుతారు.

అపొ 10:25 "పేతురు పట్ల శతాధిపతి అదికారి అయిననూ తగ్గింపుతో సాష్టాంగపడినాడు.

"పేతురు లోపలికి రాగానే కొర్నేలీ ఎదుర్కొని అతని పాదములపై పడి నమస్కారము చేసెను"

మరియ ఎలిజబెతును దర్శించింది అవసరములో ప్రార్థనకై దానియేలు స్నేహితుల దగ్గరకు వెళ్ళాడు.

అబ్రహాము భార్య శారా మరణించగా ఆమె సమాధి స్థలము కొరకై హేతు కుమారులను సమీపించాడు.

ఆది 23:7 "అపుడు అబ్రహాము లేచి ఆదేశపు ప్రజలైన హేతు కుమారులకు సాగిలపడ్డాడు"

2 రాజులు 4వ అద్యాయంలో ఎలీషాకు గది కట్టి షూనేమీయురాలు ఆతిథ్యము చాలా గొప్పది.

రూతు కూడా బోయజు దగ్గర చాలా వినయముతో తగ్గించుకొన్నది. మరియ కూడ కన్నిటితో యేసు పాదాలు కడిగి తల వెంట్రుకలతో తుడచి ముద్దు పెట్టుకొన్నది

ఎవరైనా సాగిలపడినపుడు దేవుడు దాటిపోలేదు.

రూతు బోయజు కాళ్ళపై పడింది. ఒకరి దయ పొందాలంటే ఓర్పుతో కని పెట్టాలి.

ఓర్పు చేత ప్రాణమును దక్కించుకొనగలము. రూతు కూడ కనిపెట్టి పాదాలు పట్టుకొన్నది. భర్త ఆకస్మిక మరణము పొందిన తరువాత నా బంధువులు నా స్థితిని చూచి మాటలను బట్టి నా స్థితి కొరకు ప్రభువు పాదాలు పట్టుకొని ఏడ్చి ప్రార్థించేది "ప్రభువా విధవరాలి పొలిమెరలు స్థిరపరుస్తానన్నావు. అని గది తలుపులు మూసి సాష్టాంగముగా భూమికి ముఖం ఆనించి ప్రార్థించేది సాగిలపడి తరచుగా మొరపెట్టెది రూతు చేసిన దానిని బట్టి బోయజు అనుగ్రహం పొంది భాగ్యవంతురాలయింది.

ఒక వ్యక్తి రండి నమస్కారము చేయుదము అన్న మాట బైబిలో ఉన్నదా అని ప్రశ్నించారు. సాగిలపడుట మంచి లక్షణము పాదాలు పట్టుకొని రూతు బోయజు దయను పొందుట ఆమె తగ్గింపు జీవితము సూచిస్తుంది. నా జీవితంలో నా తండ్రి పట్ల చాలా ప్రేమ కృతజ్ఞత ఉండేది. నా తోబుట్టువులంతా మా నాన్న చనిపోవు నాటికి 87 సంవత్సరములకు ముందుగా 77వ యేట నుండి పది సంవత్సరములు మా తండ్రి పుట్టుక దినాన్ని మా తోబుట్టువులంతా చేరి ప్రేమించి బహుమతులనిచ్చి గౌరవించాము. 2010 మార్చి 8వ తేదిన మరణించారు. పుట్టిన రోజు చేయుటకు ఆయన లేరు. ఒక సంవత్సరము నాకు నా తండ్రిని గౌరవించాలనే ఆశ కలిగింది. ఒక పుట్టుక రోజు ఆయనను దర్శించి సాష్టాంగపడి కృతజ్ఞత తెలిపి నా ప్రేమను కనపరిచాను. ఏడ్చి ఆయన సేవలను అభినందించాను.

నాకు మరుపురాని సంతోషకరమైన జ్ఞాపకముగా మిగిలిపోయింది. దైవ వాక్యంలో ఉన్న కొన్ని సంఘటనలన్ని సదుద్దేశములతో అర్థవంతముగా చదివి మేలు పొందు టకు అవలంబించాలి. కాని విమర్శించుటకు కాదు. రూతు కాళ్ళపై పడినరోజు రూతును కనికరించాలని నిర్ణయించుకొన్నాడు. రూతు చేసిన మంచి పనిని బట్టి దీవించబడింది. రూతులోని సద్గుణాలను, తగ్గింపును, ఆమె అత్త చెప్పినదంతా చేసిన విధానము అనేకులకు ఆదర్శముగా నిలిచి ఆమె చేసినదంతయు ధ్యానించి ఆత్మీయ మేలులు పొందుదుము గాక. అట్టి దీవెన అందరికి లభించును గాక. ఆమెన్

# రూతు ఆత్మీయ బలం కలిగి ధైర్య సాహసాలు గల స్త్రీ




ప్రభువునామంలో అందరికి హృదయపూర్వక వందనములు

ఇంత వరకు రూతు జీవితమును గూర్చి వివరంగా ధ్యానిస్తూ ఉన్నాము. ఆమె శాపగ్రస్తమైన మోయాబువంశము నుండి వచ్చిన స్త్రీ మోడు బారిన జీవితాన్ని ఆమె ధైర్యంగా నయోమి అత్త నమ్మిన దేవుని వెంబడించి గొప్ప ఆత్మీయ బలముతో గొప్ప జీవితాన్ని సాధించిన ఆమె అనుభవాలన్నీ ఆదర్శనీయాలు. నిస్సాయురాలై నిరాశనుండి నిరీక్షణతో సాగిపోయింది. దేవునిని దేవుని బిడ్డలను ఆశ్రయించి ఆమె పేరు బైబిలులో ప్రత్యేకంగా ఒక పుస్తకము ప్రత్యేకించబడుట విశిష్టత పొందగలిగిన జీవితం రూతులో సుగుణాల సంపదను బట్టి గ్రహించవచ్చు. రూతు మామగారు, బావగారు, భర్తను పోగొట్టుకొన్నది. విధవరాలు, సంతాన విహీనురాలై ఏకాకిగా ఉండి అత్తను హత్తుకొన్నది.

రెండవదిగా ఆమె దేవుని ప్రేరణతో మంచి నిర్ణయములు తీసుకొన్నది. తన

జనాన్ని వదులుకొని అత్త దేవుని నమ్మి నీ జనమే నా జనమని తెలిపింది.

మూడవదిగా వినయంతో జీవనోపాదికై అత్తగారి అనుమతి కోరి పరిగె ఏరుకొని జీవించాలని నిర్ణయించుకొన్నది.

నాలుగవదిగా ఆమె మర్యాదగా అనుమతి కోరే వ్యక్తి అడగకుండా ఎవరినీ ఏది ఆశించలేదు.

ఐదవదిగా ఆమెను బోయజు ఆహ్వానించగా ఆ పొలముతో నిలకడగా నిలిచి పని చేసుకోగలిగింది.

ఆరవదిగా బోయజు మనసు ద్రవించే రీతిగా పరదేశినైన నా పట్ల ఎంతటి కటాక్షము చూపావయ్యా అని కృతజ్ఞత చూపిన తగ్గింపు గల స్త్రీగా నిలిచింది.

బోయజు చెప్పినట్లు నీ అత్తకు చేసినదంతా నాకు తెలిసినది అన్నపుడు ఆమె క్రియలు చేయు స్త్రీగా గుర్తింపు పొందింది.

వట్టి మాటలు కట్టి పెట్టు గట్టి మేలు తలపెట్టు అన్నట్లు చేసినది.

ఆమె దేవుని రెక్కల నీడను సురక్షితముగా భద్రత పొందుటకు ఆశించిన నేనెంత నా బ్రతుకు యెంత అని తలంచి తన పరిధి దాటలేదు.

పదవదిగా బోయజు పేలాలు అందించినపుడు తిని తృప్తి పొంది కొన్ని మిగిల్చి ఒంటరిగా నున్న అత్తగారి పట్ల తన ప్రేమను కనపర్చింది.

పదకొండవదిగా ఆమె దినములో విశ్రాంతి తీసుకొనకుండా శ్రమించింది.

తరువాత ఆమె చాలా చురుకైన స్త్రీ గనుక ఏరిన పరిగెను సమకూర్చి దుళ్ళగొట్టి సంచిలో చేర్చి తలపై మోసుకొని కొలిచిన ధాన్యమును అత్తకు అప్పగించింది. కష్టపడి పని చేసిన స్త్రీ.

పన్నెండవదిగా ఆమె అత్త ఆదేశానుసారముగా ఆమె బోయజు పొలములో పని పూర్తి అయిన తరువాత తూర్పారా బట్టి ధాన్యం చేరిన శుభవేళ వేడుక చేయుచు విందు తయారుగా ఉన్నదని తెలివిగా తెలుసుకొన్న నయోమి సలహా మేరకు రూతు స్నానము చేసి తైలము రాసుకొని మంచి వస్త్రములు ధరించి

బోయజు కళ్ళము చేరి అతనికి సాగిలపడింది.

పదమూడవదిగా ఆమె బోయజు పాదములను ఆశ్రయించిన స్త్రీగా ఉన్నది.

బోయజు రూతు ప్రవర్తనను ప్రశంసించాడు.

రూతు 3:10 అతడు “యెహోవా చేత దీవెన నొందిన దానను కొద్దివారినే గాని, గొప్పవారినేగాని యవ్వనస్థులను నీవు వెంబడింపక యుండుట వలన నీ మునుపటి సత్ ప్రవర్తన కంటే ఇప్పుడు నీ సత్ ప్రవర్తన మరి ఎక్కువైనది.

కాబట్టీ నా కుమారీ, భయపడకుము నీవు చెప్పినదంతయు నీకు చేసెదను. నీవు యోగ్యురాలవని నా జనులు కూడ ఎరుగుదురు.

సాగిలపడి నమస్కరించిన వారి జీవితాలలో గొప్ప విజయాలను చవిచూడటం గ్రహించాము.

ఎస్తేరు రాణి రాజైన అహశ్వరోషు కాళ్ళకు సాగిలపడింది.

షూనేమీయురాలు ప్రవక్త ఎలీషాకు సాగిలపడి బిడ్డను దీవెనగా పొందింది.

శతాధిపతి తన ఇంటికి ఆహ్వానించి సాగిలపడి ఆశీర్వాదము పొందాడు.

యాకోబు అన్న ఏశావుకు సాగిలపడి క్షమను, ప్రేమను పొందాడు.

అబిగయీలు దావీదు పాదములపై పడి అతని ఆగ్రహము చల్లార్చి మరణము తప్పించుకొన్నది. యేసయ్యా పాదాలు ఆశ్రయించిన మరియ ధన్యురాలయింది.

రూతు బోయజు పాదములు ఆశ్రయించి గొప్ప భవిష్యత్తుకు చేరుకుంది. ఆమె కొంగు కప్పుకొన్నది. బోయజు దీవెన రూతు అందుకొన్నది.

యెష 65:16 “దేశములో తనకు ఆశీర్వాదము కలుగవలెనని కోరువాడు నమ్మదగిన దేవుడు తనను ఆశీర్వదించవలెనని కోరుకొనును.

దేశములో ప్రమాణము చేయువాడు నమ్మదగిన దేవుని తోడని ప్రమాణము చేయును

పూర్వము కలిగిన బాధలు నా దృష్టికి మరువబడును.

నమ్మదగిన దేవుడే మనలను ఆశీర్వదించాలనీ కోరుకోవాలి. ఆశీర్వాదమునకు వారసులగుటకు మన ప్రవర్తన ఎట్లున్నది. వస్త్రధారణ ఎట్లున్నది? నీ పూర్తి జీవితమెలాగున్నది? డబ్బు ఖర్చుపెట్టు రీతి ఎలాగున్నది. ఒంటరిగా ఉన్నప్పుడు ఎలా ఉన్నావు? అందరిలో ఉన్నప్పుడు ఎలా ఉన్నావు? నీ జీవిత గమనమును గుర్తించే రీతిగా జాగ్రత్తగా ఉండాలి.

రూతు జీవితంలో ఎన్నో మజీలీల గుండా వెళ్ళింది. రహస్య జీవితం అందరిలో జీవితం ఒకే రీతిగా ఉండాలి. మోయాబు దేశంలో జీవితం మునుపటి గతం నేటి సత్ప్రవర్తన చాలా తేడాగా ఉంది. ఆమె మోయాబులో జీవించింది. భర్తతో కొంత కాలము గడిపి బెత్లెహేములో అత్తతో ప్రవేశించి నూతన జీవితం ఆరంభించింది.

నయోమి సలహా మేరకు బోయజు పొలములో పని ఆరంభించింది. ఏ ప్రాంతంలలో జీవించినను సత్ ప్రవర్తన కలిగియున్నది. ఆమె ప్రవర్తనను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. సాధారణంగా సాక్ష్య జీవితంలో గతంలో జరిగిన సంగతులు చెబుతాము. తాత ముత్తాతల నుండి వివరిస్తాము. మోయాబులో విచ్ఛల విడిగా జీవించడానికి అవకాశములున్న ఆమె అట్లు ప్రవర్తించలేదు. దేవుని దీవెన శాశ్వతమైనది. శ్రేష్టమైనది. రూతు అట్టి జీవితానికి దేవుడిని చేరుటకై దీవెనలను దాచాడు.

2సమూ 7:29 దావీదు “నీ ఆశీర్వాదమునొంది నాకుటుంబము నిత్యము ఆశీర్వదించబడును గాక” అని తెలిపాడు.

దేవుడు నమ్మదగినవాడు ఎవరినీ మర్చిపోజాలడు

కీర్తనలు 115:12 “యెహోవా మమ్మును మరిచిపోలేదు. ఆయన మమ్ము ఆశీర్వదించును”

సాధారణముగా మానవులు మేలు పొంది మరచిపోవుట సహజము.

ఆది 40:23 “అయితే ఆ పానదాయకుల అధిపతి యోసేపును జ్ఞాపకము చేసికొనక అతనిని మర్చిపోయెను” అయితే నోవాహును జ్ఞాపకం చేసికొనెను.

ఆది 8:1 “దేవుడు నోవహును అతనితో ఉన్న సమస్త జంతువులను జ్ఞాపకము చేసుకొనెను”.

రూతు పట్ల బోయజునకు అనుగ్రహం కలిగినందున మంచిగా మాట్లాడాడు.

రూతు 3:10 “యెహోవా చేత దీవెన నొందిన దానను కొద్దివారినే గాని, గొప్పవారినేగాని యవ్వనస్థులను నీవు వెంబడింపక యుండుట వలన నీ మునుపటి సత్ ప్రవర్తన కంటే ఇప్పుడు నీ సత్ ప్రవర్తన మరి ఎక్కువైనది.

కాబట్టీ నా కుమారీ, భయపడకుము నీవు చెప్పినదంతయు నీకు చేసెదను.

దేవుడు ప్రతి వ్యక్తి నుండి మంచి ప్రవర్తన కోరుకుంటుంన్నాడు. అమెరికాలో సిటిజన్ షిప్ ఇంటర్వ్యూ కోసం వెళ్ళినపుడు అనేక రకాల ప్రశ్నలు అడుగుతారు. అసుపత్రికి వెళ్ళినపుడు ఎన్నో ప్రశ్నలకు జవాబు చెప్పాలి.

ఇంటి పేరును అడిగినపుడు చాలాసార్లు స్త్రీలు పుట్టింటిని పొగడుచూ మా ఇట్టు, మా పేరు అని చెప్పుకుంటారు యాకోబు ఏశావును చేరునపుడు 66 మందితో పాటు యోసేబు సంతతిలో 3 మంది కలిసి 70 మంది ప్రయాణము చేసారు. లెక్కించగల పరివారముంది.

నా జీవితంలో నా ఇంటి పేరు కల్యాణపు నా తండ్రి యాకోబుగారి పేరు రికార్డు లలో ఉంచుకొన్నాను. నా భర్త జర్మియాగారి సర్విసు రికార్డులలో ఇబ్బందులు ఉంటాయని ఉంచుకొనుట పరిపాటి. ఒక స్త్రీ తన వంశమును గూర్చి అతిశయముగా చెప్పుకొన గలుగుట గమనిస్తాము. రూతు జీవితంలో గత ఛాయలు లేవు. అత్త ఇంటిని గుర్చియు, అత్త సేవించు దేవుని గూర్చియు మాత్రమే ఆలోచించిన ఉత్తమ స్త్రీగా నిలిచింది. ఒకని ప్రవర్తన పట్ల అజాగ్రత్తతో జీవిస్తే మరణము తప్పదని వ్రాయబడింది.

సామెతలు 3:5 “నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము అపుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును” దేవుని అధికారముతో పాటు ఆయన కొరినట్లు ప్రవర్తించాలి. వ్యర్థమైనవి చూడకుండా కన్నులుండాలి. నీ పాదాలు, చేతులతో ఇష్టమైన పనులు చేయరాదు. మోషే

గతంలో ఒక్క దెబ్బతో ఐగుప్తు వ్యక్తిని చంపాడు.

నా నోటి మాటలు నాహృదయ ద్యానము నీ దృష్టికి అంగీకారముగా ఉండాలని భక్తుడు ప్రార్థించాడు.

దీనులకు సహాయము చేయగల చేతులు కావాలి. హోషెయాలో మాటలను గురించి వివరించాడు. నిర్దోషంగా పవిత్రంగా జీవించాలి.

యోబు జీవితంలో పాదాలు చేతులు తప్పు చేయుటకు ఏనాడు ఇష్టపడలేదు. నిరపరాధులుగా జీవించాలి.

జ్ఞానయుక్తముగా మితముగా మాట్లాడాలి. మన మాటలు దయతో నిండినవిగా ఉండాలి. ఆయనను నమ్మినపుడు మన మార్గములన్నీ సరాళము చేస్తాడు. మర్యాదతో సమయోచితముగా మాటలాడిన మాటల ద్వారా ఎదుటివారి హృదయమును దోచుకొనగలము. మృదువైన మాట కోపమును చల్లార్చును. 2సమూ 20:16, 17 అపుడు యుక్తి గల ఒక స్త్రీ ప్రాకారము ఎక్కి ఓహో ఆలకించుడి, ఆలకించుడి నీ దాసురాలనగు నేను నీతో మాటలాడుదునా అని అడుగగా మాట్లాడవచ్చుననిరి. ఆయనన్న మర్యాద చాలా అవసరము రూతు కూడ బోయజుతో మాట్లాడిన తీరు ఎంతో మర్యాదగా ఉంది

"ఎందుకు నా పట్ల నీకు కటాక్షము కలిగింది" ఆ పదజాలము గొప్పది"

కీర్తనలు 39:1 "నా నాలుకతో పాపము చేయకుండునట్లు నా మార్గములను జాగ్రత్తగా చూచుకొందును. భక్తిహీనులు నా యెదుటనున్నప్పుడు నా నోటికి చిక్కము ఉంచుకొందుననుకొంటిని"

రూతు చాలా గ్రహింపుతో జాగ్రత్తగా మాట్లాడింది. భార్య ఎప్పుడైన భర్త అధికారమునకు లోబడి ఉండాలి. భార్యలు తమ ప్రవర్తనను బట్టి భర్తలను మార్చుకొనగలరు. మోడు బారిన జీవితాలను చిగురింపచేయు దేవుడు రూతును దీవించాడు. నా భర్త నామాట ఆరంభములో వినకపోయిన, అవసరమైనపుడు నా సలహా పాటించేవాడు. నా పాట ఇది మహోన్నతుడా నీలోనా, నీ కృపలో నివసించుట నా జీవితము ధన్యమైనది. మారాను

మధురముగా మార్చగలవు. మోడు బారిన జీవితాలను చిగురింపచేయగలవు. ఎండిపోయిన యెముకలలో జీవము రప్పించగలవు. జీవజలముల ఊటలో నాటగలవు

బోయజు రూతు జీవితాన్ని అభినందించి దీవించాడు. ఆమె మార్గములను దేవుడు సరాళము చేసాడు. ఆమె పరిగె సరిగా ఏరుకొనక తుమెడు యావలు అయినట్లు కొలిచింది. ఆమె పరిగె ఏరిన స్థితి నుండి అత్తను బ్రతికించే, సంపాదించే స్థితికి రాగలిగింది. రూతు దేవుని కటాక్షం పొందు స్థితికి చేరుకుంది.

హగ్గయి 1:6 "మీ ప్రవర్తనను గూర్చి ఆలోచించుకొనుడి. మీరు విస్తరముగా విత్తినను మీకు కొంచెమే పండెను, మీరు భోజనము చేయుచున్నను ఆకలి తీరకయున్నది, పానము చేయుచున్నను దాపము తీరకయున్నది. బట్టలు కప్పుకొన్నను చలి ఆగకున్నది. పనివారు కష్టము చేసి జీతము సంపాదించినను జీతము చినిగిపోయిన సంచిలో వేసినట్లున్నది. యెహోవా సెలవిచ్చునదేమనగా మీ ప్రవర్తనను గూర్చి ఆలోచించుకొనుడి.

మీ ప్రవర్తనను గూర్చి సరిగా ఆలోచించాలి. మీ లక్ష్యములు తెలిసికోవాలి. మీ క్రియలు గమనించుకోవాలి. ప్రవర్తనను సరిచేసుకొనకుండా వస్తువులను తినినా మాట్లాడినా వ్యర్థమగును. మనము చేసిన పనులన్నిటినీ కొలిచే దేవుడు మట్టపు గుండు క్రింద తూకము వేసి సరిచేయును. మందిరము పాడవకుండా చూడాలి. మన దేహమే ఒక మందిరము. మన దేములను పవిత్రముగా చేసుకొని దేవునిని మహిమపరచాలి. ఆదివారము ఆరాధన నిర్లక్ష్యము చేయరాదు. ఆదివారము విలాసాలకు, పార్టీలకు, వివాహ నిర్ణయాలకు ఉ పయోగించరాదు. ఆరాధించే సమయంలో ప్రభువు దర్శనాలను ఇస్తారని తెలుసుకోవాలి.

యోహాను పత్మాసులో లోకానికతీతంగా దైవ ధ్యానంలో ఉండగా పరవశు డయ్యాడు

తోటివారేమయ్యారని తలంచలేదు, బుద్ధిపూర్వకముగా దేవుని సన్నిధిలో

కనబడుటకు సిద్ధపడాలి. కొందరు ఆరాధనలకు పాటలు పడిన తరువాత తీరిగ్గా వస్తారు. సిద్ధమనస్సు అనే జోడు తొడుగుకొని యుండాలి. దేవుని కార్యముల కొరకు సిద్ధంగా ఉండాలి. కొందరు పైకి పెద్ద మనుషులవలె మర్యాదస్తులుగా కనిపిస్తారు.

నోరు తెరిస్తే తరువాత సభ్యత ఉండదు. మన మాటలు వస్త్రదారణలో దేవుని కనపరచాలి. రహస్య జీవితం కూడ పవిత్రంగా ఉండాలి. దేవుడు సమస్తము చూస్తున్నాడని గ్రహించాలి. దేవుని మాటలు విని విధేయత చూపాలి. శిష్యులు చేపలు దొరకని వేళలో క్రీస్తు మాట విని వలలు వేయగా విస్తారమైన చేపలు పొందారు. చేపలు వలలో పడుటకు సిద్ధంగా ఉన్నాయి.

సారెపతు విధవరాలు ప్రవక్త సహాయముతో మాట విని పోషించబడింది. ఏలియా యెజబేలు రాణికి భయపడి పారిపోయి ఉండగా దేవుడు రొట్టెను దేవదూత ద్వారా కాకితో పంపి పోషించాడు. కాకి దేవుని మాటకు లోబడింది. మన హృదయము యదార్థతతో ఉంటే పరిశోధించి చూచుకొనగలిగితే ఆయసకరమైన మార్గాల నుండి విడిపించగలడు.

కీర్తన 135 :5 "ఆయన మాట మీద నేను ఆశపెట్టుకొని యున్నాను". ఈ రీతిగా ఆధారపడి జీవించాలి. ఏలియా దూత ద్వారా పోషించబడినాడు. అద్భుతంగా దేవునిపై ఆధారపడినపుడు ఆశీర్వదిస్తాడు.

రూతు జీవితము దీవించబడింది. ఆమె మంచి ప్రవర్తన వలన దీవెన పొందింది.

క్షయమైన విషయములు మనస్కరించక అక్షయమైన వాటిని మనస్కరించాలి.

ఒక అధికారితో మాట్లాడినపుడు చాలా జాగ్రత్తపడాలి. మితంగా మాట్లాడినపుడే దయ కలుగుతుంది.

కీర్తన 119:9 "యవ్వనస్థులు దేనిచేత తమ నడతలను శుద్ధీపరచుకొందురు నీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా ధ్యానించుట చేతనే గదా" మన ప్రవర్తన జాగ్రత్తగా చూచుకొనుట అవసరము. ఈ రోజు నీ ప్రవర్తన ఎట్లున్నది

పరిక్షించుకోవాలి. ఒక గ్రంథం ఉన్నది మనం లెక్క అప్పుజెప్పాలి. ఆయన సన్నిధి వెదకాలి. సమాజములో కూడుట మానవద్దని హెబ్రీ పత్రికలో వ్రాయబడి యున్నది. దేవునికి సమయమివ్వాలి. దేవుని గూర్చి సదా ధ్యానించాలి. దేవుని కార్యాలకై సిద్ధమనస్సు కలిగి ఉండాలి.

ఒక రోజు ఒక రియల్ ఎస్టేటు డైరెక్టరుగారు నిరాడంబరంగా ఉన్న నన్ను చూచి నా మీద కొన్ని వేల ఖరీదు గల గొలుసు రింగులు ఉన్నాయి. నీ దగ్గర ఏముంది అని అడుగగా బైబిలు చేతిలో ఉన్న నేను సమర్పణ చేసుకొన్నానని తెలిపి సువార్త బోధించాను. బోధించుటకు సిద్ధంగా ఉన్నాను.

లోకాశలు వీడాలి. ఈ లోక ఆశలన్ని గతించిపోవును. మన జీవితము ఏపాటిది 70 లేదా 80 సంవత్సరములు జీవిస్తాము అంతే కదా?

కీర్తన 130:7, 8 "యెహోవా యొద్ద కృప దొరుకును సంపూర్ణ విమోచన దొరుకును దోషములన్నిటి నుండి ఆయన వారిని విమోచించును, దేవుని యొద్ద క్షమాపన, విమోచన ఉంది మన జీవితమును పరిశీలించుకోవాలి.

కీర్తనలు 139:1, 3 "యెహోవా నీవు నన్ను పరిశోధించి తెలుసుకొని యున్నావు. నా నడక, నా పడక నీవు పరిశీలించియున్నావు. కూర్చొనుట, లేచుట నీకు తెలియును. అన్ని తెలిసిన ప్రభువు మన ప్రవర్తన చూచువాడు. మన జీవితము ప్రీతికరముగా ఉన్నప్పుడు శత్రువులను మిత్రువులుగా చేయువాడు ఆయనే. మన ప్రవర్తన సరిచేసుకొనుటను గూర్చి తెలిసికొన గలిగాము. రూతు ప్రవర్తన గుర్తించి బోయజు దయ చూపాడు. ప్రజలంతా ఆమె సత్ప్రవర్తన చూచి అభినందించారు. రూతు జీవితంలో గల ఉత్తమ సుగుణాలను ధ్యానిస్తూ మన జీవితము సత్ప్రవర్తన కలిగి జీవించుటకు నేర్చుకొందము. అట్టి దీవెన దేవుడు మనకందరికీ దయ చేయును గాక. ఆమెన్

# రూతు యోగ్యురాలైన స్త్రీ

ప్రభువు నామంలో అందరికి హృదయపూర్వక వందనములు
రూతు జీవిత పాఠములు నేర్చుకొనుటకు ప్రభువు చూపిన కృప గొప్పది. ఆమె పేరున బైబిలు గ్రంథంలో రూతు పేరున ఒక పుస్తకము చేర్చబడిన ధన్యత పొందిన రూతు గొప్ప గుణ లక్షణములు కారణమని చెప్పవచ్చు.ఆమె జీవితము ఆదర్శ ప్రాయమైనది. గొప్ప అర్హతలు ఉంటేనే పుస్తక రూపంలో గమనించగలము. గొప్ప ప్రగతి సాధించిన ప్రముఖులు క్రొత్త విషయములు సాధించినవారు ఆటలలో గాని, వివిధ తలాంతులు కలిగిన వారి జీవితాలన్ని గొప్పగా చెప్పుకొంటారు. ఆమెలో ఉన్న మంచి సుగుణములన్ని తలపోసినచో ఆమె జీవము కలిగిన దేవుని నమ్మిన నయోమిని, ఆమె అత్తగారిని హత్తుకొన్న స్త్రీ గా గుర్తిసాము.
రెండవదిగా ఆమె దేవుని ప్రేరణతో మంచి నిర్ణయములు తీసుకొన్నది. తన జనాన్ని వదులుకొని అత్త దేవుని నమ్మి నీ జనమే నా జనమని తెలిపింది. వినయంతో జీవనోపాదికై అత్తగారి అనుమతి కోరి పరిగె ఏరుకొని జీవించాలని నిర్ణయించుకొన్నది.
మూడవదిగా ఆమె అనుమతి తీసుకొనే వ్యక్తిత్వము కలది బోయజు సేవకులను, అత్తను పరిగె ఏరుకొనుటకు అనుమతి కోరింది.
నాలుగవదిగా ఆమె మర్యాదగా అనుమతి కోరే వ్యక్తి అడగకుండా ఎవరినీ ఏది ఆశించలేదు.
ఐదవదిగా ఆమెను బోయజు ఆహ్వానించగా ఆ పొలముతో నిలకడగా నిలిచి పని చేసుకోగలిగింది.
ఆరవదిగా బోయజు మనసు ద్రవించే రీతిగా పరదేశినైన నా పట్ల ఎంతటి కటాక్షము చూపావయ్యా అని కృతజ్ఞత చూపిన తగ్గింపు గల స్త్రీగా నిలిచింది. బోయజు చెప్పినట్లు నీ అత్తకు చేసినదంతా నాకు తెలిసినది అన్నపుడు ఆమె క్రియలు చేయు స్త్రీగా గుర్తింపు పొందింది.
ఏడవదిగా క్రియలతో కూడిన జీవితం జీవించింది
ఎనిమిదవదిగా సర్వశక్తి గల దేవుని రెక్కల క్రింద చేరి సురక్షితముగా

జీవించుటకు నిర్ణయించుకొన్నది.
తొమ్మిదవదిగా స్వేచ్ఛనిచ్చిన బోయజు గీచిన గీత దాటక తన పరిస్థితి గ్రహించుకొని
పరిమితిలో జీవించి పనివారి యొద్ద కూర్చున్నది.
పదవదిగా బోయజు పేలాలు అందించినపుడు తిని తృప్తి పొంది కొన్ని మిగిల్చి ఒంటరిగా నున్న అత్తగారి పట్ల తన ప్రేమను కనపర్చింది.
పదకొండవదిగా ఆమె దినములో విశ్రాంతి తీసుకొనకుండా శ్రమించింది. తరువాత గమనించగా ఆమె చాలా చురుకైన స్త్రీ గనుక ఏరిన పరిగెను సమకూర్చి దుళ్ళగొట్టి సంచిలో చేర్చి తలపై మోసుకొని కొలిచిన ధాన్యమును అత్తకు అప్పగించింది. కష్టపడి పని చేసిన స్త్రీ.
పన్నెండవదిగా ఆమె అత్త ఆదేశానుసారముగా ఆమె బోయజు పొలములో పని పూర్తి అయిన తరువాత తూర్పారా బట్టి ధాన్యం చేరిన శుభవేళ వేడుక చేయుచు విందు తయారుగా ఉన్నదని తెలివిగా తెలుసుకొన్న నయోమి సలహా మేరకు రూతు స్నానము చేసి తైలము రాసుకొని మంచి వస్త్రములు ధరించి బోయజు కళ్ళము చేరి అతనికి సాగిలపడింది.
పదమూడవదిగా ఆమె బోయజు పాదములను ఆశ్రయించి ఆశీర్వాదములు పొందిన స్త్రీ బైబిలులో అట్టి రీతిగా పాదాలు పట్టుకొన్నవారు ఎస్తేరు, అబీగయేలు, యాకోబు, షునేమీయురాలు సంధర్భములలో గమనిస్తాము. సాష్టాంగ నమస్కారము చేసి పగ పోగొట్టి దయను పెంచవచ్చు. గనుక విశ్వాసీ ప్రభుని పాదములను ఆశ్రయించి గొప్ప దీవెనను పొందగలము.
పదనాలుగవదిగా రూతు సత్ప్రవర్తన కలిగిన స్త్రీగా గ్రహించవచ్చును. మోయాబీయుల చరిత్ర హీనమైనది. దేవతలకు బలిని ఇచ్చేవారు. వారిని చూచి ఇశ్రాయేలీయులు మలినమయ్యారు. విగ్రహారాదన, వ్యభిచార నేరములు గల ప్రాంతములలోనుండి వచ్చినట్లు సంఖ్యా 25వ అద్యాయంలో వీరి వివరములున్నవి.
రూతు ఆ పాపమును తాకనీయ్యక పవిత్రత కాపాడుకొనిన ఉత్తమ సుగుణములు గలది.
రూతు తన్ను తాను తగ్గించుకొని తగిన మాటలు మితముగా మాటలాడి

తల వంచుకొని పని చూచుకొన్న మంచి అలవాటు కలది. అహంకారము, గర్వము లేని స్త్రీ.
యెషయా 16:6 “మోయాబీయులు బహు గర్వము గలవారని మేము వినియున్నాము. వారి గర్వమును గూర్చియు, వారి అహంకార గర్వ క్రోధమును గూర్చియు వినియున్నాము. వారు వదరుట వ్యర్థము”.
చాలా మంది గర్వముతో కళ్ళు నెత్తిమీదికి వచ్చాయని చెప్పగలరు. నాబాలు దావీదును గూర్చి గర్వముగా మాట్లాడిన రీతిని బట్టి నాశనము తెచ్చుకొన్నాడు.
యెషయా 16:11, 12 “మోయాబీయులు ఉన్నత స్థలములకు వచ్చి ఆయాసపడి ప్రార్థన చేయుటకు తమ గుంపులో ప్రవేశించునపుడు వారికేమియు దొరకక పోవును. మోయాబు నిమిత్తము నా గుండె కొట్టుకొనుచున్నది. మోయాబు శాపగ్రస్తమైన జాతి వారిగా సూచిస్తుంది. కొందరి జీవితాలు పైకి మంచివారిగా కనిపిస్తారు గాని భక్తి గలవారిగా నటిస్తూ శక్తిని ఆశ్రయించరు. బైబిలు బాగా చదువుతారు, ప్రార్థన కూడ చేస్తారు గాని గర్వంగా ప్రవర్తించి గర్వపు మాటలు మాట్లాడుతారు.
రూతు మట్టిలో మాణిక్యము వలె జీవించింది. ఓడ నీటిలో ఉన్నను నీరు ఓడలోకి రాలేదు. కుమ్మరి పురుగు బురదలో ఉన్నను బురద అంటదు. అలాగు తామర పువ్వు బురద అంటనీయదు. ఈ లోకాశలన్నీ గతించిపోవును గాని లోక మాలిన్యము అంటనీయకుండా కాపాడుకోవాలి. కొంత కాలము జీవించే మన జీవితములు ఏపాటివి? నిండు ఆసుపత్రిలో నుండి మరణ స్థితికి చేరినవారుకూడా అలంకరణ పట్ల మోజు కలిగియుండుట వ్యర్థమే. 70 లేదా 80 సంవత్సరములు జీవించగలము కదా ఈ అలంకరణలలో కాటుకను గూర్చి బైబిలు వివరించినది. లవొదికయ సంఘం గురించి వ్రాసినారు.
ప్రకటన 3:18 “నీవు ధన వృద్ధి చేసుకొనునట్లు అగ్నిలో పుటము వేయబడిన బంగారమును నీ దిసమొల సిగ్గు కనబడకుండునట్లు ధరించుకొనుటకు తెల్లని వస్త్రములను నీకు దృష్టి కలుగునట్లు నీ కన్నులకు కాటుకను నా యొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను.
యిర్మియా 4:30 “రక్త వర్ణ వస్త్రములు కట్టుకొని సువర్ణ భూషనములు ధరించి

కాటుక చేత నీకన్నులు పెద్దది చేసుకొనుచున్నావే, నీవు అలంకరించుకొనుట వ్యర్థమే" పై అలంకరణ కాక ఆంతర్యంలో మంచి ప్రవర్తన గల భావం కావాలి. రూతు అలంకరణ ప్రత్యేకమైనది ఆమె అలవాట్లు, ప్రవర్తన మాటలు, క్రియలు ప్రత్యేకమైనవి. ఆమె యోగ్యత కూడ ప్రత్యేకమైనది.

డాక్టరుగా, ఉద్యోగిగా జీవించాలంటే సులభము కాదు. ఇంటరులో ఎంసెట్ పరీక్ష వ్రాసి ర్యాంకు తెచ్చుకోవాలి. 4 సంవత్సరములు చదివి ట్రైనింగు పొందాలి. శ్రమ అవసరమే అలాగు లాయరు చదువు చదివి ఉద్యోగం చేయుటకు కృషి అవసరము. దానికి తగిన యోగ్యత కావాలి. రూతును గూర్చి బోయజు ఆమె యోగ్యురాలని తేల్చాడు.

యోబును గూర్చి నీతిమంతుడని ఊజు దేశస్థులు సాక్ష్యము పతికారు. రూతు యోగ్యురాలని బోయజు అనుచరులు గ్రహించారు. ప్రజలు తెలుసుకొనే మంచి ప్రవర్తన సాక్ష్యము చెప్పగలుగుటకు మనలో ఉండాలి. యోగ్యులముగా జనులు మన గురించి తెలుసుకొనే రీతిగా మనము ప్రవర్తించాలి.

ప్రకటన 2:19, 20 "నీ క్రియలు, నీ ప్రేమను, నీ విశ్వాసమును నేనెరుగుదును, నీ మొదటి క్రియల కన్నా కడపటి క్రియలు మరీ ఎక్కువైనవని నేనెరుగుదును అయినను నీమీద తప్పు ఒకటి మోపవలసియున్నది. తాను ప్రవక్తిని అని చెప్పుకొనుచున్న యెజెబేలు స్త్రీలను నీవు ఉంచుకొనియున్నావు. వాక్యము స్త్రీలు బోధించరాదని చెబుతారుకానీ వాక్యాన్ని అక్షరము అక్షరము చదివి గ్రహించాలి. యెఎబేలు రాణి ప్రవక్తిని కాదు గాని ప్రవక్తిని అని చెప్పుకొనుచున్నది. జారత్వము చేయుటకును, విగ్రహములకు బలి ఇచ్చిన దానిని తినుటకును బోధించుచున్నది అని అన్నారు. మోషె సోదరి మిర్యాము ప్రవక్తిని గనుక ఎర్ర సముద్రము దాటిన వెంటనే గానం చేసింది. యెహోవాను గానము చేసెదము ఏకముగా అన్నది. దెబోరా ఇశ్రాయేలీయులకు తల్లి అది న్యాయాధిపతుల గ్రంథంలో ఉన్నది. హుల్దా ఒక ప్రవక్తిని. 84 సంవత్సరములు హన్నా కూడా ఒక ప్రవక్తిని జెజబేలు మాటలు గర్వముతో కూడినవి. నాబోతు ద్రాక్షతోట కొరకు చంపించిన క్రూరురాలు. ముఖమునకు రంగు పూసుకొన్న స్త్రీ. ఈ రోజుల్లో వివాహ వ్యవస్థ తమాషాగా మంరింది. A, B, C, D, E, F, G, H ఎనిమి అక్షరాల అర్థాలు అవసరమైన సత్యములను తెలుపగలవు.

A – Age  అనగా స్త్రీ వయసు అడుగుతారు.

B – Beauty   అందంగా ఉందో లేదో చూస్తారు

C – Character  గుణము మంచిదో కాదో యోచిస్తారు

D – Dowry   కట్నం ఇవ్వగలరో లేదో తలస్తారు

E – Education  విద్య ఎంత వరకో గమనిస్తారు

F – Family   మంచి కుటుంబమో కాదో యోచిస్తారు

G – God fearing   దైవ భక్తి కలదా లేదా చూస్తారు

H – Health   ఆరోగ్యమెట్లున్నది  విచారిస్తారు

ఈ రోజుల్లో రక్తము ఏ గ్రూపు అని వివరాలు సేకరిస్తున్నారని వినికిడి. ఈ విధంగా వివాహ సంప్రదింపులు ఉంటున్నాయి.
బైబిలు కాలంలో భార్యలు బావి దగ్గర దొరికేవారు రిబ్కా ఇస్సాకు భార్య, అబ్రాహాము సేవకుడైన ఎలియాజరునకు బావి దగ్గర దొరికింది.
యాకోబు భార్యలు రాహేలు, లేయాలు కూడా బావి దగ్గర నీళ్ళుతోడే సమయంలో దొరికారు. మనము సంఘ వధువుగా సిద్ధపడాలంటే యోగ్యులము కావాలి.
యెహెజ్కేలు గ్రంథములో రక్తములో పొర్లుచున్నవారిని శుభ్రము చేసి క్రయధనమిచ్చి కొన్నవారమే.
కీర్తనలు 49:8, 9 "వాడు కుళ్లు చూడక నిత్యము బ్రతుకునట్లు వాని నిత్యము దేవుని సన్నిధని ప్రాయశ్చిత్తము గల వాడెవడును లేడు. వాని ప్రాణ విమోచన ధనము బహు గొప్పది. రక్షణ ఉచితమే కాని పరిశుద్ధత ఉచితము కానేరదు. ఒకసారి బిల్లిగ్రహం గారు ప్రపంచ ప్రవక్తగా పేరు పొందిన విశ్వాసీ చెప్పిన దేమనగా  Salvation is free but Santification costs us.
మన జీవితమంతా మన ప్రవర్తనను గమనించి చూచుకోవాలి. మన నడక, పడక, మాట, ఆహారపు అలవాట్లు ఆచి తూచి చూచుకోవాలి. రూతు తన ప్రవర్తన యెడల చాలా జాగ్రత్త వహించినది. దిక్కులు చూడలేదు. తన పని కర్తవ్య నిర్వహణలో లోపం చేయలేదు. డబ్బును బట్టి ఆశీర్వాదము లభించదు.

మన జీవితాలపై దైవాశీర్వాదములు రావాలి. దానికి సత్ప్రవర్తన అవసరము. మన మాటలలో మంచి పదజాలాన్ని వాడాలి. కృపగల ఉపదేశాలు చేయాలి. ప్రతి సందర్భములో దైవ వాక్యము ప్రయోగించాలి. నాకు దేవుడిచ్చిన గొప్ప కృప వరమదియే. నేను ధైర్యంగా వాక్యము బోధించగలుగుటకు ఆధారము నా బాల్యంలో నేర్చుకొనిన వాక్య సంపదయే. ఆ వాక్యము నాకు బహు ధైర్యము కలిగించినది. సమస్యలకు పరిష్కారాన్ని ఇచ్చింది. దు:ఖములలో ఓదార్పు ఇచ్చింది.

కీర్తనలు 138:3 "నా ప్రాణములో త్రాణ పుట్టించి నన్ను ధైర్యపరచితివి" వాక్యము మనకు ఆత్మీయంగా బలమిచ్చేది.

దేవుని చిత్తంలో ఆహారము తీసుకోవాలి ఎస్తేరు, షద్రక్, మేషక్, అబెద్నెగో రాజ భోజనము నిరాకరించారు. భోజనము పానము చేయుట దేవుని చిత్తాను సారంగా దేవుని కొరకు చేయాలి. సారమైన దానియందు మనస్సుంచాలి.

సామెతలు 14:4 "యోగ్యురాలు ఆమె పెనిమిటికి కిరీటము" రూతు యోగ్యురాలు బోయజు అనే ధనవంతునికి భార్య అగుట సామాన్యమైనదా? భార్యలు చాలా మంది భర్తలకు అవమానము తెస్తారు. కొందరు గయ్యాళిగా జీవిస్తూ వదరు బోతులుగా మాట్లాడి భర్తకు అవమానంగా వచ్చు వారికి బాధ కలిగించే వారిగా జీవిస్తారు. కొందరి భార్యలను గమనించి ఇల్లు ఎంత బాగా చక్కపెట్టు కుంటున్నది? ఆ మాటలు, ఆ సత్ప్రవర్తన, సమయోచితంగా సంబోధించుట ముచ్చట కలిగించి భర్తకు గౌరవము తెస్తుంది. ఆ రీతిగా భర్తకు కిరీటము పెట్టి గౌరవించినట్లుంటుంది.

శతాధిపతి తన సేవకుని కొరకు పెద్దలను క్రీస్తు వద్దకు పంపగా

లూకా 7:4 వారు "శతాధిపతి యోగ్యుడు" సమాజమందిరము ప్రజలకై నిర్మించాడని చెప్పారు. కొందరు మంచి కొరకు గుడులు కట్టిస్తారు. కొందరు అన్నదానాలు చేస్తారు, కొందరు వస్త్రములు పంచి పెడతారు. ప్రభువు కొరకు నీవేమి చేయగలుగుచున్నావో ఆలోచించు.

మన సత్క్రియలు యోగ్యమైన ప్రవర్తనపై ఆదారపడి యుంటాయి. కొందరు ప్రభుని పేరట ఇల్లు, కారు, ఫోను అన్ని వాడతారు. అమెరికాలో కొందరు సహృదయుల గురించి అభినందన మాటలు విన్నాను. వారి కారు ఆఫీసు

బస్సు వంటిదే ఇల్లు షల్టరు ఉంటుంది. సమరయుడు యోగ్యమైన పరిచర్య చేసాడు.
యాజకుడు లేవియుడు గాయపడిన బాటసారిని వదిలి వెళ్ళారు.
నెహెమ్యా 7వ అద్యాయంలో యెరూషలేముకు కాపలగా ఉండుటకు ఎవరు యోగ్యులని ఆలోచించగా హనన్యా నమ్మకమైనవాడని ఎంచారు. భయభక్తులు కలిగి నమ్మకస్థులుగా నిరూపించబడిన వారికే యోగ్యత ఇస్తారు. మోషే నమ్మకస్థుడై నందుకు నాయకుడయ్యాడు.
సత్క్రియలు చేయువారు ఆసక్తి గలవారిని దేవుని కొరకు ఎంచుకోగలరు. రూతు యోగ్యురాలు చచ్చిన వారికి బ్రతికిన వారికి ఉపకారిగా ఉన్ననూ అతని పేరున పుస్తకము ఎంచలేదు.
అంత గొప్ప వ్యక్తి బొయజు రూతును భార్యగా ఎందుకు స్వీకరించాడు? ప్రేమ గల మంచి సుగుణాలు గల రూతు సత్ప్రవర్తన వలననే కదా.
మన ప్రేమ ఎదుటి వారికి మనపై ప్రేమను పెంచుతుంది. ఒకరినొకరు ప్రేమించుకోవాలి. సహాయపడాలి. ఒకే ప్రక్క నుండి ప్రేమ అందించుట కన్నా అన్ని వైపుల నుండి ప్రేమ లభించాలి. రూతు ప్రత్యేకతను బట్టి గుర్తించగల పుస్తకముగా బైబిలులో నిలిచింది.
బోయజు నయోమి మంచి వ్యక్తులే గాని రూతు సత్ప్రవర్తన వారిని మించినవి. అట్టి లక్షణాలను మనము అలవర్చుకుందుముగాక.
దైవాశీస్సులు మీతో ఉండును గాక. ఆమెన్.

# విమోచకుడైన క్రీస్తు వంశావళిలో చేరిన రూతు



ప్రభువు నామంలో అందరికి హృదయపూర్వక వందనములు

రూతును గురించి ఆత్మీయ పాఠములు ఇంతవరకు నేర్చుకొని ముగింపులో ఉన్నాము. ఆసక్తితో పఠిస్తున్న చదువరులందరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

రూతు చరిత్ర తరతరములుగా ధ్యానించతగినది. ఉత్తమమైనది. బైబిలో చేర్చబడిన రూతు గ్రంథంలో బోయజు నయోమి కూడ మంచి వ్యక్తులైననూ మంచి లక్షణములు ఉన్ననూ రూతులో ఉన్న విశిష్టతను బట్టి స్త్రీల మేలు కొరకై ఈ సుగుణాల వివరములన్ని పొందు పరిచారు.

మోయాబు వంశము శాపగ్రస్తమైనదనియు, ఒంటరిగా విధవరాలిగా సంతాన విహీనతతో మోడుబారిన జీవితముగా ఉన్న రూతు చిగురించిన అద్భుత అనుభవాలు, ఆమె మారా జీవితము ఎంతో మధురమైనదిగా మారుచున్న ముగింపు

ఆమె సాక్ష్య జీవితము ప్రపంచంలో ప్రాముఖ్యత గల బైబిలు గ్రంథంలోని 66 పుస్తకములలో ఆమె పేరునా ఒక పుస్తకముగా మిగులుట విశేషము.

రెండవ పుస్తకముగా ఉన్న ఎస్తేరు చరిత్ర కూడ 10 అధ్యాయాలున్నవి దానిలో ఎస్తేరు జీవితము కూడా అనాథగా, ఎన్నికలేనిదై, మొర్దెకై బంధువుగా ఆదరించిన వివరాలున్నవి. ఇద్దరి జీవితములు కష్టాలలో, బాధలలో ఒంటరిగా నిలచిన దీన గాథలుగా మిగిలిన వారే. వారి బాల్యము బాగుగా లేకున్ననూ స్త్రీలంతా అనుసరించి అనుకరించ గల ఆదర్శ చరిత్ర గలదిగా గుర్తించగలము. స్త్రీలు జ్ఞానము కలిగి నోరు తెరువగలరు. ఆదరించగలరు. ఆజ్ఞాపించి అధికారము చేయు భర్తల వెనుక ఆధారపడి జీవించాలని, సంఘంలో నోరు తెరువరాదని పౌలు కొరింథు సంమునకు వ్రాసిన లేఖలో చదువగలము. స్త్రీపై అధికారము ఎప్పుడు లభించింది? అవ్వ చేసిన పాపము వల్ల ఆదాము చరిత్రలో అతడు నిన్ను ఏలును అని ఉంది. ఎస్తేరు గ్రంథంలో పురుషునికి అధికారము ఇవ్వబడింది అని ఉంది. స్త్రీకి పురుషుడు శిరస్సు అని కూడ వ్రాసారు. అవయవాలన్నిటికినీ ఆదేశాలు ఇవ్వగల సామార్థ్యత శిరస్సుకు కలదు. అయితే అధికారాన్ని దుర్వినియోగము చేయు పురుషులు కొందరున్నారు. ప్రతి విషయాన్ని అన్ని కోణములలో పరిశీలించి చూచుట అవసరమే

1తిమోతి 5:8 "ఎవడైననూ స్వకీయులను విశేషముగా తన ఇంటివారిని, సంరక్షింపక పోయిన యెడల వాడు విశ్వాస త్యాగము చేసినవాడై అవిశ్వాసి కన్నా చెడ్డవాడై యుండును" గనుక ప్రతివారు ఇంటి విషయము బాధ్యత కలిగియుండుట అవసరమే గాని పవిత్రమైన చేతులెత్తి ప్రార్థించాలి.

పురుషుడు అధికారము చేయవచ్చు గాని కీడు కలిగిస్తే ఎలా ఉంటుంది. కుటుంబ సంక్షేమము కొరకు స్త్రీలు కలుగజేసుకొనవలసిన అవసరమున్నదని ఎన్నో సంఘటనలలో గ్రహించగలము.

కీర్తనలు 94:20 "కట్టడ వలన కీడు కలిగించు దుష్టుల పరిపాలనతో నీకు పొందు కలుగునా? దుష్టులు నీతిమంతుల ప్రాణము తీయుటకై వారి మీద

పడుదురు

1సమూ25 అధ్యాయంలో అబిగయీలు మూర్ఖుడైన నాబాలు ప్రవర్తనను బట్టి అధికారము తీసుకొని అతనికి తెలియకుండా దావీదును సంప్రదించింది.

స్త్రీలు అట్లు చేయుటలో పొరపాటు చేయరు గాని జ్ఞానంగా ప్రవర్తించగలరు. కుటుంబములకు, సంఘములకు ప్రయోజనకారులుగా స్త్రీలు వ్యవహరించారు. రూతు అవసరమైన సమయంలోనే తాను నోరు తెరచింది. ధైర్యముతో, తన సామార్థ్యముతో, నైపుణ్యముతో, ఆమె వ్యక్తిగత సుగుణాలతో ఆమె మంచి పేరును సంపాదించుకొన్నది. ఆమె సుగుణములు గత 15 పాఠములలో క్రమంగా వివరించగలిగాను. ఆమె ఔన్నత్యము చాలా గొప్పదిగా గ్రహించాము. శాప గ్రస్థురాలైనను అత్త నయోమిని హత్తుకొన్నందున ఆమె అత్త నమ్మిన దేవుడు ఆమెను ఆశీర్వదించాడు.

మొదటిగా మంచి పని చేసింది. ఆమె అత్తయైన నయోమిని హత్తుకొన్నది.

రెండవదిగా దైవచిత్తములో ఆమె చక్కని నిర్ణయములు జ్ఞానంతో చేయగలిగింది. నీ దేవుడే నా దేవుడు నీవు మరణించిన స్థలంలో నేను మరణిస్తాను. నీతోనే ఉంటాను అన్నది.

మూడవదిగా ఆమె విధేయత కనుపరుచుట చూడవచ్చు

నాలుగవదిగా ప్రతి విషయంలో ఆమె సహృదయంతో అనుమతి కోరుచున్న స్త్రీగా గుర్తించగలము.

అత్తగారైన నయోమితో పొలములో పరిగె ఏరుటకు వెళ్ళుటకు అనుమతి కావాలని కొరింది. బోయజు పొలములో పనివారిని అనుమతి కోరింది.

ఐదవదిగా అనుమతి పొంది పొలంలో పని చేయుచున్నప్పుడు బోయజు ఆమె ఎవరని ప్రశ్నించి ఆమె చేసినదంతయు తెలుసుకొన్న బోయజు దయ కలిగి నిలుకడగా ఉండి పొంలములోనే ఉండుమనగా నిలుకడగా నిలిచింది. వేరే పొలానికి వెళ్ళలేదు.

ఆరవదిగా ఆమె చాలా తగ్గింపు గల వ్యక్తి బోయజు ఆహ్వానించినను ఆమె

పని వారి యొద్దనే కూర్చున్నది.

ఏడవదిగా ఆమె క్రియలు గల స్త్రీ ఉదయము మొదలు సాయంత్రం వరకు కష్టించి పని చేసింది. చేరుకైన స్త్రీగా గుర్తింపు పొందినది.

ఎనిమిదవదిగా ఆమె ఇశ్రాయేలీయుల దేవుని రెక్కల నీడ సురక్షితముగా నివసించుటకై వచ్చింది.

తొమ్మిదవదిగా ఆమె చేస్తున్న దానిలో ఆమె పరిధి దాటలేదు. తాను ఉన్న స్థలంలో దీనంగా జీవించి పనివారితోనే నిలిచింది. అధికారి పిలిచాడు అని అతిశయపడలేదు.

పదవదిగా ఆమె బోయజు దయను పొందింది. అతనికి కటాక్షము కలిగి ఆమెకు పేలాలు అందించాడు. తిని తృప్తి పొంది కొన్ని మిగిల్చి ఒంటరిగా నున్న అత్తగారి పట్ల తన ప్రేమను కనపర్చింది.

పదకొండవదిగా ఆమె దినములో విశ్రాంతి తీసుకొనకుండా శ్రమించింది.

తరువాత గమనించగా ఆమె చాలా చురుకైన స్త్రీ గనుక ఏరిన పరిగెను సమకూర్చి దుళ్ళగొట్టి సంచిలో చేర్చి తలపై మోసుకొని కొలిచిన ధాన్యమును అత్తకు అప్పగించింది. కష్టపడి పని చేసిన స్త్రీ.

పన్నెండవదిగా ఆమె అత్త ఆదేశానుసారముగా ఆమె బోయజు పొలములో పని పూర్తి అయిన తరువాత తూర్పారా బట్టి ధాన్యం చేరిన శుభవేళ వేడుక చేయుచు విందు తయారుగా ఉన్నదని తెలివిగా తెలుసుకొన్న నయోమి సలహా మేరకు రూతు స్నానము చేసి తైలము రాసుకొని మంచి వస్త్రములు ధరించి బోయజు కళ్ళము చేరి అతనికి సాగిలపడింది.స్నానము చేయుట శుభ్రపరచుట

బాప్తీస్మ అనుభవం సూచించగా తైలము రాసుకొను ఆత్మాభి షేకము, వస్త్రములు ధరించుట రక్షణాలంకారము, ఉల్లాస వస్త్రములు ధరించి మంచి సిద్ధపాటుతో పరమ కానానుగా పరలోకం చేరుట. ప్రతి వ్యక్తి&ఇ అత్యవసరమైనది. శారీరకంగా శుభ్రత తలకు నూనెతో ముఖం ప్రశాంతతో

ఆనందంగా కనిపించాలి.

పదమూడవదిగా ఆమె బోయజు పాదములను ఆశ్రయించి ఆశీర్వాదములు పొందిన షునేమీయురాలు సంధర్భములలో గమనిస్తాము. సాష్టాంగ నమస్కారము చేసి పగ పోగొట్టి దయను పెంచవచ్చు. గనుక విశ్వాసీ ప్రభుని పాదములను ఆశ్రయించి గొప్ప దీవెనను పొందగలము.

బైబిలు చరిత్రలో పాదాలు పట్టుకొని ఆశీర్వాదాలు పొందినవారు ఎందరో ఉన్నారు.

యాకోబు అన్నయైన ఏశావును దర్శించినపుడు కాళ్ళపై సాష్టాంగపడి నాడు. యాకోబు తన సహోదరుని సమీపించు వరకు ఏడుమారులు నేలను సాగిలపడెను. అపుడు ఏశావు అతనిని ఎదుర్కొని పరుగెత్తి అతనిని కౌగిలించుకొని అతని మెడ మీద పడి ముద్దు పెట్టుకొనెను

అపొ 10:25 “పేతురు పట్ల శతాదిపతి అదికారి అయిననూ తగ్గింపుతో సాష్టాంగపడినాడు. “పేతురు లోపలికి రాగానే కొర్నేలీ ఎదుర్కొని అతని పాదములపై పడి నమస్కారము చేసెను”

మరియ ఎలిజబెతును దర్శించింది అవసరములో ప్రార్థనకై దానియేలు స్నేహితుల దగ్గరకు వెళ్ళాడు. అబ్రహము భార్య శారా మరణించగా ఆమె సమాధి స్థలము కొరకై హేతు కుమారులను సమీపించాడు. “అపుడు అబ్రహాము లేచి ఆదేశపు ప్రజలైన హేతు కుమారులకు సాగిలపడ్డాడు” షునేమీయురాలు ఎలీషాకు నమస్కరించింది. వయసులో ఉన్న రూతు బోయజు పాదాలు చేరి అతని ప్రేమను సంపాదించుకొన్నది

పదనాలుగవదిగా రూతు సత్ప్రవర్తన కలిగిన స్త్రీగా గ్రహించవచ్చును.

తల ఎత్తకుండా పరాయి వారిని కన్నులెత్తి చేడకుండా పవిత్రతను కాపాడుకున్నది. ఆమె యోగ్యురాలుగా మిగిలిన సత్యము 15 వ అంశముగా గ్రహించగలము

రూతు 4:10 “నేను మహ్లోను భార్యయైన నూతును, మోయాబియురాలిని

సంపాదించుకొని పెండ్లి చేసుకొను చున్నాను. దీనికి మీరు ఈ దినమున సాక్షులై యున్నారు అని పెద్దలతోను, ప్రజలతోను చెప్పెను. గతంలో బోయజు ప్రజలందరి యెదుట మంచి సాక్ష్యమిచ్చెను.

రూతు 3:11 "కాబట్టీ, నా కుమారీ భయపడకుము నీవు చెప్పినదంతయు నేను చేసెదను. నీవు యోగుయరాలవని నా జనులందరు యెరుగుదురు. బోయజు రూతును అంగీకరించిన రీతి న్యాయ రీతిగా అందరికి పమ్మతమును బట్టి గౌరవ ప్రదంగా జరిగింది. గతంలో బైబిలు గాథలలో విశ్వాసులకు తండ్రి అయిన అబ్రహాము పనివాడైన ఎలియాజరు ఇస్సాకు కొరకు భార్యను తెమ్మని నియమించగా ప్రార్థనా పరుడైన సేవకుడు ప్రార్థించాడు.

కొందరు సాంప్రదాయాలకతీతంగా స్వయంగా నిర్ణయించుకొన్న వివాహాలు చేసుకొని పెద్దలను అగౌరవ పరచుట చూస్తున్నాము. ఎలియాజరు తాను ప్రార్థించి ఒంటెలను కూడా ప్రార్థింప చేశాడు. ఎంతో పద్దతిగా ప్రార్థన పూర్వకముగా జరిగిన వివాహం తరతరాలుగా దీవించబడింది.

రూతు వివాహానికి ఆమెకు ఎవరూ లేరు. ఆమెను ప్రశ్నించే వారు లేరు. దావీదు కూడ అబిగయేలును వివాహం చేసుకొని చేర్చుకొన్నాడు.

రూతు జీవితం బోయజు ఆమెను స్వీకరించడం ద్వారా ఆశీర్వాదాల పరంపరగా నిలిచింది. బోయజును గౌరవించిన పెద్దల దీవెనలు ఘనమైనవి.

రూతు 4:11, 12 యెహోవా నీ ఇంటికి వచ్చిన స్త్రీని ఇశ్రాయేలీయుల వంశమును వర్థిల్లజేసిన రాహేలు పోలిన దాని గాను, లేయను పోలిన దానిగాను చేయును గాక, ఎఫ్రాతాలో నీవు క్షేమాభివృద్ధి కలిగిన వాడవై బెత్లెహేములో నీవు ఖ్యాతి నొందెదవు గాక. యెహోవా ఈ యవ్వనురాలి వలన నీకు దయచేయు నీ సంతానము నీ కుటుంబమును తామారు యూదాకు కనిన పెరెసు కుటంబము వలె నుండును గాక అని దీవించగా ఆమె క్రీస్తు వంశావలిలో చేర్చుకొనబడిన ధన్యత కలిగి ఉంది.

తామారు, రాహాబు, రూతు, ఉరియా భార్య మరియు మరియ వీరు ఐదు

మంది వంశావలులలో చేర్చబడినారు. బంధువులు లేని రూతుకు బోయజు బంధువులంతా తనవారు అయ్యారు.

రూతు 4:14 "అపుడు స్త్రీలు ఈ దినమున నీకు బంధువుడు లేకుండా చేయని యెహోవా స్తుతినొందును గాక. ఆయన నామము ఇశ్రాయేలీయులలో ప్రకటింపబడును గాక. నిన్ను ప్రేమించి యేడుగురు కుమారుల కంటే నీ కెక్కువగా నున్న నీ కోడలు కుమారుని కనెను. ఇతడు నీ ప్రాణమును ఓదార్చి ముసలితనములో నీకు పోషకుడగును అన్నారు.

అపుడు నయోమి ఆ బిడ్డను తీసుకొని వానికి దాదిగా ఉండెను. రూతు జీవితంలో మోడు బారిన స్త్రీగా దిక్కు తోచని స్థితిలో పరిగె ఏరుకొనే స్త్రీగా ఉన్న శాపగ్రస్తమైన వంశం నుండి వచ్చిన స్త్రీ గురించి పది తరాలుగా వివరించుట గ్రహించగలము. రూతు చరిత్ర తరతరాలుగా సాగిపోతుంది. రూతును బట్టి ఆమె సంతతి దీవించబడింది.

మత్తయి 1:17 "ఇట్లు అబ్రహాము మొదలుకొని దావీదు వరకు తరములన్నియు 14తరములు. దావీదు మొదలుకొని యూదులు బబులోనుకు కొనిపోబడిన కాలము 14తరములు ఆ తరువాత క్రీస్తు వరకు 14తరములు. అందు ఉదహరించబడిన స్త్రీలు తామారు, రాహాబు, రూతు, ఉరియా భార్య బెత్సెబా పేరు లేదు, మరియ యోసేపు భార్య అని వ్రాయబడింది.

తామారు వేశ్యగా చిత్రించబడినను నా కంటె, యూదా ఆమె నీతిమంతురాలని తెల్పాడు. క్రీస్తు వంశావళిలో చేరింది. రామాబు ఒక వేశ్యా. క్రీస్తు కొరకు నిలిచిన వారయ్యారు. యేసు క్రీస్తు వరకు 42 తరాలు చరిత్రగా ఉన్నది.

మధ్యలో తెగిపోవు చరిత్ర కాదు. కప్పగంతుల బ్రతుకులు కాదు. కూరగాయల బట్టలు కొనే రీతి కాదు. కుటుంబ వ్యవస్థ చాలా విలువైనది.

రూతు జీవిత మజిలీలు చాలా ఆసక్తికరంగా సాగింది.

రూతు మొదటి అధ్యాయంలో బెత్లహేములో అత్తతో చేరుట, రెండవ అధ్యాయంలో బోయజు పొలమును చేరుట, మూడవ అధ్యాయము

కళ్ళములోనికి చేరుట

నాలుగవ అద్యాయంలో రూతు బొయజుతో కళ్యాణమునకు సిద్ధమై బిడ్డను పొందుట.

ఈ వంశావళి రూతు తరాలలో నేటి వరకు ఆమె సుగుణాలను ధ్యానించుట ధన్యమైనదిగా నిలిచింది. ఎంతో మాదిరి జీవితము సుగుణాలు గల స్త్రీగా ఆమె ఒక్కొక్క అడుగు ఆచి తూచి వేస్తూ మితముగా మాట్లాడుచూ, అత్తపట్ల మంచి ప్రేమను కనపరుస్తూ బోయజు పట్ల గౌరవ మర్యాద కృతజ్ఞత పాటిస్తూ నేటి వరకు ఆ రూతు జ్ఞాపకాలు వంశావళి యూదా గోత్రం ద్వారా క్రీస్తు పుట్టుక వరకు కొనసాగింది. ఇట్టి గొప్ప యోగ్యురాలైన రూతు లక్షణాలను ధ్యానిస్తూ మన జీవితాలు ఆదర్శంగా దేవునికి ప్రీతి పాత్రంగా ఉండుటకు ప్రయత్నము చేయుదుము గాక.

ప్రభువు మనందరికి సహాయము చేసి జీవితయాత్రలో తోడుగా ఉండునుగాక. ఆమెన్





# మంచి మాట



ఈ పుస్తకమును చదువుచున్న దేవుని బిడ్డలకు ప్రభువైన యేసు క్రీస్తు నామంలో శుభములు.
సాయంత్రం మా ప్రేయర్ సెల్ నిర్వాహకులు శ్రీ బండారు క్రిష్టఫర్, శ్రీమతి పెర్సిస్ గారికి శుభాకాంక్షలు.
నేను సేకరించిన సాక్షాలను ఆడియో రూపంలో నిర్వహించుచున్న కుమార్తె జయశీలకు వందనములు.
సిస్టర్.రూతు జెర్మియా గారు విలువైన సంగతులు గలవారు. దేవుడు ఆమెను ఇండియాలో, అమెరికాలో ఘనముగా వాడుకొనుచున్నాడు. "చిగిరించిన రూతు" పుస్తకము రాసిన సిస్టర్.రూతు జెర్మియా గారికి అభినందనలు. సిస్టర్ రూతు జెర్మియ గారు రాసిన పుస్తకము 50 పేజిల పుస్తకము ప్రత్యేకముగా పొందుపరచబడినది ప్రింటు చేశారు.
నేను యేసయ్యా ప్రేయర్ సెల్ నిర్వాహకులైన శ్రీదేవి గారు యేసయ్యా ప్రేయర్ సెల్ వెబ్‌సైట్‌లో పొందుపరచిన ఆడియో సందేశాలు విని వ్రాయగా మొదటి పుస్తకం రూతు జీవితం ఆత్మీయ సత్యాలు పి.డి.ఎఫ్ రూపంలో మీ ముందు ఉంచుతున్నాను. రచనకు సహాయం చేసిన దేవునికి వందనములు. "చిగిరించిన రూతు" రాసిన 50 పేజిల పుస్తకము పి.డి.ఎఫ్ రూపంలో అనుబంధంగా మీ ముందు ఉంచుతున్నాను.
నేను పెనుయేలు ప్రేయర్ సెల్‌లో ఉదయం, సాయంత్రం విలువైన విశ్వాసులు ప్రేమను పొందుచున్నాను.
యేసయ్యా ప్రేయర్ సెల్ కూడా నాకు చాలా ఇష్టం. నా యొక్క పుస్తకములు వెబ్‌సైట్‌లో ఉంచిన బ్రదర్. జాషువ ఫణి పిల్లి గారికి, వారి ప్రేమకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.
ఈ పుస్తకము చదివి దాని ప్రకారం జీవించేవారిని దేవుడు దీవించును గాక!
ఈ పుస్తకములు వ్రాయుటకు కృప చూపిన దేవునికి ఘనత. మహిమ, ప్రభావము కలుగును గాక!

సదా మీ సేవలో...
**గ్రేస్ విజయ**